# వ్యాఖ్యాన చక్రవర్తి
# కోలాచలం మల్లినాథ సూరి మనీష

గబ్బిట దుర్గాప్రసాద్

ప్రచురణ:

సరసభారతి

ఉయ్యూరు, కృష్ణాజిల్లా

# Vyakhyana Chakravarthi
# Kolachalam Mallinadha Suri Manisha

by

## Gabbita Durga Prasad

First Edition: **April 2021**

Copies: 500

© **Author**

Price. Rs.**100/-**

Cover Design: **Kalasagar**

For Copies: **Gabbita Durga Prasad**
President, "Sarasabharathi"
H.No.2-405, Sivalayam Street,
Near Raja gari kota, Vuyyuru- 521 165
Krishna Dist. Phone:08676- 232797
Cell: 9989066375
e-mail: gabbita.prasad@gmail.com
sarasabharati.vuyyuru@gmail.com
http/sarasabharati.wordpress.com
http/suvarchalanjaneyaswamy.wordpress.com

Type Setting: **"Ramya Bharathi"** vja

Printed : **Rainbow Graphics,** vijayawada-2

# ఆమోదము

## - డా॥ నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రి



సహృదయులు, సాహితీ మిత్రులు, సరస భాషణులు అయిన శ్రీ గబ్బిట దుర్గాప్రసాద్ గారు మాకు పరిచితులే కాక, సాహితీ బంధువులు. ఇటీవలే వ్యాఖ్యాన చక్రవర్తి కొలచల మల్లినాథ సూరిపై అనువాద రూపకమైన వారి గ్రంథాన్ని చదివాను. ఈమెయిల్‌లో చదవటం వలన కొంచెం ఆలస్యం అయింది. ఉయ్యూరులో "సరసభారతి" అనే సంస్థను స్థాపించి, కవులను రచయితలను వారి గ్రంథాలను ముద్రిస్తూ, సాహితీ సభలు జరుపుతూ అందరినీ ప్రోత్సహిస్తూ, స్వయంగా రచనలు చేస్తూ ఉండటం ఆనంద దాయకం. సాధారణంగా తెలుగు సంస్కృతాలు బోధించే వారే రచనలు చేస్తారని లోకం భావిస్తుంది. కానీ ఇతర వృత్తులలో ఉన్నవారు గూడా సాహిత్యాధ్యయనం చేసి, రచనలు కూడా చేస్తారనేది నిర్వివాదం. వల్లూరు వెంకటేశ్వర్లు గారు, శ్రీనివాసరావు గారు వ్యాకరణ గ్రంథాన్నీ, పూర్వ గాథాలహరి వ్రాశారు. మచ్చుకి ఒకరిద్దరి పేర్లు చెప్పానే గానీ చాలామంది ఉన్నారు. మన గబ్బిటవారు కూడా వృత్తిరీత్యా విజ్ఞాన శాస్త్రంలో ఉపాధ్యాయులుగా పని చేశారు. ప్రవృత్తి రీత్యా గ్రంథ రచయితలు. చైతన్యంగా జీవించుటకు వయోభారం ఆటంకంగాదని నిరూపిస్తూ సమాజంలో చైతన్య దీపం వెలిగిస్తున్నారు. సాహిత్యంగానే గాక, విజ్ఞాన శాస్త్రజ్ఞులపై రచనలు చేశారు.

ఇక ఈ పుస్తకము విషయము. మల్లినాథుడు సర్వ శాస్త్రాలలో దిట్ట. ఈ

శ్లోకమే అందుకు ఉదాహరణ -

శ్లోకం- "వాణీం కాణ భుజీ మజీ గణ దవాసీచ్చ వైయాసకీం
అన్తస్తంన్త్ర మరంస్త పన్నగగవీ గుంఫ్యేషు చాజాగరీత్
వాచామాచకలద్రహస్య మఖిలం యశ్చాక్ష్య పాదస్ఫురాం
లోకే భూద్యదుపజ్ఞ మేవ విదుషాం సౌజన్య జన్యం యశః"

మల్లినాథునికి హరిహరా భేదం లేదు అన్నారు. ఈ భేదం కాళిదాసుకు కూడా లేదు. మల్లినాథుని విషయంలో లోకంలో గాథలున్నాయి. అలాగే దండి కాళిదాసు మొదలైనవారి పై గూడా ఎన్నో కథలున్నాయి. భోజ ప్రబంథంలో కూడా ఉన్నాయి. ఇవి ఏవీ యదార్థాలు గావు. శ్రీ పి.జి.లాల్యే శ్రీ ప్రభునాథ ద్వివేదీ గార్లు చెప్పిన విషయాలు అనువదింప బడ్డాయి. ఇంకా సమాచారం సేకరించారు మన గబ్బిటవారు. అలంకార సూక్ష్మ భేదాలు, శాస్త్రాలలో ఉన్న విషయాలు మల్లినాథుడు వివరించిన తీరు చూశాక సంస్కృతం తెలిసినవారికి ఆయన వ్యాఖ్యానాలు ఆమూలాగ్రం చదవాలనిపిస్తుంది. శ్రీకంఠ శర్మవ్యాసం నుండి లాల్యే గారి వచనాలు కూడా ఉదహరింపబడటం విశేషం.

"తార్కిక రక్ష"లో ప్రమాణాలు అవే వరుసలో ఎందుకు చెప్పబడ్డాయి అనే దానిని మల్లినాథుడు సహేతుకంగా సమర్థించాడని తెలుపబడింది. ఈ స్వల్ప గ్రంథము మల్లినాథుని అనేక శాస్త్ర గ్రంథ పాండిత్య గరిమను విద్యావేత్తల దృష్టికి తీసుకు రావటానికి చేసిన ప్రయత్నము అని లాల్యేగారు తెలిపారన్నారు. అయితే మల్లినాథుని గూర్చి సంస్కృతాంగ్ల పండితుల దృష్టికి తెచ్చినది లాల్యే గారయితే, ఆంధ్రుల దృష్టికి తెచ్చినది శ్రీ గబ్బిట దుర్గా ప్రసాద్ గారే. తెలుగువారి ప్రతిభ ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు తెలిసింది గాని, ఇంతవరకు తెలుగు వారికి తెలియలేదు. ఆ లోటు తీర్చారు శ్రీ గబ్బిట వారు. మెదక్ జిల్లాలో మల్లినాథుని జన్మస్థలంలో వారి విగ్రహాన్ని కూడా స్థాపించే ప్రయత్నాలు సాగుతున్నాయని కొద్దికాలం క్రితం పత్రికలలో చదివాను. ఆ ప్రయత్నాల విషయం తెలియరాలేదు.

"ఆంధ్రత్వమాంధ్ర భాషా చ నాల్పస్య తపసః ఫలం" అన్న శ్రీమాన్ అప్పయ్య దీక్షితుల వారి మాట మల్లినాథ సూరిని గూర్చి విన్నప్పుడు గుర్తుకొస్తుంది. ఇప్పటికే ఈ గ్రంథం తెనుగులోనికి అనువదింపబడి యుండవలసింది. దీనిని వెలుగులోనికి తెస్తున్న శ్రీ గబ్బిట దుర్గాప్రసాద్ గారు అభినందనీయులు. పుస్తకంలో విషయాలు నేను చెప్పటం దేనికి? పాఠకులు చదివి అభినందిస్తారు. శుభమ్.

**- నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రి**

శార్వరి పుష్యబహళ తృతీయ ఆదివారం 31-01-21.

# వినయాంజలి

## - పుట్టపర్తి నాగపద్మిని



కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు..అని ఏదో సినిమా పాటలో విన్నట్టు గుర్తు. దుర్గాప్రసాద్ గారిని చూస్తే, 'కొందరు వ్యక్తులు, పుట్టుకతో యువకులు' అని కూడా అనాలనిపిస్తుంది. ఈ మాటలకు స్ఫూర్తి దుర్గాప్రసాద్ గారి అవిశ్రాంత సాంస్కృతిక సేవా కార్యదక్షత అనే చెప్పాలి.

దుర్గాప్రసాద్‌గారి వలే, ఏ వయసులోనైనా నిత్య నూతనోత్సాహాన్ని కాపాడు కోవటానికి కావలసిన దినుసులేమిటి? ఈ లక్షణాలు ఏవయా అని ప్రశ్నించుకుంటే, అవి, ఒకటి, నిత్యమూ ఏదో కొత్త విషయాన్ని నేర్చుకోవాలనే అభిలాష. రెండవది, మనపై మనకు నమ్మకం. మూడవది, అతి ముఖ్యమైనది, గతాన్ని గుర్తుంచుకుని, ముందడుగు వేయటం. చివరిదైనా, చిరకాలం గుర్తుంచుకోవలసినది – మనల్ని మనమే బలహీనులమనుకోకుండా, మానసిక శక్తియుక్తులను సదా కాపాడుకోవటం – స్థూలంగా ఇవే అని పెద్దలంటున్నారు.

నిజానికి జీవన సార్థక్యానికి కూడా యీ లక్షణాలు బాగా అవసరమని కూడా అనుభవజ్ఞులైన గబ్బిట దుర్గాప్రసాద్ గారి వంటి నిత్య యవ్వనులు మనకు ఇటువంటి బృహత్ కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్న సత్యం.

దుర్గాప్రసాద్ గారితో నా పరోక్ష, ప్రత్యక్ష పరిచయాల వయసు కనీసం

50 సంవత్సరాలేమో! 1970 ప్రాంతాలలో, మా అయ్యగారు పుట్టపర్తి వారి శివతాండవ కావ్యం గురించి చాలా విశ్లేషణాత్మక వ్యాసం వ్రాసే సంకల్పంతో వారు, చక్కటి వ్యాసం వ్రాశారు. ఆంధ్రప్రభ సాహిత్యానుబంధంలో చాలా పెద్ద వ్యాసంగా ప్రచురితమైంది. దాన్ని నేను భద్రపరచి వుంచాను.

తరువాత, కొద్ది విరామం తరువాత, మళ్ళీ వారి దర్శన భాగ్యం కలిగింది. సాహిత్యోపాసన గురించి విచార వినిమయాలు జరిగాయి. పుట్టపర్తి వారి పుత్రికగా నాపట్ల వారికున్న ఆదరాభిమానాలు, వర్ణనాతీతాలు. విశిష్ట పాండితీ విభూషితులైన వారి పరిచయం నాకు లభించటం వల్ల నేనూ గర్విస్తున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. స్వర్ణంలో పొదగబడిన గాజుముక్క స్వర్ణం వలెనే కాంతులీనుతుంది. 'కాచ: కాంచన సంసర్గాత్ దత్తే మారకతీం ద్యుతిం..' కాబట్టి, వారు కూడ ఎంతో సహృదయంతో, నాకు కూడ ఇలా అభిప్రాయాలు వ్రాసే అవకాశాలు కల్పిస్తూ అనుగ్రహిస్తూ ఉంటారు. ధన్యాస్మి!!

మాఘే మేఘే గతం వయ: - అయ్యగారి నోట ఎన్నోసార్లు మల్లినాథ సూరి సంస్కృత పాండితీద్యుతి గురించి విన్నాను. ఇప్పుడు గబ్బిట వారి యీ గ్రంథంలో వారు ఎంతో శ్రమించి క్రోడీకరించి, విశ్లేషించిన విషయాలు, నిజంగా తదుపరి తరాలవారికి కరదీపికలు.

పండిత వంశానికి చెందిన మల్లినాథ సూరి పూర్వీకుల కీర్తికి మరిన్ని సొబగులు దిద్ది, సంస్కృత కావ్యాలకు ఏకైక వ్యాఖ్యాన చక్రవర్తిగా ధృవతారగా వెలిగిపోతుండటానికి కారణాలు, యీ గ్రంథంలో హేతుబద్ధంగా గబ్బిటవారు అక్షరీకరణం చేశారు.

వారి జీవితం గురించి కన్నడ, తెలుగు ప్రాంతాల్లో వ్యాప్తిలో ఉన్న పిట్టకథలలో 'ముసల: కిసలాయతే?' 'రామవైరి భగినీవ రాజతే!!' వంటివి, ఆసక్తికరంగా ఉన్నాయి. వివిధ శీర్షికలతో మల్లినాథులవారు వెలయించిన వ్యాఖ్యలలో వారి వైదుష్యం వెల్లివిరిసిన తీరును వివరించటం అద్భుతావహం. అన్ని సిద్ధాంతాలలోనూ సమాన సాధికారత ఉన్న మహా మహోపాధ్యాయగా వారందుకున్న కీర్తి కిరీటాలకు ప్రమాణం. ఇప్పటిదాకా వారి స్థానాన్ని

కదిలించగలిగే సత్తా ఉన్న వ్యాఖ్యాకారుడు మరొకరు ఉండకపోవటమే!!

అన్వయ వ్యాఖ్య, సాకాంక్ష వ్యాఖ్య, లఘువ్యాఖ్య, గచ్ఛద్వ్యాఖ్య, టిప్పణి – వీటి గురించి అదనపు సమాచారం వంటి అల్పజ్ఞులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

తాము వ్రాసే ప్రతివాక్యమూ సాహిత్యమే అని సంబరపడుతున్న నేటి కలం వీరులందరికీ "ఇది కాదు సాహిత్యమంటే! నిజమైన సాహిత్యమంటే శబ్దార్థ గుణాలంకార రస భావ వివిధ శాస్త్ర విషయ సంహితం సుమా!" అని మల్లినాథ సూరి రచనా వైదుష్య నేపథ్యంలో హిత వాక్కు చెప్పిన గబ్బిటవారికి నమశ్శతాని!!

ఎంతో శ్రమకోర్చి, దుర్గాప్రసాద్ గారు రచించిన యీ గ్రంథం, ప్రతి సాహిత్యాభిమానీ కొని చదివి, భద్రపరచుకోవలసిన పరిశోధనాత్మక రచన.

మెతుకు సీమ మెదక్ వాసిగా మల్లినాథ సూరి గురించి శ్రీమాన్ గబ్బిట దుర్గా ప్రసాద్ గారు వెలయించిన యీ గ్రంథం, సాహిత్యానుశీలకులకు నిత్య పఠనీయం.

వారికి అన్నివిధాలా సహకరిస్తున్న వారి శ్రీమతి గారికీ, వారి కుటుంబ, సాహితీ కుటుంబ సభ్యులందరికీ, తెలుగు సాహిత్యం ఋణపడే ఉంటుంది.

అనేకానేక వినయాంజలులతో...

**– పుట్టపర్తి నాగపద్మిని**



"వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి మనీష" గ్రంథప్రాయోజకులు, సౌజన్యశీలి, సహృదయులు, ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ

**జననం-విద్యాభ్యాసం:** శ్రీ మైనేని గోపాల కృష్ణ గారు కృష్ణా జిల్లా ఉయ్యూరుకు సమీపంలోని కుమ్మమూరు గ్రామంలో శ్రీ మైనేని వెంకట నరసయ్య, శ్రీమతి సౌభాగ్యమ్మ దంపతులకు 10-1-1935న ఆరవ సంతానంగా జన్మించారు. వీరి అన్నగార్లు స్వర్గీయ సూర్యనారాయణ, స్వర్గీయ తాతయ్య అనే రాజశేఖర్, అక్కయ్యలు శ్రీమతి అన్నపూర్ణాదేవి, స్వర్గీయ శ్రీమతి కనక దుర్గాదేవి, శ్రీమతి భారతీదేవి. చెల్లెళ్ళు శ్రీమతి హేమలతా దేవి, శ్రీమతి సత్యవాణి. బాల్యంలోనే పిల్లల చదువుకోసం తండ్రిగారు కుటుంబాన్ని ఉయ్యూరుకు మార్చారు. ప్రాథమిక విద్యను గోపాలకృష్ణగారు కీ.శే. కోట సూర్యనారాయణ శాస్త్రి గారి వద్ద నేర్చారు. కోట మాస్టారు అంటే మైనేని వారికి అమితమైన గౌరవం భక్తి. వారి పేరు చెబితే పులకించి పోతారు.. 1950 వరకు తాడంకి స్కూల్‌లో చదివి ఎస్.ఎస్.ఎల్.సి. పాసై, తరువాత విజయవాడ ఎస్.ఆర్.ఆర్. కాలేజిలో ఇంటర్ చదివి 1954లో ఉత్తీర్ణులయ్యారు. కొంతకాలం నాటకాలు, సోషలిస్ట్ పార్టీ సభలతో కాలేజీకి దుమ్మా కొట్టారు.. బెజవాడ హోటల్ వర్కర్స్ యూనియన్‌తో చేరి, వర్కర్ల జీవన పరిస్థితులను మెరుగు పరచటానికి వారిని యాజమాన్యం గౌరవంగా చూడటానికి కృషి చేశారు.

**ఉన్నత విద్య-వివాహం-మొదటిసారి అమెరికా ప్రయాణం**

1953-54లో ఉయ్యూరులో డ్రమాటిక్ అసోసియేషన్ స్థాపించి ఆత్రేయ గారి యెన్.జి.వో నాటికను ప్రాక్టీస్ చేశారు. 1955-58 కాలంలో విశాఖ ఆంధ్ర విశ్వ

విద్యాలయంలో ఫిలాసఫీ మెయిన్ సబ్జెక్ట్‌గా ఎడ్యుకేషనల్, సోషల్ అండ్ చైల్డ్ సైకాలజీ మైనర్ సబ్జెక్ట్‌లుగా తీసుకొని చదివి 1959లో ఏం.ఏ.సెకండ్ క్లాస్‌లో పాసైనారు. 1960లో గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా నల్లూరు గ్రామవాసి కీ.శే. పరుచూరి భావ నారాయణ చౌదరి, శ్రీమతి రత్న మాణిక్యమ్మ దంపతుల కుమార్తె శ్రీమతి సత్యవతిని వివాహం చేసుకొన్నారు. 1960–61లో అమెరికా వెళ్లి మిన్నియా పోలీస్‌లోని మిన్నెసోటా యూనివర్సిటిలో ఎడ్యుకేషన్ సైకాలజీ, స్టాటిస్టిక్స్‌లో కొంత కోర్సు వర్క్ చేశారు. గోపాల కృష్ణగారు 1961–62లో మాడిసన్‌లోని విస్కాన్సి విశ్వ విద్యాలయంలో ఇండియన్ స్టడీస్‌కు అనుబంధంగా ఉన్న తెలుగు గ్రంథాలను కేటలాగ్ చేయటానికి సహాయపడుతూ, కొన్ని లైబ్రరీ కోర్సులు పూర్తి చేశారు.. 1962లో ఇండియా తిరిగి వచ్చి కొంతకాలం చిరు ఉద్యోగాలు చేస్తూ, కొంతకాలం నిరుద్యోగిగా ఉంటూ, కొంతకాలం ఉయ్యూరు కే.సి.పి.లో అతి చిన్న ఉద్యోగం చేసి, స్థిరమైన రాబడి లేక కుటుంబాన్ని పోషించలేక ఇబ్బంది పడుతూ మంచి రోజుల కోసం ఎదురు చూస్తూ 1968 వరకు ఆరేళ్ళు గడిపారు.

**తలపు తట్టిన అదృష్టం లైబ్రరీ సైన్స్ కోర్స్**– ఉద్యోగం అదృష్టం తలుపు తట్టగా 1969లో అమెరికా వెళ్లి టెన్నేసిలో లైబ్రరీ సైన్స్‌లో ఎం.ఎస్. చేసి, అందరి ఆదరాభిమానాలు పొంది డిగ్రీ తీసుకొని సంతృప్తి చెందారు. సుమారు ఏడేళ్ళు పడిన మానసిక వేదనకు, శారీరక శ్రమకు విముక్తి కలిగింది. కోర్సులో ఉండగానే కెంటకీలోని లూవిల్ యూని వర్సిటిలో కేటలాగర్ అండ్ ఇన్ స్ట్రక్టర్ ఇన్ లైబ్రరీ సైన్స్‌కు ఎంపికై, పదవీ బాధ్యతలు చేబట్టారు. అమెరికన్ లైబ్రరి ఆఫ్ కాంగ్రెస్, న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరి, ఇతర విశ్వ విద్యాలయాల లైబ్రరీలను సందర్శించారు. మెషీన్ రీడబుల్ కేటలాగింగ్‌కు ఇన్ హౌస్ ట్రెయినింగ్ ఇచ్చారు. ఆంగ్లో అమెరికన్ కేటలాగింగ్ రూల్స్‌పై వర్క్ షాప్ నిర్వహించారు. ఆబ్ స్ట్రాక్ట్ ఆఫ్ అకడేమిక్ ప్లాన్ అండ్ బిల్డింగ్ ప్రోగ్రాంకు సహకరించారు. లాంగ్ రేంజ్ బడ్జెట్, పర్సనల్ అండ్ రిసోర్సెస్ ప్రొజెక్షన్‌కు సహాయకుడిగా సేవలందించారు. యూనివర్సిటి ఆఫ్ లూయీ విల్ లైబ్రరి సిస్టంకు టెక్నికల్ సిస్టం అందించటంలో ప్రముఖ పాత్ర పోషించారు. మైనేనిగారి బాస్ ప్రోత్సాహంతో కేటలాగింగ్ కన్సల్టెంట్‌గా 1974 నుంచి 76 వరకు రెండేళ్ళు యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్ట్ నాక్స్ లైబ్రరీ, నేషనల్ ఆర్కైవ్స్, సన్స్ ఆఫ్ అమెరికన్ రివల్యూషన్‌లో 1976–78 వరకు సలహాదారుగా, కెంటకీలోని లూయీ విల్‌లో ఉన్న లైబ్రరీ ఆఫ్ వరల్డ్ ఫెయిత్ సెంటర్‌లో

1980–82 వరకు ఎంతో సంతృప్తిగా సేవలందించారు. తనపై బాస్‌కున్న నమ్మకానికి ఎంతో కృతజ్ఞత చూపిస్తారు శ్రీ గోపాలకృష్ణ, పై ఉద్యోగులచేత ప్రశంసలు, సహోద్యోగుల చేత ఆత్మీయ మిత్రులుగా అభినందనలు పొందారు. 1997లో అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ స్పెషల్ అసిస్టంట్ టు యూనివర్సిటి లైబ్రేరియన్‌గా పదవీ విరమణ చేశారు.

కుటుంబం మొదటి నుండి సత్యం ధర్మం న్యాయంలపై మక్కువ ఉన్న గోపాల కృష్ణ గారు కెంటకీ సదరన్ బాప్టిస్ట్ దియలాజికల్ సెమినరి, ముర్రె స్టేట్ యూనివర్సిటీలలో హిందూ ధర్మంపై ప్రసంగాలు చేశారు. లూయీవిల్ యూనివర్సిటిలో రెలిజియన్ స్టడీ డిపార్ట్‌మెంట్ ఆహ్వానంపై బౌద్ధ ధర్మంపై దార్మికోపన్యాసమిచ్చి అందరి మన్ననలు అందుకొన్నారు. అతిథులను గౌరవంగా ఆదరించటం, బాధితులకు సానుభూతి సహ వేదనలను చూపటం మైనేని వారికి తలిదండ్రుల నుండి సంక్రమించిన గొప్ప సుగుణం. గోపాలకృష్ణ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు శ్రీ కృష్ణ, కోడలు శ్రీమతి రమ. మనుమరాళ్ళు చి. శ్రేయ, సెరీన. చిన్న కుమారుడు శ్రీ రవి. కోడలు శ్రీమతి కవిత. మనుమడు చి. కిరణ్. మనుమరాళ్ళు చి. రియా, కరీనా. మన సాంప్రదాయం ప్రకారం వివాహాలు చేసుకొని సంతానం పొంది, అమెరికాలోనే తాము ఎంచుకొన్న వృత్తిలో రాణిస్తూ, తలిదండ్రులను కనిపెడుతూ ఆదర్శంగా ఉంటూ సంతోష పెడుతున్నారు. గోపాలకృష్ణ గారు భార్య శ్రీమతి సత్యవతి గారితో అనుకూల దాంపత్యం వలన సుఖ సౌఖ్య ఆనందమయ జీవితాన్ని గడుపుతున్నారు.

**ఉయ్యూరుపై అభిమానం-వితరణ:** అమెరికాలో ఉన్నా, గోపాలకృష్ణ గారికి ఉయ్యూరుపై అభిమాన, మమకారాలు ఏ మాత్రమూ తగ్గలేదు. ఇక్కడి విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే ఉంటారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఏర్పడిన ఉయ్యూరు ఏ.సి. లైబ్రరీకి వారి తలిదండ్రులు కీ.శే. మైనేని వెంకట నరసయ్య, శ్రీమతి సౌభాగ్యమ్మగార్ల పేరు మీద 5 లక్షల రూపాయలు భూరి విరాళం ఇచ్చి మరో లక్ష రూపాయల విలువైన రిఫరెన్స్ గ్రంథాలను బహూకరించి, లైబ్రరీ ప్రారంభోత్సవ సభకు మరో లక్ష రూపాలు ఖర్చు చేసి ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం కృష్ణా విశ్వ విద్యాలయానికి ఇరవై వేలరూపాయలు, భగవద్గీతఃలో రాణిస్తున్న చి.మాదిరాజు బిందు దత్తశ్రీకి ఉన్నత విద్యాభ్యాసం కోసం 15 వేల రూపాయలు, ఉయ్యూరులో నిర్మించిన హిందూ స్మశాన వాటిక-స్వర్గపురిని ఆధునీకరించి, అభివృద్ధి చేస్తున్న ఉయ్యూరు రోటరీ క్లబ్ వారికి 25 వేలరూపాయలు సరసభారతి ద్వారా అంద జేసిన వదాన్యులు.

**పెద్దల యెడ గౌరవం**

పెద్దలను ఎలా గౌరవించాలన్నది గోపాల కృష్ణ గారిని చూసి మనం నేర్చుకోవాలి ప్రపంచ ప్రసిద్ధ ఆర్ధికవేత్త, ఉయ్యూరు వాసి అమెరికాలో ఉంటూ, ప్రస్తుతం హైదరాబాద్‌లో భార్యతో నివసిస్తున్న, ఇటీవలే మరణించిన డా. శ్రీ ఆరిగపూడి ప్రేంచంద్ గారిని 2008లో ఉయ్యూరు రప్పించి, ఖర్చు అంతా తామే భరించి వారికి మాతో ఘన సన్మానం చేయించి తమ గౌరవాన్ని మిత్ర ధర్మాన్నీ చాటుకున్నారు.. బౌద్ధ ధర్మ ప్రచారకులు శ్రీ అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి గారికీ అలాగే గొప్ప సన్మానం మాతో చేయించారు. బాపు-రమణలు అంటే గోపాలకృష్ణ గారికి అమితమైన ఆరాధనా భావం. వారిద్దరితో గొప్ప పరిచయమున్నవారు కూడా. తరచూ వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫోన్ సంభాషణలు జరిపేవారు. ఆ స్నేహ జంట మరణం తర్వాత 'బాపు-రమణ స్మారక నగదు పురస్కారం' మొదటిసారిగా ఏర్పాటు చేసి, ప్రముఖ కథకులు, కథ కోసం అవిశ్రాంతంగా జీవితాన్ని అంకితం చేసిన శ్రీ వేదగిరి రాంబాబు గారికి అయిదు వేలు, ప్రఖ్యాత చిత్రకారులు కవి రచయితా విమర్శకులు శ్రీ శీలా వీర్రాజు గారికి పది వేల రూపాయలు సరసభారతి ద్వారా అందజేయించి తమ సాహిత్య, చిత్రలేఖన అభిమానాన్ని నిరూపించారు. ప్రముఖ కథకులు శ్రీ కాళీపట్నం రామారావుగారు ఉత్తరాంధ్ర శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న 'కథ నిలయం'కు 15 వేల రూపాయలు, ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువులు, సాహిత్య, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమ నిర్వాహకులు స్వర్గీయ సద్గురు శివానందమూర్తి గారి 'సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్‌కు' 11,116 రూపాయలు సరస భారతి ద్వారా అంద జేసిన సంస్కారి గోపాలకృష్ణ గారు. "ఇండియన్ పికాసో" అని అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన కృష్ణాజిల్లా గుడివాడ వాసి, అమెరికాలో స్థిరపడిన 'నైరూప్య చిత్రకారులు' తనకు అమెరికాలో చిర పరిచితులు పద్మశ్రీ ఎస్.వి. రామారావు గారికి సరస భారతి, స్థానిక శ్రీనివాస విద్యా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో 1-9-2016న ఆ కాలేజీ సెమినార్ హాల్‌లో శాసనమండలి సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్ధుల సమక్షంలో ఘనసన్మానం చేయించి శ్రీరామారావు గారికి 11,116 రూపాయలు నగదు కానుక సరసభారతి ద్వారా అందింప జేసిన కళాప్రియులు. అమెరికాలో ఉంటూ, మైనేనిగారు ఇలాంటి మహత్తర కార్యక్రమాలు సరసభారతి ద్వారా చేయిస్తున్న సత్కారాలు, సత్కార్యాలూ.

**జీవిత మార్గదర్శికి ఉత్తమోత్తమ సత్కారం**: మైనేని గోపాలకృష్ణ గారు తమ జీవితానికి

మార్గదర్శి, స్నేహితులు, ఆత్మీయులు అయిన తెనాలి లాయర్ శ్రీ కోగంటి సుబ్బారావు గారికి 11-1-2015న నభూతోగా సరసభారతి చేత ఉత్తమోత్తమమైన సన్మానం చేయించి, ఆ కుటుంబంలోని వారందరికీ నూతన వస్త్రాలు కొనిపించి అందజేయించి నేను రాసిన, మైనేనిగారి స్పాన్సర్ షిప్‌తో సరసభారతి ప్రచురించిన 'దర్శనీయ దైవ క్షేత్రాలు' గ్రంథాన్ని శ్రీ సుబ్బారావు గారికి అంకితమిప్పించి, తమ జన్మ ధన్యమైందని కృతజ్ఞతలు తెలియజేసుకొని, అందరికీ కమ్మని విందు భోజనం ఏర్పాటు చేయించి, మొత్తం కార్యక్రమాన్ని 'లైవ్ టెలికాస్ట్' చేయించి అమెరికాలో చూసి పరవశించి, ఈ మొత్తం భారీ కార్యక్రమానికి ఖర్చు మొత్తం తామే భరించిన సజ్జన హృదయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ గారు.

**అత్యంత గురు భక్తి ప్రదర్శనం**: ఎప్పుడో సుమారు 75 ఏళ్ళక్రితం తనకు ప్రాథమిక విద్య నేర్పిన గురుదేవులు బ్రహ్మశ్రీ కోట సూర్యనారాయణ శాస్త్రి గారిని మర్చిపోకుండా, వారి కుమారుల చిరునామాలు సేకరించి, ఫోన్లో మాట్లాడి 5-9-2015 ఉపాధ్యాయ దినోత్సవం నాడు వారందరినీ సకుటుంబంగా ఆహ్వానించి, అందుబాటులో ఉన్న ఫోటో ఆధారంగా గురువు గారి తైలవర్ణ చిత్రపటాన్ని ప్రముఖ ఆర్టిస్ట్, హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫీసర్ మా బావమరది శ్రీ టి.వి.ఎస్.బి.శాస్త్రి (ఆనంద్)తో చిత్రింప జేసి, శాసనమండలి సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్‌చే ఆవిష్కరింపజేయించి, మచిలీపట్నానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీమతి సింగరాజు కల్యాణి శ్రీమతి కాళీపట్నం ఉమా గార్లచే సంగీత కచేరి చేయించి, గురుపూజోత్సవంగా ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ వేదాంతం రాధేశ్యాం గారికి నగదు పురస్కారంతో సన్మానం చేయించి, అతిదులందరికీ నూతన వస్త్రాలు ప్రదానం చేయించి, కమ్మటి విందు భోజనం ఏర్పాటు చేయించి, మొత్తం ఖర్చు అంతటినీ తామే భరించి కార్యక్రమం మాత్రం సరసభారతి చేత చేయించి, ఆ కీర్తి సరసభారతికి దక్కితే తనకు దక్కినట్లుగా భావించి, కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయించి, అమెరికాలో చూసి తన్మయత్వం చెంది తన జన్మ చరితార్థమైందని సంతృప్తి చెందిన ఆదర్శ వ్యక్తి, కీర్తి కోసం ప్రాకులాడని శ్రీ గోపాలకృష్ణ గారు.

తమ ప్రియతమ గురుదేవులు కీ.శే. బ్రహ్మశ్రీ కోట సూర్యనారాయణ శాస్త్రి గారి స్మారక నగదు పురస్కారం ఏర్పాటుచేసి, ఇద్దరు పేద, ప్రతిభగల విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు అందజేయించిన గురుభక్తి పరాయణులైన వదాన్యులు. 2015, 2016, 2017లలో జరిగిన ఈ గురుపూజోత్సవాలను చూసి, ప్రేరణ పొందిన

గురుపుత్రులు, కోట సోదరులైన శ్రీ కోట చంద్రశేఖరశాస్త్రి, శ్రీ సీతారామాంజనేయులు, శ్రీ గాయత్రి ప్రసాద్ గార్లు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పేద ప్రతిభగల విద్యార్థినికి తమ తలిదండ్రులు బ్రహ్మశ్రీ కోట సూర్యనారాయణ శాస్త్రి, శ్రీమతి సీతమ్మ దంపతుల పేరిట స్మారక నగదు పురస్కారం 10 వేల రూపాయలను తాము స్వయంగా పాల్గొని తమ చేతుల మీదుగా రెండేళ్ళు అందజేసి, ఇక ముందు కూడా ఇస్తామని వాగ్దానం చేసి, అలా ఇస్తూ నగదు బహుమతిని 20 వేల రూపాయలకు పెంచి పేద ప్రతిభగల బ్రాహ్మణ విద్యార్థినికి 10 వేలు, అలాగే విద్యార్థికి 10 వేల రూపాయలు గత రెండు సంవత్సరాలుగా అందజేస్తూ, ఉన్నత విద్యాభ్యాసానికి గొప్ప ప్రోత్సాహం కల్పిస్తున్నారు. ఇదంతా మైనేని వారి గురుభక్తి ప్రేరణా ఫలితమే. కోట గురువరేణ్యులు నాకూ ప్రాథమిక విద్యా గురువులే. నేనేమీ ప్రత్యేకంగా చేయలేకపోయినా సరసభారతి ద్వారా వారి సేవా కార్యక్రమాలు నిర్వహించే అదృష్టం మాత్రం దక్కింది. నేను రాసి, సరసభారతి ప్రచురించిన 'ఊసుల్లో ఉయ్యూరు' అనే నా 75 ఏళ్ళ జ్ఞాపకాల పుస్తకాన్ని శ్రీ కోట గురుపుత్రుల అనుమతితో, మైనేని వారి ఆశీస్సులతో బ్రహ్మశ్రీ కోట సూర్య నారాయణశాస్త్రి, శ్రీమతి కోట సీతమ్మ దంపతులకు అంకితమిచ్చి శ్రీ శార్వరి 'కరోనా కోవిడ్' ఉగాది వేడుకలలో ఆవిష్కరింపజేసి, నా ఋణం వీసమెత్తు తీర్చుకొన్నాను.

**సరస భారతికి ఆత్మీయులు:** సరస భారతికి పరమ ఆత్మీయులైన శ్రీ గోపాలకృష్ణ గారు తాము స్పాన్సర్‌గా ఉండి, నా రచనలు, సరసభారతి ప్రచురణలు అయిన 1) సిద్ధ యోగి పుంగవులు 2) మహిళా మాణిక్యాలు 3) పూర్వాంగ్ల కవుల ముచ్చట్లు 4) దర్శనీయ దైవ క్షేత్రాలు 5) గ్రంథాలను వరుసగా తమ తల్లిగారు కీ.శే. శ్రీమతి మైనేని సౌభాగ్యమ్మ గారికీ, తమ ప్రియతమ అర్ధాంగి శ్రీమతి మైనేని సత్యవతి గారికి, తమ బావగారు డా. రాచకొండ నరసింహశర్మ, ఎం.డి. గారికీ, తనకు మార్గదర్శి, మెంటార్ అయిన శ్రీ కోగంటి సుబ్బారావు గారికీ అంకితమిప్పించి, వారిపై తమకున్న గౌరవ, ఆత్మీయ అనురాగాలను, కృతజ్ఞతను చాటుకొన్న ఉదార హృదయులు మైనేని వారు. ఎన్నిసార్లు నేను వారికి పుస్తకం అంకితం ఇద్దామని ప్రయత్నించినా, కాదని పైన పేర్కొన్నవారికి అంకితం ఇచ్చేట్లు చేశారు. అందుకనే వారికి తెలియకుండా, చెప్పకుండా 'గీర్వాణ కవుల కవితా గీర్వాణం'-1 మొదటి భాగం అనే బృహత్ గ్రంథాన్ని శ్రీ గోపాలకృష్ణ గారికి 'ఆన్‌లైన్' అంకితమిచ్చి నేనూ నా ఋణం తీర్చుకొన్నాను. ఈ పుస్తకాన్ని అమెరికాలో ఉంటున్న వారి మేనకోడళ్ళు మేనల్లుళ్ళు స్పాన్సర్ చేసి సరసభారతి ద్వారా ముద్రింపజేయించి తమ ప్రియతమ 'కృష్ణ మామ' ఆదరాన్నీ ఆశీస్సులను అందుకొన్నారు.

నాపై మైనేని వారికి అమితమైన ఆత్మీయత ఉంది. 2004లో వారి తలిదండ్రుల పేరిట ఉయ్యూరులో ఏర్పాటు చేసిన దక్షిణ భారతంలోనే మొట్టమొదటి ఎ.సి.శాఖా గ్రంథాలయం ప్రారంభోత్సవ సమయంలో వారు ఉయ్యూరు వచ్చినప్పుడు నాకు మొదటిసారిగా పరిచయమయ్యారు. అప్పటినుంచి మా మైత్రి కొనసాగుతూ ఉంది నేను తప్పక చదవాలని ఎన్నెన్నో అమూల్య గ్రంథాలను కొని పోస్ట్‌లో పంపుతూనే ఉన్నారు. నా పుట్టిన రోజు పండుగనాడు, గీర్వాణం ఆవిష్కరణ రోజున వారు అందజేసిన బహుమానాలు అమూల్యమైనవి. నేనెప్పుడూ ఋణం తీర్చుకోలేనివి. గోపాలకృష్ణ గారి అనురాగ ఆత్మీయాతలకు కృతజ్ఞతలు. 2012లో మా దంపతులం అమెరికాలో మా అమ్మాయి శ్రీమతి విజయలక్ష్మి, అల్లుడు శ్రీ కోమలి సాంబావధాని కుటుంబం ఉంటున్న నార్త్ కారోలీనా షార్లెట్‌కు వెళ్ళినపుడు, మూడురోజుల పర్యటనగా మైనేని వారు ఉంటున్న అలబామా రాష్ట్రంలోని హంట్స్ విల్‌కు వెళ్ళి, మైనేని దంపతుల ఇచ్చిన అనితర సాధ్య ఆతిధ్యాన్ని పొంది వారితో, వారి అబ్బాయి శ్రీ కృష్ణ కుటుంబం, అక్కడి తెలుగు సంఘం అధ్యక్షులు డా. ద్రోణవల్లి రామమోహనరావు మొదలైనవారితో గడిపటం, అక్కడ మైనేని దంపతులకున్న పేరు ప్రఖ్యాతులు స్వయంగా చూసి మహదానందం పొందాను.

దైవ భక్తి, పెద్దల యడల గౌరవం, సనాతన ధర్మంపై అభిమానం, ఆచరణలో శుద్ధ మనస్కత, సర్వ జన సౌభాగ్య చింతనాశీలం గ్రహించి శ్రీ ఎ.సి.పి.శాస్త్రి గారు ఇంగ్లీష్‌లో రాసిన 'ది మైండ్ ఆఫ్ గాడ్' పుస్తకాన్ని 'దైవ చిత్తం'గా నేను అనువదించగా దీనికి స్పాన్సర్ తానే ఉండాలి అని గట్టి పట్టుపట్టి ముందుకొచ్చిన గోపాలకృష్ణ గారికే అంకితం ఇవ్వాలని నేనూ శాస్త్రిగారు భావించి ఒప్పించి సరస భారతిపై వారికున్న ఆదరాభిమానాలకు నిదర్శనంగా మైనేని దంపతులకు అంకితమిచ్చాం. అలాగే 'గీర్వాణ కవుల కవితా గీర్వాణం'-2 రెండవ భాగానికి తామే స్పాన్సర్‌గా ఉంటామని ముందు నుంచి చెబుతున్న మైనేని గారు, దీన్ని కూడా అంకితం తీసుకోమని ఎంతగా బలవంతం చేసినా 'మిమ్మల్ని ఇంతటి వారిని చేసిన మీ తలిదండ్రులకు అంకితమివ్వటం మీ ధర్మం, విధి, నా అభిమతం, మీకు శ్రేయస్కరం' అని నాకు చెప్పి, ఒప్పించిన మానవీయమూర్తి, సంస్కార హృదయులు గోపాలకృష్ణ గారు. ఈ బృహత్ గ్రంథం సరసభారతి ద్వారా ముద్రణ పొందటానికి సకలసౌజన్య సహకారాలు అందజేసినందుకు శ్రీమైనేని గోపాలకృష్ణ శ్రీమతి సత్యవతి దంపతుల ఔదార్యానికి, సరసభారతిపై ఉన్న నమ్మక, విశ్వాసాలకు వినమ్రంగా కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను.

'ఆధునిక ప్రపంచ నిర్మాతలు-జీవితాలలో చీకటి వెలుగులు' అని నేను

అంతర్జాలంలో రాస్తున్నప్పుడే 708 పేజీల ఈమహా బృహత్ గ్రంథంకు కూడా తామే ప్రాయోజకులుగా ఉంటామని, నన్ను ఒప్పించి, తమ బావమరది, ప్రపంచ ప్రఖ్యాత స్టాటిస్టిక్స్ గణిత శాస్త్రవేత్త కీ.శే. డా. పరుచూరి రామకృష్ణయ్య గారికి అంకితమిస్తే సముచితంగా ఉంటుందని సూచించి, వారి కుటుంబ అనుమతిని కూడా పొంది సరస భారతి ద్వారా ప్రచురణచేయించటానికి కావలసిన ఆర్ధికాన్ని చాలాముందే ఇచ్చి సరస భారతిపై తమకున్న అపార ఆదరాన్ని, నమ్మకాన్నీ, సాహిత్యంపై మక్కువను తెలియ జేసిన ఆప్తులు శ్రీ మైనేని గోపాలకృష్ణ, వారికి అన్ని విధాలా తోడ్పడే అర్ధాంగి శ్రీమతి సత్యవతి గార్లకు వినయపూర్వక కృతజ్ఞతలు.

దీనితోపాటే నెట్‌లో నేను రాసిన 'గీర్వాణ కవుల కవితా గీర్వాణం'-3 మూడవ భాగం, 556 పేజీల ఉద్గ్రంథానికి, తమ రేపల్లె మిత్రులు ప్రస్తుతం అమెరికాలో నార్త్ కారోలీనాలోని రాలీ దగ్గర 'కారీ'లో ఉంటున్న విశ్రాంత ప్రొఫెసర్ డా. యల్లాప్రగడ రామమోహనరావు గారు స్పాన్సర్‌గా ఉంటారనీ అభ్యంతరం లేకపోతే హార్ట్ స్పెషలిస్ట్ లయిన రావుగారి అక్క బావగార్లకు అంకితం ఇస్తే బాగుంటుందని రావుగారి కోరిక అనీ నాకు చెప్పి ఒప్పించి, ముద్రణకు కావలసిన ధనం అందజేయించి స్నేహానికి ప్రతిరూపంగా నిలిచినవారు గోపాలకృష్ణగారు. 2017 మా దంపతులం అమెరికాకు వెళ్ళిన అయిదవ సారిగా షార్లెట్ వెళ్ళినప్పుడు రావుగారుండే రాలీ దగ్గరున్న 'కారీ' ఊరికి వెళ్ళి, వారి ఆతిధ్యం, వారి చెల్లెలు డా. శ్రీమతి సులోచన బావగారు డా. శ్రీ బండారు రాధాకృష్ణ మూర్తి దంపతుల, రావు గారమ్మాయి కుమారి శ్రీలక్ష్మి,ఆతిధ్యం పొంది అక్కడ వారంతా తెలుగు భాషా సంస్కృతులను ఏ విధంగా కాపాడుకొంటున్నారో స్వయంగా చూసి ఆశ్చర్య పోయాం. ఎక్కడున్నా మైనేనిగారు మిత్రత్వాన్ని అలా చక్కగా కాపాడుకొంటారు.

పై ఈ రెండు పుస్తకాల ఆవిష్కరణ రేపల్లెలో జరిపించాలని మైనేని, రామమోహన గార్ల కోరిక. అందుకు తగిన సకల ఏర్పాట్లు మైనేనిగారు అక్కడున్న తమ బావమరది గారి ద్వారా చేయించి మూడు అంతస్తుల ఎ.సి. కళ్యాణ మందిరాన్ని బుక్ చేయించి, సరసభారతి ఆధ్వర్యంలో చాలా పెద్ద ఎత్తున నిర్వహింప జేశారు. కవి సమ్మేళనం, స్థానిక రాజకీయ నాయకులు, సాహిత్యంలో లబ్ధ ప్రతిష్టులైన రచయితలను, ఆహ్వానింప జేసి, అందరికీ యధోచిత సన్మానాలు చేయించి, నగదు బహుమతులు అందించి, ఒక పెద్ద పెళ్లి వేడుక చేసినంత భారీగా నిర్వహింపజేసి గీర్వాణం-3, ఆధునిక ప్రపంచ నిర్మాతలు బృహత్ గ్రంథాలను అపురూపమైన రీతిలో అట్టహాసంగా ఆవిష్కరింపజేసి ఈ భారీ కార్యక్రమానికి అయ్యే ఖర్చు అంతా తామే భరించి, ఆ గౌరవాన్ని అంతటినీ సరస

భారతి దక్కేట్లు చేసిన నిష్కల్మష వినిర్మల మనస్కులు శ్రీ గోపాలకృష్ణగారు. ఎంత ఖర్చు అయి ఉంటుందో నేను సుమారుగా లెక్కవేస్తే నోరు వెళ్ళ బెట్టాల్సి వచ్చింది. అంతటి ఘనంగా కార్యక్రమం చేయించారు మాతో. దటీజ్ మైనేని. ఆయనది ఎప్పుడూ ఒక్కటే మాట "డబ్బుకోసం ఆలోచించవద్దు అత్యంత వైభవంగా జరగాలి. రేపల్లె మా అత్తారిల్లు. ఎవరికీ ఎలాంటి అసౌకర్యం, అసంతృప్తి ఉండకూడదు" ఆ మాట మేము శిరోధార్యంగా భావించి అలానే నిర్వహించి ప్రత్యక్ష ప్రసారం కూడా ఆయన కోరినట్లే చేయించి, గోపాలకృష్ణ దంపతులకు పూర్తిగా సంతృప్తినీ పరమానందాన్నీ కలిగించాము. ఎక్కడా రాజీ లేదు, వెనకడుగు లేదు.

నేను రాసి 'అణుశాస్త్రవేత్త డా. ఆకునూరి వెంకటరామయ్య' పుస్తకాన్ని సర్వాంగ సుందరంగా రంగులతో స్వంత ఖర్చులతో సరసభారతి తరఫున ముద్రింపించి, అమెరికాలో టెన్నెస్సీ రాష్ట్రంలో డా. రామయ్య గారింట్లోనూ, తాము ఉంటున్న హంట్స్ విల్ దగ్గర మాడిసన్ కౌంటీలోనూ 2018 అక్టోబర్‌లో ఎం.ఎల్.సి. శ్రీ వై వి బి రాజేంద్ర ప్రసాద్‌తో పాటు తాము కూడా పాల్గొని ఆవిష్కరింపజేసి సరసభారతికి ఖండాంతర కీర్తి నార్జించి పెట్టిన మనీషి మైనేనిగారు. డా. రామయ్య గారి ఈ పుస్తకాన్ని ఇంగ్లీష్‌లోకి అనువదింప జేసి, తామే పూర్తి ఖర్చులు భరించి అంతే సౌందర్యవంతంగా సరసభారతి తరఫున ముద్రించి అందజేశారు.. నేను రాసిన, సరసభారతి ప్రచురించిన పుస్తకం ఆంగ్లంలోకి మొదటిసారిగా అనువాదం పొందటానికి కారణమై అందునా అది విఖ్యాత ఆంధ్ర దేశ అణుశాస్త్రవేత్త డా. రామయ్య గారి జీవిత చరిత్ర, పరిశోధనా కావటం నాకు సరసభారతి గోపాలకృష్ణయ్యగారి వలన అరుదైన గౌరవం దక్కింది. వారికి సదా కృతజ్ఞతలు. నేను నాలుగేళ్ల క్రితం అంతర్జాలంలో రాసి, ఇప్పుడు సరసభారతి శ్రీ ప్లవ ఉగాది వేడుకలలో ఆవిష్కరిస్తున్న 'వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథ సూరి' పుస్తకానికి కూడా తామే స్పాన్సర్‌గా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు శ్రీ గోపాలకృష్ణ. ఈ దంపతులకు నిండు మనసుతో కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. ఈ పుస్తకంతో మైనేని దంపతులు స్పాన్సర్ చేసి, సరసభారతి తరఫున ముద్రించిన పుస్తకాలు అక్షరాలా 'డజను' అంటే 12. ఎంతమందికి ఉంటుంది ఈ సౌజన్యం, ఈ సౌహార్ద్రత, ఈ వినయం, వివేకం, అంకితభావం, సాహితీ పిపాస? అలాంటి అతి అరుదైన వ్యక్తులలో శ్రీమైనేని గోపాకృష్ణగారు అగ్రభాగాన ఉన్నారని సరసభారతి భావిస్తోంది. నేనూ, సరసభారతి వారి రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేనిది. ఆ దంపతులు శతాధిక ఆయుస్సుతో ఆరోగ్యంగా వర్ధిల్లాలని భావిస్తున్నాము.

**– గబ్బిట దుర్గా ప్రసాద్**

# ముందుపుటల్లోకి దారిది....


| | | |
|---|---|---|
| రచనకు నేపథ్యం | ....................................... | 19 |
| పదవాక్య ప్రమాణ పారావార పారీణుడు సూరి | ............................... | 20 |
| వ్యాఖ్యాన పరంపర | ....................................... | 21 |
| జీవితకాలం | ....................................... | 23 |
| మల్లినాథ సూరి వ్యక్తిత్వం | ....................................... | 25 |
| కవి–కవిత్వం–వ్యాఖ్యానం–వ్యాఖ్యాత | ....................................... | 26 |
| వ్యాఖ్యాన అవసరం | ....................................... | 27 |
| సూరి కాలం – కీకారణ్యం | ....................................... | 28 |
| మల్లినాథునిపై ప్రచారంలో తెలుగు కన్నడ కథలు | ........................... | 30 |
| మల్లినాథుని సృజన రచనలు | ....................................... | 32 |
| మల్లినాథ కావ్య వ్యాఖ్యాన రచనలు | ....................................... | 32 |
| శాస్త్ర గ్రంథాలకు వ్యాఖ్య | ....................................... | 33 |
| మల్లినాథ మహా వైదుష్యం | ....................................... | 34 |
| మల్లినాథుడు తొక్కిన కొత్త దారి | ....................................... | 35 |
| వ్యాఖ్యానాలు మల్లినాథుడు రాయలేదా? | ....................................... | 36 |
| మల్లినాథుడు వ్యాఖ్యాన ప్రారంభం ఎలా చేశాడు? | ............................ | 38 |
| మల్లినాథుని శ్రుతి వైదుష్యం | ....................................... | 44 |
| వ్యాకరణ పాండిత్యం | ....................................... | 45 |
| నిఘంటువులపై సాధికారత | ....................................... | 46 |
| దర్శన శాస్త్రాలలో మల్లినాథుని మహా పాండిత్యం | ............................ | 47 |
| మల్లినాథుని అద్వైత వేదాంత పాండిత్య గరిమ | ............................... | 50 |
| న్యాయశాస్త్ర కోవిదుడు మల్లినాథుడు | ....................................... | 51 |

మల్లినాథుని రాజకీయ శాస్త్ర పరిజ్ఞానం ........................................ 52
తంత్ర శాస్త్రోపజ్ఞుడు మల్లినాథుడు ........................................ 53
మల్లినాథుని ధర్మశాస్త్ర పాండిత్యం ........................................ 53
మల్లినాథుని అలంకార శాస్త్ర పాండిత్యం ........................................ 54
ఇతిహాస పురాణాలపై మల్లినాథుని పట్టు ........................................ 56
సంగీత, నాట్య శాస్త్రాలపై మల్లినాథుని ప్రజ్ఞ ........................................ 57
శకున, సాముద్రిక శాస్త్రాలపైనా మల్లినాథుని అవగాహన ................. 58
మల్లినాథుని ధనుర్వేద పాండిత్యం ........................................ 58
మల్లినాథుని అపార వ్యాకరణ పాండిత్యం ..................................... 59
మల్లినాథుని అలంకార శాస్త్ర పాండిత్య గరిమ ................................ 62
ఏకావలి ........................................ 71
"ఏకావలి"కి రాసిన "తరల" వ్యాఖ్యానంలో–
మల్లినాథుడు చర్చించిన రసాలంకార విషయాలు– .......................... 72
ఏకావలిలో అలంకార చర్చ ........................................ 75
వరద రాజ విరచత తార్కిక రక్షకు మల్లినాథుని "నిష్కంటక" వ్యాఖ్య ....... 87
మల్లినాథుని స్వీయ రచనలు ........................................ 91
మల్లినాథుని శైలి, ఊహాశక్తి ........................................ 100
మల్లినాథుని గ్రంథ విమర్శనా సరళి ........................................ 101
మల్లినాథుని వ్యాఖ్యాన విధానం ........................................ 105
మల్లినాథుడు ప్రయోగించిన న్యాయ సూత్రాలు ................................ 110
మల్లినాథుని దండాన్వయ విధానం ........................................ 115
ఉపసంహారం ........................................ 117
'వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథ సూరి మనీష" రచనకు తోడ్పడిన
ఉపయుక్త గ్రంథాలు ........................................ 118
మనవి మాటలు ........................................ 119

# వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి మనీష

– గబ్బిట దుర్గాప్రసాద్

## రచనకు నేపథ్యం

సంస్కృత పంచ మహా కావ్యాలకు మహా వ్యాఖ్యానం రచించిన కోలాచలం మల్లినాథ సూరి విద్వత్ మహా దొడ్డది. స్వయంగా కవి, రఘువీర చరిత కావ్య నిర్మాత, విద్యాధరుని "ఏకావలి"కి "తరల" నామంతో వ్యాఖ్యానం రాసిన వ్యాఖ్యాతృ శిరోమణి. ఇంతటి విశిష్ట వ్యక్తి పాండిత్య, కవితా శేముషిని గురించి పూర్తి వివరాలతో తెలుగులో ఉన్న రచన నాకు కనిపించలేదు. అంటే నేను చదవలేదు అని అర్థం. ఈ నెలలోనే నాకు తెలియకుండా నా ఆత్మీయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ గారు సాహిత్య అకాడెమి ప్రచురించిన హైదరాబాద్ సంస్కృత అకాడేమి డైరెక్టర్ శ్రీ పి జి. లాల్యే ఇంగ్లీష్‌లో రాసిన "మల్లినాథ" పుస్తకం ఆర్డర్ ఇచ్చి నాకు 10-10-2016న అందేట్లు చేశారు. దాన్ని ఆ రోజే చదవటం ప్రారంభించి 25-10-2016న 15 రోజుల్లో పూర్తి చేశాను. విభిన్న కోణాలలో లాల్యే మల్లినాథను పరిశీలించి సమగ్రంగా రాసినట్లనిపించింది. దీనికి తెలుగులో అనువాదం వచ్చిందేమో చూడమని గోపాలకృష్ణ గారికి మెయిల్ రాశాను. ఆయన అన్ని విధాలా ప్రయత్నం చేసి తిరుపతి సంస్కృత యూనివర్సిటీ వారికి రాస్తే వారు కేటలాగ్ పంపారు. దానిలో నేనూ, ఆయనా వెతికి చూడగా కనిపించలేదు. నాలుగు రోజుల క్రితం ప్రముఖ సంస్కృత విద్వాంసులు బహుగ్రంథ రచయిత డా. కీ.శే. కొరిడే రాజన్నశాస్త్రి గారు రచించిన ఆధ్యాత్మిక, సాహిత్య వ్యాస సమాహారం "మంజూష" పుస్తకాన్ని వారి కుమారులు, ధర్మపురి సంస్కృత తెలుగు కళాశాల సంస్కృత లెక్చరర్ శ్రీ కొరిడే విశ్వనాథశర్మగారు నాకు పంపారు. విలువైన వ్యాస సంపుటి అది. అందులో శాస్త్రిగారు విద్యాధరుని వైదుష్యంపై గొప్ప

వ్యాసం రాశారు. అది చదివి తెలుసుకొన్నాను. విద్యాధరకవి "ఏకావలి" అనే అలంకార గ్రంథానికి మల్లినాథ సూరి రాసిన "తరల" అనే వ్యాఖ్యానం రాయగా ప్రఖ్యాత సంస్కృత విద్వాంసులు శ్రీ జమ్మలమడక మాధవ రామశర్మ గారు "మాధవీయం" పేరిట తెలుగు వ్యాఖ్యానం రాసిన గ్రంథం ఇవాళ ఉయ్యూరు లైబ్రరీలో కనపడింది. ఎంతో ఆనందం కలిగింది. ఈ మూడు ఆధారం చేసుకొని మల్లినాథునిపై నాకు తెలిసిన కొంత సమాచారం రాయాలనే సంకల్పంతో "వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి" శీర్షికతో మొదలు పెడదామనుకొని మిత్రులు మైనేనిగారికి తెలియజేయగా పచ్చ జెండా ఊపారు. వారినే నెట్‌లో వెదికి ఇంకేమైనా సూరి గురించిన సమాచారం ఉన్నదేమో చూడమన్నాను. సరే అన్నారు. ఇదేదో ఉబలాటమే. ఎంత వరకు ఇందులో నేను కృతకృత్యుడనవుతానో తెలియదు. ప్రయత్నం చేయాలి కనుక ప్రారంభించాను. ముందుగా సూరి విద్యా వ్యాఖ్యాన విశేషాలను తెలియజేయాలను కొన్నాను. ఆయన కాలం వగైరాలు తరువాత తెలుసుకొందాం. పనిలో పనిగా ఎక్కడైనా అవి వస్తే రాస్తాను. ఇదీ ఈ రచనకు నేపథ్యం.

## పదవాక్య ప్రమాణ పారావార పారీణుడు సూరి

ఏకావలి చివరి అధ్యాయమైన అష్టమోన్మేషణం చివరలో మల్లినాథుడు రెండే రెండు శ్లోకాలలో చెప్పుకొన్నది అంతా ఆయన విద్వత్ గురించే. ఏమని చెప్పుకోన్నాడో చూద్దాం-

1) "జగతి వివిధ విద్యా సింధు ముష్టిః ధయానాం-వర భణితి పరీక్షా యుద్ధృతే
తదిహ మమ నిబంధే దూషణం భూషణం నా-భవతి యది విదగ్ధైః తధ్యవశ్య0 విమృశ్యం"

2) పారీణాః పద సాగరస్య కతిచిత్ - తంత్రే స్వాతంత్రాఃపరే
కేచిత్ కర్కశ తర్క వక్ర భణితి - ప్రౌఢిప్రియం భావుకాః
అన్యే సత్కలికామృతాబ్ధి లహరీ - ముష్టాంశ ముష్టిం ధయా
నైతేకే పివయంతు కింతుత ఇమే - సర్వే బహూ కుర్వతే".

దీనికి వ్యాఖ్యానం రాసిన శర్మ గారు- "మల్లి నాథుడు ఆత్మ విశ్వాసంతో తన కృతి ప్రశస్తిని తెలియజేస్తున్నాడు. కొందరు పద సాగర పారీణులు. సమగ్రంగా శబ్ద శాస్త్ర పారంగతత్వాన్ని సంపాదించిన వైయాకరుణులు. కొందరు తంత్రంలో సర్వ స్వతంత్రులు. కొందరు కర్కశ తర్క శాస్త్ర వక్ర భణితిలో ప్రౌఢత్వ మున్నవారు. కొందరు సత్కవితామృతాబ్ధి లహరీ విహారులు. మేము మరెవరమూ కాము. కాని వీరంతా మమ్మల్ని బహూకరిస్తారు. కొందరు ఒక్కొక్క శాస్త్రంలో దిట్టలు. శబ్ద విదులు తంత్ర స్వతంత్రులు కారు. తంత్రజ్ఞులు తర్కంలో ప్రవేశం ఉన్నవారు కాకపోవచ్చు. తార్కికులకు శబ్ద తంత్ర శాస్త్రాలు హుళక్కి.

వీరెవ్వరూ కవిత్వం నేర్చినవారు కాదు. కవులకు శబ్ద తంత్ర తర్కాలు తెలియకపోవచ్చు. వీటి అన్నిటి సమన్వయ సముల్లాసం కళ సాహిత్య దర్శనం వీళ్ళకు లేదు. మేము ఒకటొకటి మాత్రమే నేర్చిన వాళ్ళలో చేరం. కనుక వీళ్ళలో మేము ఎవరమూ కాము. వీరంతా "పద వాక్య ప్రమాణ పారా వార పారీణుల"మైన మమ్ము బహుమానిస్తారు. మా ఈ తరల భావ సంగ్రహణానికి పదసాగర పారీణత, తంత్ర స్వతంత్ర, తర్క వక్రత, కవితా దక్షత, దాన్ని ఆస్వాదించే సహృదయత అత్యంత అవసరం". ఇదీ మల్లినాథుని విశేష వైదుష్యం.

## వ్యాఖ్యాన పరంపర

మల్లినాథ సూరి విద్యాధరుని ఏకావలికి రాసిన వ్యాఖ్యకు "తరల" అని పేరు పెట్టి దాని అర్థం "టీకా రత్నం" అని ఆయనే చెప్పాడు. ఏకావలిని సూరి ఎంతో కష్టపడి సంపాదించి వ్యాఖ్యానం రాశాడట. విద్యాధర కవి నరసింహ అనే ఉత్కళ దేశ రాజు ఆస్థానకవి. నరసింహ నామధేయులు చాలామంది ఉన్నారు. బహుశా 14వ శతాబ్దపు హంవీర మర్దనుడైన నరసింహుడే ఈ రాజు అని ఊహిస్తున్నారు. ఏకావలిలో నరసింహ రాజును విద్యాధరుడు "కవి కుముద చంద్రుడు" అని కీర్తించాడు. ఆయనను ఆలంబనంగా చేసుకొనే తన అలంకార శాస్త్ర గ్రంథాన్ని విద్యాధరుడు రచించాడు. దీన్ని సూరి "కంఠేషు చాద్య, హృదయేషు చ దార్యతాం" అని బుధ జనులకు ఉపదేశం చేశాడు. అంటే భావుకులు ఏకావలిని కంఠంలోనూ హృదయంలోను ధరించాలి అని అర్థం. తన వ్యాఖ్యానంపై దూషణం కాని, భూషణం కాని విదగ్ధులైన వారు నిస్సంకోచంగా విమర్శించమని కోరాడు సూరి. "నేను ఈ మాట అనగలనో! పద సాగర పారీణులు, తంత్ర స్వతంత్రులు, కర్కశ తర్క వక్ర భణితి ప్రౌఢి ప్రియం భావుకులు, సత్కవితామృతాబ్ధి లహరీ ముస్టాంశ ముస్టిం ధయులు ఏమైనా అంటారు. కాని అలాంటి వారందరికీ ఈ కృతిని బహూకరిస్తాను అన్నాడు మల్లినాథ సరస్వతి. ఏకావలి గ్రంథ విశేషాలను తరువాతి ఆలంకారికులు ఉల్లేఖించారు. స్వీకరించారు, అనుకరించారు, అనుసరించారు. అప్పయ్య దీక్షితులుకూడా దీన్ని సమాదరించాడు. ఏకావలి "కావ్య ప్రకాశ ప్రక్రియ"ను అనుసరించి నిరూపించబడింది.

విద్యాధరుడు సామాన్యుడు కాదు. అసామాన్య కవి, పండితుడు, సహృదయ సమీక్షకుడు. సర్వతంత్ర స్వతంత్రుడు. న్యాయ వేదాంత మీమాంస వ్యాకరణాది శాస్త్ర పారమ్య మెరిగినవాడు. తన గ్రంథంలో అంతటా ఆ శాస్త్ర ప్రౌఢిమను వెదజల్లినవాడు. ఉదాహరింపబడిన శ్లోకాలలో ఆయన కవితా ప్రాభవం కనిపిస్తుంది. ఉమామహేశ్వర పాద భక్తుడు కవి. చంద్ర చూడామణి ఆరాధ్య దైవం. శివేతి రక్షతిని కోరేవాడు. అతని

శైవ ప్రత్యభిజ్ఞ అసదృశం. కవిత్వంలో ఇది ప్రతిభా భాసితం అయింది. ఇంతటి ప్రజ్ఞా దురంధరుని కావ్యానికి వ్యాఖ్యానం రాయాలంటే అంతటి ప్రజ్ఞా వైభవమున్న వ్యాఖ్యాత కావాలి. ఆ సర్వ లక్షణాలు మల్లినాథ సూరిలో ఉన్నాయి కనుకనే ఏకావలికి తరల వ్యాఖ్య రాసి బీరువాలలో మూలుగుతున్న కావ్యాన్ని వ్యాఖ్యాన భానూదయంతో వెలుగులోకి తెచ్చాడు. శ్రీ జమ్మలమడక వారు అన్నట్లు "మల్లినాథ మహా కవి" విద్యాధరుడై, సర్వ విద్యాదరుడై వ్యాఖ్యానం రచించాడు, వివృతిలో వ్యాఖ్యార్ధం ఉంది. మల్లినాథుని కుమారుడు కుమారస్వామి సోమ పీథి కాకతీయ ప్రతాప రుద్ర చక్రవర్తి ఆస్థానకవి విద్యానాథుడు రచించిన "ప్రతాప రుద్ర యశో భూషణం" అలంకార శాస్త్రానికి అసాధారణ వ్యాఖ్యానం రాసి, తండ్రికి తగిన తనయుడు అనిపించాడు.

"సంస్కృత వాఙ్మయ ప్రచారం నా విధి" అన్నాడు మల్లినాథుడు. అందుకే "మంద బుద్ధి ఉన్న వారికి కూడా సులభంగా అర్ధమయే రీతిలో వ్యాఖ్యానం చేస్తాను. విశ్వశ్రేయమే నా ఆకాంక్ష" అన్నాడు. "మహాకవుల కావ్యాలను విపరీత వ్యాఖ్యానాలు పాడు చేస్తున్నాయి. విషంతో మూర్ఛపోయిన వాటిని ఉజ్జీవింప జేయటానికి "సంజీవని" పేరుతో వ్యాఖ్యానం రాస్తాను" అని చెప్పాడు. అన్వయం ప్రకారం అర్ధాలు వివరించటం, ప్రమాణాలు చూపటం, అవసర మైనంత వరకే చెప్పటం సూరి వ్యాఖ్యలో విశేషం. సూరి మొట్టమొదట కాళిదాస కుమార సంభవానికి వ్యాఖ్య రాశాడు. అప్పటికే దానిపై 37 వ్యాఖ్యానాలున్నాయి. కాని సూరి రాసిన "రఘు వంశ సంజీవిని"తో అవన్నీ వెలవెల బోయాయి. ప్రతి సర్గ వ్యాఖ్యానానికి ముందు అద్భుతమైన శ్లోకం రాసి కొత్త దారి తొక్కాడు సూరి. కుమార సంభవానికి అంతకుముందు 25 వ్యాఖ్యానాలున్నాయి. సూరి వ్యాఖ్యానం ముందు అవి తలదించు కున్నాయి. 17 సర్గలలో 7 సర్గల వ్యాఖ్యానమే లభించటం దురదృష్టం. అంటే శివ పార్వతుల సంభోగ శృంగారం వరకే వ్యాఖ్య ఉంది. మిగిలిన సర్గలకు సీతారామ పండితుడు వ్యాఖ్య రాశాడు. మేఘ దూతానికి సూరి వ్యాఖ్యానమే శిరో భూషణం. మల్లినాథ సూరి వ్యాఖ్యానాలకు పెట్టె పేర్లు అత్యంత సమర్ధనీయంగా ఉంటాయి. కాళిదాస మహాకవి రాసిన రఘు వంశ, కుమార సంభవ, మేఘ దూత కావ్యాలకు "సంజీవని" పేర ప్రౌఢ సుందరమైన, విశిష్ట వ్యాఖ్యానం రాశాడు. ఈ మూడిటిని "లఘు త్రయీ" అంటారు.

మాఘ కావ్యం శిశుపాల వధకు "సర్వం కష" వ్యాఖ్యానం రాసేసరికి వయసు బాగా మీదపడి "మాఘే మేఘే గతం వయః" అన్నాడు అంటే దీనికి వ్యాఖ్యానం రాయటానికి చాలా శ్రమపడ్డాను అని భావం. భారవి రచించిన "కిరాతార్జునీయం" టీకకు "ఘంటా పథ" వ్యాఖ్యానం, "ఇది నారికేళ పాకం అని, దాన్ని తాను పగలగొట్టి, అందులోని రసాన్ని ఆస్వాదించే వీలు కలిగిస్తున్నానని చెప్పి వ్యాఖ్యానించాడు. మాఘకవి "శిశుపాల

వధ"కు సర్వం కష వ్యాఖ్యానం రాశాడు. కాళిదాసు భారవి దండి కలిస్తే మాఘకవి అన్నాడు అత్యద్భుతంగా. సూరి రీతి వ్యాఖ్యానాన్ని అ కావ్య సౌధంలోకి ప్రవేశించి ముగ్ధదయ్యాడు. దీన్ని గురించి వ్యాఖ్యానిస్తూ మహా పండిత విశ్లేషకులు శ్రీ చలమచర్ల రంగాచార్యుల వారు "సంజీవనిలో తూలికగా, ఘంటా పథంలో శానశీలగా వెలసిల్లిన సూరి లేఖిని, సర్వం కషలో సంశయచ్చేదంలో "అసిలత"గా, గుణ ప్రకాశంలో విద్యుత్ లతగా, రస భావా విష్కరణలో కల్పలతగా భాసించింది" అని మురిసిపోయి చెప్పారు. "మాఘ వ్యాఖ్యానం రాసి నేను ధన్యుడను అయ్యాను" అని ఆనందంగా చెప్పుకొన్నాడు మల్లినాథ సూరి.

శ్రీ హర్షుని "నైషధీయ చరిత" విద్వదౌషధం అని పేరు పొందింది. "చింతామణి మంత్ర ఉపాసకుడు హర్షుడు. అందులోని రస భావ గుణ అర్ధ దోషాలను ధ్వనిని, అలంకారాలను, రహస్యాలను వెలికి తీసి రసజ్ఞులకు అందజేస్తున్నాను" అని ప్రకటించి రాసిన, టీకకు "జీవాతు" వ్యాఖ్యానం, అని నామకరణం చేశాడు. వ్యాకరణ కీకారణ్యంలో ఉన్న భట్టికావ్యానికి "సర్వ పదీన టీక"ను సులభ వ్యాఖ్యానంగా రాశాడు. కుమారిల భట్టు వార్తికానికి "సిద్దాంజన వ్యాఖ్యానం"తోపాటు "స్మర మంజరీ పరిమళం" వ్యాఖ్య కూడా రచించాడు. "తార్కిక రక్షా" గ్రంథానికి "నిష్కంటిక" వ్యాఖ్యానం, "ప్రాశస్త పాద భాష్యం"కు టీక రాశాడు. ఇవి మాత్రమే వెలుగులోకి వచ్చాయి. ఇంకా ఎన్నో గ్రంథాలకు వ్యాఖ్యానం రాసి ఉంటాడని భావిస్తారు.

వ్యాఖ్యాతకు మల్లినాథ సూరి అనే మాట పర్యాయ పదం అయింది. మహా మహోపాధ్యాయ, వ్యాఖ్యాన చక్రవర్తి, అపర కాళిదాసు బిరుదాంకితుడు మల్లినాథుడు. మూల గ్రంథానికి పూర్తి న్యాయం చేయటం కవి హృదయాన్ని ఆవిష్కరించటం, ప్రయోగాలను బేరీజు వేయటం మల్లినాథుని ప్రత్యేకత. లయకు ప్రాధాన్యమిస్తాడు. వ్యాఖ్యలో తర్క వ్యాకరణాలు మిళితమై ఉంటాయి. "జ్ఞాన సింధు" అనిపిస్తాడు. "కాళిదాసు కవిత్వం కొంత మనపైత్యం కొంత"గా ఉండదు, మల్లినాథుని వ్యాఖ్య లేకపోతే, సంస్కృత మహాకవుల రచనలు కీకారణ్యంలో ఉండిపోయేవి. వ్యాఖ్యాన దీపాన్ని వెలిగించి వాటిని వెలుగులోకి తెచ్చాడు. ఆయన లేకపోతే ఆంధ్ర సంస్కృతీ లేదని అంటారు. మల్లినాథ వాక్యం మెదక్ జిల్లా సంస్కృతికి, పలుకుబడికి ప్రతీక.

## జీవితకాలం

మల్లినాథుని ది మెదక్ జిల్లా "కొలచెలమ" గ్రామం. యజు శ్శాఖ. కాశ్యపస గోత్రం. ఆపస్తంభ సూత్రీకుడు. ఇప్పటికీ ఈ ఇంటిపేరున్న వారు పటాన్ చెరు వద్ద ఉన్నారు. మల్లినాథుని తాత పేరు కూడా మల్లినాథుడే. శ్రీశైల మల్లన్న వీరి ఇల

వేలుపు. తాత ప్రతాపరుద్ర మహారాజు ఆస్థానకవి. కనకాభిషేకం పొందిన శతావధాని. సూరి తండ్రి కపర్ది పండితుని శ్రౌత కల్పానికి వృత్తి రాశాడు. శిస్టాచార కుటుంబం. రాజపూజితం ఉండటం మల్లినాథునికి బాగా కలిసి వచ్చింది. సకల శాస్త్ర పారంగతుడై సాహిత్య మల్లుడే అయ్యాడు. శాస్త్రాలన్నీ ఆపోసన పట్టి "చుళి కీకృత సర్వ శాస్త్ర పాథోధి పయస్కుడు" అయ్యాడు. ఇంత విద్యా విశేషం ఉన్నా తనది "సౌజన్యశీలమైన విదుషిత్వం" అని నిగర్వంగా చెప్పుకొన్నాడు. ఓరుగల్లు పతనం తర్వాత సూరి, రాచకొండ రాజుల ఆస్థానం చేరాడు. సర్వజ్ఞ సింగ భూపాలుడు, విజయనగర రాజు మొదటి దేవరాయల ఆస్థానాలలో ఉన్నాడు. కొడుకులిద్దరూ ఉద్దండ పండితులే. పెద్దకొడుకు పెద్దిభట్టు సర్వజ్ఞ సింగ భూపాలునితో కనకాభిషేకం పొందాడు. కాని రాసినవేవీ లభించలేదు. చిన్నకొడుకు కుమార స్వామికి అన్నగారు గురువు. కుమారస్వామి విద్యానాథుని అలంకార కావ్యానికి వ్యాఖ్యానం రాశాడని ముందే చెప్పుకొన్నాం. "అచట బుట్టిన చివురు కొమ్మైన చేవ" అన్న మనుచరిత్ర కారుడు అల్లసాని పెద్దన మాట నిజం చేశారిద్దరు కొడుకులు.

దాదాపు 90 ఏళ్ళు మల్లినాథసూరి జీవించాడు. వార్ధక్యంలో కళ్ళు కనిపించక నూనె దీప కాంతిలో వ్యాఖ్యానం రాశాడు. కళ్ళు తెరిచే ఓపిక లేక కింది రెప్పకు, పై రెప్పకూ కూడా దారాలతో రాళ్ళు తలమీదుగా కట్టుకొని విప్పారిన రెప్పలతో వ్యాఖ్యానం రాసి జీవితమంతా వ్యాఖ్యానాలతోనే గడిపిన మహానుభావుడు, అన్వర్ధ సూరి నామ దేయుడు, సూరి సూర్యునికి మరోపేరు. కనుక వ్యాఖ్యాన సూర్యుడు మల్లినాథుడు. వ్యాఖ్యానాలతోనే సరిపుచ్చుకోక, రఘువీర చరిత, వైశ్య వంశ సుధాకరం, ఉదార కావ్యం అనే సృజనాత్మక రచనలూ చేసి, ప్రతిభా పాటవాలను ప్రదర్శించి మెప్పించాడు. మరాఠీ భాషలో "మల్లినాది" అనే మాట చేరింది. దీనర్ధం వ్యాఖ్యానం లేక విమర్శ.

మల్లినాథ సూరి మహా పాండిత్యాన్ని గుర్తుకు తెచ్చుకోవటానికి 1981 నవంబర్ 21న మొట్టమొదటి సారిగా దాదాపు 500 ఏళ్ళ తర్వాత మెదక్‌లో ఒక సభ నిర్వహించారు. ఆనాటి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ భాట్టం శ్రీరామ మూర్తిగారు, జిల్లా కలెక్టర్ మొదలైన పెద్దలు విచ్చేసి, మల్లినాథుని శేముషీ వైభవాన్ని ప్రస్తుతించారు. సూరి నివసించిన గృహాన్ని వేద పాఠశాలగా మార్చాలని సంకల్పించారు. కాని వేద పాఠశాల వర్గల్‌లో ఏర్పాటైంది. ప్రభుత్వానిది ఆరంభ శూరత్వమే అని మరొకసారి రుజువైంది. ఇల్లు శిథిలావస్థకు చేరితే శ్రీ ఎస్. జగదీశ చంద్ర ఆధ్వర్యంలో "కోలాచలం మల్లినాథ సూరి సాహితీ పీఠం" ఏర్పడి సూరి రచనలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. కోలాచల కుటుంబం అక్కడ ఒక వేద విద్యాలయాన్ని, గ్రంథాలయాన్నీ ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలిసింది. సూరి రాసిన 46 గ్రంథాలను సేకరించి భద్ర పరచారు.

"స్వస్త్యస్తు వాగ్మయోద్యానే మహసే భూయసే సదా – యశసే మల్లినాథస్య కల్ప వల్లీ సుమత్విషే"

## మల్లినాథ సూరి వ్యక్తిత్వం

మల్లినాథుడు బహుముఖ ప్రజ్ఞాశాలి, మహా విద్యావేత్త. సంస్కృత భాషలోని ప్రతి శాఖలోనూ అపార పాండిత్య జ్ఞాన సంపన్నుడు. ఆయన రాసిన వ్యాఖ్యానాలలో ఉటంకించిన అనేక రచనలు రచయితలను పరిశీలిస్తే ఎన్ని రచనలు చదివాడో ఎంతమంది కవులను అధ్యయనం చేశాడో తెలిసి ఆశ్చర్యపడతాం. ఆ రచనలు ఆ కవులు మనమెప్పుడూ కనీ వినని వారే. సూరి రచనలను మనం క్రమంగా అధ్యయనం చేస్తే, ఆయన పండిత లోకంలో సాధించిన క్రమానుగత అభివృద్ధి, పొందిన గుర్తింపు తెలుస్తుంది. ఆయన మొదటి వ్యాఖ్యానం సంజీవనిలో సూరి తనను మల్లినాథుడు అని మాత్రమే చెప్పుకొన్నాడు, ఏ బిరుదులూ పేర్కొనకుండా. శిశుపాల వధకు వ్యాఖ్య రచించే నాటికి సూరి మహోపాధ్యాయ, సుధీ అయ్యాడు. భట్టి కావ్య వ్యాఖ్యానంలో సుధీ అని చెప్పుకోన్నాడే కాని అంతకు ముందు చెప్పుకొన్న కవి అనే మాట వదిలేశాడు. తప్పుడు వ్యాఖ్యానాలు రాసిన తనకు ముందున్న వ్యాఖ్యాతలను ఆయన వదిలిపెట్టలేదు. ఉతికి ఆరేశాడు. కాని ఆయన ఆరాధ్య కవి కాళిదాసులాగా సూరి మహా వినయ సంపన్నుడు.. తనకున్న ప్రతిభ వ్యుత్పత్తి అభ్యాసాలను ఎప్పుడూ వదిలిపెట్టలేదు.

మల్లినాథుడు "రఘు వీర చరిత" వంటి కావ్యాలు రాశాడు. అది అలభ్యం. ఆయన రాసిన కవిత్వమే కాక, తానూ రాసిన వ్యాఖ్యానలన్నిటిలో రఘు వంశంలోని మొదటి సర్గలోని శ్లోకాలు ఉదాహరించాడు. ఏకావలిలో చంద్రోదయంలో తన శ్లోకాలే ఉదాహరణగా చెప్పాడు కూడా. సూరిలోని మహా విద్వత్ వ్యాఖ్యాత తనలోని కవిత్వానికి నీడ అయ్యాడేమో?

మల్లినాథుడు దురాశాపరుడు, అత్యాశాపరుడు కానే కాదు. అత్యంత పవిత్రుడు తన నడవడిలో, కార్యక్రమాలలో కూడా. సూరి రచనలలో ఎక్కడా మనకు ఆయన సంపన్నుడు అని కానీ, బీదరికంలో ఉన్నట్లు కానీ సూచన కనిపించదు. మహా దైవ భక్తుడు మల్లినాథుడు, మానవమాత్రులను స్వప్రయోజనం కోసం స్తుతించి పబ్బం గడుపుకొనే తత్వమున్నవాడు కానే కాదు. ఏదో ఒక దైవాన్ని హరిని, కానీ హరుని కానీ కీర్తించేవాడు కూడా కాదు. సూరి రాసిన స్తోత్రాలను పరిశీలించినా, రఘువంశం మొదలైన ఆయన ఉదాహరించిన శ్లోకాలను పరిశీలించినా ఆయనకు హరి – హర భేదం లేదని, అర్ధనారీశ్వరంపై ఉన్న ఆసక్తి స్పష్టమౌతుంది.

## కవి-కవిత్వం - వ్యాఖ్యానం-వ్యాఖ్యాత

"అపారే కావ్య సంసారే కవి రేక ప్రజాపతిః" అన్నాడు ధ్వన్యాలోక కర్త ఆనంద వర్ధనుడు. ప్రపంచంలో కవిత్వం ఒక ప్రత్యేక సృష్టి. దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటం కష్టం. సృష్టించినవాడే తాను ఏమి రాశాడో చెప్పగలడు" అని భావం. కవి తన ఊహా సంచారంతో చిత్రాలతో సాంద్రంగా కవిత్వం రాస్తాడు. మానవులకు దానితో వినోదం కల్గిస్తాడు. కవి మాటలు ప్రత్యేకమైనవి, శైలి విలక్షణమైనది, సృజన బ్రహ్మాండమైనది"

"అతదా స్తితానాపి త్తదాసంస్థితా నీవ హృదయే యా నివేశయతి-అర్థ విశేషణాన్ సా జయతి వికట కవి గోచరా వాణీ" అని ధ్వన్యాలోకంలోనే ఆనంద వర్ధనుడు అన్నాడు. అత్యంత ప్రతిభా సంపన్నమైన కవి పఠితల మనసులను నిర్దిష్ట విషయాలతో నింపి, అవి యదార్థం కాకపోయినా నిజమేనేమో అనే భ్రాంతి కలిగిస్తాడు. ఇలా ఆకర్షణీయంగా రాయటాన్నే "వక్రోక్తి" అంటారు ఆలంకారికులు. నైపుణ్యమైన ఇలాంటి వ్యక్తీకరణ విధానాన్నే "వైదగ్ధ్య భంగి భణితి" అన్నారు.

మమ్మట ఆలంకారికుని "కావ్య ప్రకాశ"లో కవి ఆహ్లాదకర చిత్రాలపై ఒక స్పష్టమైన ప్రతిపాదన ఉంది. మమ్మటుని దృష్టిలో కవిత్వం పూర్తిగా కళా సౌందర్య, అనుభావిక ఆనందం. అది కవి స్వతంత్ర సృష్టి. ఈ స్వతంత్ర సృష్టి కవి ఊహాశక్తికి లేక ప్రతిభ వలన జరుగుతుంది. అయితే ప్రతిభ అంటే? అభినవ గుప్తుడు ధ్వన్యాలోకానికి రాసిన "లోచన" వ్యాఖ్యానంలో ప్రతిభ అంటే ఏమిటో ఇలా చెప్పాడు- "ప్రతిభా అపూర్వ వస్తు నిర్మాణ క్షమా ప్రజ్ఞా"

దీనిభావం కవి ప్రతిభ లేక సామర్థ్యం అంటే అసాధారణ విషయాలను లేక భావాలను కవి సృష్టించే శక్తి. ప్రతిభ కవికి ఉన్న అంతర్ దృష్టి, సృజనశీలత. కొన్ని సూచనాత్మక పదాలతో వాక్యాలతో అందాన్ని సృష్టిస్తాడు. సంస్కృత మహాకవులు సమకాలీన శాస్త్రాలైన వ్యాకరణ, వ్యవస్థ, అలంకార, శబ్దోత్పత్తి శాస్త్ర విషయాలతో తమ రచనలకు పరి పుష్టి చేకూరుస్తారు. అందుకని సామాన్య పాఠకులకు అర్థం కావటానికి, రసజ్ఞులకు అందులోని అందాన్ని తెలుసుకోవటానికి ఈ విషయాలపై పూర్తి వివరణ అవసరం అవుతుంది. కవి భావాలలోని సమ్మోహన శక్తి, రచనలోని ప్రాముఖ్యత వివరించటానికి విశ్లేషణాత్మక చతురత, గొప్ప వైదుష్యం కావాలి. అందులోను పంచ మహా కావ్యాల వ్యాఖ్యానానికి ఇవి చాలాముఖ్యం. అందుకని సకల శాస్త్ర, పురాణ పారంగత్వం వ్యాఖ్యాతకు ఉండాలి. వీటిని అధ్యయనం చేసి కవి కార్యాన్ని స్పష్టంగా సులభంగా హృదయోల్లాసంగా చెప్పగలిగే నేర్పు ఉంటేనే కవి భావించినది చదువరుల మనసులకు తాకుతుంది. మన శాస్త్ర, పురాణాలు, కావ్యాలు సామాన్యులు చదివి అందులోని లోతులను అర్థం చేసుకోలేనట్లుగా రాయబడ్డాయి. కనుక ఇందులోని కష్టాన్ని వ్యాఖ్యాతలు

గుర్తించి టిక్కారాలు అంటే టీకాలు రాసి కవి ఊహలను భావనలను కవిత్వ పరమార్ధాన్ని, కవిత్వ బంధనాలను విశ్లేషించి సులభమైన వచనంలో తేలిక మాటలతో రాసి సుబోదకం చేశారు. వ్యాఖ్యానాలు సుసంపన్నమైన వచన సాహిత్యాన్ని సృష్టించాయి. ఇందులో వ్యాఖ్యాన కర్తల నిఘంటు, వ్యాకరణ, శాస్త్ర పరిజ్ఞానంపై ఉన్న సాన్నిహిత్యం మనకు తెలుస్తుంది.

పూర్వ భాషా సంప్రదాయంలో వ్యాఖ్యాతలు అంటే విమర్శకులు అనే అభిప్రాయం ఉంది. అంటే ముఖ్యంగా పురాణ కావ్య కవుల కవిత్వ ప్రభావం గురించి మాత్రమే చెప్పారు. వారి కళాప్రక్రియ అలంకారాలు, పాండిత్య వివరణలకు మాత్రమే పరిమితమైనాయి. డా. సుకుమార్ భట్టాచార్య వీటిపై తీవ్రంగా విరుచుకుపడి "ఈ కవులు ఒకరితో ఒకరు పోటీపడి మృతప్రాయ అలంకారాలతో, నిగూఢ పద బంధ వాక్య నిర్మాణాలతో, అగమ్య గోచరంగా, వ్యాకరణ నిర్మాణాలతో వారి శైలిని అమిత భారంగా మార్చేశారు. ఇలాంటి అన్ని ఆలోచనలు ఆ భారాన్ని మోయలేవు అని వాళ్ళు గుర్తించలేక పోయారు. చివరికి ఈ విన్యాసాలన్నీ సారహీనంగా ఆడంబర వాక్పటిమగా కనిపించి వెగటు పుట్టించింది. విషయం పల్చబడి విధానం గాఢమైపోయింది" అని బాధ పడ్డాడు. మన వీరేశలింగం పంతులుగారు కూడా "సరస్వతీ విలాపం"లో ఇవే అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఇది కొంచెం ఘాటైన విమర్శగా ఉన్నప్పటికీ ఒక ముఖ్య విషయాన్ని స్పష్టం చేసింది. కవి నిరంతరం క్రియాశీలి అని తెలిసింది. ఈ విషయం విమర్శకులకూ వర్తిస్తుంది. సంస్కృత వ్యాఖ్యాతల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. డా. పి. ఎన్. ద్వివేది తన డాక్టరల్ థీసిస్‌లో వ్యాఖ్యాతలపై సమగ్ర సర్వే నిర్వహించాడు. అందరూ దాన్ని చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది అని ప్రొఫెసర్ పి. జి. లాల్యే తెలియజేశాడు.

## వ్యాఖ్యాన అవసరం

మల్లినాథుని వ్యాఖ్యానాలపై రాయాలంటే అత్యంత సూక్ష్మ పరిశీలన మిక్కిలి అవసరం. మల్లినాథుని అపార వైదుష్యం వివరించాలంటే చాలా శ్రమపడాలి, విస్తృతంగా రాయాలి. పై పై చూపు, రాత చాలదు. పాఠకుడి ఓర్పును పరీక్షించరాదు. కనుక అతి ముఖ్యమైన వివరాలనే అందించి ఆకట్టుకోవాలి. అవసరమైన ఉదాహరణలు అందించాలి. ఆయన సృష్టించిన రఘు వీర చరితం, న్యాయ వ్యాఖ్యానం, తార్కికార రక్షలో మొదటి పరిచ్ఛేదంపై వ్యాఖ్యానం, వైశ్య వంశ సుధాకరం, విద్యాధరుని ఏకావలిపై తరల వ్యాఖ్యలలో సూరి పాండితీ గరిమను వెలికి తీసి చెప్పాలి. మల్లినాథుడు ప్రయోగించిన శబ్దార్థాలు వివరించాలి. ఆ పనే పెద్దలందరూ చేశారు. అందులోని ముఖ్య విషయాలు తెలియ

జేస్తున్నాను. విలువైన సంస్కృత సాహిత్యంలో వివరణాత్మకమైన సాహిత్యమే వ్యాఖ్యాన సాహిత్యం. సంస్కృత కవిత్వ శైలిలోని సూక్ష్మత, ఖచ్చితత్వం, నిబిడత్వం వ్యాఖ్యానించటానికి, వివరణలను వెలుగులోకి తేవటానికి ఇవి అవసరమయ్యాయి. కవిత్వం వచన రచనలలోని వ్యాఖ్యానించి అర్ధం చేసుకోవటానికి వీలుగా కోశాలు, మార్గాలు వచ్చాయి. టీకా, వృత్తి, లేక భాష్యం అనేవి సాధారణంగా ఆవివరాలను అందిస్తాయి. కావ్యంలోని భాషా భావ విశేషాలను అర్ధం చేసుకోవటానికి ఇవి గొప్పగా సహకరిస్తాయి. కనుక ఇవి స్థానికంగా పెద్ద పేరు తెచ్చుకొని సాహిత్య క్షేత్రంలో పేరు పొందాయి. కనుక వ్యాఖ్యానాలు మూల రచనను పూర్తిగా అర్ధం చేసుకొని అవగాహపరచుకొని, ఆస్వాదించటానికి ఇవి తప్పనిసరి అయ్యాయి. అందుకే టీకా లేక భాష్యం చాలా ప్రాముఖ్యం చెంది, మూల రచనకు సమాన స్థాయిలో నిలిచింది. సాహిత్యంలోని తాత్విక, శృంగార, శాస్త్రీయ, నాటకీయ మొదలైన అన్ని ప్రక్రియలకు ఈ విధమైన వ్యాఖ్యానాలు బాగా అవసరమయ్యాయి. అవి శ్లాఘనీయమూ అయ్యాయి. కనుక టీకాకారుడు లేక వ్యాఖ్యాత ఒక అత్యున్నత విధాన రచయితగా గుర్తింపు పొందాడు.

## సూరి కాలం – కీకారణ్యం

సంస్కృత వ్యాఖ్యాతల గురించి మాట్లాడే సమయంలో ముందుగా మన దృష్టికి వచ్చేవాడు, గుర్తుకు వచ్చేవాడు కోలాచలం మల్లినాథ సూరి. ఆయన మహా వ్యాఖ్యానాలు, సృజన రచనలు అద్భుతమైన వాస్తవికతకు దర్పణాలు. కనుక ఆయన అస్తిత్వంపై అనేక ప్రశ్నలు. అభిప్రాయ భేదాలు ఏర్పడి కొంత గందర గోళాన్ని సృష్టించాయి. మల్లినాథ పేరున్న సంస్కృత కవులు విద్వాంసులు తొమ్మిది మంది 13వ శతాబ్ది నుండి 18 శతాబ్ది వరకు ఉన్నారు. ఇందులో అసలు మల్లినాథుడు ఎవరు అనేది చిక్కు ప్రశ్న. ఇందరున్నా వ్యాఖ్యాత మల్లినాథుడు వీరికి సుదూరంలో ప్రత్యేకతతో ఉన్నాడన్నది యదార్ధం. ఆయన మహా కావ్యాలకు రాసిన వ్యాఖ్యానాలే ముఖ్యమైన ఆధారం. అనేక దర్శన శాస్త్రాలలో ఆయన అఖండ పండితుడని ఇట్టే తెలిసిపోతుంది. ఆయన రాసిన కవిత్వంలో ఆయనకు ఏ యే శాస్త్రాలలో అపార పాండిత్యం ఉందో తెలుస్తుంది. వ్యాకరణ, మీమాంస న్యాయ శాస్త్రాలలలో ఉద్దండ పండితుడు. అందుకే మహా మహోపాధ్యాయ బిరుదం పొందాడు. రఘువంశ మహా కావ్య వ్యాఖ్యానంలో చెప్పుకొన్న శ్లోకం "వాణీం కణ భుజీ గణదవా శాఖీ శ్చ వైయాసికా – మంతస్తంత్ర మరంస్త పన్నగ గవీ సుమ్భోషు చాజాగరీతి

వాచామాకలయ ద్రహస్య మాఖిలం యశ్చాక్షిపాద స్పురాం – లోకే భూద్య దుపజ్ఞ మేవ విదుషాం సౌజన్య జన్యం యశః"

కాని ఆయన పూర్వీకుల గురించి పెద్దగా తెలియటం లేదు. చంపూ రామాయణంలో నారాయణ పండితుడు కొంత సమాచారమిచ్చాడు. మల్లినాథుని కుమారుడు కపర్ది పండితుడు. అతని కుమారుడి పేరు మల్లినాథుడు. పెద్దిభట్టు. నారాయణ పండితుడు ఈ వంశంలో తొమ్మిదవవాడు. కుమారస్వామి ప్రతాప రుద్రీయంకు "రత్నాపన" అనే వ్యాఖ్యానం రాశాడు. అందులో తండ్రి మల్లినాథుడు అని అన్న పెద్ది భట్టు అని పేర్కొన్నాడు. మల్లినాథ, పెద్ది భట్టుల గురించి చాలా కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇవి తికమక పెట్టేవే. పెద్ది భట్ట మల్లినాథుని చిన్నతమ్ముడు అని, అతనే చాలా రాసి అన్నగారిపై గౌరవంతో మల్లినాథుని పేరు పెట్టాడని అందులో ఒక కథ. ఈ విషయంలో కుమారస్వామి చెప్పినదే నారాయణ పండితుడు చెప్పినదానికంటే యదార్థం అని తెలుస్తోంది. కారణం పండితుడు ఆ వంశంలో 9వవాడు కనుక. కనుక మల్లినాథ పేరున్నవారు ఇద్దరు తేలారు. ఒకరు మల్లినాథుడు, రెండవ వాడు పెద్దయార్య అని పేరున్న మల్లినాథుడు.

12వ శతాబ్దికి చెందిన భూప దేవునిపై మల్లినాథుడు "ముగ్ధ బోధ"లో రాసినది, 12వ శతాబ్దిలో సింగ భూపాలుని సంగీత రత్నాకరంలో ఉన్నది, ఏకావలిలో మల్లినాథుడు చెప్పుకొన్నది చూస్తే ఒరిస్సారాజు నరసింహుడు 14వ శతాబ్దంలో ఉన్నట్లు తెలుస్తోంది. మల్లినాథుడు "మేదిని కోశ" నుంచి చాలా ఉదాహరణలు ఇచ్చాడు. ఇది 14వ శతాబ్ది రచన. మేదినిని శిశుపాల వధ, నైషధం వ్యాఖ్యానాలకు ముందే రాసినట్లు ఉంది. సూరి రచన "వైశ్యవంశ సుధాకరం"లో విజయనగర రాజు మొదటి దేవరాయల కాలంలో వైశ్యులలో రెండు వర్గాలు ఏర్పడినాయని, రాజు దాన్ని పరిష్కరించమని మల్లినాథుని ఆదేశించాడని అందుకని ఈ కావ్యం రాసి సయోధ్య కూర్చాడనీ దేవరాయలకాలం 1400 నుండి 1440 కనుక సూరి అప్పుడే ఉండి ఉంటాడని ఒక భావన. విజయనగర రాజు అచ్యుత దేవరాయల శాసనంలో మల్లినాథుని మహాకావ్య సంజీవిని వ్యాఖ్యలోని శ్లోకం ఉంది కనుక సూరి 1533కు ముందే ఉండి ఉంటాడు. రెండవ దేవరాయల కుమారుడు మల్లికార్జున ఆస్థానంలో మల్లినాథుని కొడుకు కుమారస్వామి ఉన్నాడు. రాజు పట్టాభిషేకం 1449లో జరిగింది కనుక సూరి అంతకు ముందువాడు అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఎస్. సి. బెనర్జీ మల్లినాథుని అనేక రచనల నుండి వివరాలు సేకరించి ఏకావలిలో రాచకొండ రాజు సర్వజ్ఞ సింగ భూపాలుడి రసార్ణవ సుధాకరం శ్లోకాలు ఉదాహరించటం వలన అది సుమారు 1370లో రాసి ఉంటాడని తెలిపాడు. కనుక మల్లినాథ సూరి 1350-నుండి 1450 మధ్య జీవించి ఉంటాడు అని నిర్ణయించాడు.

## మల్లినాథునిపై ప్రచారంలో తెలుగు కన్నడ కథలు

సంస్కృత శతావధాని, బహు గ్రంథకర్త శ్రీ చెరువు సత్యనారాయణ శాస్త్రి "సంస్కృత మాఘ కావ్యము – ఆంధ్రీ కృతులు" అనే అంశంపై పరిశోధించి పి.హెచ్.డి. పొందారు. అందులో మల్లినాథునిపై ప్రచారంలో ఉన్న ఒక కథను ఉదాహరించారు. మల్లినాథుడు చిన్నతనంలో చదువు, సంధ్యాలేక అల్లరి చిల్లరగా తిరిగేవాడు. ధనవంతుడి కొడుకు కనుక పెళ్లి అయింది. అత్తారింటికి వెడితే భార్య బావ మరదులు అతని విద్యా గంధ హీనతను యెగతాళి చేశారు. చివరికి సూటీపోటీగా భార్య "ఎన్ని మాటలు అంటేనేం రోకలి చిగురిస్తుందా? ముసలః కిసలాయతే?" అని దెప్పి పొడిచింది. తన స్వగ్రామం వెళ్లి భార్య అన్నమాటలలో అర్థాన్ని పండితులనడిగి తెలుసుకొని, పట్టుదల పెరిగి తాను మహాసంస్కృత విద్వాంసుడు కావాలని నిర్ణయించుకొని కావ్య నాటక అలంకారాది శాస్త్రాలను, పదవాక్య ప్రమాణాలను దీక్షగా గురువులవద్ద చదివి గొప్ప విద్వాంసు డై అత్తారింటికి దారేది అని వెళ్లి నిజంగానే రోకలి చిగురించింది అనే అర్థం వచ్చేట్లు "ముసలః కిసలాయతే" అని భార్యతో అన్నాడు. భార్తవిద్వత్తుకు భార్య పరవశం చెంది, అతనితో అత్తారింటికి కాపురానికి వెళ్లి సుఖజీవనం గడిపింది. సూరి అనిపించుకొన్న మల్లినాథుని పాండిత్యాన్ని కొడుకు కుమారస్వామి "త్రిస్కంద శాస్త్ర జలదిం చులుకీకురుతేస్మ యః" అని కీర్తించాడు

కన్నడ దేశంలో మరో కథ ప్రచారంలో ఉంది. ఇలాంటి కథలను కన్నడ కవి రచయిత అవధాని డా. ఆర్. గణేష్ "కవితే గొండు కథే" అనే పుస్తకంలో నిక్షిప్తం చేశాడు. వీటిని "దంత కథ" అన్నారు. కన్నడ దేశంలో చిన్న పిల్లల పుస్తకాలలో మల్లినాథునిపై ఒక కథ చేరింది. మల్లినాథుడు బాల్యంలో చదువుపై శ్రద్ధ లేకుండా జులాయిగా, రంగేళీగా తిరిగిన సంపన్న యువకుడు. ధనికుడు కనుక పిల్లల తండ్రులు వెతుక్కుంటూ వచ్చి తమ పిల్లను అతనికిచ్చి పెళ్లి చేయాలని ఉవ్విళ్ళూరేవారు. ఒకాయన విద్యావతి అయిన తన కూతుర్ని విద్యా విహీనుడైన మల్లి నాథునికిచ్చి వివాహం చేశాడు. పెళ్ళయ్యాక కాని భార్యకు తన భర్త విద్యాగంధం లేనివాడని తెలియలేదు. ఒకరోజు ఇద్దరూ రోడ్డుపై వాహ్యాళికి వెడుతుంటే రోడ్డుమీద పడ్డ ఒక పువ్వును చూసి మల్లినాథుడు ఆమెతో "ఆ పువ్వు ఎంత అందంగా ఉందో చూశావా?" అని దాని అందాన్ని గురించి పొగిడాడు. అప్పుడామె "ఎంత అందమున్నా అది వాసన లేని పువ్వు. దైవ పూజకు పనికి రాదుకదా" అని నర్మ గర్భంగా అన్నది. ఆమె మాటల భావం అర్థమై విద్యలో మహాపండితుడవ్వాలనే బలమైన కోరిక కలిగింది.

గురుకుల వాసం చేస్తూ విద్య నభ్యసించాలని నిశ్చయించుకొని ఒక మహాపండితుని గురుకులంలో చేరాడు. గురువు మల్లినాథుని దీక్షకు సంతోషించి

పరీక్షించే నెపంతో గురుపత్నికి మల్లినాథునికి పెట్టె ఆహారం నెయ్యితో కాకుండా వేపనూనెతో చేసి వడ్డించమని ఆదేశించాడు. ఆమె రోజూ అలాగే చేసేది. పూర్తిగా చదువుపై మనసు కేంద్రీకరింపబడిన మల్లినాథుడికి రుచి విషయం పట్టేదికాదు. చదువుపై ఏకాగ్రత తప్ప వేరే దృష్టి లేదు.

ఒకరోజు గురువు గారి ప్రక్కనే కూర్చుని గురుపత్ని వడ్డిస్తుంటే భోజనం చేయసాగాడు. రుచిలో తేడా ఉందని గ్రహించి గురుపత్నితో "మాతా! ఆహారం చాలా చేదుగా ఉందేమిటి?" అని అన్నాడు. ప్రక్కనే ఉన్న గురువు చిరునవ్వు నవ్వి శిష్యుడి భుజం తట్టి "నాయనా! రోజూ మీ గురుపత్నిని నెయ్యి బదులు వేపనూనెతో తయారు చేసిన ఆహారమే నీకు పెట్టమని ఆదేశించాను. ఆమె అలాగే చేసింది. చదువు ధ్యాసలో నువ్వు రుచి గ్రహించకుండా ఇంతకాలం తిన్నావు. ఇప్పుడు నువ్వు పరిపూర్ణ విద్య సాధించావు ఇక ఇక్కడ ఉండాల్సిన పనిలేదు. ఇంటికి వెళ్ళవచ్చు" అన్నాడు. గురువుగారి ఔదార్యానికి, తనను అంతటి విద్వాంసునిగా మలచినందుకు కృతజ్ఞత తెలిపి, అనుజ్ఞ పొంది ఇంటికి చేరాడు. భార్యా కుటుంబం అందరూ ఎంతో సంతోషించారు. మహా విద్వాంసుడైన మల్లినాథ సూరి కాళిదాస మహాకావ్యాలకు వ్యాఖ్యానం రాయటం ప్రారంభించాడు.

భర్త పాండిత్యానికి ఆశ్చర్య పడిన భార్య ఒకరోజు తనపై ఒక శ్లోకం రాయమని మల్లినాథుని కోరింది. ఆయన తటపటాయిస్తూ శూర్పణఖతో పోలుస్తూ ఒక శ్లోకం "రామ వైరి భగినీవ రాజసే" అనే శ్లోకం చెప్పాడు. భార్యకు ఎక్కడో కాలింది. ప్రతీకారం తీర్చుకోవటాని ఎదురు చూస్తోంది. మల్లినాథుడు తన వ్యాఖ్యానాలలో "ఇత్యర్థః"- ఇదీ అర్థం అని, "ఇతి భావః"- ఇదీ దీని తాత్పర్యం అని ఎక్కువగా వాడటం అలవాటు. మామూలు సంభాషణనూ వ్యాఖ్యానాలపై పూర్తి దృష్టితో ఉండటం వలన ఇవి వచ్చేవి. ఒక రోజు మల్లినాథుడు అన్నంలోకి ఏం చేశావు అని భార్యను అడిగితే, ఎన్నాళ్ళ నుంచో రిపార్టీ ఇవ్వాలని ఎదురు చూస్తున్న ఆమె వెంటనే సమాధానంగా శ్లోకంలో-

"ఇత్యర్థ క్వథితం చైవేతి భావ తే మనం తథా- సంజీకృతేదయ భుక్త్వార్థం తుష్యతాం భావదాశయః" అని చెప్పింది- దీని భావమేమి మల్లినాథ-అనుకొంటే- "ఉడికిన ఇత్యర్థ మజ్జ గేహులి" అని భావం. ఇదే మధ్యాహ్న భోజనం హాయిగా ఆరగించి ఆనందించండి" అన్నది. మల్లి నాథుడు తన భార్య పాండిత్యానికి బహుశా గర్వపడే ఉంటాడు.

మల్లినాథ సూరి తాతగారు కోలాచలం సుబ్బాశాస్త్రిగారు కర్నాటక రాష్ట్రం ధార్వాడ్ జిల్లాలోని మహేంద్ర గడ నివాసి అని, కన్నడ, మరాటీ భాషలలో ఎన్నో హరికథలు రాశాడని, అవి నీతి బోధకాలుగా ఉన్నందున ఇప్పటికీ జనం నాలుకలపై

నర్తిస్తూనే ఉన్నాయని, ఆయన తండ్రి నిజాం రాజ్యంలోని అనే గొందే సంస్థానంలో దివాన్ అని అది విజయనగర సామ్రాజ్యంలో భాగం అని ఆ వంశానికి చెందినవాడే బళ్ళారి వాసి సంఘ సంస్కర్త విద్యావివేక సంపన్నుడు వితరణశీలి, న్యాయవాది అయిన కోలాచలం వెంకటరావు గారని, ఆ వంశానికి చెందిన బళ్ళారి లాయర్ శ్రీ కోలాచలం అనంత ప్రకాష్ గారు నాకు జులైలో పంపిన "కోలాచలం ఫామిలీ ఆఫ్టర్ మల్లినాథ" అనే జిరాక్స్ కాగితాలలో ఉంది. దీనితో మల్లినాథుని కాలం, ఆయనపై ప్రచారంలో ఉన్న కట్టుకథలకు స్వస్తి చెప్పి, ఆయన వ్యాఖ్యాన వైఖరిని, బహుశాస్త్ర పాండిత్యాన్ని గురించి తెలుసుకొందాం.

## మల్లినాథుని సృజన రచనలు

మహాకావ్య వ్యాఖ్యానంతో పాటు మల్లినాథ సూరి స్వీయ రచనలూ చేసి తన కవితా సామర్థ్యాన్ని తెలియజేశాడు. ఆయన సృజలలో 1) రఘువీర చరితం అనే 17 కాండల కావ్యం. శ్రీ రాముని అరణ్య వాసం నుండి పట్టాభిషేకం వరకు 1531 శ్లోకాలున్నాయి. ఇవి కాళిదాస రఘువంశ కావ్యం కంటే కొంచెం తక్కువ శ్లోకాలతో ఉంది.

2) వైశ్య వంశ సుధాకరం– వైశ్య కులంలో వచ్చిన కొన్ని సమస్యలపై మల్లినాథుని తీర్పు. మొదటి ప్రౌఢదేవరాయల కాలంలో ముఖ్య న్యాయనిర్ణేతగా మల్లినాథుని నియమించి వైశ్య సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి తీర్పు చెప్పమని కోరాడు. తనకిచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసి వైశ్య కుటుంబ మూల విషయాలను త్రవ్వి తీసి, నేపథ్యాన్ని అధ్యయనం చేసి వెలువరించిన తీర్పు ఇది. వైశ్య శబ్దాలకు చారిత్రాత్మక అర్థాలను సేకరించి వివరించాడు. అందులోని భిన్నతరగతుల వారి విధులను విధానాలను తెలియజేశాడు. దీనివలన వారికి వర్తక వాణిజ్యాలలో గొప్ప ఉపయోగమే కలిగింది. ఆకాలంలో మల్లినాథుని తీర్పు ఒక శాసనం (టెస్ట్ మెంట్) అయింది

అమర కోశాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకొని దానిపై ఉన్న కాశీ రామస్వామి, వంధ్యాగతీయ, సర్వానంద, లింగ భట్ట హరిదీక్షిత గురుబాల ప్రబోధిని వంటి తెలుగు సంస్కృత వ్యాఖ్యానాలను పరిశీలించి రాసిన కావ్యం ఇది.

3) ఉదార కావ్య 4) భక్తి రహస్య 5) నక్షత్ర పాఠాధ్యాయం కూడా మల్లినాథ కృతులే అంటారు. అయితే అది పూర్తిగా నిరూపింప బడలేదు.

## మల్లినాథ కావ్య వ్యాఖ్యాన రచనలు

కాళిదాస మహాకవి రచించిన

1) రఘు వంశం
2) కుమార సంభవం
3) మేఘ దూతంలకు సంజీవని వ్యాఖ్య రాశాడు.
4) భారవి రాసిన- కిరాతార్జునీయంకు ఘంటాపాత వ్యాఖ్యానం
5) మాఘకవి రచన-శిశుపాల వధకు - సర్వంకష వ్యాఖ్యానం
6) శ్రీ హర్షుని నైషధీయ చరితకు-జీవాతువు వ్యాఖ్యానం
7) భట్టి రాసిన భట్టి కావ్యానికి-సర్వ పధీన వ్యాఖ్య రాశాడు

## శాస్త్ర గ్రంథాలకు వ్యాఖ్య

1) విద్యాధరుడు రచించిన ఏకావలి అలంకార గ్రంథానికి - తరల అనే పేరుతో వ్యాఖ్యానం రాశాడు.
2) వరదరాజ కృతి - తార్కిక రక్షాస్టికకు ఒకటవ పరిచ్ఛేదంపై మాత్రమే-నిష్కంటక వ్యాఖ్యానం రచించాడు.

## న్యాయ శాస్త్ర గ్రంథ వ్యాఖ్యానం

మూడు శాస్త్ర గ్రంథాలకు వ్యాఖ్యానం రాశాడు
1) తంత్ర వార్తిక కు సిద్దాంజన
2) స్వర మనోజ్ఞ మంజరికి పరిమళ వ్యాఖ్య
3) ప్రశస్త పాదాభ్యాసకు నిష్కంటక వ్యాఖ్యానం రాశాడు

అంటే మొత్తం మీద 12 గ్రంథాలకు మల్లినాథుడు వ్యాఖ్యానాలు రాశాడు. ఇవికాక 1) లఘు శబ్దేందు శేఖర 2) అమర కోశ 3) నలోదయ వ్యాఖ్యానాలకూ కర్త మల్లినాథుడే అంటారు. అయితే అది అనుమానాస్పదం అన్నారు.

ఏ వ్యాఖ్య తరువాత దేన్నీ రాశాడనే దాన్ని స్పష్టంగా నిర్దుష్టంగా వివరించి చెప్పటం కష్టమే. కొన్ని సూచనలు మాత్రం కనిపిస్తాయి. అవే ఆధారాలు. ఆయన రాసిన ఇతర వ్యాఖ్యానాలలో వీటి గురించి ప్రస్తావన కనిపిస్తుంది. కనుక వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ఒక క్రమం దొరుకుతుంది.

శిశుపాల వధకు రాసిన సర్వం కష వ్యాఖ్యానంలో కాళిదాస రచనలకు రాసిన సంజీవని ప్రస్తావన చేశాడు. కనుక సర్వంకషకు ముందే రఘువంశ కుమార సంభవ మేఘదూతలపై సంజీవని వ్యాఖ్య రాశాడని తెలుస్తుంది. మేఘ దూత భట్టి కావ్యాలలో రఘువంశ సంజీవని వ్యాఖ్య ప్రస్తావన ఉంది. కనుక ఈ రెండిటికంటే ముందే రఘువంశ వ్యాఖ్యానం రాశాడని భావించవచ్చు. శిశుపాల వధకు రాసిన సర్వం కషలో సర్వం కష

విషయం ఉన్నది కనుక అదే పేరుతో ఇంకోదానికి రాయలేదని అనుకోవటానికి దారితీయదు. ఘంటా పథ వ్యాఖ్య విషయం సర్వం కషలో. సర్వ పాఠీనం రఘు వంశ సంజీవనిలో కనిపిస్తుంది. కనుక మేఘ దూత, భట్టి కావ్య వ్యాఖ్యానాలకంటే ముందే భారవి కావ్యంపై వ్యాఖ్య రాశాడని తెలుస్తోంది. జీవాతువు వ్యాఖ్య గురించి దేనిలోనూ ప్రస్తావన కనిపించలేదు. కనుక అన్ని వ్యాఖ్యానాల తరువాతే జీవాతువు రాశాడని చెప్పవచ్చు. జీవాతువులో మల్లినాథుని ఇతర వ్యాఖ్యానాల ప్రస్తావన లేదు. ఒకవేళ దీన్ని అన్ని వ్యాఖ్యానాల కంటే ముందే రాశాడేమో? ఏమో, అయి ఉండచ్చు.

తరల వ్యాఖ్యను తన ఇతర వ్యాఖ్యానాలో సూరి ప్రస్తావించలేదు. తార్కిక రక్ష కూడా అంతే. అయినప్పటికీ మల్లినాథుని "పంచ కావ్యాది టీక"కు వర్తిస్తుంది. తార్కిక రక్షకు ముందే వాటికీ వ్యాఖ్యానాలు రాశాడని అనుకోవాలి. మల్లినాథుడు పంచకావ్యాలు అని అన్నాడే కాని పంచ మహా కావ్యాలు అనలేదు. అంటే అయిదు ప్రసిద్ధ కావ్యాల గురించే ఆ మాట అని ఉంటాడు. అవే పంచ మహా కావ్యాలు. తరల వ్యాఖ్యలో తంత్ర వార్తిక వ్యాఖ్యాన ప్రస్తావన ఉన్నది, ఏతా వాతా, మల్లినాధుని వ్యాఖ్యానాల వరుసక్రమం ఈ విధంగా ఉందని చెప్పవచ్చు- ఘంటా పదం, సంజీవని, సర్వ పధీన, జీవాతువు, స్వర మంజరి పరిమళ, ప్రశస్త పాదాభ్యాస టీకా, తార్కిక రక్షా టీకా, తంత్ర వార్తిక టీకా, తరల, మల్లినాథుని కుమారుడు కుమార స్వామి ప్రతాప రుద్రీయానికి రాసిన "రత్నాపన" వ్యాఖ్యానానికి మల్లినాథుడు విద్యాధరుని ఏకావలికి రాసిన "తరల" వ్యాఖ్యానం ఒక కర దీపిక, మార్గదర్శి అని ప్రసిద్ధ సంస్కృత విద్వాంసుడు, విమర్శకుడు శ్రీ ప్రమోద్ గణేష్ లాల్యే అభిప్రాయపడ్డాడు.

## మల్లినాథ మహా వైదుష్యం

అనితర సాధ్యమైన మేధస్సు, పాండిత్య గరిమ శాస్త్ర పరిజ్ఞానం, కావ్య ప్రతిభ విమర్శనా చాతుర్యం, విశ్లేషణ సామర్థ్యం, లోకజ్ఞానం మల్లినాథ సూరి ప్రత్యేకతలై, ఇతార వ్యాఖ్యాతలు ఆయనకు ఆమడ దూరంలో ఉండిపోయారు. ఆయన పాండిత్య పారావారానికి అవధి లేదు. అన్ని నిఘంటువులు, పదకోశాలు, సర్వ శాస్త్రాలు, పాణిని సూత్రాలు, ధర్మ శాస్త్రాలు ఆయనకు కరతలామలకాలు, వాచో విధేయాలు. రెండుచోట్ల మాత్రం తనను గురించి చెప్పుకొన్నాడు. రఘు వంశ వ్యాఖ్యానంలో తనను "పద వాక్య ప్రమాణ పారావార పారీణ" అని, తనకున్న అపార శాస్త్ర పాండిత్యాన్ని సంజీవిని వ్యాఖ్య ప్రారంభంలో ఒక శ్లోకంలో తెలియజేశాడు.

"వాణీం కాణభుజీ మజీగణదవాసా సీచ్చ వైయాసికీ – మంత్రస్తంత్ర మరంస్త పన్నాగ గవీ గుంభేషు చాజా గరీత్

వాచామాచకల ద్రహస్య మఖిలం యశ్చాక్ష పాద స్ఫురాం – లోకే భూద్యదుపజ్ఞ మేవ విదుషాం సౌజన్య జన్యం యశః"

దీనిభావం– కణాద, గౌతమ తర్క శాస్త్రాలను, వ్యాసకృత బ్రహ్మ సూత్రాలను, మీమాంసా వ్యాకరణాలను క్షుణ్ణంగా అభ్యసించాను, కనుక మహా మహోపాధ్యాయ బిరుదు సార్ధకం. అన్ని శాస్త్రాలలో సిద్ధాంత స్థాపనం చేసేవారినే మహా మహోపాధ్యాయులు అంటారు. శంకర భగవత్పాదులు "ఈక్షితేర్నా శబ్దం" అనే సూత్రానికి వ్యాఖ్యానం రాస్తూ "తత్ర పద వాక్య ప్రమాణజ్ఞేనాచార్యేణ వేదాంత వాక్యానాం బ్రహ్మావగతి ప్రదర్శనాయ వాఖ్యాభాస ప్రతి పత్తయః పూర్వ పక్షీయ నిరా క్రియంతే" అని రాసే సందర్భంలో "పద వాక్య ప్రమాణజ్ఞ" బిరుదును బాదరాయణ మహర్షికి (వ్యాసర్షి) విశేషంగా ప్రయోగించారని శ్రీ గరిమెళ్ళ సోమయాజులు శర్మ గారు "ఆంధ్ర మాఘ కావ్య పీఠిక"లో తెలియ జేశారని డా. చెరువు సత్యనారాయణ శాస్త్రి గారు తమ శిశుపాల వధ ఆంధ్రీ కృతులు అనుశీలనంలో రాశారు.

వరద రాజ కృత "తార్కిక రక్షా సార సంగ్రహం"కు నిష్కంటక వ్యాఖ్య, కుమారిల భట్టు రాసిన "తంత్ర వార్తికం"కు వ్యాఖ్యానం, జితేంద్ర సిద్ధి రచన "న్యాస గ్రంథం"కు "న్యాసోద్యోతం" వ్యాఖ్యతోపాటు ఒక జ్యోతిష గ్రంథాన్ని మల్లినాథుడు రాశాడని శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి రాశారని చెరువు వారు చెప్పారు. కాళిదాస కావ్య వ్యాఖ్యానం చేస్తూ "కాళిదాస గిరాం సారం, కాళిదాస స్సరస్వతీ – చతుర్ముఖో ధవా సాక్షా ద్వేత్తి నాన్యేతుమాదృశాః" అని వినయంతో పలికాడు సూరి. "భారతీ కాళిదాసస్య దుర్వ్యాఖ్యా విష మూర్చితా – ఏషా సంజీవినీ వ్యాఖ్యా తామద్యో జ్జీవ ఇష్యతి" అంటే కాళిదాస మహాకవి వాక్కులకు అనేక దుర్వ్యా ఖ్యానాలు వలన అర్ధ ప్రసన్నత కోల్పోయి మూర్ఛిల్లాయనీ, సార్ధకమైన నా సంజీవినీ వ్యాఖ్య వాటికి ప్రాణం పోసి వికసింపజేస్తాయి. అని భావం. "మల్లినాథ కవిస్సోయం మందాత్మా నుజి ఘ్రుక్షయా – వ్యాచస్టే కాళిదాసస్య కావ్య త్రయ మనాకులం" అని ప్రతిజ్ఞ కూడా చేశాడు మల్లినాథుడు. అల్ప బుద్ధికలవారికి అతి సునాసంగాకాళిదాస హృదయం అర్ధమయ్యేట్లు చేయటం నా విధి" అని భావం.

## మల్లినాథుడు తొక్కిన కొత్త దారి

సామాన్యుడికి కావ్య శాస్త్రాలు చేరువవ్వాలంటే అసలు అప్పటిదాకా ఉన్న వ్యాఖ్యానాలు ఎలా ఉన్నాయి, మల్లి నాథుని కొత్త మార్గం ఏది? తెలియాలి. కేవలం కథ తెలుసుకోవటానికి కావ్యం చదవక్కరలేదు. ఇతిహాస పురాణాలలో ఈ కథలన్నీ ఉండనే ఉన్నాయి. కావ్యంలోని విశేషాలను మనసుకు అందజేసి, ధ్వని భావ చమత్కారాలకు మురిసి, రసాందాన్ని పొందటమే కావ్య పరమార్ధం. పండితులకు తత్వజ్ఞులకు ఈ

రహస్యాలు తెలుస్తాయి. సామాన్యులకు అవి కరతలామలకాలు కావటం లేదు. కనుకనే వ్యాఖ్యానాల అవసరం కలిగింది. పైకి రావాలనే విద్యార్థులకు అందుబాటులో లేని ప్రబంధాది కావ్యాలకు కరదీపికలై మార్గదర్శనం చేస్తాయి వ్యాఖ్యానాలు.

సాధారణ వ్యాఖ్యానాలలో అన్వయ క్రమంలో పదాలను కూరుస్తారు. వీటిని అన్వయ వ్యాఖ్యలు అంటారు. మరికొన్నిటిలో కర్త, కర్మ, క్రియలను ముందుగా చెప్పి తర్వాత ఆకాంక్షను బట్టి ఆయా పదాల విశేషాలను వివరించబడుతాయి. వీటిని "సాకాంక్ష వ్యాఖ్యానాలు" అంటారు. అంటే పదాలకు, పదాంతరాలకు ఉన్న సంబంధాన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు చెప్పి సంబంధాన్ని నిరూపించటం అన్నమాట.

రెండు రకాల వ్యాఖ్యానాలలో సమన్వయ ముఖ వ్యాఖ్యానం కావ్యాల విషయంలో సమన్వయ సారళ్యాలకు సులభంగా అర్థం చేసుకోవటానికి ఉపకరిస్తుంది. ఇలాంటి వ్యాఖ్యానాలనే టీక అంటారు. వీటిలో పదాలకు సంబంధించి అర్థాలకు సంబంధించి విశేషాలు సమాసాలకు విగ్రహ వాక్యాలు, ప్రకృతి ప్రత్యయ విభాగాలు, కఠిన పదాలకు అర్థాలు, వాటికి నిఘంటు ప్రమాణాలు, అలంకార విశేషాలు, వాటి లక్షణాలు, అందులో చెప్పబడిన శాస్త్ర విషయాలను వివరించే ప్రమాణ వాక్యాలు మొదలైన వాటితో సమగ్రంగా ఉంటుంది. ఇవన్నీ లేకుండా కేవలం పద సమన్వయము మాత్రమే ఉంటే "లఘు వ్యాఖ్య" అంటారు. సమన్వయము లేకుండా కఠిన పదాలకు అర్థం మాత్రమే చెప్పే వాటిని "గచ్ఛద్వ్యాఖ్యలు" అంటారు. కావ్యంలోని విశేషాలను మాత్రమే చెప్పి, అందుకు సంబంధించిన శాస్త్ర, లక్షణ గ్రంథాది ప్రమాణాలతో, ఉదాహరణలతో వివరించే వాటిని "టిప్పణి" అంటారు. ఇందులో ఉన్న లాఘవాన్ని బట్టి లఘు టిప్పణి అన్నారు ఇలా వ్యాఖ్యానాలలో ఉన్న రకాలను చెరువువారు వివరించారు.

సంస్కృత కావ్య నాటకాదులలో అన్వయం ద్వారా సమగ్ర వ్యాఖ్యానంతో వాటిలోని విశేషాలను పాఠకుడు తేలికగా గ్రహిస్తాడు. ఇలాంటి పరిజ్ఞానాన్ని "సాహిత్యం" అంటారు. సాహిత్యం అంటే సహి తత్త్వం. శబ్దార్థ, గుణాలంకార, రసభావ వివిధ శాస్త్ర విషయ సహితం కనుక ఇది సాహిత్యమయింది. సాహిత్యం అంటే ఇవన్నీ ఉన్నది. సాహిత్య పండితుడు అంటే ఇవన్నీ పూర్తిగా తెలిసినవాడు అని అర్థం. మల్లినాథుడు అన్వయ ముఖ సవ్యాఖ్యాన మార్గమే తొక్కి మార్గ దర్శియై, ఆదర్శ ప్రాయమైనాడు.

## వ్యాఖ్యానాలు మల్లినాథుడు రాయలేదా?

మల్లినాథుని కుమారుడు కపర్ది పండితుని ఆపస్తంభ గృహ్యా సూత్రాలకు "తాత్పర్య దర్శనం" రాసిన సుదర్శనా చార్యుడు–"యత్కృతం వేద వద్భాష్య మాద్రి యంతే విపశ్చితః – స కపర్దీ చిరంజీయా ద్వేద వేదంగతత్వవిత్" అని ప్రశంసించాడు. మల్లినాథుని

తమ్ముడు పెద్ది భట్టు అని వీరిద్దరూ కపర్దికి కుమారులని పెద్ది భట్టు మహా మహోపాధ్యాయుడై నైషదాదులకు వ్యాఖ్యానం రాశాడని మాతులేయుని క్రతువులో సర్వజ్ఞ సింగ భూపాలునిచే సత్కరింప బడినాడని, ఈ పెద్ది భట్టు కొడుకు కుమారస్వామి అని, ఇతడే ప్రతాప రుద్రీయానికి రత్నాపన వ్యాఖ్య రాశాడని, ఈతని కొడుకే శంభువు అని, యితడు విశ్వజిద్యాగం చేశాడని, ఇతని కొడుకు భాస్కరుడు, అతనికొడుకు నాగేశ్వర యజ్వ సర్వ ముఖ యాగం చేశాడని, నాగేశ్వరునికొడుకు కొండుభట్టు వేద వేత్త అని, కొండు భట్టు కొడుకు నాగేశ్వరుడు, అతని కొడుకు నారాయణుడు, నారాయణ పండితుడు చంపూ రామాయణానికి "పద యోజనం వ్యాఖ్య రాశాడని, అందులోని అవతారికలో –

"కోలాచలాన్వయాబ్ధీ ందు ర్మల్లినాథో మహా యశాః – శతావధాన విఖ్యాతో వీర రుద్రాభి వర్నితః

మల్లినాథాత్మజః శ్రీమాన్ కపర్దీ మంత్ర కోవిదః – అఖిల శ్రౌత కల్పస్య కారికావృత్తి మాతనోత్

కపర్ది తనయో ధీమా న్మల్లినాథో(గజః స్మృతః – ద్వితీయ స్తనయో దీమాన్పెద్ది భట్టో మహోదయః

మహోపాధ్యాయ ఆఖ్యాత స్సర్వ దేశేషు సర్వతః – మాతులేయ క్రతౌ దివ్యే సర్వజ్ఞే నాభి వర్షితః

గణాధిప ప్రసాదేన ప్రోచే మంత్ర వరాన్ బహూన్ – నైషధ జ్యోతిషదీనాం వ్యాఖ్యాతా భూజ్ఞ గద్గురః

పెద్ది భట్ట సుతః శ్రీమాన్ కుమార స్వామి సంజ్ఞకః – ప్రతాపరుద్రీ యాఖ్యాన వ్యాఖ్యాతావిద్వది(గమః"

దీన్నిబట్టి మల్లినాథుని తమ్ముడు పెద్దిభట్టు నైషధాది కావ్యాలకు వ్యాఖ్యానాలు రాశాడని, కుమార స్వామి యజ్వ పెద్ది భట్టు కొడుకు అని, మల్లినాథుని ఔరసుడుకాదని అనిపిస్తోంది. కాని ప్రతాప రుద్రీయానికి కుమార స్వామి రాసిన "రాత్నాపణ" వ్యాఖ్యలో "శ్రీ మహా మహోపాధ్యాయ కోలాచల మల్లినాథ సూరి సూనునా, విశ్వజనీన విద్యస్య విద్వన్మణేః – పెద్ద యార్యాస్యాను జేన కుమార స్వామి సోమ పీథినా" అని అతి స్పష్టంగా చెప్పేశాడు. కనుక కుమారస్వామి మల్లినాథుని చిన్న కొడుకే అని నిర్మోహమాటంగా చెప్పవచ్చు.

శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు ఈ రెండు వాదాలకు మధ్యేమార్గంగా పరిష్కారం చెప్పి పెద్ది భొట్టు కొడుకు కుమార స్వామి మల్లినాథుని దత్తపుత్రుడు అయి ఉండచ్చు అని, అందుకే కుమారస్వామి తాను మల్లినాథుని కొడుకునని చెప్పుకొని ఉండవచ్చునని, జన్మ చేత సోదరుడైన పెద్దయార్యునికి తాను తమ్ముడిని అని రాశాడు

అని ఉదాహరించారు. కాని ఇది సంగతమైన విషయం కాదని, పొసగదని, పెద్ది భట్టు అన్ని వ్యాఖ్యానాలు రాస్తే తండ్రి పేరు చెప్పుకోక పోవటం ఆక్షేపణీయమని ఈవాదం తప్పు అని, కుమార స్వామి పెద్దిభట్టు పేరు ఎక్కడా ప్రస్తావించలేదని, అవతారికలో "పద వాక్య ప్రమాణ పారావార పారీణుడైన మల్లినాథునికి తండ్రికి తగ్గ తనయుడుగా కోలాచలం పెద్దయార్యుడు జన్మించాడని, ఆతని తమ్ముడినైన తాను రత్నాపణవ్యాఖ్య రచిస్తున్నానని తెలిపాడు.

ఆ శ్లోకాలు– "త్రిస్కంద శాస్త్ర జలదిం చులుకీకురుతేస్మయః – తస్య శ్రీ మల్లినాథస్య తన యోజని" తాదృశః

కోలాచల పెద్ద యార్యః ప్రమాణ పద వాక్య పార దృశ్వా యః – వ్యాఖ్యాత నిఖిల శాస్త్రః ప్రబంధ కర్తా చ సర్వ విద్యాసుః

తస్యానుజన్మా తదనుగ్రహా త్త –విద్యోనవద్యో వినయావమ్రః– స్వామీ విపశ్చి ద్వితనోతి టీకాం – ప్రతాప రుద్రీయ రహస్య భేత్రీం"

అని చెప్పి అన్ని సందేహాలకు మంగళం పాడి మల్లినాథుని కొడుకులు పెద్దయార్య, కుమారస్వామి అని, స్వామి అన్నగారి వద్దే విద్య నేర్చాడని అర్ధమౌతోంది. మిగిలిన వాదాలేవీ దీనిముందు నిలవవు. అంతేకాక "తనయోజని తాదృశః కోలాచల పెద్దయార్యః " అనటం వలన "అజని" అనే క్రియాపద సామర్ధ్యం చేత కుమారస్వామి మల్లినాథుని ఔరస పుత్రుడే అని నిర్ధారింప బడుతోంది అని డా. చెరువు సత్యనారాయణ శాస్త్రి తమ "శిశుపాల వధ – ఆంధ్రీ కృతులు" అనుశీలనంలో అన్నారు. అంతేకాక మల్లినాథుని తమ్ముడు పెద్దిభట్టు అనేక కావ్య గ్రంథాలకు వ్యాఖ్యానాలు రాసి అన్నగారిపై భక్తి చేత మల్లినాథుని పేరుతొ వెలయించాడు అనే నానుడి లోకంలో ప్రచారంలో ఉన్నదని, కాని అది క్షమార్హం కాదని, కొన్ని అయినా పెద్దిభట్టు తనపేర రాసుకోకుండా ఉంటాడా అని, కొన్ని మాఘ, నైషద వ్యాఖ్యాన ప్రతులలో "పెద్ది భట్ట కృతే" అని ఉందని, ఈ వ్యాఖ్యానాలను పూర్వం "పెద్ది భట్టీయం" పేరుతో పిలిచేవారని అంటారు. ఇదీ అసంగతమైన విషయమేనని, అలా అయితే పెద్ది భట్టునే వ్యాఖ్యాతృ శేఖరునిగా లోకంలో ఎందుకు ప్రసిద్ధి చెందలేదని ప్రశ్నించి, మల్లినాథుడు అంతటి మహా వ్యాఖ్యాన పండితుడు తమ్ముడు రాసిన వ్యాఖ్యానాలకు తన పేరు పెట్టుకోవటానికి అంగీకరిస్తాడా అని కొట్టి పారేసి అవన్నీ కోలాచలం మల్లినాథ సూరి వ్యాఖ్యానాలే అని తేల్చి స్పష్టంగా చెప్పారు చెరువు వారు.

## మల్లినాథుడు వ్యాఖ్యాన ప్రారంభం ఎలా చేశాడు?

మల్లినాథ సూరి ప్రతికావ్య వ్యాఖ్యాన ప్రారంభంలో గణేశ, సరస్వతి, శివ, కేశ వాదులను స్తుతిస్తూ ప్రార్ధనా శ్లోకాలు రాశాడు. అవి రమణీయాలై పండిత లోకంలో

బహుళ ప్రచారం పొందాయి. అందులో మచ్చుకు కొన్ని–
"అంతరాయ తిమిరోప శాంతయే శాంత పావన మచింత్య వైభవం –
తం నరం వపుషి కుంజరం ముఖేన్మహే కిమపి తుందిలం మహః"

"ఆశాసు రాశీ భవదంగవల్లీ భాసైవ దాసీకృత దుగ్ధ సింధుం –

మందస్మితై ర్నిందిత శారదేందుం, వందేర విందాసన సుందరిత్వాం"

"శారదా శారదాంభోజవదనా వదనాంబుజే – సర్వదా సర్వదాస్మాకం సన్నిధి సన్నిధిం క్రియాత్"

"ఇందీవర దళశ్యామ మిందిరా నంద వర్ధనం – వందారు జన మందారం వందేహం యదు నందనం"

"జాహ్నవీ మూర్ధ్ని పాదే వా కాలః కంఠే వపుష్యధ్య – కామారిం కామతాతం వా కంచిద్దేవం భజామ్యహం"

మాతా పితృభ్యాం జగతో నమో వామార్ధ జానయే – సద్యో దక్షిణ దృక్పాత సంకుచ ద్వామ దృష్టయే"

ఈ శ్లోకాలు మల్లినాథుని కవన పాండిత్య మాధుర్యాలను వ్యక్త పరుస్తున్నాయి. ఇందులో సరస్వతీ దేవిపై రాసిన "శారదా శారదాంభోజ" శ్లోకం కృష్ణునిపై రాసిన "ఇందీ వర దళ శ్యామ" శ్లోకం అవి మల్లినాథునివే అని తెలియకపోయినా, జనం నాలుకల మీద ఆనాటి నుంచీ నర్తిస్తూనే ఉన్నాయి.

ప్రతి కావ్య వ్యాఖ్యాన ప్రారంభంలో "అన్వయ ముఖంగానే నేను వ్యాఖ్యానిస్తాను. మూలంలో లేని విషయాలు రాయను. అసంబద్ధ విషయాలను ప్రస్తావించను" అని నియమం ఏర్పరచుకొని అన్యూన్యాతిరిక్తంగా రచించాడు. మల్లినాథ ప్రతిజ్ఞా శ్లోకం– "ఇహాన్వయ ముఖే నైవ సర్వం వ్యాఖ్యాయతే మయా – నా మూలం లిఖ్యతే కించి న్నాన్న పేక్షిత ముచ్యతే" అదీ మల్లినాథుని నిబద్ధత. ఈ విషయాన్నే అక్కడక్కడ "అలమతి పల్లవితేన", "అలమతి విస్తరేణ"– "గ్రంథ విస్తరభయాన్న లిఖ్యతే" అనే మాటలతో ఎప్పటికప్పుడు జాగృతం అయ్యాడు.

నైషధ వ్యాఖ్యానానికి జీవాతువు అనే పేరు పెట్టాడని తెలుసుకొన్నాం. జీవాతువు అంటే జీవ నౌషధం అని అర్ధం చెప్పాడు. సూరి (జీవాతుర్జీవ నౌషధం) నారికేళ పాకమైన కిరాతార్జునీయానికి "ఘంటా పాథ" వ్యాఖ్య రాస్తూ సూరి– చెప్పిన ప్రారంభ శ్లోకాలు–

"నారికేళ ఫలసమ్మితం వచో భారవే స్సపది తద్విభజ్యతే – స్వాదయంతు రస గర్భ నిర్భరం సారమస్య రసికా యధేప్సితం"

"నానా నిబంధ విషయైక పదైర్నితాంతం సాశంక చంక్రమణ భిన్నధియామశంకం–

కర్తుం ప్రవేశ మిహ భారవి కావ్య బంధే ఘంటా పథం కమపి నూతన మాతనిష్యే" అని రాశాడు. అంటే– "భారవి పలుకులు నారి కేళ ఫల సమానాలు. వాటిని నేను పగుల కొడతాను. రసనిర్భరాలైన ఆ వాక్యాల సారం రసికులు ఆస్వాదించుదురు గాక" అని భారవి కవి గొప్పతనాన్ని తెలిపాడు. "అనేక వ్యాఖ్యానాల ఎగుడు దిగుడు వలన భారవి గొప్పతనం జనాలకు దూరమైపోయింది. భారవి కవితలో నిస్సందేహంగా బుద్ధి ప్రసరించేట్లు రాచబాటలాంటి కొత్త వ్యాఖ్యానం రాసి దగ్గరకు తెస్తాను" అని మరీ చెప్పి సుగమమైన వ్యాఖ్యానం రాశాడు.

"అలాగే నైషదానికి కూడా తన వ్యాఖ్యాన అవసరం కలిగిందని చెబుతూ" మిగిలిన కావ్యాలకు ఎలాంటి దుర్గతి పట్టిందో, నైషదానికి కూడా అలాంటి దుర్గతే పట్టి, క్షుద్ర వ్యాఖ్యాన విష పీడితాలైన శ్రీ హర్ష కవి రాజ వాక్యాలకు బ్రతికించటానికి జీవాతువు (జీవాతుర్జీవ నౌషధం) అనే వ్యాఖ్య రాస్తున్నాను. రస భావ గుణార్థ దోష ధ్వన్యలంకార రహస్యజ్ఞుల సంతోషం కోసం నైషద కద రూపమైన అమృత కావ్యాన్ని వ్యాఖ్యానిస్తున్నాను" అని తెలియజేసి మొదలు పెట్టాడు. దీనికి ఆయన శ్లోకాలు ఇవి–

"క్షుద్ర వ్యాఖ్యా విషార్తానాం శ్రీ హర్ష రాజ కవిరాడ్గిరాం–ఉజ్జీవనాయ జీవాతు ర్జీయా దేష మయాక్రుతం"

"శ్రీ మల్లినాథ విదుషా విదుషాం మతేన తేనైవ నైషధ కదామృత కావ్య బంధః
–వ్యాఖ్యాస్యతే ద్య రసభావ గుణార్థ దోష సాధ్వన్యలంక్రుతి రహస్య విదాం ముదేస్తు"

మాఘకవి శిశుపాల వధ కావ్య వ్యాఖ్య ప్రారంభిస్తూ మల్లినాధుడు ఇందీవర శ్యాముడు, ఇందిరానంద కారుడు వందారు జన మందారుడైన యదునందనునికి నమస్కరించి, వప్ర క్రీడా విలాసాలలో దంతాగ్రాలతో ధరణిని గ్రుచ్చి ఎత్తి ఆదివరాహం లాగా కనిపిస్తూ ఉల్లాఘ ఉత్పణ ఫణాధర గరీయ మాన క్రీడా వదానుడైన ఇభరాజవదనుని ప్రార్దించాడు. తర్వాత శారదాంభోజ వదన, సన్నిధి, సర్వద అయిన శారద తన వదనాంబుజం న సర్వ కామదయై సర్వదా సన్నిధి చేసేట్లు సరస్వతీదేవిని స్తుతించాడు. తరువాత "వాణీం కాణ భుజీం" శ్లోకంలో తన శాస్త్ర పరిచయాన్ని వ్యాఖ్యాన అర్హతను సాధికారంగా వెల్లడించి, మహోపాధ్యాయ బిరుదున్న ఈ మల్లినాథసూరి మాఘ కావ్యానికి సర్వం కష వ్యాఖ్యానాన్ని రచిస్తున్నానని, నామ నిర్దేశ పూర్వకంగా వివరించాడు. కావ్య అవతారిక నుండి మరో రెండు మల్లినాథుని శ్లోకాలు–దంతాంచలేన ధరణీతల మున్నమయ్య–పాతాళ కేళిషు ద్రుతాది వరాహ లీలం

ఉల్లాఘనోత్పణ ఫణాదరగీయమాన–క్రీడావదాన మిభ రాజ ముఖం నమామి"

"మల్లినాథ సుదీస్సో యం మహోపాధ్యాయ శబ్దభాక్ –విధత్తే మాఘ కావ్యస్య వ్యాఖ్యాం సర్వం కషా భిధాం"

తన వ్యాఖ్యాన సమగ్రత్వాన్ని, రసభావ ధ్వని, అలంకారాది సర్వ విషయ ప్రతిపాదికత్వాన్ని ప్రకటిస్తూ మల్లినాథుడు ఈ కింది విధంగా చెప్పుకొన్నాడు–

"ఏ శబ్దార్థ పరీక్షణ ప్రణయినో ఏవా గుణాలంక్రియా–శిక్షా కౌతికినో విహర్తు మనసో యేచ ధ్వనేరధ్వని
క్షుభ్యద్భావ తరంగితే రస సుధా పూరే మిమంక్షంతి యే– తేషామేవ కృతే కరోమి వికృతిం మాఘస్య సర్వంకషాం"

దీనిభావం– ఎవరు శబ్దార్థాల సందర్భ శుద్ధి ఔచిత్యాన్ని పరిశీలించటానికి ఇష్ట పడతారో, ఎవరు గుణాల అలంకార లోతులను సమన్వయ విశేషాలను తెలుసుకోవటానికి ఉత్సాహ పడతారో, ఎవరు ధ్వని ప్రస్తానంలో విహరించటానికి మనసు పడుతారో, ఎవరు ఉవ్వెత్తున లేచే భావ తరంగాలు గల రసామృత సముద్రములో మునకలు వేయటానికి ఉరుకు లెత్తుతారో, వారంద కోసమే ఈ "సర్వం కష"ను రచిస్తున్నాను" అని వ్యాఖ్యానం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించాడు. దీన్నిబట్టి ఇతర కావ్య వ్యాఖ్యానాలు చేయటం కంటే మల్లినాథుడు దీని వ్యాఖ్యానం రాయటానికి చాలా ఎక్కువ శ్రద్ధ తీసుకోన్నాడని తెలుస్తోంది.

సూరి లేఖినీ నర్తన విన్నాణాన్ని నిపుణంగా పరిశీలిస్తే– మేఘ సందేశ, శిశుపాల వధ వ్యాఖ్యానాలు రెండు గ్రంథస్త విషయాన్ని బట్టి, అనేక అంశాలు, అనేక రహస్యాలు తెలియజేయటంలో ఉదాత్తం అనిపిస్తాయి. ఎన్నో శాస్త్ర పరిశీలనం చేసి, సప్రమాణంగా ఆయా సందర్భాలను పరిష్కరించటంలో మల్లి నాథుడు ఈ కావ్య ద్వయ వ్యాఖ్య రచన కోసం ఎన్నో ఏళ్ళు చాలా కష్ట పడ్డాడని తెలుస్తోంది. అందుకే "మాఘే మేఘే గతం వయః" అని ఆయనే చెప్పిన మాట వలన అర్థమౌతోంది అని చెరువువారు శ్రీ గరిమెళ్ళ వారి వ్యాఖ్యానంలో పేర్కొన్నట్లు తెలియజేశారు.

అప్పటికే పంచకావ్యాలకు వ్యాఖ్యానాలు రాసి మల్లినాథుడు ముదుసలి అయ్యాడు. నైషదానికి కూడా వ్యాఖ్య రాయాలని కోరిక కలిగింది. జరా భారం తోజారిపోతున్న కనుబొమలను దారంతో ఎత్తి కట్టుకొని, తాళ పత్ర గ్రంథాలను తడివి తడివి చదువుతూ, శిష్యులచే చదివించుకొంటు వ్యాఖ్యానం చేశాడని, మిత్రులెవరో ఇంతకాలం ఏం చేశావు, ఇంత శ్రమ చేసి ఇప్పుడు రాయటం ఎందుకు అని ప్రశ్నించి ఉంటారని అందుకే "మాఘానికి, మేఘానికి వ్యాఖ్యానాలు రాయటంలో నా ఆయుర్దాయం చాలా భాగం గడిచి పోయింది" అని చెప్పి ఉంటాడని విజ్ఞులు భావిస్తున్నారు. నిజంగానే ఆ వ్యాఖ్యల గొప్పతనం అంతటిది. ప్రబంధ ధ్వనికి ఉదాహరణమైన నైషధానికి చేసిన వ్యాఖ్యానం కూడా అసామాన్యమైనదే. తన పంచ కావ్య వ్యాఖ్యానాలను చదివిన వారికి, అందులో సర్వంకషాధ్యయనం చేసిన వారికి నైషధంలోని సర్వార్థ రహస్యాలు తేలికగా గ్రహించగలరనే నమ్మకంతో నైషద వ్యాఖ్య "జీవాతువు"ను క్లుప్తంగా రాశాడని పండితాభిప్రాయం.

మాఘ కావ్యంలోని విశిష్టత, పరిపాకం, అర్ధ నిర్భరత, విషయ బాహుళ్యం, అనేక శాస్త్ర పరిచయం, కథా సంవిధాన వైచిత్రి, అపూర్వ వర్ణనా విస్ఫూర్తి ఆ కావ్యం మీద గౌరవాన్ని పెంచుతాయి. కనుక అతి శ్రద్ధగా ఈ కావ్యాన్ని, కావ్య కర్తను సూరి మనసారా శ్లాఘించాడు -

"నేతాస్మిన్ యదు నందన స్స భగవాన్ వీరః ప్రదానో రసః - శృంగారాది భిరంగవాన్ విజయతే పూర్ణా పునర్వర్ణనా"

"ఇంద్ర ప్రస్థగమాద్యుపా య విషయః చైద్యా వ సాదః ఫలం-ధన్యో మాఘ కవిః వయం చ కృతినః తత్సూక్తి సంసేవనాత్" ఇంత మెచ్చుకొన్న మాఘ కావ్యం శిశుపాల వధ కు చేసిన" సర్వం కష" వ్యాఖ్యలో ఏ ఏ విషయాలను, ఏయే విధంగా సమన్వయము చేసి దీనికి అంతటి గౌరావాన్ని సంపాదించాడో తెలుసుకోవాల్సిందే.

శిశుపాల వధపై మల్లినాధుని "కూలంకష" వ్యాఖ్యానాన్ని కూలంకషంగా తెల్సుకొందాం, మల్లినాథుడు నిష్పాక్ష పాతంగా గుణ దోషాలను విమర్శిస్తాడు. సాధుత్వ అసాధుత్వాలను ప్రమాణ పూర్వకంగా సిద్దాంతీకరిస్తాడు. తప్పు ఉంటే చెప్పటానికి వెనుకాడడు. సాధ్యమైనంతవరకు కవి పోకడను సమర్ధిస్తాడు. కవి ప్రయోగం ఏవిధంగా సమర్ధనీయం కాదో, చెప్పి దుస్సాధనం అనిపిస్తే ఖండిస్తాడు. ఇతర వ్యాఖ్యాతల అపోహల్ని దురభిప్రాయాలను అప వ్యాఖ్యానాలను అక్కడక్కడ ప్రస్తావించి నిరాకరిస్తాడు. దోషాలను చెప్పేవాడేకాని, మల్లినాథుడు దోషాలనే వెతకాలనే రంధ్రాన్వేషకుడు కాదని గ్రహించాలి. విచక్షణతోపాటు సౌజన్యం మూర్తీభవించిన వ్యాఖ్యాత. "వ్యాఖ్యానతో విశేష ప్రతి పత్తిః " అన్నట్లు గ్రంథంలోని విశేషాలను తెలియజేస్తూ, దానికి అనుబంధంగా వ్యాఖ్యానం నడిపిస్తాడు. ఇవన్నీ పూర్వం మనం తెలుసుకొన్నవే. అవికాక సర్వంకషలో మిగిలిన విషయాలను తెలుసుకొందాం.

ఆకాశం నుంచి కిందకు దిగి వచ్చే తేజోరాశిగా నారద మహర్షిని వర్ణిస్తూ మాఘకవి "క్రమాదముం నారద ఇత్యభి బోధిస" అని వర్ణించాడు. కర్మవాచకమైన నారద శబ్దం రెండవదిగా రావాల్సి ఉంటే "ఇతి" అనే దానితో చెప్పబడటంతో కర్మత్వం రాలేదని "నిపాతే నాభిహితే కర్మాణి న కర్మ విభక్తిః" అనే వామనుని సూత్రాన్ని సూచించి మల్లినాథుడు సమర్ధించాడు.

"రణద్భి రాఘట్టనయానభస్వతః పృధగ్వి భిన్న శ్రుతి మన్దలైః స్వరైఃస్ఫుటీ భవద్గ్రామ విశేష మూర్చనా మవేక్ష మాణం మహతీం ముహుర్ముహుః" అన్న శ్లోకంలో సంగీత విషయాలను కూలంకషంగా చర్చించి వెలుగులోకి తెచ్చాడు. అవసరమైనంత వరకే గ్రహించి "తత్రేహ నామాని తు-నాపేక్షిత ముచ్యతే-ఇతి ప్రతిజ్ఞా భంగ భయాన్నలిఖంత ఇతి "సర్వ మదాతం" అని అందంగా ముగించాడని చెరువు వారు ఉవాచ. ద్వారకకు

వచ్చే నారదుని వర్ణనలో మాఘుడు రాసిన శ్లోకాలను వ్యాఖ్యానిస్తూ మల్లినాథుడు ఆ శ్లోకంలో శ్రుతి స్వర గ్రామ మూర్ఛనాది సంగీత శాస్త్ర పారిభాషికాలను అను సందానించాడు. నారదుని వీణ మహతి. స్వర ప్రారంభంలో ప్రధమ శ్రావణ రూప హ్రస్వ మాత్ర శబ్ద విశేషాన్ని శ్రుతి అని, శ్రుతి తర్వాత అనురణన ధ్వనికి స్వరమని, స్వరాలు ఏడు అని, స్వర సందోహాన్ని గ్రామం అంటారని, నంద్యా వర్త, జీమూత, సుభద్ర అనే మూడు గ్రామాలకు షడ్జ, మధ్యమ, గాంధారాలు జన్మ హేతువులుగా ప్రసిద్ధాలని, మూడు గ్రామాలలో ముఖ్యంగా ఏడేడు మూర్ఛనలు ఏర్పడగా మొత్తం 21 మూర్ఛనలు అవుతాయని, ఇన్ని పారిభాషిక పదాలను నారద వర్ణనలో మాఘకవి తన సంగీత అభిజ్ఞాతను చాటుకున్నాడు. ఆ లోతుల్ని మల్లినాథుడు వెలికి తీసి వ్యాఖ్యానించాడు.

ఏకాదశ సర్గలో వైతాళికులు శ్రీ కృష్ణుని మేలుకొలుపు పాడే సందర్భంలో శ్లోకాలోనూ సంగీత ప్రస్తావన ఉంది–

"శ్రుతి సమధిక ముచ్చైః పంచమం పీడ యంతః–సతత మ్రుషభహీనం భిన్నకీ కృత్య షడ్జమం

ప్రణి జగదు రకాకు శ్రావక స్నిగ్ధ కంఠాః పరిణతి మితి రాత్రేః మాగాదా మాధవాయ"

పంచమ, ఋషభ,షడ్జ స్వరాలు వదిలేసి మిగిలిన స్వరాలతో కూడిన రాగ ప్రస్తారాలతో వంది మాగధులు సుప్రభాత గీతాలను పాడి మేలు కొలిపారు. షడ్జ ఋషభ షడ్జ స్వరాలు ప్రభాత సమయంలో ఉపయోగించరాదు అని భరతమహర్షి చెప్పిన దాన్ని కవి బాగా అర్ధం చేసుకున్నాడని సూరి వ్యాఖ్య.

అలాగే మాఘ కవికి ఉన్న నాట్యశాస్త్ర పాండిత్యాన్ని, భరతుని ధనుంజయుని కవి ఎంత చక్కగా సమన్వయము చేసి రాశాడో వివరంగా తెలిపాడు. భోజనాలు నాటకాలులాగా ఉన్నాయని కవి రాశాడు. ఆ సంబంధం ఎలా ఉందో సూరి వ్యాఖ్యానించాడు. అలాగే అలంకార కామ, వైద్య, ధనుర్వేద మంత్రం, సాముద్రిక, శకున, రత్న, గజ, అశ్వ, శాస్త్రరహస్యాలన్నీ కవికి కరతలామలకాలు. వాటి లోతులను తరచి నిగ్గు తేల్చి చూపాడు సూరి, మాఘ కావ్యంలో ప్రతి శ్లోకంలో ఏదో ఒక విశేషం ఉంటుంది. 15వ సర్గలో 34 శ్లోకాలు ప్రక్షిప్తాలు అనిపండితాభి ప్రాయం. శబ్దార్ధ శైలీ భావాలలో కూడా మిగిలిన కావ్యం కంటే తేడాలు కనిపిస్తాయి. వీటిలో స్తుతి, నింద రెండు కూడా ఉన్నాయి. 16వ సర్గలో అననుకూలమైన ప్రతికూల అర్ధ బోధకాలైన దూత వాక్యాలను వర్ణించే శ్లోకాలు పేలవంగా కావాలనే రాసినట్లున్నాయి. వల్లభ దేవుడు వీటికీ వ్యాఖ్యానం రాశాడు. కాని మల్లినాథుడు అవి మాఘ కవి రచన కానందున "నా మూలం లిఖ్యతే కించిత్" అని తాను చేసిన ప్రతిజ్ఞననుసరించి వ్యాఖ్యానం చేయలేదు.

"ప్రతి శరణమ శీర్ణ జ్యోతి రగ్న్యాహితానాం" అనే శ్లోకానికి మీమాంసా దర్శన పరిచయాన్ని విపులంగా రాశాడు. మల్లినాథుడు శ్రుతిమీమాంసా ప్రమాణాలతో శ్రౌత క్రియాదులను వివరిస్తూ సుదీర్ఘంగా వ్యాఖ్యానించి చివరికి ఇక ఈ చాందస గోష్టీ వ్యసనాన్ని చాల్లే పొమ్మని కొంటేతనంగా పూర్తి చేశాడని చెరువువారి విశ్లేషణ. మల్లినాథుడు వ్యాకరణ ప్రక్రియను అంతటినీ సూత్రప్రదర్శన పూర్వకంగా వ్యాఖ్యానించి "స సంతతం దర్శయతే గతస్మయః" అనే కిరాతార్జునీయానికి రాసిన ఘంటా పద వ్యాఖ్యలో చక్కగా విచారించానని, తాను వ్యాఖ్యానాలు రాసిన గ్రంథాలలో ఎక్కడెక్కడ అలాంటి ప్రయోగాలున్నాయో వాటిని సందర్భాను సారంగా చదువుకొనే వారికి తేలికగా ఉండేట్లు చేసి వ్యాఖ్యాతలకు, విమర్శకులకు ఆదర్శప్రాయంగా మల్లినాథ సూరి నిలిచాడు.

## మల్లినాథుని శ్రుతి వైదుష్యం

శ్రుతి అనగానే వేద సాహిత్యం అంతటికీ వర్తిస్తుంది. ఇందులో మల్లినాథ సూరి పాండిత్య వైదుష్యాలను తెలియజెప్పే కొన్ని విషయాలను తెలుసుకొందాం. రఘువంశ ప్రథమసర్గలోని 31వ శ్లోకాన్ని వ్యాఖ్యానిస్తూ "దక్షిణా" పదానికి వివరణనిస్తూ బ్రాహ్మణంలోని ఒక విషయాన్ని ఉదాహరించాడు.

"యజో గాంధర్వ స్తస్య దక్షిణా అప్సరసః-దక్షిణాయా దాక్షిణ్యం నామార్త్విజో దక్షిణత్వం పాపకత్వం
తే దక్ష్యంతే దక్షిణాంప్రతిగ్రుహ్య"

సూర్యుడు సాయంవేళ అగ్నిలో ప్రవేశిస్తాడు అని వివరించటానికి ఒక వేద వచనాన్ని ఉదాహరించాడు-

"సౌరం తేజః సాయమగ్నిం ప్రకమతే-ఆదిత్యో వా అస్తం యన్నగ్ని మను ప్రవిశతి-అగ్ని ర్వా ఆదిత్యః సాయం ప్రవిశీతి" కుమారుని ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఒక దాన్ని (కొటేషన్) ఉల్లేఖించాడు-

"ఏష అనృణీ యః పుత్రీ యత్వా బ్రాహ్మ చారీవా"

"యదా సాంఖ్య" అనే భావాన్ని వివరిస్తూ మతానికి సంబంధించిన సహాయకాలను ఉపయోగించుకొన్నాడు. ఎక్కువభాగం మీమాంస లోని చర్చలను ఉల్లేఖించి, బ్రాహ్మణ పాఠభాగాలను సంయోజనం చేస్తూ వాటి క్రమసంబందాన్ని విస్పష్ట పరచాడు. ఉపనిషత్ వాక్యాలను ఉదాహరించి భావం బలీయం చేశాడు. దేవతలు విష్ణుమూర్తిపై చెప్పిన స్తోత్రాలను చెబుతూ గతి ధర్మానికి ఉపనిషత్ వాక్యాలను చూపించాడు- "తమేవం విదిత్వా తి మృత్యుమేతి నాన్యః పంథా విద్యతే యనాయ" అని రఘువంశంలో- "ఆత్మా వా రదమేక ఏవాయం పంథా విద్యతే యనాయ" అని కుమార సంభవం రెండవ

సర్గలో– "సమవేదే నాస్తమయే గీయతే" కుమార సంభవం 8వ సర్గలో చెప్పాడు.

## వ్యాకరణ పాండిత్యం

మల్లినాథుని వ్యాకరణ పాండిత్యం అవధులు లేని సముద్రమే. కొన్ని వ్యాకరణ గ్రంథాలలోతులు తరిచి చూశాడు. అవి ఆయనకు వాచో విధేయాలయ్యాయి. మనం ఇప్పుడు చెప్పేమాట "ఫింగర్ టిప్స్"పై వ్యాకరణ సూత్రాలుంటాయి ఆయనకు. అత్యధికంగా పాణిని సూత్రాలను ఉదాహరించాడు. పదం యొక్క అర్థాన్ని పూర్తిగా వివరిస్తే తప్ప ఆయనకు సంతృప్తి ఉండదు. అదీ మల్లినాథీయం. పతంజలి, కైయాట, వృత్తికారల నుండి మూడు ఉదాహరణలు ముందు తెలుసుకొందాం.

ఉదాహరణ– "మునిద్ర తాది తృత్ర యద్యపి మునిద్ర తస్య మేనకాయా అనీప్సిత త్వాత్" కారణానార్థ నాప్మీప్సితః "ఇతి నాపాదానత్వం తయ్యాపి కృతోద్యమామితి మానసప్రవేశో త్వర్తవ్యతాత్ ధ్రువ మపాయే పాదనం ఇత్యపాదానత్వమేవ స్యాత్"

1) "యత్రామిధ్యా సంప్రన్య నివర్తతే తచ్చ ధృవం పాయేపాదానం ఇతి ప్రసిద్ధం (కుమారసంభవ వ్యాఖ్యానం-5-3)

2) "విశ్వ యోనే రితి షష్టీ తస్యానంతర మితి భాష్యేదర్శనాత్" (కుమార సంభావ వ్యాఖ్యానం-6-9)

3) "అలమితిపర్యష్య ర్థగ్రహణం ఇతి భాష్యకారః" (మేఘ దూత వ్యాఖ్య-44)

రఘు వంశంలో "విశ్రామయ"కు అర్థాన్ని వృత్తికార ఆధారంగా తెలియజేశాడు. శ్ర ను దీర్ఘం చేయటం గత్యంతరంలేక చేయటమేనని ఇది "వ్యవస్థిత విభాస"కు చెందుతుందని, కొన్ని "స్లిస్"లాంటి మూలాలు ఉపసర్గలున్నప్పుడు సకర్మకాలౌతాయని చూపించాడు.

"విశ్రామయ విశ్రమయ ఇతి హస్తపాఠే" జానీ మృష్ట ఇతి మిత్వే మితాం హ్రస్వ ఇతి హ్రస్వః–దీర్ఘపాఠే మితాం ఇతి సూత్రే వా చిత్త విరాగే ఇత్యతో వా ఇత్యను వర్త వ్యవస్థిత విభాషా శ్వ ణాత్వాద్ హ్రస్వ భావః ఇతి వృత్తి కారః" (రఘు వంశ వ్యాఖ్య)

అలాగే "ఉభ"కు బదులుగా "ఉభయ"ను వాడటం విషయంలో రఘు వంశ వ్యాఖ్యలో వివరించాడు. ద్విరేఫను సమర్థిస్తూ కయ్యాటుని సూత్రంతో సమర్థించాడు. వామనుడిని కనీసం 12 సార్లు మల్లినాథుడు ఉదాహరించాడు. ముఖ్యంగా "అగ్రపాద" భావ నేత్ర జన్మా, బింబాధర మొదలైన సంయోగ పదాలలో వామనుడిని బాగా వాడుకొన్నాడు. "అతర్జాయత్" క్రియను సమర్థించే "ఆఖ్యాత చంద్రిక"లోని సూత్రాన్ని వివరించాడు. కొన్నిసార్లు మల్లినాథడు గ్రంథకర్త పేరు చెప్పకుండానే వారి సూత్రాలను ఉదాహరిస్తాడు. "వితంత్రిః" మొదలైన వాటిలో విసర్గ లోపాన్ని సమర్థించాడు. "అవి తస్తుతాన్త్రిభ్య ఈః" ఇతి పత్నీ దాతో రైణాదిక ఈ ప్రత్యయః విభావాన్న ః–" ఇలా చెప్పుకొంటూ పోతుంటే

ఎన్నెన్నో ఉన్నాయి. అని లాల్యే పండితుని వ్యాఖ్య.

## నిఘంటువులపై సాధికారత

మల్లినాథుడు అనేక నిఘంటువులు కోశాలనుంచి వాక్యాలను ఉదాహరించి తన వ్యాఖ్యానాలను సమర్ధించుకొన్నాడు. ఒక పదానికి తాను ఒక అర్ధాన్ని చెప్పాడు అంటే అది ఏ కోశాన్ని ఆధారంగా చేసుకొని సమర్ధించి చెప్పాడో వివరంగా తెలియ జేశాడు. వ్యాఖ్యాతగా తాను సాధికారంగా ఆ పదానికి సరైన అర్ధం చెప్పగలిగాడు. సంస్కృత భాషలో దాదాపుగా ప్రతి పదానికి అనేక పర్యాయ పదాలు ఉంటాయి. కవి ఆ పదాన్ని ఏ అర్ధంతో, ఏమి ఆశించి వాడాడో వివరించి చెప్పాల్సిన పని వ్యాఖ్యాతది. వ్యాఖ్యాత ఆ అర్ధాన్ని నొక్కి చెప్పి, అందులోని సూక్ష్మాన్ని, నిగూఢ విషయాన్ని బహిర్గతం చేయాలి. అ అర్ధాన్నే ఎందుకు చెప్పాల్సి వచ్చిందో ఎందుకు దానికే ప్రాధాన్యమిచ్చాడో సోదాహరణంగా వివరించాల్సి ఉంది. మరి దీనికి ముఖ్య సాధికార ఆధారం నిఘంటువు లేక కోశమే. కనుక వ్యాఖ్యాత దీన్ని అభ్యంతర పెట్టి కాదనే వారిని దృష్టిలో పెట్టుకొని, అనర్థ గల అర్ధాలను చెప్పకుండా, విమర్శ పాలుకాకుండా, తనను తాను సమర్ధించుకోవాలి. దీనికి కోశమే శరణ్యం. అందుకని మల్లినాథుడు చాలా కోశాలు లేక నిఘంటువులను ఉపయోగించుకొన్నాడు. పాఠకుడికి ఆ నిఘంటువులలోని వాక్యాలను ఆయన ఉదాహరిస్తూ వ్యాఖ్యానం చేస్తుంటే ఆశ్చర్యం ఆనందం కలుగుతాయి. ఈ విధంగా తన కాలానికి ఉన్న ప్రముఖమైన ఆ కోశాలను చదువరికి అతి సన్నిహితం చేయటానికి సూరి ఎంతో కృషి చేశాడు. ఏయే కోశాలలనుంచి ఎన్ని ఉదాహరణలు ఇచ్చాడో చెప్పాలంటే అదొక చేంతాడంత లిస్టు అవుతుంది. అయినా మల్లినాథ మనీష తెలుసుకోవాలి అంటే అదే దారి.

అమర కోశాన్ని-శిశుపాల వధకావ్య వ్యాఖ్యలో మొదటి సర్గలో 45 సార్లు, రెండులో 35 సార్లు, మూడులో 23 సార్లు, నాలుగులో 30 సార్లు, అయిదులో 36 సార్లు, ఆరవ సర్గలో 28సార్లు ఏడులో 2 సార్లు, ఎనిమిదిలో 19 సార్లు, తొమ్మిదిలో 18 సార్లు, పదిలో 18 సార్లు, పదకొండులో పదిహేడు సార్లు, పదిహేడులో పదహారు సార్లు, పద్దేనిమిదిలో ముప్ఫై ఆరు సార్లు, పందొమ్మిదిలో ముప్ఫై మూడు సార్లు, ఇరవైలో ఇరవై ఒక్కసారి ఉదాహరించాడు.

కిరాతార్జునీయంలో మొత్తం 297 సార్లు, రఘు వంశంలో 462 సార్లు, కుమార సంభవంలో 146 సార్లు, నైషధంలో 6 24 సార్లు, మేఘ దూతంలో 80 సార్లు, భట్టికావ్యంలో 111సార్లు ఉపయోగించాడు.

"వైజయంతి కోశం"ను శిశుపాల వధలో 99 సార్లు, రఘువంశంలో ఒకే

ఒక్కసారి, కిరాతార్జునీయంలో 47సార్లు, కుమార సంభవంలో 60 సార్లు, మేఘదూతంలో 3 సార్లు ఉదాహరించాడు.

"శబ్దార్ణవం"ను శిశుపాల వధలో 8 సార్లు, కిరాతార్జునీయంలో 4 సార్లు, భట్టికావ్యంలో 1 సారి, రఘువంశంలో 83 సార్లు, కుమారసంభవంలో 5 సార్లు, నైషధంలో 2 సార్లు పేర్కొన్నాడు.

"క్షీరస్వామి వ్యాఖ్యానాన్ని" శిశుపాలలో 2, మేఘలో 2, కిరాతలో 3 సార్లు భట్టిలో 1, రఘులో 20, కుమారలో 5 సార్లు, ఉదాహరించాడు.

"హారావళి" విశ్వ ప్రకాశిక, హలాయుధ కోశ, విశ్వకోశ, శాశ్వత కోశ, యాదవ కోశ, భట్టమల్ల వ్యాఖ్యలనుంచి కూడా విస్తృతంగా కోట్ చేశాడు. ఇన్ని కోశాలను ఆకళింపు చేసుకొని సందర్భాన్ని బట్టి ఉదాహరించాడు అంటే మల్లినాధుని మనీష ఎంత గొప్పదో తెలుస్తోంది అని పి. జి. లాల్యే విమర్శక శిఖామణి గుది గుచ్చి ఒకచోట చేర్చి విపులంగా చెప్పాడు. ధర్మ శాస్త్రాల విషయాలను వ్యాఖ్యానించవలసి వస్తే మల్లినాధుడు "మను ధర్మ శాస్త్రాన్ని", "కామందకాన్ని" ఆధారం చేసుకొని వ్యాఖ్యానించాడు. కనుక నిఘంటు, కోశాలపై మల్లి నాథునికి అద్వితీయ వైదుష్యం, సాధికారత ఉన్నాయని వీటన్నిటి వలన తెలుస్తోంది. సంస్కృత సాహిత్య శాస్త్రాలలోని అన్ని విభాగాలపై ఆయన పాండిత్యం మహోత్తమమం. కవులు మహావిద్వాంశులు కనుక వ్యాఖ్యాతలు కూడా అంతటి లేక అంతకుమించిన విద్వాంసులై ఉండాలి. మల్లినాథ మనీష ఆయన చేసిన వ్యాఖ్యానలలోని ప్రతి పంక్తిలోను దర్శనమిస్తుంది. సంస్కృత సాహిత్యంలో విభిన్న విభాగాలపై మల్లినాథుని వైదుష్యాన్ని తరువాత తెలుసుకొందాం.

## దర్శన శాస్త్రాలలో మల్లినాథుని మహా పాండిత్యం

మల్లినాథుని దర్శనశాస్త్ర లేక తత్వశాస్త్ర వ్యవస్థపై ఉన్న పాండిత్య వైభవాన్ని దర్శిద్దాం. మల్లినాథుని కాలానికి ఊహా లేక నిరాధార (స్పెక్యులేటివ్) వ్యవస్థ క్రమంగా ఎదగటం చూశాడు. అన్ని వర్గాల, మార్గాల వారికి వేదమే అంతిమ అధికారి (అల్టిమేట్ అథారిటి). సహజంగా వేద గ్రంథాలంటే శ్రుతుల వ్యాఖ్యానం అత్యవసరమైంది. వేదాంత, మీమాంస శాస్త్రాలు తమ వాదనలకు అనుకూలంగా వేద వ్యాఖ్య చేశాయి. ఈ రకమైన వ్యాఖ్యానం మొట్టమొదట కుమారిల భట్టు, ఆది శంకరాచార్యవంటి అగ్రశ్రేణి ఆచార్యులు ప్రారంభించారు. వీటిని వారి శిష్య బృందం పరిపూర్ణం చేసింది. మల్లినాథుడు అతి జాగ్రత్తగా వీటి అభివృద్ధి సోపానాన్ని మనస్సాక్షిగా ఒక విద్యార్థిలా ఆకళింపు చేసుకొన్నాడు. పైగా అప్పటికే కవులు, మహా కావ్య నిర్మాతలు అనేక శాస్త్రాలలో నిష్ణాతులు. కనుక వ్యాఖ్యాతలుఆ కవీంద్రులతో సమానంగానో అంతకంటే ఎక్కువగానో వీటిలో సాధికారత

కలిగి ఉండాల్సిన అవసరమేర్పడింది. తనకు ముందున్న వ్యాఖ్యాతల కంటే మల్లినాథుడు స్పష్టమైన గ్రంథశాస్త్ర పాండిత్యం ఉన్నవాడు కనుక మహా వ్యాఖ్యాత అనిపించుకున్నాడు అని లాల్యే పండితుడు నిగ్గు తేల్చాడు.

ఇప్పుడు వేద విజ్ఞానంలో మల్లినాథుని ప్రతిభ ఎలాంటిదో దర్శిద్దాం. కాళిదాస మహాకవి కావ్యాలలో ఉన్న శ్లోకాల వ్యాఖ్యానానికి మల్లినాథుడు వేదం నుంచి అనేక ప్రకరణాలను ఉదాహరించి కాళిదాసుని వేదవిజ్ఞానంపై వెలుగులు కుమ్మరించాడు. ద్వాదశాదిత్యులు గురించి కాళిదాసు చెప్పిన విషయాన్ని ఆరణ్య కాలలోని "అరుణ కేతు చయనం"లోని మంత్రాలను ఉదాహరించి, ఈ ఆచార కర్మవలన ముఖ్య సూర్యుడు అధిపతి అయిన స్వర్గాన్ని చేర వచ్చు అనే విషయాన్ని నిర్ధారించి చెప్పాడు. ఈ ప్రకరణం అనేక సూర్యులున్నారని తెలియజెప్పింది. మల్లినాథుడు ఆ సూర్యులందరి పేర్లు వివరించాడు.

వేదంలోని ఒక ముఖ్య నమ్మకాన్ని మల్లినాథుడు వేరొక చోట వివరించాడు.
–"ఉదేతుమాత్మ జన్నీహం రాజాసు ద్వాదశాశ్వపి–జిగీషు రికో దినక్రుదాదిత్యే వివ కలాతే"
(శిశుపాల వధ వ్యాఖ్యలో)
నైషధంలో నలమహారాజు చంద్రుని మించాడు అనే విషయాన్ని "ఆరోగ్యే భ్రాజః పటరః పతంగ–జ్యోతిష్టోమః స మహా మేరుర్ణ జహాతి" అనేదానితో సమర్థించాడు.

"ఓ అమాయక చంద్రా! దమయంతి మనసు ఆమె మరణం తర్వాత నీలో కలుస్తుందనుకొన్నావా. కాని, మన్మథుడు ఆమె మనసు చంద్రునిలో నల ముఖంవలె కలిసిపోతుందని ప్రకటించాడు". ఈ శ్లోకాన్ని వ్యాఖ్యానిస్తూ మల్లినాథుడు బృహదారణ్యక ఉపనిషత్తు నుంచి ఒక ప్రకరణాన్ని ఉదాహరించాడు–

"యత్రస్య పురుషస్య అగ్నం వాగత్యోపి వాతం ప్రాణాశ్చక్షు రాదిత్యం–మనశ్చంద్రః దిశాఃక్షేత్రం పృథివీం శరీర మాకారం మాత్మోషధీ"

దేవతలందరిలో విష్ణుమూర్తి వరిష్టుడు అన్నదాన్ని వివరిస్తూ కఠోపనిషత్ వాక్యాన్ని చెప్పాడు–

"ఇంద్రియేభ్యః పరా హ్యర్థాఅర్యేభ్యశ్చ పరం మనః"

కాళిదాసు వేదంలో సూర్యుడు సాయంవేళ తనకాంతిని అగ్నిలో నిక్షిప్తం చేస్తాడు అని రఘు వంశంలో చెప్పిన ఒక నమ్మకాన్ని వేద ప్రమాణంతో సమర్థించాడు–

"సౌరం తేజః సాయమగ్నిం సంక్రామతే – ఆదిత్యో వా అస్తం యన్నాగ్ని మను ప్రవిశతి – అగ్నిర్వా ఆదిత్యః సాయం ప్రవిశతి – ఇత్యాది శ్రుతి ప్రమాణాత్"

మల్లినాథుడు కొన్ని అనుబంధ శాస్త్రాలైన మీమాంస, వేదాంత శాస్త్రాలను క్షుణ్ణంగా మథించాడని, ఆయనకు మీమాంస శాస్త్రంలో ఉన్న పాండిత్యం అమోఘమైనదని

దానికి తార్కాణం ఏకావలికి రాసిన "తరళ" వ్యాఖ్యానమే తెలియజేస్తుందని, అందులో కనీసం 25 సార్లు మీమాంస శాస్త్ర సిద్ధాంతాలను ప్రస్తావించాడని ప్రొఫెసర్ ఎస్. బి రఘునాథాచార్య పేర్కొన్నారు. ఆయన రాసిన వ్యాసంలో మరికొన్ని సిద్ధాంతాలను– "మల్లినాథస్య మీమాంస శాస్త్ర పాండిత్యం" అనే వ్యాసంలో ఆయన రాసిన "మల్లినాథ మనీష"లో వివరించారు. వేదమే అన్నిటికన్నా సాదికారమైనదని తెలియజేయటానికి మల్లినాథుడు ఒక వాక్యాన్ని ప్రస్తావించాడు.

ఏకావలిపై వ్యాఖ్య రాస్తూ మల్లినాథుడు మీమాంస శాఖలో భట్టు యొక్క "అభి తాన్వయ వాదం"ను అనుసరించాడు. అంటే పదం యొక్క అర్థం వాక్యార్థానికి దారి చూపిస్తుంది. "జ్యోతి స్టోమా ది వాక్యార్థైఃపదేః–స్వాభి దేయ సామాన్య పర్వ సనాదాకాండ క్షాసం నిధిఃయోగ్యతా – బల్లభేక వాక్యతా వ్యవస్తాపిత కారణాత్య దిశక్తి యుక్తా నియతేవ్య క్తీరాక్షిపాద్రిమః – స్వస్తార్భి ఘనద్వారా తత్సంబంధి తదేర్పాదార్థః లక్ష్యంతేఃయయాహుః –తస్మాత్ప దేశాభి హితైః పదాయైర్లక్షణాయా వాక్యార్థః ప్రతిపాద్యతే" (ఏకావలి)

ఏకావలిలోని ఆరవ ఉన్మేషలో అవిమృస్టావిదేయాంశశ "యొక్క దోష రహితాలను చర్చించాడు. ఇక్కడ మీమాంస శాఖ అభిప్రాయాలను పరిగణించాడు. ఇందులో గుణం ముఖ్యమై విషయం తరువాతి స్థానాన్ని పొందింది– "తదేతత్ సమ్యగ్ వివేచిత స్మాభి స్తంత్ర వార్తికా యాం బాజపెయాదికరణే – తస్మాద్ విదేయస్య ప్రాధాన్య మప్రదాదాన్యం చను వాద్యస్యేతి మీమాంసా మాంసలం వచ్చా ఇతి ప్రతీమః". మల్లినాధుడు మీమాంసలోని అనేక అధికరణాలను వాటి పేర్లు చెప్పకుండా పరిగణనలోకి తీసుకొన్నాడు.

మొదట మల్లినాథుడు నమస్కార విధిని చర్చించాడు. ఇందులో రెండు విధానాలను తెలిపాడు. అందులో మొదటిది కర్మకాండకు ముందు చేసే నమస్కారం. రెండవది వాజ పేయ జ్యోతిస్టోమ యాగాలలో కొన్ని ప్రత్యేకంగా చేయాల్సిన నమస్కారాలు. కర్మకాండకు ముందు చేసే నమస్కారంలో మళ్ళీ రెండు రకాలు. 1) సూటిగా ఉపకరణాలతో చేసేది– దీన్ని "సన్నిపాత్యోప కారకం" అంటారు. 2) దూరంగా ఉండి చేసేది దీన్ని "ఆరాదుపకారక" అంటారు. వీటిపై చర్చ చాలా సూటిగా అతి సరళంగా, స్పష్టంగా ఉంటుంది. అలాగే "సాంకేతికం"ను ఉపయోగించే విషయంలో మల్లినాథుడు "అక్ర్యాధి కరణం", "తద్భూతాధి కరణం" లను ఉదాహరించాడు. విద్యాధరుని సమాధాన్ని పూర్తిగా వివరించాడు– "సర్వస్య జ్ఞానస్య విషయః అన్యాత్ ఫలమిత్వ వివాద మిత్యర్థః – కుత్రేదం దృష్టం? తత్రాహ విషయో హీతి – నీలాదిహి ఘటాది రిత్యర్థః – ప్రాకవ్యం జ్ఞాతతా – సా చ జ్ఞాన జన్య జ్ఞాననమాయికా విషయన్నిస్టాయత్రసాదాత్ జ్ఞాతో ఘటః ఇతి విశిష్ట వ్యవహారో జాయతే ఇతి జ్ఞాతతోవాదినః" (ఏకావలి). తర్వాత మల్లినాథుని అద్వైత వేదాంత పాండిత్య గరిమను తెలుసుకొందాం.

## మల్లినాథుని అద్వైత వేదాంత పాండిత్య గరిమ

మల్లినాథుడు అద్వైత వేదాంతాన్ని క్షుణ్ణంగా మదించినవాడు. అందులో ఆయన పాండిత్య గరిమా ప్రదర్శనానికి సంబంధించిన కొన్నిటిని తెలుసుకొందాం. కుమార సంభవంలోని విష్ణు స్తోత్రాలలో ఎన్నో వేదాంత విషయాలున్నాయి. వాటిని అద్వైత వేదాంతానికి అనుసంధానం చేస్తూ మల్లినాథుడు ఉపనిషత్ వాక్యాలను ఉదాహరించి తన అద్వైత అవగాహనా సామర్ధ్యాన్ని నిరూపించాడు. "కేవలాత్మనే"కు "ఏకః ఉపాయః " అని చెప్పి "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" అనే ఐతరేయ ఉపనిషత్ వాక్యాన్ని పేర్కొన్నాడు. రఘువంశంలో "హృదయస్థ మనాసన్నమకామం త్వాం తపస్వినం - దయాలు మనఘ స్పృష్టం పురాణ మజరం విదు" శ్లోకానికి మల్లినాథుడు ఉపనిషత్ ధోరణిలోనే వ్యాఖ్య రాశాడు. "అకామం నిత్య పూర్ణ త్వాత్ నిష్కామం తథాపి-తపస్వినం లోక యాత్రార్ధం తాపసం విదుః - సోకామయత - బహుస్యాం ప్రజాయే యేతి - త తపస్యత్వా ఇదం సర్వ మసృజత" అనే తైత్తిరీయ ఉపనిషత్ భాష్యంగా వివరించాడు. మరొక శ్లోకంలో మాయ అనేదానికి శక్తి అనే అర్ధంతో వివరించాడు. అద్వైత వేదాంత మార్గంలో జ్ఞాన కర్మ భక్తికలిసి ఒక ఆధ్యాత్మిక యాంత్రిక వ్యవస్థ నేర్పరచి మోక్షమార్గానికి దారి చూపిస్తుంది.

నైషధీయ చరితంలో అనేక శ్లోకాలు అద్వైత భావ పరిమళాలను వెదజల్లుతాయి. అందులో ఆసక్తికరమైన విషయం ఒకటి ఉంది. అది మనుషులు అయిదవ ప్రత్యామ్నాయమైన సత్యాన్ని నమ్మరు అన్నది. మిగిలిన నాలుగు ఇతర సిద్ధాంతాలు అద్వైతాన్ని వేళ్ళూనకుండా చేస్తాయి. దమయంతికి నలమహారాజుపై అనుమానం ఉన్నందున, ఆమె అయిదవ ప్రత్యామ్నాయమైన సత్యాన్ని నమ్మదు. నలుడు అత్యంత నమ్మదగిన పురుషుడు. మిగిలిన నలుగురు ఆమెను పొందాలనుకొంటారు. అందుకు పూర్తి నమ్మకస్తుడైన నలుని ఆమె చేరనీయకుండా నిలువరించే ప్రయత్నం చేస్తారు. "సాప్తుం ప్రయచ్ఛతి న పశ్చతుస్టయే తాం మల్లాభ శంసిన న పంచమ కోటి మాత్రే - శ్రద్ధాం దధే నిషాద రాణ్విమతోమతానా మద్వేతతత్వ ఇవ సత్యత్తరేషి లోకః" (నైషధం).

"రఘు మహారాజు తన జ్ఞానాగ్ని చేత దహింప బడ్డాడు" అనే రఘు వంశ శ్లోకం- "అపారే దహనే స్వకర్మణాం వవృత్తే జ్ఞాన మయేన వహ్నినా-" అనేదానికి భగవద్గీతలోని "యం యేయాంసి సనిద్రోగ్ని భస్మ సాత్ కురుతేర్జున - జ్ఞానాగ్నిః సర్వ కర్మాణి భస్మసాత్ కురుతే తథా" అనే దానితో సమర్ధించాడు సూరి. కుమార సంభావంలోని ఒక శ్లోకం పరమాత్మను తెలియాలి అంటే తనలోకి తాను చూసి తెలుసుకోవాలి, బాహ్యేంద్రియాల చూసే చూపు ఆత్మను తెలుసుకోవటానికి పనికిరావు. అనే అర్ధం ఇచ్చేకుమార సంభావ శ్లోకం- "మనో నవద్వార నిష్టిద్ర వృత్తి హృది వ్యవస్థాప్య సమాధి

పశ్యం - యమక్షరం క్షేత్ర విదో విదుస్త మాత్మా నమాత్మత్య న్యవ లోక యంతిం”

## న్యాయశాస్త్ర కోవిదుడు మల్లినాథుడు

తార్కికులు ఒక క్రమ విధాన వాదనలను, వివాదాస్పద వాదనలను ఏర్పరచారు. అవి రెండు రకాలు. 1) గతి తార్కిక వాదం (డయలెక్టికల్) 2) న్యాయవాదం (సిల్లాజిస్టిక్ ). మొదటిదాని ప్రకారం రచయిత తన సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తాడు. తర్వాత దీనిపై అభ్యంతరాలను ముందే ఊహించి తన వాదాన్ని క్రమపద్ధతిలో మొదటిదాన్ని అనుసరించి వాటిని ఖండిస్తూ, తన భావాన్ని సమర్ధిస్తూ కొనసాగిస్తాడు. వ్యతిరేకులు కొన్ని విషయాలను ప్రతిపాదిస్తారు, వాటిని సిద్ధాంతకర్త తృణీకరించి పక్కన పడేస్తాడు. ముగింపు మాత్రం మొదటిదానికి పూర్తిగా పునరుక్తిగానే స్థిరపడుతుంది. ఇదే గతి తార్కిక వాదం.

రెండవది అయిన న్యాయవాదంలో అందరికి తెలిసిన అయిదు సోపానాలుంటాయి. 1) ప్రతిపాదన 2) కారణం 3) ఉదాహరణ 4) అనువర్తన (అప్లికేషన్) 5) ముగింపు. మల్లినాథునికి ఇవన్నీ కరతలామలకాలే. సాధారణ న్యాయవాదాన్ని మల్లినాథుడు అనుసరించాడు. “అను మేయ శోభి”ని వివరిస్తూ పార్వతీదేవి తుంటి భాగాన్ని వర్ణిస్తూ అవి చాలా అందంగా ఉన్నాయని, అవి శివుని అర్ధభాగంగా ఉన్నప్పుడు మరింత శోభించాయని- “గిరిజా నితంబ బింబం విశ్వాతి శాయి సౌందర్యం -- గిరీశాంక రూఢత్వాత్వ్యతిరేకేణ నార్యంత రాశర్నితంబ బింబ వత్” అని కాళిదాసు వర్ణించాడు. దీన్నే మల్లినాథుడు “అనుమేయ శోభి” అన్నాడు.

వరద రాజు రాసిన “తార్కిక రక్ష”కు సూరి రచించిన “నిష్కంటక” వ్యాఖ్యలో మల్లినాథుని తార్కిక గరిమ మహోత్కృష్టంగా ఉందని పి. జి. లాల్యే పండితుడు విశ్లేషించాడు. మేఘంపై “శైల భావన” గుర్తుంచుకోవటానికి అనుకూలం. “తస్యాత్రీరేః ప్రేక్ష్యో పాంతస్ఫురిత తాడితం త్వాంతమేవ స్మరామి” అనే మేఘదూత శ్లోకంపై వ్యాఖ్యానిస్తూ నిరుక్త కారుని మల్లినాథుడు విమర్శించాడు. భావన అనేది స్మృతికి సమానార్ధం కాదన్నాడు- దీనిపై స్పందిస్తూ సూరి- “నిరుక్త కారస్తు త్వాం తమేవ స్మరామి ఇతి యోజయిత్వా మీడే శైలత్వ రోప మాచస్టేసదా సంగాతం. శైలత్వ భావనా స్ముతి రిత్యపి నొప పద్యతే. భావనాయః స్ముతిత్వే ప్రమాణ భావాత్ - అనుభవ యోగాత్ సద్రుశ్యోపన్యాసస్య వైయర్ధా చ్య-విసద్రుశోపి సాలగ్రామే హరిభావ దర్శనోదితా” అని చెప్పాడు. అలాగే “మత్స దృశ్యం లిఖంతి” అంటే ప్రేమలో మొదటిదశ అని- లవ్ యట్ ఫస్ట్ సైట్”గా అర్ధం చెప్పిన వ్యాఖ్యాతలను విపరీతంగా విమర్శించాడు. దీనితర్వాత మల్లినాథుని రాజకీయశాస్త్ర పాండిత్యాన్ని తెలుసుకొందాం.

## మల్లినాథుని రాజకీయ శాస్త్ర పరిజ్ఞానం

అనేక రాజకీయ శాస్త్ర పండితుల ప్రకరణాల నెన్నిటినో మల్లినాథ సూరి ఉదహరించాడు. రాజ్య వ్యవస్థపై కామందకుడు రాసిన వాటిని బాగా పరిశీలించి అవసరమైన చోట రాశాడు. కామందకుని "నీతి సారం"లో రాజు, రాజ్యం, రాజ్యపాలన మొదలైన విషయాలపై విస్తృత చర్చ ఉన్నది. మహా కావ్య రచయితలు ముఖ్యంగా కాళిదాసు, భవభూతిలు భారతీయ రాజరిక వ్యవస్థలోని విషయాలను ఉదహరించారు. వారు చెప్పినవాటి నిగ్గు తేల్చటానికే మల్లినాథుడు రాజకీయ శాస్త్రంపై ఉత్కృష్ట గ్రంథమైన "నీతి సారాన్ని" సహాయంగా తీసుకొన్నాడు. కాళిదాస భవభూతులకు తరువాతి కాలం వాడైన మల్లినాథుడు ఈ మహాకవులు చెప్పిన రాజకీయ సిద్ధాంతాలు పూర్తిగా సంప్రదాయంగా వస్తున్న, అందరూ అంగీకరించిన రాజకీయశాస్త్ర సిద్ధాంతాలేనని రుజువు చేసి చూపించాడు. మహాకావ్య శ్లోకాలపై పూర్తి రాజకీయశాస్త్ర పరిజ్ఞానంతోనే వ్యాఖ్యానం రాశాడు. శిశుపాల వధలో 3 కిరాతార్జునీయంలో 4, భట్టిలో 1, రఘు వంశంలో 26, నైషధంలో 2, శ్లోకాలపై నీతిసారం ఆధారంగా రాజకీయశాస్త్ర వ్యాఖ్య చేశాడు. అలాగే రఘు వంశంలో 11 శ్లోకాలకు కౌటిల్యుని అర్థ శాస్త్రంలో నుంచీ ప్రకరణలు ఉదాహరించాడు. కౌటిల్యుడు, చాణక్యుడు ఒక్కరే అన్నభావనతోనే మల్లినాథుడు ఉదాహరించాడు– "క్రియాహి వస్తుపా హితా ప్రసీదతి" అన్న రఘువంశ వాక్యాన్ని వ్యాఖ్యానిస్తూ చాణక్యుడు చెప్పిన – "క్రియాహి ద్రవ్యం వినయతి న ద్రవ్యం"తో సమర్థించాడు. బలవంతుని ముందు మోకరిల్లటంను "వైటాసుర వృత్తి" అంటారని "అత్ర చాణక్యః శక్తానాం భూషణం క్షమా" అన్నదానితో రఘువంశ వ్యాఖ్యలో సమర్థించాడు. రఘు వంశంలోనే మరోచోట మల్లినాథుడు– "అత్ర కౌటిల్యః బలీయసామభి యుక్తో దుర్బలః – సర్వత్రానుప్రణతో వేతసం ధర్మ మాతిస్టేత్" అన్నదానితో సమర్థించి చాణక్య కౌతిల్యులు ఒక్కరే అన్నభావనకు బలం చేకూర్చాడు. అలాగే నియోగ, వికల్ప, సముచ్చయ శబ్దాల అర్థాలను వివరించటానికి కౌటిల్యాన్ని వాడుకొన్నాడు–

"అత్ర కౌటిల్యః కార్యాణాం నియోగ వికల్ప సముచ్చయా భవంతి" ః అనేనైవోపాయేనవాన్యే నేతి నియోగః – అనేన వాన్యేన వేతి వికల్పః–అనేనచేతి సముచ్చయః ''

కామందుని నీతిసారం ప్రాచీన రాజ్యవ్యవస్థపై సాధికారంగా వ్రాయబడిన గ్రంథం కనుక మల్లినాథుడు ఎక్కువగా దీనినే ఉపయోగించుకొన్నాడని లాల్యే పండితుని అభిప్రాయం. "అత్ర కామందకః – శుశ్రూష శ్రవణం ధారణం తథా – ఊహాపోహోర్ద విజ్ఞానం చ ధీ గుణాః ఇతి – అన్వీక్షికీ జయీ దండ నీతిశ్చ శాశ్వతీ – ఏతా విదాశ్చ తత్రస్తు లోక సంస్థితి హేతవః" అని మల్లినాథ ఉవాచ.

ఇప్పుడు పేర్కొన్నవన్నీ మల్లినాథునికి రాజకీయ శాస్త్రంలో ఉన్న లోతైన అవగాహనకు గొప్ప ఉదాహరణలే అన్నాడు లాల్యే.

## తంత్ర శాస్త్రోపజ్ఞుడు మల్లినాథుడు

నైషధంలో 24 సర్గ 85వ శ్లోకం ఒక శ్లోకం అంతా తంత్ర పరిభాషలోనే ఉంది–

"ఆవామావా మార్ధే సకల ముభయ కార ఘటనా – ద్విధా భూతం రూపం భగవదిభి దేయం భవతి యత్
తదాంత మంత్రం మే స్మరహర మయం సేందు మమలం – నిరాకారం శస్వజ్జప నర పతే సిద్ధ్యతు సతే"

దీనిపై విపులమైన వ్యాఖ్యానం రాస్తూ మల్లినాథుడు నారాయణ వ్యాఖ్యాత రాసిన "అర్ధ నారీ నటేశ" రూపం అనేది హ్రీంకార రూపం అని తెలిపాడు. అందులోని మంత్రం సరస్వతీ మంత్రమేనని అందులో "కామ రాజ బీజం" నిక్షిప్తమై ఉందని ఆ మంత్ర అర్ధాన్ని శివ రూపం, మంద్ర రూపం, యంత్ర రూపం అనే మూడు దృష్టి కోణాలలో వివరించాడు. ఈ శ్లోకంలో చింతామణి మంత్రం– "ఓం హ్రీం ఓం" అనే మంత్రం ఉందని, అందరికి అన్వయించే విధంగా ఉందని వివరించాడు. దీనిపై పూనాలోని దక్కన్ కాలేజి ప్రొఫెసర్ "హాన్డోక్వి" అనే విశ్లేషకుడు "నైషద ఆఫ్ శ్రీ హర్ష" గ్రంథంలో వివరణనిస్తూ "ఈ విశేషణాలు మంత్రానికి, భగదభిదేయ రూపానికీ రెండిటికి వర్తిస్తాయి. సరస్వతి మంత్రం ఒక్కోసారి అర్ధ నారీశ్వర రూపంతో గుర్తించటానికి వీలుగా ఉంది. కారణం అందులో మార్మిక రూపం దాగి ఉంది" అన్నాడు.

## మల్లినాథుని ధర్మశాస్త్ర పాండిత్యం

మల్లినాథుడు ఎక్కువగా సంఘంలోని ఆచార వ్యవహారాలకు సంబంధించిన స్మృతి సాహిత్యాన్ని సూచించాడు. అవి స్మృతులలోని న్యాయ సంబంధ అనుమతులను తెలియజేస్తాయి. అందులో ముఖ్యంగా మనుస్మృతి, యాజ్ఞ వల్క్య స్మృతి ముఖ్యమైనవి. మహాకావ్య కవులు తమ కావ్యాలలో స్మృతులలోని విషయాలను పరిచయం చేశారు. మల్లినాథుడు వాటిని క్షుణ్ణంగా పరీక్షించి వాటిని సమర్థించటానికి స్మృతి వాక్య ప్రమాణాలను తెలియజేశాడు. మనుస్మృతిని తన వ్యాఖ్యానాలలో ఎన్నిసార్లు ఉదాహరించాడో లాల్యే పండితుడు లెక్కించి చెప్పాడు. శిశు పాలవధలో 9, కిరాతార్జునీయంలో 15, భట్టికావ్యంలో 4, రఘు వంశంలో 23, కుమారసంభవంలో 4, నైషధంలో 8సార్లు , తరళంలో 185వ పేజీలోను ఉదాహరించాడు. రఘువంశ

ప్రథమ సర్గలో దిలీప మహారాజు వశిష్ట మహర్షి క్షేమ సమాచారాలు విచారించిన సందర్భంలో మను స్మృతి నుండి రాజులు ప్రజా క్షేమాలను విచారించే సూత్రాలను చెప్పాడు. గృహస్తు యొక్క శ్లాఘనాన్ని మనువు చెప్పినదాన్ని ఉల్లేఖించి ఆమోదించాడు మల్లినాథుడు. –''యయా మాతర్మాశ్రిత్య సర్వే జీవంతి జన్తవః – వర్తంతే గృహిణాస్త.దదాశ్రిత్యే తరాశ్రమాః"

అలాగే యాజ్ఞ వల్క్య స్మృతిని చాలాసార్లు ఉటంకించాడు. రఘు వంశంలో దిలీప మహారాజు చేబట్టిన విషయాలను ఫలితాలను బట్టి హేతుబద్ధంగా విశ్లేశించాలని యాజ్ఞ వల్క్యస్మృతిని అనుసరించి చెప్పాడు. –''ఫలాను మేయాఃప్రారంభాః సంస్కారాః ప్రాక్తనా ఇవ" అనే రఘు వంశ శ్లోకానికి మల్లినాథుడు– "మంత్రమూలం యతో రాజ్య మతో మంత్రం సురక్షితం – కార్యాద్యయా తత్ర విదం కర్మణా ఫలోదయాత్"

దిలీపుడు ముసలితనంలో అరణ్యానికి వెళ్ళాడు. దీన్ని యాజ్ఞ వల్క్య స్మృతి వాక్యంతో సమర్ధించాడు సూరి– "సుతావిన్యస్త ఫలీకస్తయా వానుగతో వనం – వాన ప్రస్థో బ్రహ్మచారీ సాగ్నః సోపాసనో ద్రజేన్"

రాజు బాగా తెలిసిన బ్రాహ్మ పండితులను న్యాయ విషయ దావాల సందర్భంలో సంప్రదించాలి అన్నరఘు వంశ శ్లోకాన్ని వ్యాఖ్యానిస్తూ మల్లినాథుడు– "వ్యవహారాన్నృపః పశ్యే ద్విద్వజ్ఞః బ్రాహ్మణైః సహ" అనే యాజ్ఞ వల్క్యస్మృతి వాక్యంతో సమర్ధించాడు. బంధువు చనిపోతే కన్నీరు కార్చరాదని, అలా కారిస్తే మృతుడు ఆ కన్నీళ్ళనే తాగాల్సి వస్తుందని చెప్పే రఘువంశ శ్లోకాన్ని యాజ్ఞవల్క్య స్మృతి వాక్యంతో సమర్ధిస్తూ మల్లినాథుడు వ్యాఖ్యానం చేశాడు– "శ్లేష్మాశ్రు బంధుభిర్ముక్తం ప్రేతో యతేవశః –అతో న సోదితవ్యం హి క్రియా కార్యాః స్వ శక్తితః"

## మల్లినాథుని అలంకార శాస్త్ర పాండిత్యం

విద్యాధరుడు రాసిన ఏకావలి అనే అలంకార శాస్త్రానికి మల్లినాథ సూరి "తరల" వ్యాఖ్యానం రాశాడని, అందులో ఎన్నో అలంకార శాస్త్ర విషయాలున్నాయని ముందే తెలుసుకొన్నాం. "అలంకార సర్వస్వం"లో మల్లినాథుడు ఉదాహరించిన విషయాలను ఇప్పుడు చూద్దాం. శిశుపాల వధలోని అనేక శ్లోకాల అలంకార విశేషాలను వివరించటానికి అలంకార సర్వస్వంలోని శ్లోకాలను మల్లి నాథుడు పేర్కొన్నాడు– "విధాయ వైరం సమయేం నరోరో య ఉదాసతే – ప్రక్షిప్యో దర్ధషం కక్షే రోరతే తేభి భాస్తం". ఔదాశీన్యం "సాయన" అనే మాటలు ఉన్న వాక్యాలు అననుకూలంగా ఉన్నాయని మల్లినాథ భావన. సందర్భాన్ని బట్టి ఆ రెండు వాక్యాలమధ్య సంబంధం వరుసలో ఉండటం "సాదృశ్యాలంకారం" విశేషం అన్నాడు. కనుక ఇది నిదర్శనాలంకారంలో

ఒక అంశమే. కనుక ఇక్కడరెండు స్వతంత్ర వాక్యాలలో ఉన్నందున అలంకారం దృష్టాంతం కాదని తేల్చాడు. ఇక్కడ బింబ ప్రతిబింబ సామ్యాన్ని గుర్తించాలన్నాడు. అలాగే మేఘ దూతం 2వ సర్గలోని 18 శ్లోకం, కిరాతార్జునీయం 9వ సర్గ 15వ శ్లోకం, కుమార సంభవం 1వ సర్గ 2వ శ్లోకంపై వ్యాఖ్యానిస్తూ అదే విషయాన్ని తెలియజేశాడు.

ఏకావలిలో కొన్ని అలంకారాలు "ఆరోపం"పై ఆధారపడి ఉన్నాయని తెలుస్తుంది. అలంకార సర్వస్వాన్ని ఆధారంగా చేసుకొని మల్లినాథుడు "అరోప" విషయంపై చక్కని చర్చ చేశాడు– "అన్యత్రా న్యావాపః" అంటే ఒక దానికి బదులు వేరొక దానిని చెప్పటం లేక ఉంచటం. "విశేషోక్తి"ని వివరిస్తూ కిరాతార్జునీయ శ్లోకాలను పేర్కొన్నాడు సూరి. ఇక్కడ కూడా అలంకార సర్వస్వ సహాయంతోనే విశేషోక్తిని వివరించాడు. "యదికరణా సర్వేకార్య సిద్ధిస్తదా విశేషోక్తిః"అంటే కారణాలు అనేకం ఉన్నా ఫలితం కలగకపోతే, అది విశేషోక్తి. ఏకావలి వ్యాఖ్య తరలలో అలంకార సర్వస్వం నుంచి అనేక ఉదాహరణలిచ్చాడు. మరో అలంకారం "ఉత్ప్రేక్ష"ను వివరిస్తూ సూరి అలంకార సర్వస్వంలో అధ్యావసాయ భావనలను పరిగణనలోకి తీసుకొని చెప్పాడు. "సాదృశ్య ఏకత్వా ధ్యాసా దదోషః ఇత్యలంకార సర్వస్వ కారః" అని పేర్కొన్నాడు. ఉత్ప్రేక్షను వివరిస్తూ "అధ్యవసాయ"పై తనకున్న భావాలను స్పష్టం చేశాడు– "అలంకార సర్వస్వ కారస్తు తేష్వ సాపి స్వతః సిద్ధత్వాత్ ప్రౌఢోక్తిసద్విష యో రభేదాధ్యసాయః – సంభావన వ్యాప్తి రిత్యాః – అత్ర సాక్షియత్వం తత్ ప్రయోజకత్వా న్నిమితం తత్ర అధ్యావసాయః ఇత్యాదినా సందర్భేణ" అని ఏకావలిలో పేర్కొన్నాడు. అలంకార సర్వస్వ కర్త అభిప్రాయాన్ని దృష్టికి తెచ్చాడు సూరి. "ఖండ గస్త వారి నారీషు" అన్నదానిపై వ్యాఖ్యానిస్తూ – అస్య ప్రపంచ స్త్వలంకార సర్వస్వే ద్రష్టవ్యః" ఏకావలి వ్యాఖ్య.

మమ్మటుడు "భేదా భేద" అలంకార విషయంలో చెప్పిన దాన్ని మల్లినాథుడు విభేదించాడు. అతిశయోక్తికి నాలుగే నాలుగు భేదాలు చెప్పాడు. మమ్మటుడు "సంబందా సంబంధ"ను ప్రత్యేక వర్గంగా భావించాడు. అతిశయోక్తి అలంకారంలో 5 రకాలును సమర్ధించాడు సూరి. అర్ధ శ్లేష శబ్ద శ్లేషలపై మమ్మటుడి అభిప్రాయాలను అలంకార సర్వస్వం ఆధారంగా చర్చించి "అర్ధ శ్లేష"ను మాత్రమే గుర్తించాడు సూరి. భోజుని ప్రకరణాన్ని ఉదాహరించినా దానిపై తాను భేదిస్తున్నానని చెప్పాడు. భోజుడు చెప్పిన "చిత్ర హేతు"ను మల్లినాథుడు "అసంగతి" అన్నాడు. కారణం మన్మధుని ఆయుధపు దెబ్బ ఒకచోట పడితే గాయం వేరొక చోట పడింది కనుక అన్నాడు :– త్వదాపాంగసాహ్వాయం యదంగతే – ముక్తం తదన్య తరేన చోష్యహం మనసి క్షతః – ఇత్రాన్యత్ర శస్త్ర పాతో అన్యత్రం క్షతి రిత్య సంగ గతి రేవేయామిత్యార్ధః"

అనేక ప్రకరణాలను కర్త పేరు చెప్పకుండా మల్లినాథుడు ఉదాహరించాడు.

వీటిని సింపుల్‌గా "తదుక్తం" అన్నాడని లాల్యే పండితుని పిండితాభిప్రాయం.

## ఇతిహాస పురాణాలపై మల్లినాథుని పట్టు

మల్లినాథ సూరి మహాకావ్యాలు ఇతిహాసాలు అయిన రామాయణ, మహాభారతాల, పురాణాల ప్రకరణాలను విస్తృతంగా తన వ్యాఖ్యానాలలో ఉదహరించాడు. గతకాలపు సంఘటనలను కవులు ప్రస్తావిస్తే, వాటిని సమర్ధించటానికి ఇతిహాస పురాణాల విషయాలతో నిగ్గు తేల్చాడు. విశ్వామిత్ర మహర్షి బల అతిబల విద్యలను రామ లక్ష్మణులకు ఇచ్చాడన్న దాన్ని సమర్ధి0చటానికి రామాయణ శ్లోకం – "క్షుత్పిపాసే న తే రామ భవిష్యేతే నరోత్తమ – బలాతిబలాం చైవ పఠతః పది రాఘవ" ఉదాహరించాడు. రఘు వీరచరిత 11 అధ్యాయం 75వ శ్లోకంపై వ్యాఖ్యానిస్తూ రామాయణంలోని అయిదు శ్లోకాలలు వరుసగా పేర్కొన్నాడు– –"తే గావా పర్వతం రామ కైలాసం దాతు మండితం – అగ్నిం నియోజన మాసుః పుత్రార్ధం సవా దేవతాః. మహా భారతం నుండి కూడా చాలా శ్లోకాలను ఇంద్రుని ఆయుధ సంపత్తిపై పేర్కొన్నాడు. రఘువీర చరితం 11–42 పై వ్యాఖ్యానిస్తూ మహా భారతంలోని –"బాహుం సవజ్రం శక్రస్య కృద్ధాస్య స్తంభయతు ప్రభుః"

మల్లినాథుని పురాణ పాండిత్యానికి ముగ్దులవుతాం. వాటినుంచి విస్తృతంగా ఉదాహరణలిస్తాడు. కుమార సంభవం 4–41 శ్లోకంపై వ్యాఖ్యానిస్తూ "బ్రహ్మ పురాణం" నుంచి హిమాలయ పర్వత ఉత్పత్తిని ఉటంకించాడు– "యజ్ఞార్ధం హి మయా సృష్టో హిమవానచలేశ్వరః" శివ పార్వతులు ఒకరికొకరు విడరాని బాంధవ్యం ఉన్నవారని చెప్పటానికి సాక్ష్యంగా "వాయు పురాణం"లోని–"శబ్ద జాత మశేషం తు ధత్తే శర్వస్య వల్లభా – అర్ధ రూపం యధాఖిలం ధత్తే ముగ్దేందు శేఖరః" శ్లోకాన్ని ఉదాహరించాడు. అలాగే "త్వష్ట" సూర్యుని ప్రకాశాన్ని తగ్గించటానికి అతన్ని పదును పెట్టె యంత్రంపై సాన పట్టాడన్న విషయాన్ని "మార్కండేయ పురాణం" నుంచి –విశ్వ కర్మాత్వనుజ్ఞాతః శాకదీయే వివస్వతా – భ్రమ మారేష్య తత్తేజః శతనాయోపచకమే" శ్లోకాన్ని చెప్పాడు. ఒక్కొక్కసారి మల్లినాధుడు పురాణ కథలను సూటిగా ఉదాహరించాకుండానే తెలియజేశాడు. స్కందుని నివాసం "దేవ గిరి" అని మాఘ కావ్య వ్యాఖలో చెప్పాడు.

క్రౌంచ పర్వతం బ్రద్దలైన విషయాన్ని సూరి తెలియజేశాడు కాని అది ఏ పురాణంలో ఉందో చెప్పలేదు. "పురా కిల – "భ్రుగు నందనేన స్కంధస్య స్పర్ధయా క్రౌంచాశిఖ రిణామతి నిశితా విశిఖ ముఖేన – హేలయా మృత్పిండ భేదం భిత్వా తత్ ఏవ క్రౌంచ కోపాదేవ సాధ్యః మముజ్జం భితే కస్మిన్నపి యశః క్షీరనిదౌ నిర్విలమపి జగజ్జల మాప్లావితి తామితికదా శ్రూయతే". మరో సందర్భంలో రావణుడు తన తలలో

9 తలలను శివునికి అర్పించదాన్న దానిని శిశుపాల వధ, ఉత్తర రామ చరిత వ్యాఖ్యలలో పురాణ గాథను తెలియజెప్పాడు– "పురా కిల – రావణః కామ్యే కర్మణి పశుపతి ప్రాణనాధ నవ శిరస్యగ్నౌ హుత్వా దశ మారంభే సంతుస్టాంతస్మాత్ కైలాసాది పత్యం వవ్రే". మల్లినాథుడు కనీసం రెండుసార్లు శివుని స్థానంలో బ్రహ్మ నియమింపబడినట్లు తెలియ జేసే పురాణ గాథలను తెలిపాడు కాని యే పురాణంలోనిదో చెప్పలేదు. 1) పురా కిల– "భగవాన్ దూర్జటిః బాణ ప్రేమ్ణా బాణాభిధానం హరి మభి యుజ్య నిర్జత్ ఇతి పౌరాణిక వదంతి.

2) పురాకిల– "భగవాన్ సత్యభామా ప్రీతయే బలాదింద్ర లోకదపహృత్య పారిజాతం నిజ గృహ ద్వారే పితావానితి కథానాను సందేయా"

ఈవిధంగా మల్లినాథుని పురాణం గాథలన్నీ కరతలామలకం అని స్పష్టమౌతోంది. వీటిని గురించి చెప్పేటప్పుడు "పోరాణికం" అని "కథా" అనే మాటలు, లేక వాటికి సమానార్ధమిచ్చే బహుళ ప్రచారంలో ఉన్న పదాలు వాడాడు.

## సంగీత నాట్యశాస్త్రాలపై మల్లినాథుని ప్రజ్ఞ

సంగీత శాస్త్రంపై మల్లినాథునికి లోతైన అవగాహన ఉన్నట్లు కనిపిస్తుంది. కుమార సంభవంలోని 1-4 శ్లోక వ్యాఖ్యానంలో "తానం"ను చక్కగా నిర్వచించాడు. తానం అనేది ముఖ్య స్వరం (మాస్టర్ టోన్) అని అందులోనుంచే విభిన్న స్వరాలు జనిస్తాయని నిర్వచించాడు. "తాన ప్రదాయిత్వా నివోపమంతుం" అనేదాన్ని వివరిస్తూ మల్లినాథుడు "తానో నామ స్వగంతర ప్రవర్తకో రాజస్యితి ప్రవృత్త యాది హేతురంశాపరణామ వంశ వవాద్య సాధ్యః – ప్రధాన భూతః స్వర విశేషః" అని నిర్వచించి అభినవ గుప్త, భరతుల వాక్యాలతో సమర్ధించాడు. మరొక సాంకేతిక పదం "మూర్ఛన"ను కూడా "స్వరానా మారోహక్రమః మూర్ఛనా" అంటూ గొప్పగా నిర్వచించాడు. నాటకాలపై నిర్దుష్టంగా చెప్పిన దశ రూపకంలోని కొన్ని పంక్తులను ఉదహరించాడు. అదే శ్లోకంలో "విభ్రమ"కు ఉన్న అర్ధాన్ని దశ రూపకం నుంచి తెలియజేశాడు. ఇది అదనపు అర్ధం మాత్రమే– "అప్సరసాం విభ్రమ మండనాని విలాసాలంకరణా ని" – అదవా విభ్రామో విపరీత న్యాసః – "విభ్రామత్వ రయా కాలే భూషాస్థానం విపర్యయః" ఇతి దశ రూపకాత్". మల్లినాథుడు రఘు వంశంలోని "కరణ" అనే ప్రత్యేక పదానికి అదొక ప్రత్యేక రకమైన "తాడితం" (బీట్) లేక కాల స్థితి (టైమింగ్) అని అర్ధం చెప్పాడు. దీన్ని సమర్ధించటానికి పెద్దగా ప్రచారంలో లేని "రాజ కందర్ప"లోని– "కరణోస్థాలం వ్యవస్తాపకే స్తానా విశేషః –తదుక్తం రాజ కదరా పేణ నృత్య వాదిత్వ గీతానాం ప్రయోగ వశ భేదినాం – సంస్యానం తాడనం రోధః కారణాని ప్రచక్షతే" శ్లోకాన్ని ఉదాహరించాడు.

## శకున, సాముద్రిక శాస్త్రాలపైనా మల్లినాథుని అవగాహన

తన వ్యాఖ్యలలో శకున శాస్త్రాన్ని విస్తృతంగా ఉదహరించాడు. దీనినే సాముద్రిక శాస్త్రంగా కూడా పేర్కొన్నాడు. కాళిదాస కావ్యాలలో అనేక నమ్మకాలున్నాయి. ఇవే తరువాత కాలంలో బాగా కొనసాగాయి. కొన్ని ఉదాహరణలు చూద్దాం. 1) ఆమ్రకూట పర్వతంపై మేఘం ఎందుకు విశ్రాంతి తీసుకొంటుంది? అంతకు ముందు మేఘానికి మిత్రుడు ఎవరు? దీనికి "నిమిత్తానందన" సమాధానం ఏమిటి అంటే- యాత్రికుడు ప్రయాణకాలంలో సంతోషంగా ఉండాలి కనుక. మొదటి విశ్రాంతి సమయంలో ఆనందంగా ఉంటే ప్రయాణం అంతా సుఖప్రదం – దీనికి సమర్ధన నిమిత్త నిదానంలోని "–ప్రధమావసయే యస్య సౌఖ్యం తస్యాఖిలే హిని – శివం భవతి యాత్రాయాన మన్యదాత్వ శుభం ధృవం" శ్లోకమే చాలు.

మేఘ దూతంలో శరీర భాగాలలో వచ్చే బాధలకు కారణాలను కూడా "నిమిత్త నిదానం" ఆధారంగా చెప్పాడు– "స్పందానూన్మార్ధ, చత్రలాభం లలాటే పట్ట మంశుకం – ఇష్ట ప్రాప్తిం ద్రుశో రూర్ధ్వ మపాంగే హాని మాది శేత్". జ్యోతిషంలో ఉన్న సాముద్రికం నుంచి కొన్ని శ్లోకాలను చెప్పాడు. ఎర్రని కాలి వేళ్ళున్న స్త్రీ చాలా అందంగా ఉంటుందని, పాదం ముందు భాగాలు ఎత్తుగా ఉండి మడమలు కనపడకుండా ఉన్న స్త్రీలను రాజులు బాగా ఇష్టపడతారని సాముద్రిక శాస్త్రం ఆధారంగా మల్లినాథుడు– "అత్ర సాముద్రికా – యస్య రక్త తలో పాదావున్నతాగ్రే తల స్పృహౌ – నిగూఢ గుల్ఫౌ నిహతౌ సా స్యాన్నృపతి సమతా" అనే శ్లోకం ద్వారా కుమారసంభవ వ్యాఖ్యలో చెప్పాడు. అందమైన పలువరస ఉన్న అమ్మాయి మరింత అందంగా ఉంటుందని సాముద్రికం ఆధారంగా తెలియజేశాడు. అందమైన సౌష్టవమైన ప్రక్క ప్రక్కనే వరుసలో ఉండి మధ్యలో ఖాళీలు లేకుండా చివరలు కోణాలుగా ఉన్న పలువరుస కలిగిన స్త్రీముందు ప్రపంచం అంతా మోకరిల్లుతుందని సూరి చెప్పాడు" యదుక్తం సాముద్రికే– "స్నిగ్ధాః సమాన రూపాః సుపంగత్వం శిఖరిణా శిలస్టాః–దంతా భవంతి యస్యాం తస్మాం పాదే జగత్ సర్వం". అంతే కాదు తాంబూల సేవనంతో దంతాలకు విపరీతమైన కాంతి లభిస్తుందని మేఘ దూత వ్యాఖ్యలో– "తాంబూల రస రక్తోపి స్పుట భాసః సమోదయః–దంతాః శిఖరిణౌ యస్యా దీర్ఘం జీవతి తత్ర్పయః " అనే శ్లోకం ద్వారా తెలియజేశాడు మల్లినాథ సూరి.

## మల్లినాథుని ధనుర్వేద పాండిత్యం

వ్యాఖ్యానాలలో అక్కడక్కడ మల్లినాథుడు ధనుర్విద్యపై తనకున్న పాండిత్యాన్ని తెలియజేశాడు. కామ భంగిమను వివరిస్తూ దాన్ని గుర్తించి దానికి ఒక సాంకేతిక నామాన్ని పెట్టాడు. విలుకాడు బాణం సంధించేటప్పుడు సాధారణంగా అయిదు రకాల

భంగిమలను ప్రదర్శిస్తాడని సూరి చెప్పాడు. కుమార సంభవంలో కాళిదాసు చెప్పిన భంగిమ "ఆలీఢ కామ" భంగిమ అని అప్పడు ధనిష్కుడు పిడికిలి బాగా బిగించి పట్టుకొంటాడని వివరించాడు.

## మల్లినాథుని అపార వ్యాకరణ పాండిత్యం

మల్లినాథునికి వ్యాకరణ శాస్త్రంపై అపారమైన పాండిత్యం ఉంది. కవుల ప్రయోగాలను శాస్త్రరీత్యా నిగ్గు తేల్చి చెప్పాడు. కిరాతార్జునీయంలో "అర్ధ గౌరవం" అనే పదాన్ని ఉపయోగించాడు. పాణిని సూత్రం ప్రకారం నాణ్యతను తెలియబరచే పదం షష్టీ విభక్తితో సమ్మేళనం చేయకూడదు. కానీ మల్లినాథుడు గుణంలేక వేరొక వస్తువులేక విషయం సందర్భంలో సమ్మేళన పదంగా వాడకూడదని పాణిని సూత్రం నిషేధించిందని చెప్పాడు. కాని గుణాన్ని మాత్రమే చెప్పే సందర్భంలో దానికి నిషేధం లేదని స్పష్టం చేశాడు. మల్లినాథుడు సాధారణంగా ముందు పదాన్ని సమర్ధించి చెప్పి తర్వాత పాణిని సూత్రాన్ని లేక సూత్రాలను ఉటంకించి ఆ పదాన్ని సమర్ధిస్తాడు. అన్ని వ్యాఖ్యానలలోను ఇదే విధానాన్ని సూరి కొనసాగించాడు అని ప్రమోద్ గణేష్ లాల్యే పండితుడు అభిప్రాయపడ్డాడు.

కిరాతార్జునీయంలో "గత్వరైః"పదాన్ని–గత్వరైః–గమనశీలైః–అస్తిరే" అంటూ మల్లినాథుడు వివరించి చెప్పాడు. అందులోనే "దుర్వచనం" అంటే "వక్తు మవశక్యం" అని అర్థం చెప్పాడు అంటే చెప్పటానికి వీలు కానిది అని అర్థం. "నాగాధిపస్య" పదం షష్టీ విభక్త్యంతంగా శేషుని గూర్చి చెప్పబడిందని సమర్ధించాడు. క్రద్యోగవలన షష్ట్యంతం కాలేదని ప్రాధమిక ప్రత్యయం కృదంతం వల్ల అయిందన్నాడు. పాణిని చెప్పిన నిషేధం ఇక్కడ పనికి రాదనీ చెప్పాడు. పాణిని సూత్రాలతో వ్యాకరణ విశేషాలను పెక్కింటిని మల్లినాథుడు వివరించాడు. కవి ఉపయోగించిన గ పదాన్ని పాణిని సూత్ర సాధన చేత సమర్ధించి చెప్పాడు. ఎక్కడ పాణిని సూత్రం చెప్పాడో చెప్పలేని పరిస్థితి ఉంది. కొన్ని నమూనాలను చూద్దాం. "పారితో నికేతాన్" అనే శిశుపాల వధలోని పదంలోని విభక్తి విషయంలో పాణిని సూత్ర వార్తికం" అభితః పరితః ఇత్యాదినాద్వితీయా" ద్వారా సమర్ధించాడు. "అవతస్తరే" పదం విషయంలో పరిపూర్ణ కాలం (పెర్ఫెక్ట్ టెన్స్)లో గుణం మారి పునరావృత్తి అయి "స" లోపిస్తుంది. "అవతస్తరే –స్తృణాతేః కర్తరి లిట్ – కృతశ్చ సంయోగాదేర్గుణాః' (పాణిని) లింగ జన్జోర్నలోపశ్చ శర్పువాఃరావయః (పాణిని) ఇత్యభ్యాసః సకారలాపశ్చ" అనే సూత్రాన్ని చెప్పాడు. రఘు వంశంలో లఘు అనేది రఘుగా మారుతుంది అని తెలియజెప్పటానికి ''ఇత్య ప్రత్యయేవాలమూల లఘ్వలమంగుగులీనాం కాలే రత్వ మాపద్యతే ఇతి వైకల్పికె రేఫాదేశే రఘురితి రూపం

సిద్ధం" అని వివరించాడు. అలాగే మధు శబ్దానికి పుంలింగ రూపాన్ని - "అర్ధస్చ పుమ్సిచః ఇతి పుమ్లింగతా ఉక్తంచ మకరందస్య మద్యస్య మక్షికస్యపి వాచకః అర్ధర్చాది గణే పాఠాత్పుం నపుంసకయోర్మధుః" సూత్రంతో తెలియజేశాడు. సమాసాంత పదంలాగా శిశుపాల వధలోని "ఆపధ" పదం ఏర్పాటును దాని నపుంసక లింగాత్వాన్ని మరో సూత్రంతో సమర్ధించాడు. "ఆపద - పథోవిభాషాం - ఇతి నిషేధ వికల్పాత్ శ్రుక్సా ఇత్యాదినా సమాసాంతః ఆపదం నపుంసకం ఇతి నపుంసకత్వాత్" అనే సూత్రంతో సాధించి చెప్పాడు.

కొన్నిపదాల వ్యాకరణ నిర్మాణాన్ని వివరించటానికి మల్లినాధుడు ఎన్నో సూత్రాలను తెలియజేశాడు. అవసరమైతే ఒకటికంటే ఎక్కువ సూత్రాలను చెప్పి పదనిర్మాణ రహస్యాన్ని విప్పి చెప్పాడు. కొన్ని అసాధారణ పదాల ఏర్పాటును వివరించటానికి పాణిని సూత్రాలపై తనకున్న పట్టుతో నిరూపించాడు. వీటిలో కొన్నిటి గురించి ఇప్పుడు తెలుసుకొందాం.

1) "విశ్వద్రిచి" పదం విషయంలో చివరి అచ్చు తర్వాత వచ్చే హల్లు "విశ్వన్" మరియు "దేవ"ల సర్వనామం అవుతుంది. దానిని ఏ ప్రత్యయం ఆశ్రయించనప్పుడు దానికి బదులుగా "అద్రి" వస్తుంది. పదం అదనంగా ఐ ను గ్రహించి "అ"కు లోపం కలుగుతుంది అని చెప్పాడు. "విశ్వగ్దేవ యో శ్చ టేరధ్రన్చా తావ ప్రత్యయే" పాణిని-6-3-92 - ఇతి దేరత్రాదేశా"

"దారోజతే రూప సంఖ్యానాత్ ఉగితశ్చ"-పాణిని 4-1-6 ఇతి దీమ్పు "ఆచ"-పాణిని 6-4-138

"ఇత్యకార లోపే "చై"-పాణిని-6-3-138

2) "తురసత్" పదా విర్భావాన్ని వివరిస్తూ పాణిని సూత్రాలను "క్విప్"ను తొలగించి ర ను దీర్ఘం "రా" చేసే సూత్రం చెప్పాడు. -"తురాషట్-"సహా తే శ్ఛేరాది కత్వాత్ క్విప్-నహి ప్రుత్తీ-త్యాదినా"-నైషధం -3-95

"పూర్వ పదస్య దీర్ఘః ప్రకృతి గ్రహేణ ణంతస్యాపి గ్రహ పాత్ ముగ్ధ శబ్దస్తు తురా శబ్దం టాబంత మాహ"

3) మల్లినాథుడు "అక్షి" శబ్దం "అక్ష"గా మారటాన్ని వివరిస్తూ, రఘు వంశంలోని "కాతరాక్షి"లోని చివరి "ఐ" అ గా మారటానికి రెండు సూత్రాలు పేర్కొన్నాడు. "కాతరాక్షీ బహువ్రీహౌ సవ యక్ష్మోః స్వండాత్షచ్ ఇతి షచ్ - షిద్వేరాదిభిశ్చఇతి దీమ్ష్"

4) కాళిదాసు "ఘటోద్ని" పదాన్ని గోవులకు విశేషణంగా వాడాడు. "ఉధాస్" అనేదాని బదులు "అనం" వచ్చి సమ్మేళన పదం బహువ్రీహి సమ్మేళనపదం అవుతుందని చూపించాడు. "ఘటా ఇవోదాంసి యాసం తా ఘటోద్రీః"-ఊఘ సొ నండ్ఇత్య తండా

దేశః-బహువ్రీహే రూఢసోడీమ్ష్"

నైషధ చరిత్రలోని ఒక వాక్యంపై వ్యాఖ్యానిస్తూ సాధ్యమైన అన్ని అర్థాలను తెలియజేశాడు. "హాన్దిక్వి పండితుడు దీన్ని అనువాదం చేసి అందించాడని లాల్యే పండిత ఉవాచ. ఇంద్రుడు శుభాంతం కోసం నలునిలాగా, చివరికి అసలైన నలుడిగా మారటం అంతా అతని కపట స్వభావమేనని మల్లినాథుని తీర్పు. -"కిం స్తానిషద భావ మదంత దృష్టం తాద్రుక్ కృత వ్యాకరణాః పునః సః" (నైషధీయం-10-136). ఇంద్రుని నలుని పాత్ర ధరించినా, నలుని శీల పవిత్రతను వ్యక్తం చేయలేక పోవటానికి కారణం అదే. "గౌరీ" అంటే తెలుపు అని హరిణి అంటే దుప్పి అని చెప్పి వన సంచారులైన వాటి పేర్ల విషయంలో తానేమీ కల్పించుకోనని చెప్పాడు. "తస్య ఆలూ సంబందినః కార్యస్య హౌతోః తదర్థం దృష్టం నిషిద్ధం సయాని వద్భావం స్యాని వదాదేశోనల విధౌ- (పాణిని)- ఇత్యేనాల్ సంబందికయే శయని వదాదేశస్య నిషేషాది తి భావః కిం కద మదంత ఇతి అహో ఆశ్చర్యం అన్యాచ్చ"

"తాద్రుకృత కరణాః తయాకృత సంస్కారః స ఇత్యయం శబ్దః స్వస్వకీయం ఆదేశం విదాయేతి ఖండీ విశ్లేషణాః త్యదాధత్వం ప్రాప్యేత్యర్థః నానలః కార్యస్య హేతోః ఆలూ అక్షిత అలమ్యాదిల క్షణస్యాని కార్యార్థం కిం ఇతి దుస్తమలావిదావితి ప్రతి శేష దనుపంన్నం సయాని వభావ మదంత? అహో విరుద్ధామిత్యర్థః"లతో సమర్థించాడు.

న్యాస, న్యాసోద్ధాత, వామన అనే ప్రసిద్ధ వ్యాకరణ శాస్త్రవేత్తల రచనలనుండి తన అభిప్రాయాలకు బలం చేకూర్చటానికి మల్లినాథుడు ఉదాహరించాడు. పాణిని సూత్రాలను పేర్కొనటంతో తనపని అయిపోయిందని సంతృప్తి పడకుండా, ఆ సూత్రాల బలం చాలకపోతే, తరువాత కాలపు వ్యాకరణ శాస్త్రవేత్తల అభిప్రాయాలనూ ఉటంకించి తన వాదనకు బలం చేకూర్చుకొన్నాడు. రఘు వంశంలోని "అరిహ" శబ్ద విచారణ చేస్తూ మల్లినాథుడు "అరి హణో రిపుద్రాః హంతేః క్విప్బహ్మ భూణ వృత్రేషు క్విప్ ఇతి నియమస్య ప్రాయిక్త్వాత్ - యయాహ న్యాస్కారః ప్రాయికశ్చాయం నియమః క్వచిదన్యాస్తి భూప పదేదృశ్యతే మధుహా ప్రాయిక్త్వం చ వశ్య మానశ్చబహుళ గ్రహణ స్య పురస్తాదప" సూత్రాన్ని చెప్పాడు.

మల్లినాథుడు అనేక సంక్లిష్ట పదాలను వామన సూత్రాధారంగా రద్దు చేశాడు. ఉదాహరణకు- "అగ్ర పాదః" - దీనిపై వివరిస్తూ సూరి- "కర్మ ధారయ సమాసః హస్తాగ్రహ స్తదాయో గుణ గుణినోర్భేదా భేదాభ్యాం ఇతి వామనః" అని (కుమార సంభవం7-58) పేర్కొన్నాడు. "శరణాభవం" అనే మేఘ సందేశ 1-45 శ్లోక పదాన్ని వివరిస్తూ "శరవణాభవం"- "అవర్జ్యో బహువ్రీహి ర్వ్యదికరణే జన్మాదుత్తర పద ఇతి వామనః" అంటూ వామనోదహరణ నిచ్చాడు.

ఈ విధంగా మల్లినాథుని వ్యాకరణ పరిజ్ఞానం అవధులు లేనిదని రుజువవుతోంది. తర్వాత మల్లినాధుని "అలంకార శాస్త్ర విజ్ఞానాన్ని" తెలుసుకొందాం.

## మల్లినాథుని అలంకార శాస్త్ర పాండిత్య గరిమ

అలంకార శాస్త్రంలో మహా పాండిత్య గరిమ ఉన్న మల్లినాథుడు, తాను వ్యాఖ్యానించిన పంచ మహాకావ్యాలలోని ప్రతి శ్లోకంలో ఉన్న అలంకార వైభవాన్ని వివరించాడు. తాను చెప్పిన అలంకారాన్ని సమర్ధించే అలంకార శాస్త్ర సూత్రాలను చెప్పి, ప్రత్యామ్నాయాలను కాదనటానికి స్పష్టమైన కారణాలు తెలియజేశాడు. దీనికి చాలా ఉదాహరణలు ఇవ్వవచ్చు. అందులో మహా కావ్యాలలోని కొన్నిటిని మాత్రమే తెలుసుకొందాం. శిశుపాల వధ 2-42 శ్లోకం- "విధాయ వరం సమర్షె నరోరై చ ఉదాసతే --ప్రక్షిప్యోదర్చిషం కక్షే రోరతేతేభి మారుతం"పై చేసిన వ్యాఖ్యలో "ఆగ్రహించిన శత్రువుతో శత్రుత్వం ప్రాముఖ్యం లేక మార్పు లేని విధంగా ఎదురుగాలిలో నిలవటంలా ఉంటుంది" అన్నాడు. శిశుపాల వధలోనే మరో శ్లోకంలో నిదర్శన అలంకారం ఉందని, మొదటి వాక్యంలో చెప్పబడిన మనుషులు, రెండవ వాక్యంలోనూ ఉన్నారని- "విశిష్టో దాసీ నృశయ నయోచాక్యర్ధ యోర్నిర్దిష్టే కత్వా సంభవాత్ - సాదృశ్య లక్షణా యమ సంభ ద్రర్తుసంబందో వాక్యార్ధనిప్రత్తిరితి నిదర్శనా చేద్" అని వ్యాఖ్యానించాడు. కనుక ఇక్కడ అలంకారం దృష్టాంతాలంకారం కాదని, అది రెండు విభిన్న వాక్యాలున్నప్పుడే, వస్తు ప్రతిబింబం రెండు వస్తువుల మధ్య ఉంటేనే అవుతుందని, కాని ప్రస్తుత విషయంలో ఇక్కడ ఒకే ఒక వాక్యం మాత్రమే ఉందని కనుక దృష్టాంతం కాదని స్పష్టం చేసిదానికి బలంగా అలంకార సూత్రాన్ని తెలియజేశాడు.

శిశుపాల వధ 2-109 శ్లోక వ్యాఖ్యలో దీపకాలంకారం అందులో ఉందని, దానికి కారణం బుద్ధి, కర్మ, మానసలలో సమాన లక్షణాలున్నాయని, కాని ఇవి అసంబద్ధంగా ఉన్నాయని సూచించాడు. ఈ సమాన లక్షణం రెండిటి మధ్య పోలికను ఉపమేయ, ఉపమానాలుగా సూచిస్తుందని అన్నాడు. "వాక్య భేదేన ప్రతిబింబ కారణాక్షేపే తస్యో ర్థా నాత్ - అత్ర తు వాక్యార్దేవాక్యార్ధ సమారోపాద్ వాక్య యేవాక్యతయాం తద్భావ ఇత్యలంకార సర్వస్వకారాః" అని చెప్పాడు. అలంకారాలలో ఉన్న రకాలను గురించి చెప్పటంలో మల్లినాథుడు మహాదిట్ట అన్నాడు లాల్యే. శిశుపాల వధలో అర్ధాంత రన్యాస అలంకారాన్ని గుర్తించి, కారణం వలన ఫలితం రూఢి అయిందని అన్నాడు. ఇందులో కారణం కొందరికి స్వీయ గౌరవమే సంపద అని భావిస్తారు. అందులోనే మరో శ్లోకంలో అర్ధాంత రన్యాసం "సతీవ యోసిత్" అనే ఉపమానంపై ఆధారపడిందని- "మారని ప్రవృత్తి వ్యక్తిని అతని భార్య లాగా ఇతర లోకాలలో కూడా అనుసరించే

ఉంటుంది" అని చెప్పాడు.

అలంకారాలను కలిపే విషయంలో మల్లినాథుడు స్పష్టమైన వివరణలిచ్చాడు. శిశుపాలవధ -1- 89 శ్లోకం లోకంసుని ఇతర రాజులను లేడితో పోల్చిన సందర్భంలో ఉన్న అలంకారం, "శ్లిష్ట పరంపరిత రూపకం, ఉపమాలంకారంతో కలిసిన మిశ్రమాలంకారం అని చెప్పాడు. మరొక వాక్యంలో సింహం హరి (కృష్ణ) రూపంలో ఉన్నదని చెప్పాడు. మరోచోట రాక్షసులు ఏనుగులు అన్న శ్లోకంలో రూపకాలంకారం ఉందన్నాడు. అసురపై ద్విశ అధ్యారోపణ, హరి (సింహం)పై హరి (కృష్ణ)ను అధ్యారోహణం చేసినప్పుడు శ్లేషలో చెల్లుతుందని చెప్పాడు. ఇలాంటి సంకర అలంకారాలను మొదటిసారి లోకం దృష్టికి తెచ్చినవాడు మల్లినాథుడే.

ప్రామాణిక అలంకార శాస్త్రంలో స్పష్టంగా నిర్వచించబడిన చెప్పబడిన అలంకారాలను మల్లినాథుడు గుర్తించి ముఖ్యమైన అలంకారాలను వివరించాడు. కొన్ని ఇతర అలంకారాలు ఉంటే అర్థాలంకార, శబ్దాలంకారాల సంసృష్టిలేక రెండుగా భావిస్తూ మరిన్ని అలంకారాలను ఆయన గుర్తించి చెప్పాడు. కిరాతార్జునీయం -4-41 శ్లోకం- "భవ కీతయే హత వృహంతమసమవబోధ పారి రజసః శమనం - పరిపీయ మాణానివ వో సకలే స్వసాదమేతినాయనాంజలిభిః"లోని అలంకారం విషయంలో అందులో 1-శ్లిష్ట రూపక 2-రూపక 3-ఉత్ప్రేక్ష 4-సంకర అనే నాలుగు అలంకారాలున్నట్లు గుర్తించాడు- "అవబోధ వారి" శబ్దంలో రజస్ అంటే దుమ్ము అయితే వారి అంటే నీరు అయి ప్రాముఖ్యం పొందింది అన్నాడు. దుమ్ము కుదుటబడటాన్ని "సామన" శబ్దం రూపకంగా సూచించిందని చెప్పాడు. భారవికవి అవబోధ జలాన్నివనదేవతల దోసిలి అనే కనులు తాగాయని వివరించాడు. ఇది ఉత్ప్రేక్షాలంకారమేనని కారణం రెండూ కూడా స్వతంత్రమైనవే అని ఇక్కడ అలంకారాలు సంస్రష్టి చెందాయని తెలిపాడు. మరోచోట పరిణామ, రూపక అలంకారాల మధ్య తేడాను స్పష్టం చేశాడు. "రూఢ్బెర్జెన్" మహాశయుడు మల్లినాథ అనతరంగాన్ని విశ్లేషించి చెప్పినదాన్ని ఇక్కడ తెలుసుకొందాం- "యత్ర ప్రకృత కార్యోపయోగితాయ విషయ విషయ్యాత్మనా పరిణమితిన పరిణామాలంకార"-"ఏకావలిపై వ్యాఖ్య రాస్తూ మల్లినాథుడు తరువాతి దానిపై ఒక విషయం ఆరోపిస్తే అక్కడ విచారణలో ఉన్న విషయం ఉపయోగపడేది అయితే అది "పరిణామ అలంకారం". ఇలాంటి సందర్భాలను వివరిస్తూ మల్లినాథుడు రూపక, పరిణామ అలంకారాల మధ్య భేదాన్ని విద్యా చక్రవర్తి భావాలనుబట్టి వివరించాడు. ఏకావలిపై త్రివేది రాస్తూ శిశుపాల వధలోని అనేక ప్రకరణాలను ఉదాహరించాడు. మల్లినాథుడు విద్యాధరుడు చెప్పిన పరిణామాలంకారాన్నే ఎన్నుకొన్నాడు" అని చెప్పాడు.

ఇప్పుడు మల్లినాథుడు చర్చించిన మరికొన్ని అలంకారాలను చూద్దాం. మహా

కావ్యాలలోని "సమాసోక్తి" అలంకారాన్ని చాలా నేర్పుగా వివరించాడు. శిశుపాల వదలోని రాత్రివేళ కలువల అందాన్ని వర్ణించే సందర్భంలో కవి "చంద్రుడు కలువలతో తెల్లారేదాకా సయ్యాటలు ఆడాడని" చెప్పాడు. అతని చేతులు అంటే కిరణాలు పడమటి వైపుకు సాగిపోతూ వాటిపై విశ్రమించాడు. చంద్రునికి అలసట వచ్చి వివర్ణుడయ్యాడు. చంద్రుని చర్యలు దక్షిణ నాయకత్వాన్ని తలపిస్తాయి. రెండర్థాల విశేషణాలను వాడటం వల్లనే ఇది సాధ్యం కనుక ఇది "సమాసోక్తి" అలంకారం అని స్పష్టం చేశాడు. దీనిపై మల్లినాథుడు అతి విస్పష్టంగా విశ్లేషించి చెప్పాడు. శిశుపాల వదలోని 11-22 శ్లోకం- "ఉపకుముదవన దీహాస కేళి ప్రసంగా-దధి కరుది రశేశా ప్యుషాం జాగరిత్వా - ఆయమపర దిశోంకే ముజ్వతి స్రస్త హస్త - శిశియిషురివ పాండుం మ్లానమాత్మా నిమిందుమ్".

పంచ మహాకావ్యాలలో "ప్రతి వస్తూపమాలంకారం" ఎక్కువగా వాడబడింది. మల్లినాథుడు ఈ అలంకారం కనిపించిన చోటల్లా విజృంభించి చాలా విస్తృతంగా రాశాడు. అందులో ఒకటి చూద్దాం. శిశుపాల వధ 11-22- "ఉపప్లుతం పాతుమదో మదోద్ధతేశ్వమేవ విశ్వంభరం - విశ్వమీశిషె-క్రుతేర్వేః క్షాలాయితుం క్షమతే కః క్షపాతమస్థండ మలీమాసం నభాః" అనే శ్లోకంలో రెండు వాక్యాలు ఉన్నాయి. అందులో ఒకదానిపై అలంకార ప్రశ్న ఏర్పడింది. "ఆకాశాన్ని రాత్రి కటిక చీకటిగా మారిస్తే, దాన్ని పూర్తిగా కడిగేసే సామర్థ్యం సూర్యునికి తప్ప మరెవరికి ఉంది? తరువాత వాక్యంలో "ఓ విశ్వ పాలకా! తీవ్ర మోహావేశంలో ఉన్న జనాలను నువ్వు తప్ప రక్షించేవారెవరు? ఈ రెండు వాక్యాలలో సాధారణ విషయం సమర్థత. ఇది "ఈషిసే", "క్షమేత" అనే రెండు పదాలచేత ప్రతికూల పద్ధతిలో చెప్పబడింది. కనుక ఇక్కడ అలంకారం "ప్రతి వస్తూపమ" అంటే విలక్షణ పోలికతో సూచించబడింది. కృష్ణుడికి, సూర్యుడికి మధ్య సంబంధం సాంకేతికంగా "వస్తు ప్రతి వస్తూభావ" ఎలాగంటే రెండిటిలోనూ ఒకే రకమైన గుణం రెండు విభిన్న వాక్యాలలో రెండుసార్లు ఆపాదింపబడింది కనుక అంటూ వివరణ ఇచ్చాడు సూరి మహాశయుడు.

మరో ఉదాహరణ- కిరాతార్జునీయం 2-8 శ్లోకం "విషమేపి విగాహయతే నయః కృత తీర్థః ప్రయసాభి వాశయః
సతు తత్ర విశేష దుర్లభః సదుపన్యాస్యాతికృత్య వర్తమా యః"లో యుద్ధ తంత్రాన్ని సరస్సుతో పోల్చాడు భారవి కవి. కనుక అందులో పదాల అర్థాలు అనుమానాస్పదంగా ఉంటాయి. అవి రెండిటికీ వర్తిస్తాయి. కవి హృదయాన్ని విప్పి చెప్పటానికి శ్లోకం లోని భావాన్ని మల్లినాథుడు చాలా చక్కగా విశదీకరించి తన వ్యాఖ్యాన నైపుణ్యానికి అద్దం పట్టాడు. వాటి అర్థాలను ఇలా తెలియ జేశాడు- "విషమేపి" పదం - యుద్ధ తంత్ర

విషయంలో "దుర్భోదోపి" అంటే తెలుసుకోలేనంత అని, సరస్సు విషయంలో దుష్ప్రవేశేపి- అంటే చేరలేని, లేక దుర్గమమైన అనే అర్ధాలు చెప్పాడు. "కృత తీర్ధః" పదానికి కృతాభ్యా సాదు పాయః" అంటే-ఎంతో ప్రయత్నం చేస్తే కాని అని యుద్ధ విషయంలోను, కృతజలావతారః అని అంటే దిగటానికి మెట్లు అని సరస్సు విషయం లోను, "కృత్యవర్మ" శబ్దానికి - సంధి విగ్రహాది కార్యం అని యుద్ధపరంగా, స్నానాదికం అని సరస్సు పరంగా అర్ధాలు చెప్పాడు. అలాగే "సత్సాదు"కు "దేశ కాలాది విరుద్ధం" అని అంటే కాలమాన పరిస్థితులను బట్టి అని రణతంత్ర పరంగా, "గర్త గ్రహ పాషాణాది" అని అంటే గోతులు, మొసళ్ళు, రాళ్ళు అని సరస్సు పరంగా అద్భుతంగా అర్ధాలు చెప్పి కవి హృదయాన్ని గొప్పగా ఆవిష్కరించాడు. ఈ శ్లోకంలో ఉపమా అర్ధాంతర న్యాస అలంకారాలు జోడింపబడ్డాయి అని తెలియజేశాడు. మొత్తం మీద ఇందులోని చర్చాసార పిండితార్ధాన్ని- "యదా కేనాచిత్ కృత తీర్దే వయసి గంభీరేపి ప్రవేష్టారః సంతి తీర్ధ కరస్తు విరలః - తద్వార్ణితావాపి గూఢ మపి తత్త్వం వ తరి బోద్ధారః సంతి. -వక్తా తు న సులభః - అతః ఇయం పరితామపి సాదు వక్తీతి యుజ్యతే విస్మయ ఇత్యర్ధః" అని ముగించాడు. "రూడ్ బెర్జెన్" దీనిపై వ్యాఖ్యానిస్తూ సరస్సులోని లోతైన నీటిలోకి ప్రవేశించాలంటే మెట్ల నిర్మాణం అవసరం. మెట్లు కట్టేవాడు అరుదుగా ఉంటారు. యుద్ధ తంత్రంలో జనం చాలామంది దాని సారాంశం గ్రహించేవాళ్ళు ఉన్నా కొందరే దాన్ని వివరించగలిగే వాళ్ళు ఉంటారు. కనుక ఇక్కడ ద్రౌపది యుద్ధ విషయంలో యేమాత్రపు శిక్షణ పొందకున్నా యుద్ధ తంత్రాన్ని గూర్చి మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తుంది" అని రూడ్ బెర్జెర్ రాసినట్లు లాల్యే పండితుడు పేర్కొన్నాడు.

"శిశు"లోనే మరొక శ్లోకంలో అనేక అలంకారాలను కవి గుది గుచ్చాడు. ఖండిత నాయిక ప్రేమికుడిని ఇబ్బంది పెట్టె సన్నివేశంలో "తుమ్మెద సమూహాలు లతలను పరిత్యజించి పుష్పాలను కోసిన స్త్రీలపై పడ్డాయి. అవి ఆ లలితా కోమల పుష్పాలతో మాలలు అల్లే ఆ స్త్రీల చుట్టూ మూగి రొద చేస్తూ తిరుగుతున్నాయి. ఇక్కడ పౌరధర్మ అవగాహన అంత ప్రాముఖ్యం పొందలేదు"-ఆ శ్లోకం- "అవిచిత కుసుమా విహాయ వల్లీర్యువతిషు కోమలమాత్మమాలినీషు - పదముపదదిరే కులాన్యాలీనాం న పరిచాయో మలినాత్మానాం ప్రధానం" ఇక్కడ మలినాత్మనాం దుర్మార్గుడు తనలోని నల్లదనాన్ని కరగిచుకొని అతిక్రమించటం. కనుక ఇక్కడ"అతిశయోక్తి "ఉన్నది. తేనెటీగల సహజ స్వభావం ఇక్కడ చెప్పబడింది. మలినాత్మ పదానికి నలుపు అని కౌటిల్యం లేక దుష్టత్వం అనే రెండు అర్ధాలు ఉండటం వలన అతిశయోక్తి ఉన్నందున రెండు అలంకారాలు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దానిపై ఆధారపడిందీ ఉండటం వలన "సంకర అలంకారం" అయిందని- "అత్ర మలినాత్మనా మితి కృష్ణాంగారస్య దుష్ట చిత్తత్వేన సహభేదాధ్యాసా

యేనార్థాంతర న్యాసస్తాపనం శ్లేష ప్రతి బౌద్ధాపి తాతిశయోక్తానుప్రాణితోయామితి "సంకరః "అని తేల్చాడు.

కిరాతార్జునీయంలో నిదర్శనాలంకారానికి గొప్ప ఉదాహరణ ఉన్నది. అర్జునుడు ధనుర్బాణాలను వదిలేసి సన్యాసం తీసుకొంటాను అన్నప్పుడు ఇంద్రుడు చెప్పిన హితం- "యాః కరోతి విద్యోదర్క నిః శ్రేయ స్కరీఃక్రియాః - గ్లాని దోషచ్ఛిదః స్వచ్ఛాః స మూఢః పంగకచ్ఛాపః" అని చెప్పిన సందర్భంలో "తన పోరాట పటిమను ప్రదర్శించాల్సినవాడు విముక్తికి ప్రయత్నిస్తే చివరికి సర్వనాశనానికి సహాయకారి అవుతాడు" నీటిని శుభ్రం చేయక అలసత్వం చూపినట్లు అష్కల్మష మనస్కుడు అలసట పొందరాదు". ఇందులో నిదర్శనాలంకారం ఉందని మల్లినాథుడు గుర్తించాడు.

మల్లినాథుని అలంకారశాస్త్ర పాండితీ గరిమ చూస్తే మహాశ్చర్యమేస్తుంది. అనంతంగా ఉన్న సమాచారం నుంచి ఉదాహరణ లను ఎన్నుకొని అన్వయించటం బహు కష్టమైన పని. అంతేకాదు, ఒకటికంటే ఎక్కువ అలంకారాలు ఉంటే ఈ పని మరీ కష్టమౌతుంది. వాటినన్నిటినీ యాసిడ్ టెస్ట్ చేసినట్లు పరీక్షించి నిగ్గు తేల్చి న్యాయం చేకూర్చి, మరీ ఉదాహరించాడు. దీనికి ఎంతో లోతైన అవగాహన, పాండిత్యం జమిలిగా ఉండాలి. అలా ఉన్నది కనుకనే మల్లినాథుడు వ్యాఖ్యాన చక్రవర్తి అయ్యాడు. కిరాతార్జునీయం 2-31 శ్లోకంలో మరో ఉదాహరణ గమనిద్దాం- "అభి వర్షతి యోనృపాలయం విధి బీజాని వివేక వారిణా-స సదా ఫలశాలినీం క్రియో శరదం లోక ఇవాధితిస్టతి" దీనిపై మల్లినాథుడు- "సాహసి కరస్య కాకతాలీయ న్యాయేన ఫలసిద్ధిర్వివేక నస్తునియతేతి భావః - అన్న ఫల శబ్దేన సస్య హేతు క్రుతయోరర్థయో రభే రాభేదాధ్య వసయాత్ శ్లేష మూలాతిశయోస్యోక్తి స్తదను గృహీతా చోపమేత్యను సంద ఏం". ఈ సర్గ ప్రారంభంలో యుధిష్టిరుడు, భీముని రౌద్ర భీమ వచనాలు విన్న తర్వాత కూడా చలించకుండా శాంతి వచనాలే పలికాడు. తీవ్ర స్వభావమున్నవాడు కూడా విజయం సాధిస్తే ప్రశాంతతకు నిలువ ఎక్కడ ఉంటుంది? ఈ ప్రశ్నకు ధర్మరాజు సమాధానం చెప్పాడు- "ఎవరు విధి అనే విత్తనాలు వివేకమనే జలంతో కలిపి చల్లుతాడో అతడు శరదృతువులో పంటకు వచ్చినట్లు ఫలాలను గ్రహిస్తాడు. ఇక్కడ శ్లేషతో కూడిన అతిశయోక్తి అలంకారముందని చెప్పాడు. ఫలం అంటే పంట అని, ఫలితం అని రెండు అర్థాలున్నాయి. ఇవి భేదార్థం ఉన్నవి కావు. వీటిలో భావం "ఫలితం" ఉపమేయంగా, పంట ఉపమానంగా భావించాలి. అర్థం చేసుకోవటానికి రెండర్థాలు తెలియాలి కనుక శ్లేష ఇక్కడ ఉన్నట్లు చెప్పుకోవాలి. విధి బీజాని వివేక వారినః పదాలు సందర్భానికి ఉపమేయ, ఉపమానాలుగా ప్రవర్తిస్తాయి. నిశ్చల పవిత్ర జలాలలో పడవపై వెడుతూ దాన్ని మురికి చేయటం లాగా బలవంతపు సన్యాసం లేక తపస్సు చావుకు కారణమౌతుంది. ఇందులో ఒక వాక్యం

యొక్క అర్థం వేరొక వాక్యార్థంపై బలంగా పడింది. వస్తువుకున్న సంబంధంలో ఏకత ఉంది, మల్లినాథుడు నిదర్శన అలంకారం విషయంలో కూడా ఇలానే చెప్పాడు. సంబంధంలేనివి ఒకదానిపై ఒకటి రెండు విభిన్న వాక్యాలలో ఉండటం చేత ఇది "వాక్యార్థ వృత్తి నిదర్శనలంకారం" అని వివరించాడు- "యత్ర వస్తుసంబందేన ప్రతిబింబనం గమ్యతే సా నిదర్శనా" అని తెలియజేశాడు.

భట్టికావ్యంలో ప్రత్యేక విషయాలు తెలుసుకోవాలి. జయమంగళ వ్యాఖ్యాత ఇందులోని 10వ కాండంలోని అలంకారాలను మాత్రమే గుర్తించి చెబితే మల్లినాథుడు అన్ని కాండలలోని అలంకారాల గురించి పూర్తిగా వివరించి చెప్పాడు. సుమారు 25 అర్థాలంకారాలను మల్లినాథుడు నిర్వచించాడు. దీనికి విద్యానాథుడు రాసిన "ప్రతాప రుద్రీయం"ను చక్కగా వినియోగించుకొన్నాడు. కొన్ని అలంకారాలు ముఖ్యంగా 6 అలంకారాలు భట్టికాలం నాటికీ వాడుకలో లేవని చెప్పాడు. అవే కారణ మాల, కావ్య లింగ, ప్రతీప, భ్రాన్తిమాన్, సమ, దృష్టాంత, భట్టికాలంలో చలామణిలో ఉన్న "విభావన, సమాసోక్తి, రసవత్, ఊర్జవి, ఆశిష్, పర్యాయోక్తి, వ్యాజస్తుతి, సమాహిత, విశేషోక్తి, హేతు, కావ్య లింగ, ఉపమారాపక, నిదర్శన, పరి వృత్తి, ఉత్ప్రేక్ష, తుల్య యోగిత అలంకారాలను గురించి మల్లినాథుడు పేర్కొనలేదని లాల్యే పండితాభిప్రాయం. 10వ కాండలో లోని అన్ని శ్లోకాల అలంకారాలు జయమంగళ తెలిపాడు. అలాగే మల్లినాథుడూ చేసాడు. కాని ఈ రెండిలో భేదాలున్నాయి. ఆ తేడాలేమిటో గమనిద్దాం.

భట్టికావ్యం 10-22 శ్లోకంలో "ఆది దీపక" 10-24లో అంతా దీపిక అలంకారాలున్నాయని జయమంగళ వ్యాఖ్య. కాని అవి కారణమాల, కావ్య లింగ అలంకారాలని మల్లినాథుడు గుర్తించాడు. 10-40లో ప్రియ అలంకారం ఉందని జయమంగళ అంటే ప్రతీప అలంకారం అని సూరి చెప్పి దానికి తగిన బలమైన సాక్ష్యాలను తెలియజేశాడు- "మధుకర విస్తానాం సరసీరుహాణాం చోపమానాము యమే యత్వ కల్పపాద నాద్వితీయ ప్రతీపాలంకారః" అని స్పష్టం చేశాడు. అలాగే భట్టి కావ్యంలో నిదర్శనాలంకారాన్ని -"వాక్యార్థానాం పరాజయ వాక్యార్థేన సమానాధిక రణ్యా భావాత్ సాదృశ్య క్షేపాద్ బహూనాం మాలయా నిబంధనాచ్చా సంభవస్తు సంబందో వాక్యార్థ నిష్టామాలా నిదర్శనా" అంటూ బలంగా చెప్పాడు. మూడు అసాధ్య విషయాలు ఒకచోట చేర్చబడ్డాయి- అవే నీటిపైరాయి తేలటం, సూర్యుని నుంచి చీకట్లు రావటం, చంద్రుని నుంచి అగ్ని బయల్దేరటం మరియు మహా పరాక్రమ శాలి అయిన రావణుడిపై విజయం సాధించటం- "శిలా తరిష్యదుదకే న పర్ణాం - ద్వాన్తః రవేః. శామ్యతి వహ్ని రిందోః-జతా పరేహం యుధి జ్ఞేష్యమాణాస్తుత్యాని - మన్యక పులస్య నప్తః". జయ మంగళ "బ్రహ్మ"ను అనుసరిస్తే మల్లినాథుడు అలంకార సర్వస్వ కర్త "రుయ్యకుని"

అనుసరించాడు.

అలంకార విషయంలో మరో ముఖ్య విషయం గమనించాలి. కొన్నిచోట్ల అలంకార నిర్వచన ప్రస్తావనలో మల్లినాథుడు దాన్ని తాను ఎక్కడనుంచి తెచ్చి చెప్పాడో తెలియజేయలేదు. అవసరం మేరకు వాక్యాలు ఉదాహరించి "తదుక్తం" అని తేల్చేశాడు. కనుక ఎక్కడో ఒక గ్రంథం నుంచి దాన్ని పొందాడని గ్రహించాలి. చాలా సందర్భాలలో కర్త పేరు తెలియజేసినా సూరి ఇలా ఎందుకు చేశాడు అన్నది ఒక పెద్ద ప్రశ్న. దీనికి సంతృప్తికర సమాధానం చెప్పటం కష్టం అన్నాడు లాల్యే. అయినప్పటికీ, ఆ ఉల్లేఖనం (కొటేషన్) చాలావరకు ఏకరీతిగానే ఉంది. సంకోచం లేకుండా ఈ చర్చలోని అలంకార శీర్షికలకు కొన్ని పదాలకు ముందే ఉన్న నిర్వచనాలు విద్యానాథుని ప్రతాప రుద్రీయం నుండి గ్రహించినట్లు భావించాలి. కాకతీయ ప్రతాప రుద్ర చక్రవర్తి ఆస్థాన కవి విద్యానాథుడు అని మనకు తెలుసు. మల్లినాథుని కుమారుడు కుమారస్వామి ప్రతాపరుద్రీయంపై "రత్నాపన" వ్యాఖ్యానం రాశాడని ముందే చెప్పుకొన్నాం.

"తదుక్తం" అంటూ ముక్తాయింపు ఇచ్చిన మల్లినాథుడు విద్యానాథుని అలంకారాలను గురించి ఎలా చేప్పాడో తరువాత తెలుసుకొందాం.

"తదుక్తం" అని మల్లినాథుడు చెప్పిన అలంకార సూత్రాలను డా. పి.ప్రభునాథ ద్వివేది తన పి.హెచ్.డి థీసిస్‌లో కాళిదాస కావ్యాలపై మాత్రమే ఉటంకించిన విషయాలను ఈ విధంగా వివరించాడు.

**అలంకారం పేరు ప్రతాపరుద్రీయంలోని కొటేషన్లు కావ్యం పేరు**

1) తుల్య యోగిత ప్రస్తుతానాం తదాన్వేషా కేవలం తుల్య ధర్మతః
కుమార సంభవం-1-2
ఔపోస్యాం గమ్యతే యత్ర సమతా తుల్య యోగితా

2) పరిణామ అరస్యోమాణ రేప్య విషయాత్మనా స్థితం ప్రకుతత్యేష యోగిత్వే
కుమార -1-10-
పరిణామ ఉదాహృతః
మల్లినాధుడు ఇందులోని ముఖ్యమైన మాటలే చెప్పాడు
ఆరోప్యామాణస్య ప్రకృతోపయోగిత్వే పరిణామ రతి

3) నిదర్శన అసభ్యా వద్ధర్మ యోగ దుపమానోపమేయ మెయయోః కుమార -1-3-
స్యా నిదర్శనా

4) వ్యతిరేక భేద ప్రాదాన్యే నోపమాన దుపమేయ స్తాదికయే విపర్యయే వా వ్యతిరేకః
కుమార -1-43

5) కావ్య లింగ హోతార్వాక్య య పదార్థత్వే కావ్య లింగ ముదాహృతం

కుమార -1-48

6) స్వభావోక్తి స్వభావోక్తిరసౌ చారు యధావద్వస్తు వర్ణనాం కుమార-1- 56

7) ప్రతి వస్తూ పమ యాత్ర సామాన్య నిర్దేశః ప్రుధవ్యాక్య ద్వయే యది

కుమార -3 -21

చాసౌ విశామలంగమ్యోపమ్యాశ్రితే సా స్యాత్

ప్రతి వస్తూపమా మతా

8) విషమ విరుద్దే కార్యస్యో త్పతిర్య న్ననార్యస్య వా భవేత్ - విరూపఘటనాచాసౌ

మేఘ -1-5

విశామాలంకే కృతి స్విదా

9) అర్ధాంతరన్యాస కార్యకారణ సామాన్య విశేషణాం పరస్పరం - సమర్ధనం

మేఘ -1-8

యత్ర సోర్ధాన్తర న్యాస ఉదాహృతః

10) స్మరణ సద్రుశాను భావవా దన్యస్ర్ముతిఃస్మరణాభ్యుచతే

మేఘ -11-14

## ధ్వనిపై మల్లినాథుని భావన

రసానికి, అలంకారానికి దగ్గర సంబంధమున్న అనేక అలంకారాలను ఉదహరించవచ్చు. సంస్కృత అలంకార శాస్త్రంలో మరొక ముఖ్య విషయం అయిన ధ్వని లేక వ్యంజనం ఉంది. ధ్వని క్షేత్ర సూచన అభిదా అనే సూటి విషయానికి, లక్షణ అనే రెండవ అర్ధానికి భేదం ఉంది. ఏ సాహిత్య విషయమైనా అది ఇచ్చే సూటి అయిన అర్ధానికి, లేక ఉపార్ధాన్ని మెచ్చుకోబడటం లేదు. సాహిత్య సౌందర్యం స్త్రీ అందాన్ని చెప్పలేకపోయినా అనుభవించగలిగినట్లు (ప్రతీయమానం)గా ఉంటుంది. ఈ విధంగా వ్యక్తం చేయగలిగిన సూచననే ధ్వని అంటారు. ధ్వని భావన 1) వస్తు ధ్వని-అంటే సత్య లక్ష్యం 2) అలంకార ధ్వని-అంటే ఏదో దానితో తులనాత్మక పోలిక, 3) రసధ్వని-అంటే ఏదో భావ లేక అవ్యక్తానుభూతి అని మూడు రకాలుగా ఉంటుందని చెప్పవచ్చు.

సాధారణంగా అలంకారంలో ప్రాధమిక భావన మరియు సూచ్యార్ధం ఉండవచ్చు. కాని ఇందులో ప్రాథమిక భావన ఆదిపత్యం వహిస్తుంది. అలాకాకుండా సూచ్యార్ధ లేక ఉద్దేషిత భావం ఆధిపత్యం వహిస్తే పైన చెప్పిన 3 రకాలలో ఏదో ఒక "ధ్వని" ఉందన్నమాట. కవిత్వంలో ధ్వని అతిముఖ్యమైన కీలక సూత్రం. సుచేతన (కాన్షస్) ఉన్న వ్యాఖ్యాత, సౌందర్య భావనలన్నీ తెలిసిన మల్లినాథుడు, ధ్వనిని చాలా విస్తరించే ఎక్కడ అవకాశం వస్తే అక్కడ బాహాటంగా బహుళంగా తెలియజేశాడు అన్నాడు లాల్యే

పండితుడు.

శిశుపాల వధ కావ్యంలో ఎవరు నల్లని లేక చెడు మనసుతో ఉంటారో వారు శిశుపాలుని అనుసరిస్తారు. ఎవరు చీకటి లేక చెడు మనసు లేకుండా శుద్ధ మనస్కతతో ఉంటారో వారు కోమల కాంతిని అనుసరిస్తారు– "యత్ర ధ్వాంతం రజనీముఖ మనుయాతితహిదితి, తద్విదితి వస్తునా అలంకార ధ్వని" అని మల్లినాథుడు వ్యాఖ్యానించాడు. ఇక్కడ తమస్–స్వభావ–ప్రదోష మాటలు ద్వంద్వార్థం కలవే కాక, పోలికను సూచించేవి. ఇక్కడ ఉన్నది ఉపమాలంకారం ధ్వని ఆధారంగా ఉన్నది. ఒక్కోసారి మల్లినాథుడు శ్లోకంలోని అలంకార సూచనలను పక్కన పెట్టేసి, అక్కడ ఉన్న ధ్వనిని వెలుగులోకి తెచ్చాడు. శిశుపాల వధ 4–19 శ్లోకంలో రైవత పర్వత వర్ణన ఉంది. దాన్ని కవి మాఘుడు శివునితో పోల్చాడు. అది ఆకాశాన్ని కప్పేసి అంతరిక్షానికి ముసుగుగా మారింది. భూమికి చాలా ఎత్తుగా ఉండటం, దాని శిఖరాలు అత్యున్నతాలుగా ఉండటం వాటిపై చంద్రకాంతి ప్రసరించి శోభిస్తోంది. –"ఆచ్ఛాదితాయత దిగంబర ముచ్చ కైర్గామ క్రమ్య సంస్తతముదగ్ర విశాల శృంగం–మూర్ధ్ని స్ఫురత్తుహిన దీధితి కోటమేన ముద్రీక్ష్య కొ భువి న విస్మయతే నగేంద్రం".

శిశుపాల వధలోనే మరో శ్లోకంలో పదాలు ఒక స్పష్టమైన అర్థానికే పరిమితమై ఉంటాయి. కాని మనకు వేరే అర్థాలు కూడా ఉన్నాయేమోననే సందేహం కలుగుతుంది. అక్కడ శ్లేష ఉండదు. ఉదాహరణకు "నగేంద్ర" అనే ముఖ్య 'పదానికి రెండు అర్థాలు లేవు. విశేషణం ఒకే సందర్భానికి మాత్రమే చెందింది కాకపోవటం వలన అది సమాసోక్తి అలంకారం కాదు. అది తుల్య యోగిత కాదు. కారణం రెండూ ప్రకృతం కావు (రైవతం). అప్రకృతమైన శివుని ఉద్దేశించినవి. సూటి అర్థాలు వేరే భావన అంటే శివుడు అనే కలిగిస్తాయి. కనుక ఇక్కడ ధ్వని ఉందని కనుక ఈ శ్లోకంలో ఏ విధమైన అలంకారం లేదని మల్లినాథుడు వివరించాడు– "తస్మాత్ ప్రకణికార్య మాన పర్యసితాభి ధన్య పరే ణాపి శబ్దేన అర్థాన్తరీకృద్ధ్వని రిత్యాహుః" అని ధ్వనినే ఇక్కడ మల్లినాథుడు ప్రతిష్ఠించాడు అని లాల్యే పండితుడు తెలియజేశాడు.

తరువాత విద్యాధరుని "ఏకావలి"లో రస, అలంకార విశేషాలను మల్లినాదు రాసిన తరల వ్యాఖ్యానంలో ఎలా వివరించాడో తెలుసుకొందాం.

## "ఏకావలి"కి రాసిన "తరల" వ్యాఖ్యానంలో మల్లినాథుడు చర్చించిన రసాలంకార విషయాలు

### అలంకారం – రసం

కవిత్వంలో ధ్వని ముఖ్య భూమికను పోషిస్తుంది అని సంస్కృత ఆలంకారికుల

భావన. ఇదే సాంకేతికంగా రసం అన బడుతుంది. దాదాపు ఆలంకారికులందరూ మొట్టమొదటి ఆలంకారికుడు భరతుడు దగ్గర్నుంచి దాదాపు ఆలంకారికులు అందరూ రస చర్చ చేసినవారే. కళలో రసం సౌందర్యానికి భావన. ఈ భావన మీద తాత్విక విచారణ విస్తృతంగా జరిగింది. ప్రొఫెసర్ వి.రాఘవన్ దీనిపై అద్భుత ఆవిష్కరణ చేశారు. రసము, అలంకారం అనే రెండు పదాలు సంస్కృతంలో సౌందర్యాన్ని వివరించే ముఖ్య విభాగాలు (కాన్‌స్టిట్యు ఎంట్స్). వైభవం (పాంప్), అలంకరణ (ఆర్నమెంటేషన్) అనేవి అలంకారానికి లక్షణాలు. శోభ (స్ప్లెండర్), రమణీయం (డెలెక్టి బిలిటి) రసానికి ముఖ్య లక్షణాలు. స్థాయీ భావాల ఆధారంగా రసం 9 రకాలు. అవి వేర్వేరు భావాలను అంటే ఆహ్లాద, అనాహ్లాద మొదలైన వాటిలో చేరి కళాకారుని భావ వ్యక్తీకరణలో ప్రేరణ చేత భాగమై వ్యక్తిగతం చేసి అనుభూతి కలిగించి పరమానంద స్థితిని, ప్రశాంతతను లేక సమదృష్టిని కలిగిస్తాయి. భరతుడు దీనిని– సూత్రీకరిస్తూ–“విభావానుభావ వ్యభిచారి సంయోగాత్ రస నిష్పత్తి” అన్నాడు.

కవులు, అందులోనూ ముఖ్యంగా మహా కావ్య కవులు తమ రచనలను అలంకార పుష్టితో సౌందర్య రుచి సంభూతంగా మలిచారు. కాని కావ్యానికి రసమే ఆత్మ. కావ్యాలు ఈ రకంగా వృద్ధి చెందుతుంటే, కవిత్వ శాస్త్రం కూడా ఏక కాలంలో స్థానం పొందింది. పూర్వ రచయితలైన భామహుడు, దండి, ఉద్భటులు అలంకారానికి అధిక ప్రాధాన్యమిస్తే, ఆనందవర్ధనుడు లాంటి వారు రసానికి ప్రాధాన్యమిచ్చి అలంకార, రసాల మధ్య ఉన్న భేదాలను స్పష్టంగా తెలియజేశారు. అలంకారంలో ముఖ్య అర్థం ఆధిపత్యం వహిస్తే, రసంలో సూచించిన అర్థం (ప్రతీయమానం) ఇంకా ఎక్కువ ఆధిపత్యం వహిస్తుంది. ఆనంద వర్ధనుని తరువాతి ఆలంకారికులు విస్తృతంగా ఈ రెండు భావనలమీదా సమగ్రమైన చర్చ చేసి వెలుగులు కుమ్మరించారు. అలంకార రసాలకున్న సూక్ష్మధర్మాలను వివరించటానికి శక్తి యుక్తులన్నీ ధార పోశారు– అని పి. బి. లాల్యే పండితుడు వివరించాడు.

## ఏకావలి

14వ శతాబ్దానికి చెందిన ఒరిస్సా ఆలంకారికుడు విద్యాధరుడు “ఏకావలి” రచించాడు. ఆయన ధ్వని సిద్ధాంతాన్ని కొద్దిగా చర్చించాడు. అందరు ఆలంకారికులు లాగానే విద్యాధరుడు కూడా ఉత్తమ కవిత్వానికి ధ్వని ఆధారం అని సూచన చేశాడు. అయినా కొన్ని అలంకారాలను ఏకావలిలో చర్చించి, నిర్వచించి, ఉదాహరించి, అందులోని రకాలను వివరించాడు. అవి తన స్వంతం అని విద్యాధరుడూ చెప్పుకోలేదు దానిపై వ్యాఖ్య రాసినా మల్లినాథుడూ చెప్పుకోలేదు. విద్యాధర ఆలంకారికునికి మల్లినాథుడు వ్యాఖ్యాన కర్త. అయినా సూరి ప్రామాణికమైన మమ్మటుని కావ్య ప్రకాశ, రుయ్యకుని

అలంకార సర్వస్వంల నుండి ఉదాహరణలనిచ్చి తన వాదనలను సమర్థించుకొన్నాడు. ధ్వని సిద్ధాంతం రససిద్దాంతానికి అతి సన్నిహిత సంబంధం కలిగి ఉంది. నిజానికి ధ్వని కవిత్వానికి ఆత్మ లేక జీవం. ఏకావలిలోని 4వ ఉన్మేలనంలో విద్యాధర, మల్లినాథులు దీనిని విస్తృతంగా చర్చించారు. తరువాత ఏకావలిలో రసచర్చ చూద్దాం.

## "ఏకావలి"కి రాసిన "తరల" వ్యాఖ్యానంలో మల్లినాథుడు చర్చించిన రసాలంకార విషయాలు-

### ఏకావలిలో రస విధానం

రసంపై విస్తృత వర్ణన అసలు అర్థం తెలుసుకోవటానికి నిర్వచన పరిధి దాటిపోయింది. రస వివరణ అతి విస్తృతంగా ఉంది. ఇప్పుడు రుచి – మనోభావం యొక్క స్వభావం తెలుసుకొందాం. అది విభావాల–నిర్ణయాల నుంచి అంకురిస్తుంది. మరియు ఆలంబనలు పని కత్తెలలాగా కారణమవుతాయి. అది ప్రేరణ కలిగించే కారణాలైన చంద్రకాంతి, మధురమైన కోయిల పాట, చల్లని మలయ మారుతం అనే దక్షిణానిలం, శృంగార క్రీడలు, సుందరవనాల వలన ఉత్తేజితమవుతుంది. అది ప్రక్క చూపులు, చిరునవ్వు, లతలను చేతులు ఊపినట్లు నెమ్మదిగా కదిలించటం, ఆదుర్దా వంటి ఆకస్మిక స్వభాలను పెంచుతుంది. ఇలాగా అని స్పష్టంగా అర్థం చెప్పేట్లుఉండదు. వినిపించుకొనే స్థితిలో ఉండదు రెండవ దాన్ని గురించి ఆలోచించటం ఉండదు. ఇదమిద్ధంగా ఏమీ చెప్పలేని పరిస్థితి, జ్ఞాపకాల బాట నుంచి వెనక్కి వచ్చే వీలు ఉండకపోవటం. సృజనను అధిగమించ లేకపోవటం, గుర్తింపును గుర్తించలేకపోవటం ఉంటుంది. తెలిసిన మరో వస్తువుతో గుర్తించలేని స్థితి. నిత్యమైన మానసిక స్థితి అంటే స్థాయీ భావం అంటే ఆనందాన్ని ప్రేక్షకులకు కలిగిస్తుంది. అదే మానసిక స్థితి విభావ వరకు నిలిచి ఉంటుంది. పానక రస సూత్రం వలన మహారుచి కలుగుతుంది, అదే ఆనందం. ఆనందం మెరుపులా వచ్చినపుడు అదే పరమానందమై బ్రహ్మానందమై, ఉత్కృష్ట బ్రహ్మ జ్ఞాన అనుభూతి కలుగుతుంది. అది అపూర్వ, అపరిచిత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అదే అస్పష్టమైన ఆనందం అని లాల్యే వ్యాఖ్య.

మల్లినాథుడు అప్పుడప్పుడు చేసే వ్యాఖ్యలు స్వయం వివరణలుగా ఉంటాయి. "వ్యక్తి"పై అభిప్రాయాన్ని రాయటం ఆరంభిస్తూ" అని మొదలు పెడతాడు. ఇక్కడ వ్యక్తి అంటే అభినవ గుప్తుని అభివ్యక్తి అని అర్థం. దీనిని విద్యాధర, మల్లినాథులిద్దరూ సమర్థించారు. కొన్ని పదాలకు పర్యాయ పదాలిస్తాడు. అనుభవ స్థితికి ఎదగటం అంటే పరిపక్వత అనుభవ స్థాయిని అందుకోవటం అని అర్థం చెప్పాడు. అది చివరికి

మనోభావానికి ఎదుగుతుంది. అందువలన రసం సార్వత్రిక స్థాయి ఎదిగి స్వంతం, అన్యులు, ఉదాసీనత వంటి సంబంధాలన్నీ దూరమైపోతాయి. అది ప్రేక్షకుల మనసులలో ఆనందాన్ని నింపుతుంది. "కదాపి" అనే మాటలో విద్యాధరుడు రసం అనేది ఏ ఇతర మానసిక క్రియకు ప్రత్యేకతలు, దాని ఉద్దేశిత స్వభావాన్ని స్థాపించటానికి వస్తువు కాదు. అందుకే "కదాపిత్యా ధీన" అన్నాడు.

"నానుభూత" వంటి పదాలలో అర్ధాన్ని అన్ని కోణాలనుంచి తీసుకోవాలి కాని ఒకే ఒక ప్రత్యేక కార్యానికే ఉపయోగించరాదు. సాధన కారణం తెలియ జెప్పేదిగా ఉండాలి. రసం విభావ మొదలైన ధనాత్మక ఋణాత్మక భూమిక మీద ఉత్పత్తి అవుతుంది అని చెబుతూ గ్రంథకర్త రసం ఉత్పత్తి అయితే విభావ మొదలైనవి అదృశ్యమై పోతాయి అన్నాడు. "న జ్ఞాత" వాక్యంలో రసం భౌతిక రుజువులకు లోను కాదు. "న క్రాన్తః కార్య తయేతి". మల్లినాథుడు దీనికి– "కార్యత్వే ఘటాదివత్ విభావాదినిమిత్తనాశేపి, రసాను వృత్తి ప్రసంగఇతి భావః –అది భౌతికాతీతమైనదే కాక అది స్వయం ప్రకాశం కూడా. "విగలిత" స్వభావం పరమ ఉత్కృష్టమైన ఆనందం. అప్పుడు ఇతరమైన విషయాలన్నీ తొలగిపోతాయి. అప్పుడది పరిపూర్ణమై రెండవదేదీ లేనిదౌతుంది. "పరిమితౌ" అంటే బ్రహ్మానందానుభూతి కంటే వేరైనది కాదు. "అనదీతి" అంటే "అపరిచితి" విగలితేతి–విగలితాని వేద్యాన్తరాణియస్మిన్ తస్య భావస్తత్వం తేనోప లక్షితః నిరతిశయానందాత్మకయా విజాతీయ విషయ స్పురణ పరిహారేణసత్య మేవా ద్వితీయ భావేనా భాసమాన ఇత్యర్ధః"

రసం రుజువులకు చిక్కేదికాదు, అది స్వయంగా సూటిగా అనుభవించగలిగేది మాత్రమే. అది దృశ్యమానం కాదా? దీనికి సమాధానం "ధ్వవనన" మొదలైనవి. ధ్వవనన చేసే పనినే "వ్యంజన" అంటారు. అది అపూర్వమైన నూతనమైన అసాధారణమైన ధర్మం. "అపరిచితి అంటే అపరిమితి" అధీతమనేనేతి అధీతీ – సూత్రంలో ఇతి అనేదికలిపాడు "ఇష్టాదిభ్యః" ఉనికి చూపటానికి వార్తిక లో "కతస్యోన్విషయస్య కర్మన్యుప సంఖ్యానాం ఇతి సప్తమీ"

పరిరమ్య అనేది విషయం నిర్భారతయా అంటే దృఢంగా అని అర్ధం. సముల్లాసన్ నువ్యవహితే నన్వయః అంటే అర్ధం అనుభావించేదే కాని చెప్పటానికి కుదరనిది "అనుకార్యానుకర్త్రు గతత్వ పరిహారేణోతి" అనే వ్యక్తీకరణను రచయిత భట్ట తౌతుడు మొదలైనవారు చెప్పిన వాటిని తిరస్కరించాడు.

కావ్యాలలో రాముడు మొదలైన పాత్రలు కొద్దిగానే ఉన్నాయి. అవీ పూర్వకాలం పాత్రలు నటుడు ఈ పాత్రలను పోషించే టప్పుడు ఆ రస భావం అనుభావైకం కాదు. అతని దృష్టి అంతా నటనపైనా వినోదం ఇవ్వటంపైనా డబ్బు సంపాదనపైనా కేంద్రీకరించి

ఉంటుంది. రసభావన కలగాలంటే నటుడు ప్రేక్షక స్థానంలో ఉండాలి. మరి అప్పుడు రసం పరిధి ఏమిటి? అప్పుడతను ప్రేక్షకులే పరిధిగా నిరూపిస్తాడు "సామాజికానామితి". ప్రేక్షకులలో రసానందం కలుగుతుందా? కాదన్నాడు. ప్రేక్షకుడికి తనకు అనుభవాలైన ప్రేమ మొదలైనవి వాసనా రూపంలో ఉంటాయి. అంటే ప్రేక్షకునిలో వాసనా రూపంలో ప్రేమ, శృంగారం వంటికి శాశ్వత స్థాయి ఉంటుంది. ఈ స్థాయి ఆనందాన్నివ్వటంలో ఉన్న నిర్ణాయకాలలో అనేక తేడాలుంటాయి. ఈ తేడాలు రసంకంటే భిన్నం కాకపోతే వాటి ఉనికికి సార్థకమేమిటి? దీనికి సమాధానం "పానక రసన్యాయం. పానకంలో అనేకం కలిసి ఉన్నా మొత్తంమీద దాని రుచి వేరుగా ఉంటుంది. అంటే అన్నీ కలిసి ఒక కొత్త అనుభవాన్నిస్తాయి. అందులోని పదార్థ ప్రత్యేక తలన్నీ కరిగిపోతాయి". ఇక్కడ కూడా అంతే. ప్రతిదీ కూడా రసంలాగానే అనుభూతమౌతుంది. కాని చివరికి వాటి సమాహార భావన అలౌకిక ఆనందాన్నిస్తుంది. ఆనందం ఎలాగో ఇదీ అలానే. "చార్వ్య మాణాతైకప్రాణాఇతి –అనుభవైక జీవిత ఇత్యర్థః" దీనితో దాని అసాధారణ, అసామాన్యమైన స్వభావం ఎలా స్థాపించ బడుతుంది? దీన్ని ఊహించిన రచయిత రసం అంటే బ్రహ్మాను భూతి అన్నాడు "బ్రహ్మాస్వాద సబ్రహ్మ చారీ–బ్రహ్మాస్వాదకల్ప ఇత్యర్థః" బ్రహ్మానందం శాశ్వతంగా ఉన్నప్పటికీ అంతరాయంలేని నిరంతర ధ్యానం వలన పొందగలుగుతారు. అంతకు ముందు కాని, ఆతర్వాత కాని అది ఉండదు. అలాగే రసం కూడా స్వయం ప్రకాశకం (సెల్ఫ్ లూమినస్). అది సదా కట్టుబడి ఉండే ఆనంద సారం యొక్క స్వభావం. అది మానసిక గుణం. అది సూచన అనే "వ్యాణీ జన"తో కలిసి ఉంటుంది. జ్ఞానం మొదలైన వాటినుండి వేరు చేయబడి ఉండి వ్యక్తమౌతుంది. అది స్వయం ప్రకాశకంగా దర్శన మిస్తుంది. ప్రాపంచిక ఆనందం ఇలా ఉండదు. అయితే అసాధారణ అసామాన్యమైన రస స్వభావాన్ని ఎలా కాదనగలం? రసం బ్రహ్మానందమే. బ్రహ్మానుభవాన్ని యోగ సాధన వలన సాధించవచ్చు. ఇదే తేడా. ఇక్కడ సరైన విభావ, అనుభావాదుల వలన అనుభవించగలం. ఇదొక్కటే ఈ రెండిటికి ఉన్న తేడా– "కిం చ బ్రహ్మానంద ఏవాయ మన్యత్ర యోగా గమ్యః–అత్ర తువిభావాదను సంధాను సంధానం గమ్య ఇతీయన్"

రసానుభవం అనేది సౌందర్య రసజ్ఞులందరి మనసులకు సాక్షి. దీని వశీకరణ ఇంద్రియాతీతమైనది. దాని రహస్యాన్ని ఎవరూ విప్పి చెప్పలేరు. నిరూపించలేరు కూడా. అందుకే ఈ ఉద్దేశ్యంతోనే "లోకోత్తర చమత్కారి" అనే పదాన్ని ప్రయోగించాడు. దీనిపై రూడేన్ బెర్గ్ చక్కని వివరణ ఇచ్చాడు. దాన్ని ముందే మనం తెలుసుకొన్నాం. ప్రేమ మొదలైనవి విభావాల నుండి పుడతాయి. అవి ఆలంబన కారణాలయి స్త్రీలలో విభావనలను చంద్రుడు, కోకిల స్వరం మలయా మారుతం, అందమైన ఉద్యానవనాలు మొదలైన ఉద్దీప కారణాల వలన అనుభలవుతాయి. విద్యాధరుడు మొదటి అధ్యాయంలోనే

ధ్వని సిద్ధాంత సూచన చేశాడు. ధ్వన్యాలంకార కర్త ఆనంద వర్ధనుని సిద్ధాంతాన్ని మరోసారి సమర్ధించి చెప్పాడన్నమాట. ధ్వనిని వ్యతిరేకించేవారిని వ్యతిరేకించాడు విద్యాధరుడు. ఈ విషయంలో మల్లినాథ సూరి వ్యాఖ్యానం చాలా సరళం సంక్షిప్తం వివాదాస్పదం.
దీని తర్వాత ఏకావలిలో అలంకారాలను గురించి తెలుసుకొందాం.

## ఏకావలిలో అలంకార చర్చ

ఏకావాలిలో మరో ముఖ్య విషయం అలంకార నిర్వహణ. ఈ విషయంలో విద్యాధరుడు, మల్లినాథుడు అత్యున్నత స్థాయి ప్రదర్శన చేశారు. పూర్వ ఆలంకారికుల విధానాన్ని అనుసరించి, తమ వ్యాఖ్యానాలను జోడించారు. మల్లినాథుడు అలంకారాలతో ఉండే పోలికలను ఒక సామాన్య సిద్ధాంతాన్ననుసరించి వివరించాడు. ఇదే మల్లినాథుని "తరల" వ్యాఖ్యానంలో ప్రత్యేకత. అందువలన అసలు ఏకావాలిలో ఉన్నవాటిని బహిర్గతం చేయటం సులువైంది. 5వ ఉన్మేషం అంతా అలంకార చర్చకే కేటాయించాడు సూరి. కొన్ని అలంకారాలపై మల్లినాథుని అభిప్రాయాలేమిటో తెలుసుకొందాం.

## కొన్ని అలంకారాలు- ఆధారం- లక్షణం

విద్యాధర, మల్లినాథులిద్దరూ కొన్ని అలంకారాలు కొన్ని రకాల లక్షణాలపై ఆధారపడ్డాయని చెప్పి, వివరించారు. దీనినే లాల్యే పండితుడు ఒక పట్టికలో పొందుపరచాడు.

| **లక్షణం** | **ఉదాహరణ** | **అలంకారానికి మూలం** |
|---|---|---|
| 1) జగత్స వార్యా | సురధీర్ఘి కా అతిశయ పావనాపాది | అప్రస్తుత ప్రశంస |
| 2) విపరీత | కిమివ నాపకృత మనేన | వ్యాజ స్తుతి |
| 3) అజహత్స్వార్యా | కావ్యాదయహ -విదుషో లక్ష యంతి | సమాసోక్త్యాది ఉత్ర్పాదాన లక్షణ |
| 4) జహ దజ హాత్సవర్యా - | వారణేంద్రస్య దేశకాల విశిష్టహ | సమాసోక్త్యాది త్వ మధునా నాస్తి |
| 5) సారొపా | అగ్నిర్మాణ వాకః | |
| 1. గౌణి | | |

2. శుద్ధా ఉపచారవతీ, ఉపచారః, విద్యా విధి

కార్య కారణా భావః తాదాభ్యామ్

రూపకాది

శుద్ధా - యధా ఇంద్రార్ధ స్యూ ణాఇంద్రహ

స్వస్వామి భావా లక్షణా సంబంధః

6) సాధ్య వసనా విషయం నిర్జీణౌ విషయహ

1. గౌణి అయం పరిజాతః అతిశయోక్తి

2. శుద్ధా ఆయమానందః

మల్లినాథుని భావనలో ఆ రెండు అనుబంధాలు ఆరోప, అధ్యారోపాల వలన భిన్నమైనవి "సారొపా సాధ్యాయ వసనా శుద్ధాస్"ల మధ్య భేదం కూడా అలాంటిదే కారణం సంబంధం, పోలిక. విద్యాధరుడు 7 లక్షణాలను కావ్యప్రకాశలోని 6 లక్షణాలకు బదులుగా చెప్పాడు. జహదాదిలో 3 రకాలు, సారోపాధ్య వాసనంలో 4 రకాలు -2 గౌణాలు 2 శుద్ధాలు చెప్పాడు. అవి ఒకదానితో ఒకటి కలిసి మిళితమై ప్రాథమికంగా, ఆధీనకంగా సంబంధాలను తెలియజేస్తాయి.

విద్యాధరుడు ఏకావాలి 5వ ఉన్మేషంలో గుణాలు, అలంకారాల పనేమిటో వివరించాడు. గుణాలు తీపిలాంటివని మనో భావాలకు పూర్వ లక్షణాలకు లోబడి ఆ మనోభావ ఉత్కృష్టతను వ్యక్తపరుస్తాయి. అలంకారాలు కవిత్వంలో పదం అర్థాలు సంబంధంతో ఉత్కృష్టతను వివరిస్తాయి. వాటిలోనే ఉండి కలయికలో మనోభావాలను ద్రవీ భూతం చేస్తాయి. ఏకావాలిలోని ఒక విషయంపై వ్యాఖ్యానిస్తూ మల్లినాథ సూరి అనుమానం వ్యక్తబరచి దాన్ని చర్చతో నివృత్తి చేస్తాడు. కొందరు గుణాలు ఉత్కృష్టత కలిగిస్తాయని అంటే, అలంకారాలతో కలిసి ఆ స్థాయి తెస్తాయి అంటూ మల్లినాథుడు- "కావ్యాత్మ రస సమావేతా స్తుదుక్త ర్ష వేతవే ధర్మా గుణః -కావ్యాంగ సంయుక్త స్తదుక్త ర్ష హేతవోలంకార ఇతి భేద ఇత్యర్ధహ్" అంటూ అంగిరసమా వేతా గుణాః అంగే స్సంయుక్త స్త్వలంకారా ఇత్యుక్తమ్'' అన్నాడు. దీని తర్వాత ఏకావాలి లో కొన్ని అలంకారాలను వాటిపై మల్లినాథుని భావాలను తెలుసుకొందాం.

ఆపహ్నుతి అలంకారం-దీనిలో రూపకాలంకారం లో ఉన్నట్లే ఆరోపం ఉంటుంది. అయితే ఇది అపహ్నవం చేత సమర్ధింపబడుతుంది. కనుక వర్ణించబడే విషయం అలా ఉన్నట్లు కనబడదు. అది ఒక ప్రత్యేకతతో మారిపోతుంది. విద్యాధరుడు ఆపహ్నుతిలో మూడు రకాలు ఉన్నాయని చెప్పాడు- "ఆపహ్ను త్యా రోపః, ఆరోప్యా పహ్నవః -చలాది శబ్దే రసత్యవం ప్రతిపాదనం చేతి త్రివిధోస్య బంధ ఇత్యర్ధహ" అన్నాడు సూరి. మొదటి

దానిలో ఆరోపం రహస్యమైన దానితర్వాత వస్తుంది. రెండవ దానిలో దీనికి వ్యతిరేకంగా అంటే రహస్యం తర్వాత ఆరోపం వస్తుంది. మూడవ దానిలో రహస్యంగా ఉన్నదాన్ని చల, ఆపదేశ వంటి శబ్దాలచేత సూచింప బడుతుంది. దీని నేపధ్యంగా మల్లినాథుని నిర్వచనం సరళంగా ఉండి ప్రత్యేకంగా కనిపిస్తుంది– "యత్యా రో ప్య మాణస్యా రోవిషయాపహ్నునేవనావ సాపాహ్నుతిః"

సహోక్తి–సహోక్తి విషయంలో సూరి రుయ్యక భావంపై ఆధారపడ్డాడు ఇందులో సహ అంటే సూత్రాలోచన పాదాలమధ్య గౌణమైన సంబంధం కనుక వస్తువులమధ్య సంబంధంగా ఉండాలని లేదు. అది వస్తువు ఒకదానితో ఒకటి కలిసి పోవటం (ఇంట్రా ససెప్షన్)పై ఆధారపడి ఉంటుంది. దీన్ని శ్లేష ద్వారా గుర్తించాలి. ఇక్కడ రుయ్యకుని వివరణపై మల్లినాథుని వ్యాఖ్యానం దాన్ని గుర్తుకు తెస్తుంది. సహోక్తిలో ఉపమా న, ఉపమేయాల సంబంధం ఉద్దేశ్య పూర్వకమైనదే. సహ చేత సూచింపబడే వస్తువు ఉపమేయ స్థానంలో ఉండి వ్యక్తీకరించే క్రియతో సంబంధం కలిగి, రెండవదాని అర్థం సహలో చెప్పినట్లు ఉద్దేశితమౌతుంది. –"ఇహ భావే ప్రకృతత్వాన్ ఉపమానోపమేయ భావో వైవక్షి కః –తత్ర సహార్ద నిర్దిష్టస్య అప్రాధాన్యా దుపమానా త్వమర్ధాది తరస్య ప్రాధాన్యాద్యుపమేయ త్వం –యాత్రోపమానోపమేయ యో రేకస్య శబ్దహ –క్రియా సంబంధ ఇతరస్య సహార్ద నిర్దేశా ద్ గమ్యహ సా సహోక్తి రిత్యర్ధా"

ప్రతి వస్తూపమాలంకారం–అనేక వాక్యాలలో పోలిక ఉండటం దీని ప్రత్యేకత రెండు వాక్యాలుంటే వాటిలో లక్షణం లేక గుణం (యట్రి బ్యూ షన్) ఒకే రకంగా ఉంటుంది. దృష్టాంతంలో మొదటిదానిలోని గుణం రెండవ దానిలో గుణం పోలికతో ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ ఈ రెండు వేరు వేరు వాక్యాలలో చెప్పబడిన గుణాలు అసలైనదానికి దాని ప్రతిబింబాన్ని ఉన్న సంబంధంగా ఉంటాయి. మల్లి నాథుని వివరణ– "భిన్న యోరేవ వస్తు నో రత్యంత సదృశా యోరుభయత్ర పృధంగా నిర్దేశో బింబ ప్రతి బింబ భావః "కానీ" యత్ర వస్తు సంబందేన ప్రతి బింబనం గమ్యతే సా నిదర్శనమే" అన్నాడు. కొన్నిచోట్ల వస్తువుకు, పోల్చబడేదానికి, సాధ్యంలేక సాధ్యం కాని సంబంధాలు కొన్ని సందర్భాలలో ఉంటే అది నిదర్శనాలంకారమవుతుంది– యత్ర పరస్పరని రక్షరాని రపేక్షర్ద త్వే న వాక్యార్ధ భేద స్తత్ర దృష్టాంతః –యత్ర సాపేక్షార్ధత్వే న విద్యర్థ వాద యోరివ వాక్యయో రేకవాక్య తా తత్ర నిదర్శనేతి భేదః –ఉత్ప్రేక్షాలంకారం –ఉత్ప్రేక్షను విద్యాధరుడు తనపద్ధతిలో విచిత్రంగా నిర్వచించాడు. ఈ అలంకారం శోషణం (అబ్సా ర్షన్) లేక ఒకదానిలో ఒకటి దూసుకుపోవటం వలన అంటే ఆధ్యావసయం వలన ఏర్పడుతుంది. ఏకావాలి కర్త చక్కని నిర్వచనం చెప్పాడు –అభిన్న త్వే న ప్రతిభాసనమధ్యావసాయః" అని అధ్యావసాయకు అర్థం చెప్పాడు. వస్తువును

పోల్చబడేది. పూర్తిగా మింగేస్తే వచ్చేది ఆద్యావసయం 1) సిద్ధ 2) సాధ్య అని రెండురకాలన్నాడు విద్యాధరుడు. పోల్చబడినది వస్తువుతో ఉన్న సంబంధం తెలియబడితే వచ్చేది విషయంపై విషయం ఆరోపిస్తే వచ్చేది , ఇదే అతిశయోక్తి ఆధారం. విషయం విషయిల సంబంధం వేరుగా ఉంటే కొత్త భావం అందులో స్ఫురిస్తుంది. ఇక్కడ అనుమానం తర్కం ఊహ సహాయపడుతుంది. మల్లినాథుడు ఉత్ప్రేక్షకు కొత్త నిర్వచనమిచ్చాడు –"సంభావన మాయోత్ప్రేక్షా ప్రకృతస్య పరేణ యాత్ అని మమ్మటుడు చెప్పనడానికి సూరి "అప్రకృత గుణ క్రియాభి సంబంధాత్ ప్రకృతస్య ప్రాకృతత్వే న సంభావన ముత్ప్రేక్ష్యో త్య ర్ధః"

అధ్యావసాయ లోని సిద్ధ, సాధ్యలనూ మల్లినాథుడు విస్తరించి చెప్పాడు.– "యత్ర వైశ్య విషయిణోర్ధయో రూపాదానం తత్ర భేద వదవ భాసా దభేదో నావ బాసతే –విషయిణో సత్యతా ప్రతీతేః –తథాపి విషయస్య తదా వ్యపదేశత ద్ధర్మ యోగి త్వాభ్యామ భేదోద్యవసీయతే సంభావ్యతా ఇతి వ్యాపార ప్రాధాన్యా ధ్యా వసాయః సాధ్య ఇత్యర్ధః"

అధ్యావసాయ సిద్ధ ఎప్పుడు అవుతుందిఅంటే విషయం శబ్దాలతో చెప్పబడక పోలిక చెప్పబడే దానితో మింగివేయబడితే అప్పుడు పోలిక వస్తువు అధ్యావాసిత అయి కప్పి వేయబడి స్పష్టమౌతుంది. సాధ్య ఎప్పుడౌతుంది అంటే– వస్తువు పోలిక చెప్పబడే దానితో తాదాత్మ్యంగా చెప్పబడితే అప్పుడు సాధ్యమ అవుతుంది–"యత్ర తుతస్యానుపాదానం తత్ర విషయిణా ఏహోయాదాన మహిమ్నా తస్య వస్తు తో సత్య స్యాపి సత్యతా ప్రతీతౌ విషయస్య తదాత్మా నాధ్యా వసిత ప్రాధాన్యే "జ్ఞాతోదర" ఇత్యర్ధ ధరమ్ ప్రతి జ్ఞానస్యేవా ద్యావసాయ స్యాద్య వసితం ప్రత్యుప సర్జన త్వం ప్రతీయతే –ఏతదేవాద్యావస్యా వయస్య సిద్ధాంతం నామ"

ఉత్ప్రేక్షలో ఉపమాన ఉపమేయాలు లేక విషయం విషయలను గుర్తించటం పూర్తికాకపోతే సాధ్య అవుతుంది. కానీ అతి శయోక్తిలో గుర్తించటం పూర్తి అయితే సిద్ధ అవుతుంది. ఏకావాలి మల్లినాథుని నిర్వచనంలో "గుణాభి సంబంధా" అనే దాన్ని ఉపయోగించాడు. ఇక్కడ గుణ అంటే క్రియ అనే అర్ధంలో వాడాడని గమనించాలి. మరికొన్ని అలంకారాలు తర్వాత తెలుసుకొందాం.

అతిశయోక్తి అలంకారం–అతిశయోక్తి అలంకారం ఉత్ప్రేక్షను పోలి ఉంటుంది కనుక మల్లినాథుడు దీని గురించి చర్చించే ముందు ఆసక్తికలిగించే చిరు ఉపోద్ఘాతం రాశాడు– "తదేవ మధ్యవసాయ ప్రధానోత్ప్రేక్షామ్ లక్షయిత్వా –సంప్రత్య ధ్యవసితం ప్రాధాన్యేనాతిశయోక్తింవిభాగ పూర్వ కమాహ"

ఆద్యావసతి అంటే అధ్యవసాయ. అది సాధన స్థితిలో ఉంటే అప్పుడు అతిశయోక్తిలో మొదటి రకం అవుతుంది. కానీ ఉత్ప్రేక్ష అధ్యావసాయాలో సాధ్య

రకంపై ఆధారపడి ఉంటుంది. ఉత్ప్రేక్ష సాధ్యవత్వం, విషయంలకు సంబంధం కలిగి ఉంటుంది. కానీ అతిశయోక్తి సిద్ధత్వ, విషయాంగిర్ణత్వలతో సంబంధం కలిగి ఉంటుంది. అతిశయోక్తిలో అధ్యావసిత సిధత్వం అంటే సంబంధం తేడా లేకపోవటం వలన అంటే వస్తువు వేరొకటి కాకపోవటం వలన ఉంటుంది. తేడా ఏమిటి అంటే తేడా లేకపోవటమే. విద్యాధరుని గ్రంథం ఏకావాలిలో అతిశయోక్తి నాలుగు రకాలని చెప్పాడు. మల్లినాథుడు మాత్రం మమ్మటుడు చెప్పిన నాలుగు అతి శయోక్తుల్ని వ్యతిరేకించాడు. మమ్మటుని అతిశయోక్తులు -1) భేదంలో భేదం లేకపోవటం 2) భేదం లేకపోవటంలో తేడా ఉండటం 3) వేరొక అసాధ్యమైన అర్ధం "యది" మొదలైన చిన్నభాగాలతో (పార్టికిల్) తెలియజేయటం 4) ఫలితం కారణంల క్రమం అతిక్రమించటం.

ఇక్కడ మల్లినాథుడు సంబంధ అసంబంధంల నాధారంగా రకాలు చెప్పాడు. ఆ వైవిధ్యాన్ని ఒప్పుకోకపోతే ఆ రెండూ వేరు అవ్వాలి లేక రకాలలో కలిసిపోయి ఉండాలి అన్నాడు. అందులో మొదటిది ప్రత్యేక విలక్షణత ఉండటం వలన సమర్ధించ సాధ్యంకాదు. రెండవ ప్రత్యామ్నాయం కూడా సమర్ధింపబడదు కారణం ఇందులో భేద పరచే విషయం చెప్పబడక పోవటమే. ఇక మూడవ రకానికి వస్తే మమ్మటుడికే అనుమానాస్పదంగా ఉంది కనుక మొదటి రెండు ఒప్పుకోదగ్గవి కావు. నాలుగవ దానికి అసలు అవకాశమే లేదు- "పుష్పం ప్రవాలోపహితం యది స్యాన్ -ముక్తాఫలం వాస్ఫుటా విద్రు మాస్యాం-తతో నుకుర్యా ద్విపదస్య తస్యా - స్తా మ్రోష్ఠ పర్యస్త రుచం స్మితస్య"

మొదటిది సంబంధంలేని దానిలో సంబంధం ఉందని చెప్పే ఉదాహరణ. ఇక్కడ పుష్పం, ముత్యంల మధ్య ఏ రకమైన సంబంధం లేకపోయినా "యది" అనే దానివల్ల సంబంధ అవకాశం ఉందేమోననిపిస్తుంది. రెండవ ఉదాహరణలో అభేదాలలో ఉన్న భేదాల రకాలు తెలియజేస్తుంది. సంబంధ రాహిత్యం ఏదో ఒక భావం వలన ఉందనిపించటం. దీన్ని పండితులే తేల్చి చెప్పాలి. కనుక మల్లినాథుడు ఐదు రకాల అతిశయోక్తులను సమర్ధించాడు. అయితే ఇందులో సామాన్యం అంటే ఏమిటి అనే ప్రశ్న వస్తుంది. దీనికి అలంకార సర్వస్వ కర్త సమాధానం చెప్పాడు- "అధ్యావసిత ప్రాధాన్యే అతిశయోక్తిః ఇతి సర్వస్వ కారో క్త మేవేతి బ్రుమః"

దీపకాలంకారం- దీన్ని చాలా స్పష్టంగా మల్లినాథుడు వర్ణించి చెప్పాడు- "యథావా లోకే దేవా సమీపే స్థాపితస్య దీపస్య -కుంభా స్తంభా ధ్రుప లంభో పకారక త్వం త థాయ మప్యేకత్ర స్థితం సర్వం -దీపకాతీతి దీపక ముచ్యత ఇత్యర్ధః"

ప్రాయాజా అనేది జంతువుకు అర్ధం అయినా త్యాగానికి కూడా అర్ధంగా ఉండి, దేవుని దగ్గర పెట్టిన దీపం దూరానికి కూడా కాంతిని ప్రసరింప జేసినట్లు దారిలోని అన్ని వస్తువులను కాంతివంతం చేసినట్లు దీపక అలంకారం సార్ధకమైంది.

దీపకంలో ఒకటికాని ఎక్కువ సంబంధిత వస్తువులు ఒక గుణంతో కలపబడి ఉంటాయి. తుల్య యోగితలో అన్ని వస్తువులు సంబంధం కలిగి కాని సంబంధం లేకుండా కాని ఉంటాయి.

శ్లేషాలంకారం– మల్లినాథుడు శ్లేషను "పదంలో సామ్యత ఉండి అది వస్తువుకు విశేషణానికి సంబంధం కలిగి ఉంటే శ్లేష" అన్నాడు. కనుక ఇది శబ్దాలంకారం. విద్యాధరుడు, మల్లినాథుడు ఇద్దరూ కూడా శ్లేషకు, శబ్ద శక్తి మూల ధ్వనికి ఉన్న భేదాన్ని వివరించారు. రెండింటిలోనూ వస్తువు విశేషణంలలో రెండు అర్థాలు ఉంటాయి. కానీ శ్లేషలో ఆ రెండు సంబంధం కలిగి కాని లేకుండా కాని ఉంటాయి. అక్కడ పదానికున్న భావం సందర్భాన్ని బట్టి కప్పేస్తుంది కానీ వేరొక సందర్భం లేని అర్థాన్ని సంబంధమున్నా అర్థం తర్వాత సూచిస్తుంది. సందర్భం లేనిదాన్ని రెండర్థాల మాట వలన గ్రహించాలి. శబ్ద శ్లేషలో సంబధం ఉన్నది లేనిది రెండూ కూడా బంకా, కర్రాలాగా అతుక్కుపోయి ఉంటాయి. అర్థ శ్లేషలో అవి రెండు ఒకే కొమ్మకున్న రెండు పళ్ళులాగా ఉంటుంది. "యత్రప్రయత్న స్వరాది భేదా ద్రవస్తుతో భిన్నయోరేవ శబ్దయోహ్ మిథః సంశ్లేష భేదత్వాతు –కాష్టవదే కత్వేనావభాసః శబ్ద శ్లేష ఇత్యర్థః–తత్రైక వృంత ఫలద్వయ పద ఖండేక శబ్దే అర్థ ద్వయ శ్లేష సార్థ శ్లేషహ ఇత్యర్థః"

అప్రస్తుత ప్రశంస– ఇందులో సంబంధంలేని అప్రస్తుతం చెప్పబడి ప్రకృతం సూచింపబడుతుంది. ప్రశంస అనేదాని అర్థం పొగడటం కాదు చెప్పటం లేక వర్ణించటం– "యత్రసారూప్యాది సంబంధత్రమా వశేనా ప్రస్తుత కథనాత్ ప్రస్తుతం గమ్యతే సాప్రస్తుత ప్రశంసయ్యుత్యర్థః" అని మల్లినాథుని నిర్వచనం.

సమాసోక్తి అలంకారం– ఒకే పదం రెండు విషయాలను తెలియజేయటమే సమాసోక్తి అలంకారం. ఇందులో సంబద్ధమైనది తెలియజేయబడి అసంబద్ధమైనది సూచింపబడుతుంది. ఇతరమైనదేదో దాని గుణం ఆపాదింపబడుతుంది– "విశేషణ సామ్య మాత్ర గమ్యత్వేన రూప సమారోపా యోగాదం ప్రస్తుతస్య విషయం వాంఛే దకత్వ మాత్రం నతు తాదాత్మ్యే నావ చ్ఛేదకత్వమేవేతి సర్వాలంఘ రో త్తీ ర్ణయం సమాసోక్తి రిత్యర్థహ్"

అసంబద్ధమైన దాని ప్రవర్తన "అప్రకృతం" కప్పి వేయబడి లేక సంబద్ధమైనది ప్రకృతం పనిలో పోలిక వలన కానీ, లేక విశేషణాల వలన కాని కప్పబడుతుంది. రూపక, ఉపమా సమాసోక్తిల మధ్య విచక్షణత ఒక్కోసారి తెలియబడుతుంది. మల్లినాథుడి భావనలో మొదటి రెండు కలయికలో రూపకం బలీయంగాను, చివరి రెండిటి కలయికలో సమాసోక్తి బలీయంగాను ఉంటుంది–"ఏవం సమాసోక్త్యై క దేశా వివర్తి యోఃసమావేశే రూపకం బలీయ ఇత్యుక్తమ్. –ఉపమా సమాసోక్తి సమవాయే తు సమాసోక్తి రేవ బలీద

సీతి”

“ఏకా దేశ  వివర్తి రూపకం” అనేది ఒక విషయం చూపబడి, చూపే బడిన దానితో సాక్ష్యాధార పోలిక కనిపించకపోతే ఏర్పడుతుంది. సూచింపబడిన రూపకాన్ని మరోచోట ఉన్న వర్ణనతో అక్కడ శబ్దాలతో చెప్పబడకపోయినా మనం గుర్తించాలి. ఉపమాలంకారంలో ఒకదాని కొకటి పోలిక బంధింపడి గ్రహించే వీలుంటుంది. కానీ సమాసోక్తిలో ఒకదాని ప్రవర్తన మరొకదానిలో ఆపాదింపబడుతుంది. అసంబద్ధమైన దానిలో సంబద్ధమైన దాని ప్రవర్తన ఆపాదింపబడుతుందని భావం కానీ సంబద్ధమైన దానిపై అసంబద్ధమైన దాని ప్రవర్తన  ఆచ్ఛాదింపబడదు.

విరోధాలంకారం– రెండు విషయాలలో వ్యతిరేకత స్పష్టంగా ఉంటే అది విరోధాలంకారం. రెండు విషయాలలో సామాన్యత, గుణం, క్రియ, పదార్థంలలో వ్యతిరేకత కనిపిస్తున్నా ఒకటిగానే ఉండాలి– “ఃయత్ర ధర్మయోః సమానాధికరణ్య నిబంధో విరోధః స్ఫు రతి తత్ర విరోధాలంకారః –యత్ర తు వైయాది కరుణ్యనిబంధనో విరోధస్తత్రా సన్మత్యాది రిత్యర్థః”

అర్థాంతరన్యాసాలంకారం– ఏకావాలిలో ఒక ప్రత్యేక అసంబద్ధ  ప్రతిపాదన మరొక సామాన్య ప్రతిపాదనతో సమర్థింపబడినప్పుడు కానీ సాధారణాన్ని విశేషణంతో కాని సమర్థించి చెప్పటాన్ని అర్థాంతర న్యాసం అవుతుందని చెప్పాడు. మామూలు భాషలో సామాన్యాన్ని విశేషంతోకాని విశేషణాన్ని సామాన్యంతో కానీ సమర్థించి చెప్పటం అన్నమాట. “యత్ర ప్రస్తుతస్య సామాన్య విశేషస్య, వా పూర్వ పంచాద్వా నిర్దిష్టస్య తదితరేణ సమర్థన మర్థాన్తరన్యాస ఇత్యర్థః”

మల్లినాథుడు సామాన్యానికి, అనుమితి (ఇన్ఫరెన్స్)కు ఉన్న విలక్షణతను (డిస్టింక్షన్) గుర్తించాడు. ఆయన పద్ధతిలో ఈ అలంకారం అనుమితితో భేదిస్తుంది. ఒక నిర్దిష్ట విషయం సూచింపబడిన వ్యాప్తి ద్వారా తెలియబడుతుంది– “అప్రతీత ప్రత్యాయన మనుమానే, ప్రతీతస్య సమర్థన మత్రేతి  భేద ఇత్యర్థః” అన్నాడు మల్లినాథ సూరి.

పర్యా యోక్తి  అలంకారం– పర్యాయోక్తి అలంకార నిర్వచనంలో విద్యాధరుడు పూర్తిగా అలంకార సర్వస్వాన్నే  అనుసరించాడు –“గమ్యత్సా పి భంగ గ్యంత రేణాభి  దానం పర్యోక్తం”

ఈ అలంకారం తెలియాల్సిన దాన్ని ఏదో ఒక విధానంలో తెలియజేస్తే పర్యాయోక్తి. అంటే ఫలం, ప్రభావం, ప్రయోజనం  మొదలైనవి తెలియాల్సిన లేక గమ్యంకు కారణాలు అవుతాయి. దీనిపై మల్లినాథుని వ్యాఖ్యానం చాలా స్పష్టంగా ఉంది. – “యత్ర ప్రస్తుత కార్య కధనాత్ ప్రస్తుతమేవ కారణం గమ్యతే –తత్ర కార్యద్వారా కారణ  స్యేవ పర్యాయేణ భంగ యంత రేణోక్త త్వాత్ పర్యాయోక్త  మిత్యర్థః” అన్నాడు.

ఇక్కడ ఒక ప్రశ్న వస్తుంది– ఒకే వస్తువు వివరణగా సూచనగా ఎలా ఉంటుంది? కారణాన్ని సూచిస్తే ఫలితం ద్వారా తెలియజేయవచ్చు. కారణం కూడా సంబద్ధమైనదే. అప్పుడు అది అప్రస్తుత ప్రశంసతో భేదిస్తుంది. ఇక్కడ విద్యాధరుడు సూచింపబడిన అర్థం లేక భావం బలవత్తరమైతే అప్పుడు అది ఒకరకమైన ధ్వని అనిపిస్తుంది– "యత్ పునరిహకార్యస్యైవ వర్ణనం తత్కారణా పేక్ష యస్య చమత్కారాతిశయ కారిత్వాత్" (ధ్వన్యాలోకం). ఇక్కడ అతని వ్యాఖ్య ధ్వన్యాలోకంలోని వ్యాఖ్యను పోలి ఉంది కనుక మల్లినాథుడు ఈ విషయాన్ని మరింత స్పష్టంగా చెప్పాడు. సంబద్ధమైన కారణం సంబద్ధమైన ఫలితాన్ని సూచిస్తే అది పర్యాయోక్తి అవుతుందన్నారు. అంటే ఫలితం కారణాన్ని మరొక విధంగా తెలియజేస్తుంది. ఫలితం ద్వారా చెప్పబడే కారణం యొక్క వర్ణన, సూటిగా వర్ణించినదానికంటే మరింత రమ్యంగా ఉంటుంది.

మల్లినాథుడు కొన్ని అలంకారాలతో పోలికలు భేదాలు చర్చించి ఇదే విధంగా స్పష్టం చేశాడు. కొన్ని ఉదాహరణలు చూద్దాం– విరోధ, విశేషోక్తి అలంకారాల మధ్య తేడాలను వివరిస్తూ రెండు వస్తువులు ఒకే సమాన బలంతో ఒకదానికొకటి వ్యతిరేకంగా చెప్పబడితే అది విరోధా భాస అన్నాడు. విశేషోక్తిలో ఫలితం దాగి ఉండి కారణం లేకుండా అంగీకరింపబడకుండా ఉంటే విశేషోక్తి అవుతుంది. కానీ కారణం లేకుండా ఫలితం అంగీకరింపబడదు– "అతః ప్రతినియత్ బాధ్య బాధ్యక భావాపన్నో విరోధో విశేషోక్త్యో –విరోధాలంకారే తు విశేష భావాదుభయోః పరస్పర బాధక భావాపన్న ఇత్యనయోరపి భిన్న విషయత్వ మేవేత్యర్థ"

ఇలాగే రూపకాన్ని ఉత్రేక్ష, అతిశయోక్తిల మధ్య భేదాన్ని కూడా ఇంత స్పష్టంగానూ వివరించాడు. ఈ రెండు బృందాలలో ఉన్న భేదం ఆరోప, అధ్యారోపాల ఆధారంగా ఏర్పడినవే అన్నాడు. భేదం లేనిది వస్తువును మింగేసి అనుభవానికి వస్తే అధ్యవాస్యా అవుతుంది. అలాంటి మింగుడు లేకపోతే ఆరోపణ అవుతుంది– "ఆరోపాన్యత్రాన్యస్యా వాపః –యధా ముఖం ఇత్యాన్న ముఖే చంద్రత్వస్య ఏతే నాద్యావశ్య మూలో త్ప్రేక్షా తిశయోక్తి భ్యాం భేదః –విషయని గరణేనా భేద–ప్రతిపత్తి రధ్యావసాయః –విషయాని ఘరానా మంత రేణా భేద ప్రతి పత్తి రారోప ఇత్యన్యో భేదాదితి".

"ఏకాదశ వివర్త రూపకాల"కు సమాసోక్తికి మధ్య ఉన్న ముఖ్య విలక్షణతను మల్లినాథ సూరి వివరించిన విధానాన్ని డా. త్రివేది ఎలా తెలియజేశాడో, లాత్యే పండితుడు చెప్పాడు– "మొదటి దానిలో పోలిక చెప్పే విషయి విషయంపై ఆరోపింపబడి ఒకచోట చెప్పి, వేరొక చోట సూచనగా ఉంటుంది. అప్రస్తుతమైన విషయి ప్రస్తుతమైన విషయాన్ని తనదైన రూపంలో రంగుల్లో తెలియజేస్తుంది. రెండవదానిలో అప్రస్తుతం సామాన్య గుణంతో సూచింపబడి ప్రస్తుతాన్ని బలీయం చేయదు కానీ దాని వేరే మాటలతో

ఆవిష్కరిస్తుంది. మరో రకంగా రూపకంలో విషయి ప్రస్తుతంపై ఆరోపించబడుతుంది. సమాసోక్తిలో అప్రస్తుతం యొక్క ప్రవర్తన ప్రస్తుతంపై ఆరోపింపబడి "వ్యంజనమ్"కు కారణమవుతుంది.

మల్లినాథుడు ఆపహ్నుతి, వ్యాజోక్తిల మధ్య విలక్షణాలనూ క్షుణ్ణంగా పరిశీలించి చెప్పాడు. పోలిక దాగి ఉంటే ఆపహ్నుతి. దాగి ఉన్నదాన్ని పోలికతో చెబితే వ్యాజోక్తి– "యత్రాహ్నావ ముఖేన సాదృశ్యం ప్రతిపాద్యతే తత్రాపహ్నవః –యాత్ర సాదృస్యోప జీవనే నాపహ్నవః క్రియతే తత్ర వ్యా జోక్తి" (ఏకావాలి). తుల్య యోగితా విషయంలో మల్లినాథుని వివరణ సూటిగా సుత్తి లేకుండా ఉంది. దీన్ని పట్టికలో ఇలా చూడొచ్చు

ఔ పమ్య గర్భాలంకారః

బ పదార్ధ గతః వాక్యార్ధ గతః – బ

సమాసపూర్వకం వ్యాస పూర్వకం దీపకఃతుల్య యోగితా

పోలిక దాగ్గిఉన్నా ధ్వనికి అవకాశం లేదు. సూచింపబడిన భావం సూటిగా అర్ధాన్ని బలీయం చేసి అది ప్రాధాన్యం కోల్పోయి అపరాఅంగికమై గూనీ భూత వ్యంగ్యంలో ఒక అరకం అవుతుంది. మరోచోట దీపకం తుల్య యోగితాల ప్రధాన లక్షణ భేదం వివరణ ఉంది. సమాన లక్షణం ప్రాకృతానికి కానీ అప్రకృతానికి కానీ సమీపంలో ఉంటుంది.

సూరి దృష్టాంత, నిదర్శనాలంకారాల మధ్య భేద లక్షణాలన్నీ అదే స్ఫూర్తితో చెప్పాడు. రెండు వాక్యాలు రెండు విభిన్న భావాలను సంబంధం లేనివాటిని చెబితే దృష్టాంతం. రెండువాక్యాలు ఒకే భావాన్ని విధి మొదలైన ఆదేశాలతో చెబితే అర్ధవాదంతో ఉంటే నిదర్శనాలంకారం– "యత్ర పరస్పర నిరపేక్షా ర్ధ త్వేన వాక్యార్ధ భేదస్తత్ర దృష్టాంత –యాత్ర సాపేక్షార్ధత్వే న విద్యర్ధ వాదయోరివ వాక్యయో రేఖ వాక్యతా తత్ర నిదర్శనేతి భేదః "

అలంకారాలతో సూక్ష్మం భేదాలను మల్లినాథుడు గమనించాడు– "ప్రత్యాయ్యప్రత్యాయక భావోనుమానం –సమర్ధ సమర్ధకా భావే నిరపేక్ష యో తతస్టే న హేతుర్వేర్యార్ధంతరన్యాసః –కేవలం సామాన్యయోహ్ కేవలావ శేష యోర్వా నిరపేక్షయోరేవ హేతు త్వే దృష్టాంత –కార్యకారణా రూపవాక్యార్ధ యోస్తు సాపేక్షారే తుత్వే వాక్యార్ధ హేతుకం కావ్యలింగమితి" అని స్పష్టపరచాడు.

నిరూపించింది, నిరూపించబడినదాని మధ్య సంబంధం ఉంటే అనుమానాలంకారం. కారణం ఒక సామాన్యంతో విశేషం విశేషంతో సామాన్యం సమర్ధిస్తే అర్ధాంతరన్యాసం. సామాన్య విశేష వాక్యాలు భావాలు వేరుగా స్వతంత్రంగా ఉంటే దృష్టాంతాలంకారం. రెండువాక్యాలలోని భావం కార్య కారణాలుగా ఉంటే కావ్యలింగాలంకారం అవుతుంది అని సందేహ రహితంగా ఏకావాలిలోని అలంకార

చర్చలో వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథ సూరి వివరించాడని త్రివేదీ తెలియజేసినట్లు డా. పి.జి.లాల్యే పండితుడు మనకు చెప్పాడు. ఇంతటితో అలంకార చందన చర్చకు సమాప్తి పలికి ఏకావాలిపై మల్లినాథుని వ్యాఖ్యానంలోని ముఖ్య విషయాలను తరువాత తెలుసుకొందాం.

ఏకావాలిపై వ్యాఖ్యానంలో మల్లినాథుని ప్రత్యేకతలు ఇప్పటిదాకా మనం అలంకారాలపై మల్లినాథుని వ్యాఖ్యలను పరిశీలించాక ఆయనలోని సునిశిత, సూక్ష్మ పరిశీలానా దృష్టికి ఆశ్చర్య చకితులమవుతాం. ఇప్పుడు ఏకావళిపై సూరి రాసిన తరళ వ్యాఖ్యానంలోని కొన్ని ముఖ్యాంశాలను తెలుసుకొందాం. ఆయన పాండిత్య గరిమ, పారదర్శకత వ్యాఖ్యానంలో ప్రస్ఫుటమై అబ్బురపడతాం. వ్యాకరణ సిద్ధాంతాలపై ఆయనకున్న ప్రస్ఫుట అవగాహనకు ఆశ్చర్యపడతాం.

తరళ వ్యాఖ్యానంలో అతి సూక్ష్మ కీలక భావనలను ఆయన అతి సునాయాసంగా అత్యంత స్పష్టంగా వివరించాడు. క్రియ యొక్క ప్రాముఖ్యత ఒక పదంలో లేక సమ్మేళనంలో ముఖ్యంగా కానీ గౌణంగాకాని కానీ సహాయకారిగా ఉంటే క్రియను సంభావించని లోపం వలన అది ప్రాముఖ్యత చెందుతుంది. దీన్నే అవిధేయతా విదేయాంశ అన్నాడు. తద్ధితాలలో కూడా ఇలాంటి లోపమే ఉంటుంది. దీనికి ఆపవాదు ఉదాహరణ ఇస్తూ, క్రియ యొక్క ప్రధాన స్వభావం కొన్ని విభక్తులలో లోపం కాదు. నరసింహ భారతిలో భారతి యొక్క ప్రాధాన్యత తద్ధితమైన నరసింహ వలన తగ్గలేదు అని చెప్పాడు– “నరసింహీ భారతీత్యుక్తే నరసింహ సంబంధ భారతీ పరత్వం ప్రతీయతే న తు నరసింహ పరత్వం ప్రకృత్యార్ధ ప్రాధాన్యక్కారేణ ప్రత్యయేన్ స్వార్ధ ప్రాధాన్య ప్రకాశనా దిత్యర్ధః”

మల్లినాథుడు మరో ఉదాహరణ ఇచ్చాడు. “వైశ్వ దేవిక్ ఆమీక్షా” అంటే పెరుగు మజ్జిగ మిశ్రమం వైశ్వ దేవికి నైవేద్యం అని అర్థం. ఇక్కడ ఆమీక్ష అనేది ఒక ప్రత్యేక పదార్థం. దేవునికి నైవేద్యగా తయారు చేయటం. ఇది తద్ధితమైన అన్ ను వైశ్వదేవిని బలీయం చేసింది–నరసింహ భారతిలో భారతి నరసింహ శబ్దానికి సమందించినట్లుగా. దీన్ని మల్లినాథుడు ఇలా వివరించాడు– “విభక్తిరహి ప్రతిపాదుత్పన్నా తదర్థస్య విశేషతః సామాన్యతో వా సంబంధం బోధయంతీ న తస్య విధేయస్య ప్రాధాన్యం తాత్పర్య విషయతారూపంతిరోధతే –తద్ధితస్తు తస్యేదామితి తత్సంబంధ న్యర్ధాంతరే విహితస్యే వ ప్రాధాన్యం గమయనన్ ప్రకృత్యార్ధ ప్రాధాన్యం వ్యాహన్తీ త్వన్వాయ వ్యతిరేకా భ్యామ వగమ్యత ఇత్యర్థః”

మూలానికి విభక్తి తగిలిస్తే అది దానికి సామాన్యంగా కానీ ప్రత్యేకంగా కానీ సంబంధాన్నిస్తుంది. తాత్పర్యంలో భేదం రాదు. తద్ధితమ్ కనుక తస్య ఇదంతో కలిస్తే ప్రాధానమైనదాని ప్రత్యేకత తెలుపుతుంది. ఇవి దన్తమ్ముకు రుణాత్మక చర్చల ద్వారా

సాధించాలి. నరసింహ భారతిలో భారతి ప్రధానమై నరసింహకు విశేశార్థాన్నిచ్చింది. దీన్ని మల్లినాథుని వృత్తిలో స్పష్టంగా వివరించాడు- "అక్లాండం ముఖం చంద్ర ఇతి ప్రయోగే శబ్దాదన్య దాత్వేపి విశేష్య ముఖ చంద్ర గతోక్త ర్న హేతు త్వే న తద్ది శేషణ యో సకలంకత్వా కళంకాన్వయో ర్వి ధేయత్వాత్ ప్రాధాన్యం తాత్పర్య విషయత్వ రూపం వివేష్యయో రముఖ చంద్రయో న్య దామన్యో రప్రదాన్యం చార్యా సిధ్య న్యవాద సమ ర్య రూపాదవగమ్యతా ఇత్యర్ధహ్ -వృత్తో తు నైవం"

ముఖం కళంకరహితం. చంద్రుడు కళంక సహితుడు. కనుక ముఖం చంద్రుని కంటే ప్రకాశయానం. ఇది విద్యానువాదం వలన బలీయమైంది. నరసింహస్య బదులు నరసింహి అని ఉంటే విశేషణం క్రియగా భాసించదు. ఈ విధంగా మల్లినాథుని తరళ వ్యాఖ్యానంలో కీలక భావనలపై అతి సంక్షిప్త స్పష్ట నిర్వచనాలున్నాయి. ఈ నిర్వచనాలు ఏకావలికి రాసిన వృత్తిలోనూ కనిపిస్తాయి. కొద్దీ తేడా ఉంటుంది వివరణలో. వృత్తిని వక్రీకరించకుండా నిర్వచనాలను మరింత సరళం చేసి పునర్మించాడు. తరువాత ఒకసారి "పాకం"లో మునుగుదాం.

## "పాక" విషయచర్చ

కవి సామగ్రిపై విద్యాధరుడు కవిని నిరంతరం చదవటం చాలా అవసరమని, దానివలన కవి పదబంధాలు పాకంతో ఎలా వర్ధిల్లాయో నన్న విషయాన్ని మల్లినాథ సూరి చాలా అందంగా వర్ణించారు, వివరించాడు. భావోద్వేగాలను వివరించేటప్పుడు కవి వాడిన పదాలు లలితాలైనా కఠినాలైనా అవి అనుకొన్న విషయాన్ని అర్ధాన్ని స్పష్టంగా తెలియజేయగలగాలి. అలాంటి పదబంధాలు కర్ణ పేయంగా ఉంటాయి. కనుక పాకం అంటే ఏ మానసిక భావాన్నైనా రుచికరంగా ఆవిష్కరించే పదబంధ అమరిక. అనేక గ్రంథాల అధ్యయనం వలన కవికి ఈ నేర్పు అలవడుతుంది. ఈ భావాన్ని మల్లినాథుడు ఒక వాక్యంలో చక్కగా చెప్పాడు- "అతో రాసావాదేచిత్ శబ్ద నిష్పత్తిహ్ పాకః -స చ అభ్యాసాధ్యహ్ -ఇతి సఫలోభ్యాస ఇత్యర్ధః. (ఏకావలి)

ః విద్యాధరుడు పాకానికి మరోమూడు నిర్వచనాలు చెప్పాడు- "రసోచిత శబ్దార్ధ నిబంధనం -శ్రవణ సుధా స్యందినీ పద వ్యుత్పత్తిః పాక ఇత్యన్నయో -పదానాం పరి వృత్తి వే ముఖ్యం పాక ఇత్య పరే" కానీ మల్లినాథుడు ఇచ్చిన నిర్వచనం రసవాదంలోని రసాన్ని ఆవరించి శబ్దార్ధ నిబంధనను శబ్దార్ధ నిష్పత్తిగా చెప్పబడి, ఒక సందర్భంలో అనువాద, తాత్పర్యాలను నిర్వచించాల్సి వచ్చింది మల్లినాథుడికి. సంప్రదాయార్ధం అసలైన మూలార్ధమేనన్నాడు. ఇదే దాని ప్రధాన నిర్వాహక శక్తి అని చెప్పాడు. "అనువాద్యా నాం అర్ధానామ్ విధేయార్ద పరత్వం తాత్పర్యమితి వ్యాపారాంతరం పరేరభ్యుపగతం"

తర్వాత రచయిత కొందరు మరొక నిర్వాహకం అంటే తాత్పర్యంను గుర్తించి అదే ఉద్దేశ్యమూ ఆశ్రయము అన్నారన్నాడు. వృత్తిలో ఈ రెండు పదాలను తాత్పర్య నిర్వచనంలో వాడ బడ్డాయి.

మరికొందరు ఉద్దేశ్యం లేక ఆశ్రయం అనేది మరొక పని. అది పూర్తిగా ఆవిష్కరింపబడని ముఖ్య విషయాన్ని తెలియ జేస్తుంది అంటారు. మల్లినాథుడు అనువాదం అంటే ఒక క్రియలాగా ఒక విశేషాన్ని తెలియబరచేది అన్నాడు. వాక్యంలోని విషయం దానికి అధీనమైన భాగంలోని తాత్పర్యంను తీసుకొంటే అది "తా దర్థ్యం" అవుతుందని చెప్పాడు. ఒక వాక్యంలోని చాలా శబ్దాలు అనేక మూలాలనుండి ముందే తెలియబడినవే అయి ఉంటాయి కనుక వాక్యం యొక్క తాత్పర్యం అలాంటివాని అర్థాలను మిగిలినవాటి అర్థసాధన కోసం ఉపయోగించుకోవాలి. అంటే దీని వలన ఉద్దేశితమైన విషయం స్పష్టమౌతుంది. మరొక పద శక్తి అయిన విధేయం కొత్త అర్థాన్ని విప్పి చెప్పుతుంది. ఇదే తాత్పరత్వం లేక "తతర్యావస్థితం" అంటే తాత్పర్యం.

వాక్యంలోని పదాలు ఒక దానితో ఒకటి సాఫల్య, ఆనుకూల్య దగ్గర సంబధం కలిగి ఉంటే ఒక కొత్త భావం ఆవిష్కరింపబడుతుంది. అదే తాత్పర్యం. అదొక ప్రత్యేక ప్రయోజనం. సముచ్చయమైన "దద్నా జుహోతి"లో పెరుగులు అనే అర్థం మరొక చోటు నుండి పొందాల్సి ఉంటుంది. అది పునరుక్తి అవుతుంది. అది పెరుగుకు త్యాగానికి అసాధ్యమైన సంబంధమవుతుంది. ఇదే తాత్పర్యం తనభావానికి మద్దతుగా మల్లినాథుడు రుయ్యకుని భావాన్ని తెలియబరచాడు– "పదార్థ వాగమసమనంతర భావినీ సమన్వయ శిక్త స్తాత్పర్యం" ఇక్కడ సమన్వయ అనే మాట చాలా ముఖ్యమైనది. అంటే వేరే భావం వచ్చే అవకాశముంది కనుక తాత్పర్యం సాధారణంగా అర్థవంతమై సూచనగా ఉండాలి.

కనుక అలంకారాలలో తాత్పర్యం ప్రధాన భూమిక వహిస్తుంది. ఈ కీలక భావాన్నే మల్లినాథుడు చాలా విస్పష్టంగా తెలియ బరచాడు. అలాగే "ఉపచార" అనే పదం అలంకారశాస్త్రంలో తరచుగా వాడబడే పదం పి. వి. కాణే పండితుడు ఉపచారా పదానికి చాలా అర్థాలు చెప్పాడు. ఉపచారను రూపకంగా భావించాడు. కారణం– ఇది రెండు వస్తువులు విభిన్నంగా ఉండి సాధారణంగా అనుమానాన్ని మరుగుపరచి అసామాన్య పోలికను బలపరుస్తుంది కనుక. కాణే పండితుడు ఈ భావాన్నే మిగిలిన అలంకారికులు కూడా ఉపయోగించారని చెప్పాడు. కానీ "తరళ" వ్యాఖ్యానంలో మల్లినాథుడు మరింత చిన్న నిర్వచనాన్ని "ఉపచార"కు ఇచ్చాడు– "అత త్వస్య తత్వేనవ్యపదేశహ"– "భిన్నత్వేన ప్రతీయ మానయోరేవే యారోపణమూపచారః" న్యాయ వార్తికలో ఇవ్వబడినదానికి ఈ నిర్వచనం అతి దగ్గరలో ఉంది. "వీటన్నిటిని బట్టి చూస్తే

విద్యాధరుని "ఏకావలి" అనే కంఠాభరణం మల్లినాథుని తరళ వ్యాఖ్య అనే మెరుగు చేత మరింత ప్రకాశించింది అని స్పష్టంగా చెప్పవచ్చు" అన్నాడు డా. పి.జి.లాల్యే పండితుడు.

ఇంతటితో విద్యాధరుని ఏకావలికి మల్లినాథ సూరి వ్రాసిన తరళ వ్యాఖ్యానంపై వివరణ పూర్తయింది. తరువాత వరద రాజపండితుడు రాసిన "తర్క రక్ష"కు మల్లినాథ సూరి రాసిన "నిష్కంటక" వ్యాఖ్యాన విషయాలను తెలుసుకొందాం.

## వరద రాజ విరచత తార్కిక రక్షకు మల్లినాథుని "నిష్కంటక" వ్యాఖ్య-

కవి, మహా వ్యాఖ్యాత అయిన మల్లినాథ సూరి న్యాయ శాస్త్రంలోనూ అమోఘ పాండిత్యం ఉన్నవాడని తెలిస్తే మహదా శ్చర్యమేస్తుంది అన్నాడు లాల్యే పండితుడు. వ్యాకరణం మల్లినాథుని నాలుకపై నాట్యమే చేస్తుందని మనకు తెలుసు. ఇప్పుడు ఆయన న్యాయ లేక తర్క శాస్త్ర పాండితీ గరిమను తరచి చూద్దాం. దీనిలో ఆయన ప్రతిభ తార్కిక రక్షపై రాసిన వ్యాఖ్యానం వలన స్పష్టమవుతుంది. దీన్ని రాసినవాడు వరద రాజకవి. ఈ కవి 12 లేక 14వ శతాబ్ది మధ్యకాలంవాడు. ఇతడు ఆంధ్ర కవి అని "హిస్టరీ ఆఫ్ సాంస్క్రిట్ లిటరేచర్" రాసిన విద్యాభూషణుడు పేర్కొన్నాడు. కొందరు మాత్రం కాశ్మీర దేశస్తుడు అన్నారు. ఏ వాడైతేనేమి అతడు తార్కిక రక్ష రాశాడనేది నిర్వివాదం. దీనికి ఆయనే "సార సంగ్రహ" అనే వ్యాఖ్యానమూ రాశాడు. ఈ రెండిటిపై మల్లినాథుడు "నిష్కంటక" అనే వ్యాఖ్యానం రచించాడు. వరద రాజకవి భట్టోజి శిష్యుడు. భట్టోజి రాసిన "సిద్ధాంత కౌముదిని మధ్య సిద్ధాంత కౌముది, లఘు సిదాంత కౌముది అనే రెండు సంక్షిప్త గ్రంథాలుగా చేశాడు. "వ్యవహార నిర్ణయం" అనేది కూడా రాశాడని అంటారు. 18వ శతాబ్దికి చెందిన మరో వరద రాజకవి "వ్యవహార మాల" రాశాడని కాణే పండితుడు చెప్పాడు.

మల్లినాథుని నిష్కంటకలో 1) వర్గాలు 2) చెల్లుబాటయ్యే తార్కికం 3) 8 నిర్వచనాలతో సూటి అవగాహన లేక జ్ఞానం అని మూడు భాగాలున్నాయి. మల్లినాధుడు అనుమాన ప్రమాణం లేక అనుమితి, ఉపాధిలను పూర్తిగా చర్చించాడు. భట్ట వాదాలకు చెందిన వాటిని మల్లినాథుడు త్రోసిపుచ్చాడు. ప్రభాకరుని అభావాన్ని కూడా తిరస్కరించాడు. న్యాయ సూత్రాలు రాసిన గౌతముని మార్గంలో సూరి ప్రయాణించాడు. దానిపైనే ఆధారపడ్డాడు. "హేత్వాభాస" వంటి కొన్ని అవాస్తవాలు లేక భ్రమలను ఉన్నవాటికి అదనంగా సూరి కలిపాడు కూడా. అయితే దురదృష్టవశాత్తు మల్లినాథుని పూర్తి వ్యాఖ్యానం లభ్యం కాలేదు. మొదటి అధ్యాయాన్ని మాత్రమే వి.పి. ద్వివేది ప్రచురించాడు. తార్కిక రక్షపై వ్యాఖ్యానిస్తూనే మల్లినాథుడు తర్కంపై భూషణ, న్యాయ కుసుమాంజలి టీక ప్రభాకర, శాలికనాధ, శ్లోక వార్తికాకర, తథాగత, ఉదయన మొదలైన ఇతరులు రాసిన

లేక ఇతర గ్రంథాలనుండి అవసరమైనవాటిని కూడా పేర్కొన్నాడు. అదనపు వివరణలు ఇచ్చినా సూరి, మూల గ్రంథానికి పరిమితమై మాత్రమే రాశాడు. ఈ విషయంపై ప్రసిద్ధ పరిశోధకుడు ప్రొఫెసర్ ఇ. ఆర్. శ్రీకంఠ శర్మ విలువైన వ్యాసం రాశాడు. అందులోని కొన్ని విషయాలను లాల్యే తెలియజేశాడు.

వ్యాకరణ వివరణలను మల్లినాథుడు "షోడశ పదార్ధ 16 విషయాలపై ఇచ్చాడు. వీటిని వరద రాజు కూడా చెప్పాడు. వీటికి ఒక ప్రత్యేక వరుస క్రమాన్ని మల్లినాథుడు తెలియజేయటం విశేషం– అదే "ప్రమాణం వినా ప్రమేయాది సిద్ధే –విషయ వినా ప్రమాణ ప్రవృత్తే –అసందిగ్ధస్య ప్రతి ఇత్సవాత్ –సందిగ్ధస్యాపి నిష్ప్రయోజనం అప్రతి పితిస్సు త్వాత్ ప్రతిపత్తేశ్చదృష్టాంత ముఖత్వాత్ –అవయవాది నియమస్య సిద్ధదాం తాను సరిత్వాత్ –ప్రమాణ కరణా శరీర నిర్వర్తకాంగేత్వాత్ ప్రమాణానుగ్రాహకత్వాత్ – తత్ఫల త్వాత్ –తస్యాపి కదా సాధ్యత్వే వాదస్య –తత్వ నిర్ణేయ ఫాలేత్వాత్" (తార్కిక రక్ష కారికపై సూరి వ్యాఖ్య)

ప్రమాణంపై వరదరాజు నిర్వచన వివరణలో మల్లినాథుని విధానం సంక్షిప్తంగా అతి స్పష్టంగా అర్ధవంతంగా ఉంది– "సాధనాశ్రయాయో రణ్యతరత్వే సతి ప్రామాణ్యత్వాత్ ". ఆశ్రయ పదం ఆవ్యాప్తిని నిర్వచనంలో తొలగించింది. దైవం సాధన కాకపోయినా ప్రమాణమే. "ప్రమా" అంటే విజ్ఞానానికి అది పునాది (సబ్ స్టాంటం). వరద రాజు సాధన అవసరం లేదని దీనికి కారణం ప్రమాణాన్ని ప్రభావితం చేయటానికి ఉన్న వ్యాప్యత్వం వలన ప్రమేయం తొలగింపబడ లేనిదని అన్నాడు. సాధనను సమర్ధిస్తూ ప్రమేయం ఉంటేనే సుఖ దుఃఖాలుంటాయన్నాడు. వీటి నిర్వచనాలను ప్రయోగించటానికి సాధన శబ్దం నిర్వచనంలో ఒక భాగమై వివరిస్తుంది అంటాడు.

సాధనపై మల్లినాథుని వివరణ చాలా సమ్మతంగా ఉంది– "కిమ్ చ ఈశ్వర ప్రమయానిత్య సర్వార్ధ గోచరయా–ప్రమా వ్యాప్తేహ్ తన్నిరాశోనార్ధ వత్వం ద్రష్టవ్యం" దేవుడు అనే బయటి వాడి జ్ఞానం, ప్రతిదీ ఆయన విషయమే. ప్రమేయాలన్నీ "ప్రమా"లో వ్యాప్తి చెంది ఉన్నవే అన్నాడు మల్లినాథుడు. ప్రమేయం నిర్వచనం విషయంలో అతి అనువర్తనం (అప్లికేషన్)ను పరిహరించటానికి నిర్వచనంలో సాధన అనేపదం తప్పక ఉండాలి అన్నాడు. ఇది సత్య సమర్ధనంగా ఆమోదయోగ్యంగా ఉన్నది. ఇదికాక మల్లినాథుడు మరింత ముందుకు వెళ్లి మరొక తాజా చర్చను తెచ్చాడు. ఇదీ చాలా ఆమోదయోగ్యంగానే ఉంది. –"ప్రమాణామావి సంవాదిజ్ఞానమర్ధం క్రియాస్తితిహ్ (తార్కిక రక్ష), వరద రాజు బౌద్ధుల అభిప్రాయాలను ముందుంచుతూ, "అవిసంవాది"ని అది అనుమాన ప్రమాణంతో సాధింపబడదు అని వ్యతిరేకించాడు. బౌద్ధుల ఆలోచన ప్రకారం ప్రతిదీ అనిశ్చితంగా వికల్పమే, అనుమితి కారణాలైన వాటితో సహా. వికల్పం అనేది

తప్పనిసరిగా విషంవాది అవుతుంది కనుక అనుమానం అనుకొనే ప్రశ్నే లేదు. ఈ సందర్భంలో మల్లినాథుడు "ఉదయనుడు" రాసిన దాన్ని ఆధారంగా చూపించాడు– "కిమ్ చేత్యం ప్రలపతో బౌద్ధస్య మూర్ధని భగవతాపి –వృద్ధేన దుర్ధర్షే మహానయం వజ్రపాతః కృత ఇత్యాహ" (తార్కిక రక్ష) ప్రభాకరుడు చెప్పిన ప్రమాణం అనేది అనుభూతి అన్నదాన్ని వరద రాజు ఆక్షేపించారు. ఇందులో అసంగత్వం లేక అస్థిరత ఉందన్నాడు. వాళ్ళు వేద విజ్ఞానాన్ని చెల్లుబాటయ్యేది అని అంగీకరించారు కాని ప్రమాణ విషయంలో స్మృతిని దూరంగా పెట్టారు. ఇక్కడే మల్లినాథుని వ్యాఖ్య మహా ఆసక్తికరంగా ఉంటుంది– "తదే తత్తర గాది రూఠస్య తురగావిస్మరణం యద్ వేదప్రమాణాన్య సాధనే ప్రవృత్తస్య మీమాంస గురో స్తస్మాద్ ఇతి". ఒక్కోసారి వరద రాజు కొన్నిటిని ఆమోదించాడు. ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన, శబ్ద, క్రమం ఏర్పరచటంలో సరైన తార్కిక సమర్ధన చేయలేకపోయాడు. కానీ మల్లినాథుడు వీటి వరుసక్రమాన్ని చాలా చక్కగా సమర్ధించి చూపాడు– "తత్ర సర్వ ప్రమాణోప జీవ్యత్వాత్ ప్రత్యక్షస్య ప్రాధామ్యం తదితర ప్రమాణో ప జీ వ్యత్వాత్ ప్రత్యక్ష నాంతర్ధమనుమానస్య పృథక్రమావ్యదారర్య సూచనార్ధ ముపమానస్య శబ్దాత్ ప్రాధామ్యే పరిశేషా చ్ఛబ్ద స్యాంతే నివేశ ఇతి" (తార్కిక రక్ష)

మల్లినాథుని మరికొన్ని వాదాలు తెలుసుకొందాం– మల్లినాథుడు "నను ఈశ్వరస్య కృతః ప్రమాణాని" మొదలైన వాటిపై మరొక ప్రశ్న లేవనెత్తి సమాధానం చెప్పే ప్రయత్నం చేశాడు. దైవం సరైన జ్ఞాన పరివ్యాప్తుడు అని ఎలా చెప్పగలం? అయన గురించిన జ్ఞానం ఉత్పత్తి కాదు. కారణం అది ఫలితం ప్రయోజనం కాదు. కనుక జ్ఞాన పరివ్యాప్తుడు కాదు. ఈ విషయంపై వాదం లేవదీస్తూ రచయిత ప్రమాణంకు నిర్వచనం చెప్పాడు– "మితిః సమ్యక్ పరీచ్ఛా త్తిరితి". అర్ధవంతమైన జ్ఞానం సరైన నిశ్చయం. అది ఫలితం కాకపోయినా దైవజ్ఞానము అనేది సరైన ఖచ్చితమైన జ్ఞానమే కారణం. అది ఖచ్చితమైన అనుభవం కనుక

మల్లినాథుడు మరొక అభ్యంతరాన్ని లేవదీశాడు. దైవం అనంతత్వం యొక్క ప్రజ్ఞానం కాదు– "తదుత్తాచ ప్రమాతృతా" (తార్కిక రక్షా వృత్తి) అని చెప్పి ప్రజ్ఞానం యొక్క నిర్వచనం చెప్పాడు. ప్రజ్ఞాని లక్షణం ప్రజ్ఞానం కలిగివుండటమే. దీని అర్ధం ప్రజ్ఞాని ప్రజ్ఞానానికి సంబంధించిన సంపూర్ణ, సరైన ప్రజ్ఞానం కలిగి ఉండటమేకాని దానికి గుర్తుకాని సంస్థకాని ఏజెన్సీ కానీ కాదు. కనుక దైవం ప్రజ్ఞాని. కొందరు దైవం ప్రజ్ఞానం కాదని దీనికి కారణం తెలుసుకొన్నవాడు దాని పరికరం ఒకటి కాదు కనుక వైరుధ్యం ఏర్పడుతుంది కనుక అంటారు. దీన్ని ముందే ఊహించిన మల్లినాథుడు "మన దృక్పథం నిర్దుష్టమైన సాక్ష్యం రుజువు సరైన జ్ఞానంతో పరివేష్టించి ఉంటుంది కానీ దాని ప్రతినిధిపై కాదు. కనుక చెప్పబడిన ప్రకరణలో వైవిధ్యమే లేదు" అన్నాడు. –"తద

యోగ్యవ్యవ చ్ఛేదః -ప్రామాణ్యం గౌతమేమతే" మల్లినాథుడు ప్రజ్ఞాని అయినవాడు తన స్వ విజ్ఞానంపైనే ఆధారపడతారు కనుక సరైన విజ్ఞాన ప్రజ్ఞానాలు అన్నీ ఆయనవే.

ఈ రెండూ వైరుధ్యాలు కావు. ప్రపంచ జ్ఞాన విషయాలలో సరైన రుజువు ఏదో ఒక ప్రతినిధిని ఆశ్రయించే ఉంటుంది. ఆధారం లేదు. కనుక వైరుధ్యమే లేదు. పై వాదాన్ని ఆమోదిస్తే దైవం యొక్క అనిశ్చిత్వం సరైన జ్ఞానానికి అయిదవ మార్గంలేక సాధనమవుతుంది. దైవం మన నాలుగు రకాల అవగాహనలలో చేర్చటానికి కుదరదు. కారణం దైవం ప్రత్యక్ష అవగాహన వలననే తెలియదగినవాడు. దైవం సూటి సరైన విజ్ఞానంతోనే వ్యాపించి ఉంటాడు అన్నాడు లాల్యే పండితుడు–God is included in the category of direct perception. He is permeated by the direct valid knowledge;".

వరద రాజుని మరొక వృత్తి ప్రకరణంలో, చర్య లేక క్రియ అది కర్మ యొక్క చర్య వలన అందులో కోరిన ఫలితం లేకపోయినా రుజువు చేయబడుతుంది అన్నాడు. –"ఇచ్ఛాది జన్య ఫలాంతరస్యా భావేపి కరణవ్యాపార విషయత్వ మాత్రేణ కర్మత్వోపపత్తే"

తెలుసుకొనే స్థితిలో చర్య ఉంటుంది. దీన్ని సూచించే గుర్తు (ఇండికేటరి మార్క్) ఏది? క్రియ అనేదాని అర్థం పూర్తిగా దాని ధాతువు మీదనే ఆధారపడితే అప్పుడు అనిశ్చితం ఏర్పడి అది సముచ్చయం వగైరాలపై తప్పనిసరిగా ఆధారపడాల్సి వస్తుంది. చర్య స్పందనపై ఆధారపడితే, అలా చెప్పటానికి సాక్ష్యం ఉండదు. ఈ ప్రకరణాలలో మల్లినాథుని గతితార్కిక తర్క ప్రతిభా సర్వస్వము, నైపుణ్యం విశ్వరూప సందర్శనమై భాసించింది. ఈ వ్యాఖ్యానంలో మల్లినాథుడు ఇతరుల తప్పుడు గుర్తింపు, పోలికలపై చాలా అసహనం ప్రదర్శించాడు. –"అయమప్యేకః కిరణావళీ గ్రంథ ఆత్మా ప్రకరణాస్య ఇతి కైశిచ్చ దుత్తుంగ తుండే రాఖ్యాతం చ తదవ్యాకరణా పరిజ్ఞాన వంచనా సాహస విలాస ఏవే త్యాస్తం -ఇంద్రియాలింగాది జ్ఞాన కరణా వ్యాపార విషయత్వమేవ తత్ఫల జ్ఞాన కర్మత్వా మిత్యర్థః" మల్లినాథుడు ప్రజ్ఞానం యొక్క కారణం, దాని ఫలితం భావం దాని చిహ్నం ఒకటే అయినట్లుగా ఒకటే అవుతుంది అని భావించాడు. సరాసరి భావంలేక జ్ఞానంను విస్మరించినా, దాని తాలూకు చిహ్నం మిగిలే ఉంటుంది అని ఎవరైనా వాదించవచ్చు.

మల్లినాథుడు వెళ్ళటం అనే పని ఒక గ్రామానికి చేరటానికి ఫలితం అంటాడు సూరి. ఇచ్చిన ఉదాహరణలో ఫలితలోపం లేదు. అది జ్ఞానం, చర్యయొక్క స్థితి దాని అర్థం ధాతుజన్యమా? మొదటి ప్రత్యామ్నాయంలో రూపం, ఆసాధన. విజ్ఞానం ఎన్నటికీ చర్య కానేకాదు. అది రూపానికున్న ఒక గుణం లేక లక్షణం – జ్ఞానం న క్రియా గుణత్వాత్ రూప విదిత్యర్థః"

అది గుణం అనటానికి సూరి కారణం చెప్పాడు. దాని ఉనికి అశక్తత లేక

నిరసన. మిగతాది అంతా దాని చర్యపై అసక్తత వగైరా. విజ్ఞానం గుణం లేక లక్షణం. ఎందుకంటే అదే ఫలితం కనుక అది అంతర్గతంగా అనంత విషయంతో సంతోషం ఆనందంలాగా సంబంధం కలిగి ఉంటుంది. రెండవ ప్రత్యామ్నాయంగా స్పందన విషయంలో అతిక్రమణ (ట్రాన్స్ గ్రేస్షన్) లేక దుర్వినియోగం ఉన్నది. ఈ సందర్భంలో వరద రాజు ఉదయన రచన నుంచి ఒకదాన్ని ఉదహరించారు –“అనేకాన్యా దసిదేవీ ః ః–” (తార్కిక రక్షా )

ఈ చిన్న వ్యాఖ్యాన గ్రంథంలో మల్లినాథుడు న్యాయశాస్త్ర కోవిదులైన అనేక కవుల రచనలను ఉదహరించారు. అంటే ఎంతటి విస్తృత పరిశీలనం చేసి తార్కిక రక్షాకు నిష్కంటక వ్యాఖ్య రాశాడో తెలుస్తుంది. కొన్నిటిని మాత్రం తెలుసుకొందాం– 1) అక్ష చరణాః 2) అక్షపాదః 3) అమర 4) ఆచార్య 5) ఉదయనుడు 6) కణాదుడు 7) కిరణావళికారుడు 8) ఉదయణాచార్యుడు 9) కోచిత్ 10) గురు 11) గురుమతం 12) చార్వాక 13) నైయాయిక 14) న్యాయ చార్య 15) పక్షిలా 16) పీలుపాక వాది17) ప్రభాకర 18) బుద్ధ 19) బౌద్ధ 20) భట్టపాద 21) భాట్ట 22) భాష్యకార 23) భూషణ 24) భూషా పీయ 25) మీమాంసకులు 26) మను 27) కాచస్పతి 28) వాచస్పత్య పర్య 29) వృత్తిక కారులు 30) వైశేషికాదేశీ 31) శబరుడు 32) వృద్ధ 33) శాక్య 34) శాబ్దిక 35) సాందా ఖ్య 36) గౌతమ 37) సూత్రకార మొదలైన 40 తర్క న్యాయశాస్త్ర గ్రంథాలను మల్లినాథుడు అవలోడనం చేసి, సార సంగ్రహం చేసి చిన్న పామైనా పెద్దకర్రతో కొట్టినట్లు విపుల వ్యాఖ్యానం రాశాడు. ఆ మనీషకు జేజేలు.

ఇంతటితో మల్లినాథుని వ్యాఖ్యానాలకు సమాప్తి పలికి తర్వాత ఆయన స్వంత రచనలను వాటి వైశిష్ట్యాలను తెలుసుకొందాం.

## మల్లినాథుని స్వీయ రచనలు–

మహా వ్యాఖ్యాన కర్త ఒక్కోసారి మహాకవిగా మారిపోతుండటం అరుదైన విషయమనిపిస్తుంది. 1) వైశ్య వంశ సుధాకరం 2) రఘువీర చరితం 3) ఉదార కావ్యం 4) భక్తి రహస్యం 5) నక్షత్ర పాతా ధ్యాయం అనే అయిదు మల్లినాథ సూరి రచనలు లోకంలో ప్రసిద్ధి చెందాయి. కనుక విమర్శనా విశ్లేషణ వ్యాఖ్యానాలతో అగ్రభాగాన ఉన్న మల్లినాథుడు కవిగా కూడా సమున్నత స్థానంలో ఉన్నాడని తెలుస్తుంది. ఈ ఐదింటిలో మొదటి రెండు మాత్రమే లభ్యమౌతున్నాయి. ఈ రెండిటిపై సంక్షిప్తంగా విశేషాలు తెలుసుకొందాం.

## వైశ్య వంశ సుధాకరం

కాంచీపురంలో వైశ్యులకు, వ్యాపారులకు మధ్య జరిగిన వివాదం

పరిష్కరించటానికి తన తీర్పుగా మల్లినాథ సూరి ఈ కావ్యం రాశాడు. ఈ వివాదం 1426లో రెండవ ప్రౌఢ దేవరాయలు రాజ్యపాలన చేస్తున్న సమయంలో వచ్చింది. రాజు మల్లినాథుని ఈ సమస్యను పరిష్కరించమని కోరగా మల్లినాథుడు ఈ కావ్యం రాసి తీర్పు ప్రకటించాడు కనుక మల్లినాథుని కాలం దీని ఆధారంగా 1430గా భావించారు. దురదృష్టవశాత్తు ఈ కావ్యం మొత్తంలో అతి కొద్దిభాగమే వ్రాత ప్రతిగా లభ్యమైంది. అది సరళ సంస్కృత వచనంలో తెలుగు వచనం కోవలో రాయబడి ఉంది– "చాతుర్వర్ణ నిర్ణయా నామ దశమోధ్యాయః" అందులోని ముఖ్య సారాంశాన్ని తెలుసుకొందాం.

ఇందులో మల్లినాథుడు వైశ్య శబ్దానికి పర్యాయపదాలు చెప్పాడు. అవి నాగర, ఉరుజ, త్రీయ, కోమటి. ఆయన ఉద్దేశ్యం ప్రకారం వాణి, కోమటి వాళ్ళు వర్ణ సంక్రమణం వలన పుట్టినవారు. కనుక వాళ్ళు అన్ని నగర పట్టణాలలో వస్తువులను అమ్మటానికి అర్హత, హక్కు కలవాళ్ళు. అమరకోశం నుంచి కొన్ని ప్రకారణాలను ఉదహరిస్తూ నాలుగు వర్ణాలవారి స్వభావ లక్షణాలను తెలిపాడు. వైశ్య అనే పద శబ్దోత్పత్తి ప్రకారం వైజాతి అంటే ద్విజాతి, అని అర్థం చెప్పాడు– "అత ఏవ విజాతిత్వా స్థాపనాత్ అమరసింహా క్తా వివర్ణత్వ స్థాపనం చ ఉపపద్యతా ఏవ –తదాచ శాసనోక్త విజాతీయ శుద్ధ కన్యాయాం జనితోభయ జాతి వంశ్యః వైశ్యోక్తం విజాతీయః –అమర సింహోక్త వివరణా పృథగ్ జానో వైజాతిరితిసిద్ధం" (వైశ్య వర్ణస్య సుధాకరః) కోమటి వారు రెండు వర్ణాల సాంకర్యం వలన పుట్టారు కనుక ద్విజాతి అని పిలువబడ్డారని అందుకే వారిలో భేదం ఏర్పడిందని చెప్పాడు. కనుక వైజాతి అనేది వైశ్యాతి అయిందని అమరసింహుని అభిప్రాయం అన్నాడు– "ద్వైగాతి రితి జాతిద్వయ సాంకర్య సంభవేన వైజాతి కోమటీనాం వంశ వైశ్యోక్త విజాతీయత్వ స్థాపనం శాసనోక్త భేదగలం స్థాపన"

వైశ్య, నాగర, వణిక, పదాలమధ్య ఉన్న అర్థంలో ఏకత్వాన్ని అమరకోశంలోని అనేక ప్రకారణాల నాధారంగా మల్లినాథుడు సాధించి చెప్పాడు. మరొక విషయమూ తెలియజేశాడు. సూటిగా చూడబడిన వస్తువు యొక్క జ్ఞాపకం, దాన్ని పరోక్షంగా జ్ఞాపకమని చెప్పినదాని కంటే బలవత్తరమైనది అనే సిద్ధాంతాన్ని చాలా చక్కగా ఉపయోగించాడు– "అనుమితి స్మృత్యపేక్షయా ప్రత్యక్ష క స్మృతి కృతే ప్రాబల్యమితి న్యాయ సిద్ధం". మల్లినాథుని ఈ రచనలో సంస్కృతంతోబాటు కొన్ని అంటే 11,12,13లతో బాటు 14 మొదటిభాగం తెలుగు ప్రకారణాలుగా కూడా ఉండటం విశేషం. మనుస్మృతి, పద్మపురాణం భాగవతం, ధర్మపాల చరితం మరికొన్ని స్మృతుల నుండి తన భావ స్థాపనకు బలంగా అవసరమైనవాటిని ఉటంకించాడు సూరి.

**రఘువీర చరిత మహాకావ్యం** రఘువీర చరితం అనే మహాకావ్యం రాసి మల్లినాథుడు

తాను వ్యాఖ్యాన చక్రవర్తిని మాత్రమేకాదు మహా కవిని అని రుజువు చేసుకొన్నాడు. సంస్కృత మహా కావ్యానికి ఉండవలసిన సర్వ లక్షణాలతో దీన్ని నిర్మించాడు. దీనికి మూలాధారం వాల్మీకి రామాయణమే. ఈ కావ్యం శ్రీరాముడు తండ్రికిచ్చిన మాటపై వనవాసం కోసం దండకారణ్యం ప్రవేశించటంతో ప్రారంభమౌతుంది. శ్రీరామ పట్టాభిషేకంతో పరిసమాప్త మౌతుంది. చివరలో పట్టాభిషేకానికి హాజరైన వారందరూ శ్రీరాముని నుండి వీడ్కోలు పొంది వెళ్ళటం ఉంది. ఈ కావ్యం 7 సర్గల కావ్యం. మొత్తం 1,4,62 శ్లోకాలున్నాయి. మొదటి సర్గలో చల్లని మలయమారుతం వర్ణన ఉంది. ఆశ్రమ జీవిత పవిత్రత సర్వత్రా గోచరించి అన్నింటిపై ప్రభావం చూపినట్లు అనిపిస్తుంది. అరణ్య ప్రవేశంలోనే విశ్వామిత్రుడు శ్రీరాముని దయ కారుణ్య సహనశీలాది ఉత్తమ గుణాలను, పరశురాముని గర్వభంగాన్ని ప్రస్తుతిస్తాడు. రాముని ప్రతిధర్మ కార్యంలో నీడలా లక్ష్మణుని కృత్యమూ ఉంటుంది. అప్పుడు మహర్షి విశ్వామిత్రుడు శ్రీరాముని వీర విక్రమ శౌర్య పరాక్రమాలు లోకంలో ప్రతిస్థాపితమవ్వాలన్న ఆ కాంక్షను వ్యక్తం చేస్తాడు. రాముని స్తుతించి అరణ్యవాసులైన తాపసుల పవిత్ర జీవనానికి యజ్ఞయాగాదులు నిర్విఘ్నంగా కొనసాగించటానికి, వాళ్ళను ఆటంక పరచే రాక్షస ప్రమాదం నుండి రక్షించి రాజుగా తన కర్తవ్యాన్ని నెరవేర్చమని చెప్పాడు. సీతారాములు మునుముందుకు సాగుతూ ఉంటారు. శరభంగ మహర్షి దర్శనం చేసి, సుతీక్షణ ముని ఆశ్రమం చేరి ఆశీస్సులు అందుకొంటారు. ఇక్కడ ఆశ్రమవర్ణనను మహాద్భుతంగా గొప్ప శ్లోకాలలో మల్లినాథకవి చేశాడు. సుతీక్షణ మహర్షి రాముని గుణగణాలను కులక శ్లోకాలలో బహుధా ప్రశంసించాడు. రాముడు సాధించాల్సిన లక్ష్యాలను మహర్షి వివరంగా ఆదేశించి తెలియజేశాడు. అవి బాధితుల యెడ దయ, కారుణ్యం, మంచిని కాపాడటం, దుష్టత్వాన్ని అంతమొందించటం అంటే దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసి లోకాన్ని కాపాడటం, యుద్ధాలలో విజయం సాధించటం. ఇక్ష్వాకు వంశ రాజుల వ్రతాలు అంటే నియమ నిబంధనలు పాటించమని బోధించాడు– "ఆర్తనుకమ్పా సాధూనాం రక్షణం ఖలనిగ్రహః –రణేషు విజయశ్చేతి వ్రతాని నియతానివః"

తర్వాతి మూడు కులక శ్లోకాలలో అరణ్య స్వాభావిక శోభను, విశ్వామిత్రుడు క్షణాలలో నిర్మించిన సుందర ఆశ్రమ వర్ణన ఉంటుంది. అందరూ కలిసి అగస్త్యమహర్షిని సందర్శిస్తారు. మహర్షి వీరి దక్షిణంవైపు ప్రయాణంలో కనిపించే పంచవటి మొదలైన వాటి గురించి వివరిస్తాడు. దారిలో సంపాతిని చూసి పంచవటి చేరుతారు. ఇక్కడి ప్రకృతి అందానికి రాముడు పరవశుడౌతాడు. ఇక్కడ గలగలా పారే గోదావరి నది పులకింతలు పెడుతుంది. గోదావరీ తీరంలో సాయంవేళ గడపటం యీ సర్గలో ఉంటుంది. కావ్య మర్యాద ననుసరించి అనేక వర్ణనలు చేశాడు కవి మల్లినాథ సూరి.

సీతారాముల శృంగార వర్ణనా గొప్పగా చేశాదు. శూర్పణఖ రాకతో ఈ సర్గ సమాప్తమౌతుంది.

## మల్లినాథుని రఘువీర చరితం

5 వసర్గలో శ్రీరాముని వీర విక్రమపరాక్రమంతో రాక్షస సంహార గాథ వర్ణన చేశాదు మల్లినాథుడు. రాక్షసులు మెరుపుల మధ్య నల్లమబ్బుల్లాగా కనిపించారు. ఖర రాక్షస సమూహంతో రాముని భీకర పోరాటం గొప్పగా వర్ణించాదు. రాముని బాణాలకు రాక్షసులు రక్తం కారకుండా చచ్చారని సూరి రాశాదు. వాళ్ళ శరీరంలో బాణం దూసుకు పోవటం, బయటికి రావటం ఒకేసారి జరిగిపోయాయట. రామబాణాలు యమదూతలు అనిపించాయట. కొందరు రాక్షసుల తలకాయలు కాళ్ళు, అరచేతులు అడ్రస్ దొరకలేదట. త్రిశురలనూ అదే పరాక్రమంతో రాముడు సంహరించాదు. రావణుడు స్వయంగావచ్చి చూసి తన బలగానికి జరిగిన నష్టం తెలుసుకొన్నాదు. మారీచుడిని ఒకడినే రావణుడు నమ్మాడట. రాముడు అప్పటికే ఈ రాక్ష దళనాయకులను చంపేశాదు. దేవతలు, మునులు రాముని వీరత్వాన్ని బహుధా పొగిడారు. శూర్పణఖ శత్రువులను చూసి భయపడక వారి సంహారం ఆలోచించమని చెప్పింది. రావణుడినే బంగారు లేడి రూపంలో సీత మనసును ఆకర్షించమని ఏదో మిష కల్పించి రామ సోదరులను సీతకు దూరం చేస్తే పని సులువౌతుందని హితవు చెప్పింది. ఈ పన్నాగాన్ని మారీచుడు హర్షించలేదు. శీలవతి, రామపత్ని సీతను అపహరించటం వినాశనమని చెప్పాదు. రావణుడు లోక రావణుడు కనుక వాడి మాట పెడ చెవిని బెట్టి తాను చెప్పినట్లు చేయాల్సిందేనని బెదిరించాదు. అప్పుడు మారీచుడు బంగారు మచ్చల మాయలేడి వేషం ధరించి సాయంకాంతిలో ధగధగ మెరిసిపోతూ కనిపించి చూసేవారికెవరికైనా పరవశం కలిగేట్లున్నాదు. మాయలేడి వర్ణన మల్లినాథుడు 10 శ్లోకాలలో రమణీయంగా వర్ణించాదు. లేడిని చూసిన సీత వ్యామోహంతో దాన్ని తీసుకురమ్మనగానే పట్టటానికి వెంటనే వెళ్ళాదు. మధ్యలో ఒక బాణాన్ని దానిపై సంధించాదు. ఆ దెబ్బకు గిలగిలా తన్నుకుంటూ అది "హా సీతా హా లక్ష్మణా" అని మగ గొంతుకతో మాయగా అరిచింది. అది రాక్షస మాయని లక్ష్మణుడికి తెలిసి ఆమెకు చెప్పినా నమ్మక తన భర్త రాముడు ప్రమాదంలో ఉన్నాదనుకొని నమ్మి అతనిని సహాయంగా వెళ్ళమని బలవంత పెట్టింది. ఎంతకూ కదలకపోతే చాలా నీచంగా మాట్లాడింది. –''నాహం వయస్య మిహిరవ్యపాతోదినాశ్రియహ్ పావక మావి శంత్యాహ". ఇక ఆగలేక అతడు వెళ్ళగానే రావణుడు వచ్చి సీతను బలవంతంగా ఎత్తుకుపోయాదు. దారిలో జటాయువు రావణ బారినుండి సీతను రక్షించే ప్రయత్నం చేశాదు కాని విఫలుదయ్యాదు. సీత దుఃఖంతో

విలపిస్తుంటే ప్రపంచమంతా దుఃఖంతో శోకంతో కన్నీళ్లతో విలపించింది అన్నాడు మల్లినాథుడు.

7వ సర్గ లో రామలక్ష్మణుల దిగులు విచారం వర్ణితం. సీతాపహరంతో రాముని వియోగ వేదన వర్ణనాతీతమై ఆమె స్మృతులను నెమరేసుకొంటూ తిరిగాడు తమ్ముడితో. సీతా వియోగాన్ని భరించలేక ఆమె ప్రతి లతా చెట్టు పక్షి, నెమలితో స్నేహంగా మెలిగిన దృశ్యాలను జ్ఞాపకం చేసుకొంటూ మరింత కుమిలి పోయాడు– "అభిసంగ విహ్వాలుడనైననన్ను ఎడబాసి ఉండవద్దన్నాడు మరింతగా మానసికంగా కుంగి స్వీయ నిందను మోపుకొంటూ సీతను క్షమించమని రెండు చేతులూ ఎత్తి నమస్కరించి ప్రార్థించాడు రాముడు అని రాశాడు మల్లినాథుడు. దుఃఖంలో మునిగి వివేకం కోల్పోవద్దని లక్ష్మణుడు అన్నతో అన్నాడు. సీతాన్వేషణలో సోదరులిద్దరూ దండకారణ్యంలో అడుగడుగు వెతుకుతుకు ముందుకు వెళ్లగా అవసాన దశలో ఉన్న జటాయువు కన్పించి రావణుని సీతాపహరణాన్ని వివరించాడు.

క్రమంగా రాముని మానసిక స్థితి మారి ఆగ్రహంతో రగిలిపోయాడు. రావణుడు సీతను ఎత్తుకుపోయి ఇంకా వాడు బతికి ఉండటం చూసి తన విల్లు ఏమీ చేయలేక అవమానంతో వంగిపోయింది అనుకొన్నాడని మల్లినాథుని రాసిన శ్లోకం మెచ్చదగింది. భావ లోలత్వానికి గురికావద్దని తమ్ముడు చెబుతూనే ఉన్నాడు. మానవ జీవితంలో సుఖదుఃఖాలు వస్తూ పోతూ ఉంటాయి నిబ్బరంగా ఉండాలి. వివేకమున్నవాడు బాధపడడు కర్తవ్యం ఆలోచిస్తాడు. దైవ నిర్ణయాన్ని శిరసా వహించమని, విధికి ఎవరైనా తలవంచాల్సిందేనని ధైర్యం చెప్పాడు. సీత కాలి ఆభరణమైన కడియాలు కనిపించగానే మళ్ళీ గొల్లుమన్నాడు. జ్ఞాపకాలలో కూరుకు పోయాడు. మళ్ళీ తమ్ముడు అన్నకు దుఃఖం కానీ సుఖం కానీ శాశ్వతం కాదు అని "తలంటాల్సి" వచ్చింది.

ఎనిమిదవ అధ్యాయంలో రాముడు పంపానదిని చూసి పరవశించాడు. అక్కడి ప్రకృతి అందాలకు పులకించాడు. మళ్ళీ సీతాదేవి గుర్తుకు వచ్చి విలపించాడు. ఎవరో కొత్త వ్యక్తి వస్తున్నట్లు గమనించాడు. వానరరాజు సుగ్రీవుడు హనుమంతుని పంపి విషయం ఏమిటో తెలుసుకోమన్నాడు. హనుమ తాపసి వేషంలో వచ్చి సోదరుల శరీర దారుఢ్యానికి, శూర పరాక్రమ ఛాయలకు సంతసించాడు– "దంత మౌక్తిక నిష్ఠ యుతా మనః కుముద కౌముదీ –కాంతి ర్గందు గాంబు గౌరీ వ వామేషా స్నాపయతీవ మాం". అనుకోకుండా హనుమ వారి దేహ చ్ఛాయలను వర్ణించాడు– సుగ్రీవుని వద్దకు సోదరులను హనుమ చేర్చాడు. మనసు విప్పి రామ సుగ్రీవులు మాట్లాడుకున్నారు. వాలితో ఉన్న అనుబంధాన్ని సుగ్రీవుడు వివరించాడు. సోదరభావం ఒక చిన్న కారణంతో విరిగి పోయిందని అది యెంత గొప్పవాడికైనా మళ్ళీ అతికించటం సాధ్యంకాని పని అన్నాడు–

అల్పేనాపి నిమిత్తేన సౌభ్రామం భిద్యతే తృణాం –పునస్త ప్రతి సంధానం మహతాపి న లభ్యతే ''

తన విషాద జీవితగాథ వివరించాడు వానర రాజు. రామ సుగ్రీవుల మధ్య స్నేహం గాఢమైన పిమ్మట సుగ్రీవుడు సీతా న్వేషణకు సహాయ పడతానన్నాడు. ప్రవాసితుడైన సుగ్రీవుడు నిబ్బరం గల బలశాలి అని రాముడు గ్రహించాడు. అప్పుడు హనుమ "రాముని కోరిక తీగ పుష్పించి ఫలిస్తుంది" అనాడు– "స్పీత చాపల సంపర్క మర్కటే స్మిన్ ప్రసారితా –కేవలాతే కృపా వల్లీ ఫలం భధ్నాతు మా చిరం". రామాహనుమలు తమకు సూర్యునితో సంబంధాన్ని గుర్తుకు చెచ్చుకున్నారు. వాలిని చంపి వానర రాజుతో స్నేహాన్ని బలీయం చేసుకొంటాను అని సుగ్రీవునికి రాముడు అభయమిచ్చాడు.

తొమ్మిదవ అధ్యాయంలో రఘువీర మహాకావ్యంను మల్లినాథుడు కాళిదాసు రఘువంశంలో తొమ్మిదవ సర్గను పూర్తిగా అనుకరించి రాశాడు. ముఖ్యంగా యమకాన్ని అదే కోవలో దట్టించాడు. రఘువంశ వ్యాఖ్యానం రాసిన హేమాద్రి పండితుడు యమకాన్ని మహా గమకంగా నిర్వచించాడు– "స్వాత్పాద పద వర్ణనామావృత్తిః సంయుతా యుతా – యమకం భిన్న వాచ్యానామాది మధ్యాంత గోచరం –ఇతి వాగ్భటః". ఇందులో యమకాలున్న శ్లోకాలు పదకొండు మాత్రమే రాముని దుఃఖ పరాకాష్టగా పర్వతాలను, మేఘాలను నెమళ్లను మొదలైన వాటిని తన సీతను తనకు తెచ్చి ఇవ్వమని వేడుకోవటం వింతగా ఉంటుంది.

పదవ అధ్యాయంలో శరదృతు వర్ణన చేశాడు మల్లినాథుడు. సుగ్రీవుని తాత్సారంపై మొదట్లో రాముడు సందేహించినా ఆతర్వాత రావణ సంహారానికి సుగ్రీవుడు అనంత వానర సైన్యాన్ని సిద్ధం చేశాడని తెలిసి సంతోషించాడు. విజయం హనుమ వల్లనే సాధ్యమని రాముడు హనుమతో అన్నాడు. తన అంగులీయకాన్ని హనుమకిచ్చి సీతాదేవికి ఇవ్వమన్నాడు. ఆమెతో చెప్పవలసిన విషయాన్ని వివరించి చెప్పాడు. వానర సైన్యం దక్షిణానికి కదిలి సముద్రతీరం చేరింది. అప్పుడు హనుమ వానర నాయకులతో తాను విష్ణుమూర్తి అనేక అవతారాలకు ప్రత్యక్ష సాక్షినని అని చెప్పి, వానరులకు ఆశీస్సులు పలికాడు హనుమ.

11వ అధ్యాయంలో లంకకు ప్రయాణమయ్యే హనుమ వైఖరిలో భిన్నత్వం గోచరిస్తుంది. ఖగోళ దివ్య మూర్తులందరు హనుమ విజయాన్ని కాంక్షించి శుభం పలికారు. హనుమ సముద్ర లంఘనం విష్ణుమూర్తి ఆది వరాహంను జ్ఞప్తికి తెస్తుంది. దారిలో ఆయన చేసిన సాహస కృత్యాలు లంకలో ప్రవర్తించిన తీరు కవితాత్మకంగా సూరి వర్ణించాడు. సీత జాడ ఎక్కడా కనపడ నందున కొంత నిరాశ చెందాడు.

సేవకునిగా కర్తవ్యం చేయలేకపోయానని బాధ పడ్డాడు– “ఫల్గంతి చే త్స్వామి గుణాః సమస్తాః క్రియా విమూఢా యది భృత్య దోషాః –నిరంతర కలేశనిదాన భూతా దిగీ దర్పిం కిడంకర తమానాయాం”. ఆత్మ న్యూనతా భావంతో ఆత్మహత్యకూ సిద్ధమయ్యాడు. మళ్ళీ స్థిర చిత్తుడై సీత ఎక్కడ ఉన్నా కనిపెట్టి తీరుతాను అనుకున్నాడు. అశోక వనంలో రాక్షస స్త్రీల మధ్య దీన వదనంతో ఉన్న స్త్రీని చూసి సీతాదేవి యే అని నిర్ణయానికి వచ్చాడు.

13వ అధ్యాయం సీతాంజనేయ సంభాషణం. సీతాపహరణం దగ్గర నుంచి జరిగిన విషయాలు హనుమ సీతకు వివరించి చెప్పాడు. సీతా విరహంతో రాముడు పొందిన వేదనను వివరించాడు. ఒకసారి నెమలి ఈకలను చూసి సీత తలలో అలంకరించుకున్న రాలిన పుష్పాలుగా భ్రమించి వెంటపడ్డాడని చెప్పాడు. సీత లేని రాముడు రాముడు కాదన్నాడు. సీతను చూడటానికి మాత్రమే లంకకు తాను రాలేదని, రామ ముద్రికను ఇచ్చి ఆమెకు సంతృప్తి కలిగించటానికి వచ్చానని అన్నాడు. తనపై దయ చూపమని, ఆమె గుణ గణాలను సంబోధన ప్రథమా విభక్తిలో వర్ణించాడు– “స్వామిని స్థిర శుచి వ్రతే సతీమార్గ సంచరణా పూర్వ గామిన్ –విప్ర యుక్త రఘునాథ జీవిత మ్లాని హారిణి దశా పునీహి మామ్”.

సీతాదేవి కాకాసుర వృత్తాంతం జ్ఞప్తి చేసి తనను అలక్ష్యం చేయటం తగదని ప్రార్థించి చెప్పానని చెప్పమన్నది. తర్వాత లంకాదహనం, మళ్ళీ అంగదాదులతో రామ సుగ్రీవ సందర్శనం సీత ఇచ్చిన చూడామణి రామునికివ్వటం, అందరు లంకపై దాడికి సిద్ధమై సముద్ర లంఘనం చేయాలనుకోవడం నలుని నాయకత్వంలో వారధి నిర్మించటం వర్ణితం.

14వ సర్గలో లంకలో రాక్షస వానర భీకర యుద్ధం, విద్యుజ్జింహుడు ఒక భూతాన్ని సృష్టించి వానరులను భయపెట్టటం, మాయ రామ తలకాయ తెచ్చి సీతను బెదిరించటం. నాగ సైన్యాన్ని రామ సైన్యంపై ఉసి గొల్పటం గరుత్మంతుడు దీన్ని ఛేదించి కాపాడటం గరుత్మంతుడు రావణ కుటుంబ సర్వనాశనాన్ని ఊహించి చెప్పటం, తర్వాత ఎన్నో క్షిపణులతో ఘోర సంగ్రామం జరగటం కుంభకర్ణ వధతో సమాప్తం.

16వ అధ్యాయం రావణ సేనానులైన అతికాయాదుల మరణం, ఇరువైపులా అనేక యోధుల హతం, మేఘనాధుడు యుద్ధానికి రావటం భయంకర యుద్ధంలో వానరులు వీరోచితంగా పోరాడటం హనుమాన్ వానరులకు ఉత్సాహం తెప్పించటం బ్రహ్మాస్త్రాన్ని వాడు ప్రయోగిస్తే లక్ష్మణుడు దాని ప్రభావాన్ని నిర్వీర్యం చేయటం, కుంభకర్ణ ఇంద్రజిత్ వగైరా చనిపోయాక రావణుడు సూటిగా రామునితో తలపడటం, రావణుడు మంత్ర శక్తిని ప్రయోగించి రామునిపై వేయటం, అగస్త్య ముని వచ్చి సూర్య తేజంతో

విఫలం చేయటం, రాముడు దశ కంఠ రావణ శిరచ్ఛేదం చేయటం– "శిరామి తత్స లూనాని తేన సర్రవాని రేజిరే –శిఖర జీవ నీలాద్రే ధాతు లిప్తాని వాజిణా" రవాణా సంహారణానంతరం శివ బ్రహ్మాది దేవతలు వచ్చి రామ పరాక్రమాన్ని ప్రస్తుతించటం, సీత అగ్ని పునీతయై రావటం, విభీషణుని లంకా పట్టాభిషేకం, హనుమంతుడు తెచ్చిన పుష్పక విమానంలో అందరు ఎక్కి అయోధ్యకు బయల్దేరటం తో పూర్తి.

17వ అద్యాయంలో ఆకాశ విమాన ప్రయాణం ముఖ్యమైన ప్రదేశాలు రాముడు సీతకు చూపించటం, వింధ్య పర్వతాలు, పంపానది, మతంగ ముని ఆశ్రమం, గోదావరి నది, పంచవటి భరద్వాజ, శరభంగాశ్రమాలు, పవిత్ర గంగా యమునా సరయు నదులు, చిత్రకూట పర్వతాదులు చూపిస్తూ గాథలను వివరించి చెప్పాడు రాముడు సీతకు. రాముడు అయోధ్యలో కాలుపెట్టగానే ప్రజలు సంతోషంతో బ్రహ్మరథం పట్టటం, కౌసల్యాది మాతలు గురువు వశిష్ఠమహర్షి మంత్రి సుమంత్రుల పరమానందం, వసిష్ఠ మహర్షి ఆధ్వర్యంలో సర్వ సాగర నదీ జలాలతో అభిషేకించి శ్రీ రామ పట్టాభిషేకం చేయటంతో రఘువీర చరిత కావ్యం సమాప్తమవుతుంది.

## రఘువీర చరితం మహాకావ్యంలో ముఖ్య విశేషాలు

1) ఇతర మహా కావ్యాలలాగానే వాల్మీకి రామాయణం ఆధారంగా రాయబడింది.

2) కావ్యమర్యాదలన్నీ పాటించి వర్ణనలు చేశాడు. సుతీక్ష్ణ ఆశ్రమం దండకారణ్యం అగస్త్యాశ్రమం పంచవటి వర్ణనలు మహా కవి లాగా మల్లినాథుడు చేశాడు. ప్రకృతి వర్ణనలకు "కులక" శ్లోకాలను. చక్కగా ఉపయోగించాడు.

3) ప్రతి అధ్యాయంలో ఒక్కొక్క ప్రత్యేక ఛందస్సును ఉపయోగించాడు. అధ్యాయం చివర ఒకటి రెండు శ్లోకాలను వేరే ఛందస్సులో రాశాడు.

4) సాధారణంగా మహా కావ్య నాయకుడు దివ్య క్షత్రియ వంశ సంజాతుడై ఉంటాడు కానీ ఇందులో శ్రీరామ, లక్ష్మణ, హనుమలు ముగ్గురూ నాయకులే అవటం విశేషం.

5) కావ్యంలో అనేక అలంకారాల శోభ ఉంటుంది. శబ్దాలంకారమైన అనుప్రాస ఒక శ్లోకంలో మహా, హర్ష, సమ్, ద్, నిశ్చిత్ అనే పదాలు పునరావృత్తమై, కొత్తరకమైన అందమైన ప్రాసకు జీవం పోసింది– "తయేతి నిశ్చిత్య స నిశ్చితాయోమ్ మహీయ సస్తత్య మహేంద్ర వీర్యః –ప్రహర్ష వర్షేన్దర ధీర్మ హర్షే రుపాశదంత పాద సరోజ రేగుణం".

కావ్యంలో ఉపమాలంకారాలు ఎక్కువగా వాడాడు మల్లినాథుడు. రామునిపై రాక్షసులు వేసే బాణాలు హిమాలయాలను మబ్బులు ఢీకొని వర్షం కురిసినట్లున్నాయి– "పయోద

బృందాన్ని సగర్జితాని ధారాదిపాతేరివ శైలరాజం" ఇందులో బాణాలు ఉపమేయం, వర్షధార ఉపమానం. సమానధర్మం అభిపాతం. 8వ సర్గలో రూపకాన్ని చక్కగా ప్రయోగించాడు. రామ లక్ష్మణులు సుగ్రీవుని కలిశాక సోదరులను చూసి వానరారాజు మహా ముచ్చట పడ్డాడట. అందం ముత్యాల రూపంలో పలువరుస నుండి వెలువడుతోంది అన్నాడు. చంద్ర కాంతి రాత్రి కలువ మనసు అతి తెల్లగా స్వచ్ఛ గంగా జలం తనను స్నానం చేయిస్తున్నట్లు ఉందన్నాడు. ఇక్కడ ముఖ వర్చస్సు చంద్రకాంతితో, దంతాలు ముత్యాలతోను సామ్యం చెప్పాడు. 9వ అధ్యాయంలో సూరి యాకంగా రఘువంశంలోలాగా యమకాన్ని నింపేశాడు. ఈ యమకం దృత విలంబిత శ్లోకానికి పరమ రామణీయకాన్ని తెచ్చింది- కమలినీ మాలినీ లిత పంకజం -శశమయం శమయంత మనుక్షపం -స్తపురితం పురితం కవ చ సానుభిః". మరొకచోట దృష్టాంతాలంకారం వాడాడు- భవిష్యత్తులో పెరిగే అవకాశమున్న శత్రువును ముందే తుద ముట్టించాలి -లేత మొక్కను గోటితోనే గిల్లేయవచ్చు, కాలం గడిస్తే మొక్క మానై శాఖోపశాఖలై బలపడి పదునైన గండ్ర గొడ్డలితో ఛేదించాల్సి వస్తుంది -"రిపో రిభిః వ్యాజ్జిత వృద్ధే ఋత్యానమేవ ప్రధమం నిరోధ్యం -నఖ ప్రభేద్యే తు తరు ప్రరోహే కాలేన కృష్టా హి కుతార ధారా"

అర్ధాంతరన్యాసాన్ని కూడా శరదృతు వర్ణనలో సమర్ధవంతంగా ప్రయోగించాడు. లక్ష్మణుడు రామునితో యుద్ధానికి వస్తా నన్నాడు -పెద్దలను అనుసరిస్తే ఈ లోకంలోను, పైలోకంలోను మంచి ఫలితాలుంటాయి- "అను వృత్తి ర్గురూణాం హి లోకద్వయ ఫలప్రదా". మరోచోట హనుమ తో -"నహి కృత్యవతాం చేతః ప్రాయః కర్మాంతర క్షమం" అనిపిస్తాడు. రాముని మాటలలో ఉత్ప్రేక్షను బాగా పలికించాడు. సీత తనకు దూరమైతే వృక్షాలు కూడా కన్నీరు కారుస్తున్నాయి అని తుమ్మెదల రొద రోదన ధ్వనిలా ఉందని ఉత్ప్రేక్షించాడు -"ఏ తేవత్ ప్రియతమా విహారాపకల్పం మమీ క్షమీ క్షమా లిభిర్విహితా తేనాదః -ముజ్వంతి బాష్ప సలిలాని మహీరుహోపి పుష్పేద రస్రు తమరంద మిషేణ నూనం"

ఈ మహాకావ్యంలో సంఘటనలు, పాత్రలు రామాయణంలో ఉన్నట్లే రాశాడు. కొత్తదారి తొక్కలేదు. హనుమ పాత్ర అంటే మల్లినాథునికి చాలా ఇష్టం అనిపిస్తుంది. మొదటిసారిగా 8వ అధ్యాయంలో హనుమ కనిపించి రామునికి అన్నిరకాల సాయం చేస్తానని చెప్పాడు. దీనికి రాముడు పరమానందం పొందాడు. హనుమను ధీరోదాత్తుడు, సంయమి అన్నాడు. అతడు అరణ్యంలో ఉండటం రుద్రుని సేవించినంత సంతోషంగా ఉందన్నాడు- "సర్వా తీతస్య వశినస్తవ శక్తిమతః ప్రభో-భైక్ష చర్యణా రుద్రస్య శోభతే వనవాసినా"

రామ హనుమల స్నేహ బంధం అగ్ని సాక్షిగా జరిగింది. రామకార్యాన్ని

నిర్వర్తించమని జాంబవంతుడు హనుమకు హితోపదేశం చేశాడు. రాముడు విష్ణు అవతారమని ఆయన పూర్వ అవతారాలు తనకు తెలుసునని చెప్పాడు. సృష్టికర్త మొదటగా రాముని సృష్టించి, తర్వాతే స్వాయంభువ, మొదలైన మనువును సృష్టించాడని చెప్పాడు. 11వ అధ్యాయంలో హనుమ జన్మకు ముందున్న పరిస్థితుల వివరణ ఉంది. హనుమలో వాయు, ఇంద్ర, బ్రహ్మ వామన లక్షణాలు గుణాలున్నాయన్నాడు–"పితురివ బల వేగయో రముష్య స్థితి రామరాధిపతే రివారు తేజః –కమల భావ ఇవోద్యసః సమాధౌ కపట బటోరివ కామ రూపతా". హనుమ యొక్క విశ్వాస ధైర్యాలు, అనుమానాలను గొప్పగా వర్ణించాడు. హనుమ మహత్కార్యాలన్నీ వైభవోపేతంగా మిగిలిన అధ్యాయాలలో సంపూర్ణంగా వివరించాడు మల్లినాథుడు. ఏతా వాతా తేలిందేమిటి అంటే ఇది పేరుకి రఘువీర చరితమే కానీ అసలు "హనుమ వీర చరితమా?" అన్నట్లు రాశాడనిపిస్తుంది. హనుమ శక్తియుక్తులు బలపరాక్రమాలు రామునిపై గల అత్యున్నత భక్తి విశ్వాసాలు చాలా గొప్పగా సూరి వర్ణించాడు. మిగిలిన కావ్యాలలో ఉన్నట్లు వ్యర్థమైన వర్ణనలేమీ చేయలేదు. చక్కని కావ్య మర్యాదను సంయమనాన్ని పాటించి మల్లినాథ సూరి తన కవితాప్రతిభా సర్వస్వంగా రఘువీర చరిత మహాకావ్యాన్ని తీర్చిదిద్ది సెహబాష్ అనిపించుకున్నాడు.

## మల్లినాథుని శైలి, ఊహాశక్తి

మల్లినాథుని శైలి ఊహాశక్తి ఎప్పుడూ ఆడంబరానికి గురికాలేదు. కాళిదాస మహాకవిలాగా భారంకాని దీర్ఘంకాని సంయుక్త పదాలనే వాడాడు కనుక మల్లినాథునిది వైదర్భి శైలి. సరళంగా సూటిగా ఉంటుంది. వాడిన అలంకారాలు తేలికైవై సులభగ్రాహ్యమైనవి కూడా. క్లాసికల్ యుగానికి కొద్దీ దూరంగా మల్లినాథుడున్నాడు కనుక ఈ కావ్యంలో కృత్రిమతా, పదాడంబరాలు లేవు. మల్లినాథుడికి ఆదర్శం కాళిదాస మహాకవి. రాముని సీతా విరహవేదన రఘువంశంలో ఇందుమతీ విరహ వేదన పొందిన అజుని విరహ వేదనలా ఉంటుంది. సీత పాద భూషణాలు చూసి దుః ఖించటం విక్రమోర్వశీయంలో 5వ అంకాన్ని గుర్తుకు తెస్తుంది.

కాళిదాసు మానవ భావాలను సహజ విషయాలుగా భావించి చెప్పాడు. ప్రకృతికి, మానవ ప్రకృతికి ఉన్న భావోద్రేక సంబంధాన్ని తరచి వివరించాడు. మల్లినాథుడు ప్రకృతిని మానవ భాషలో వర్ణించాడు. పంపానదిని సుందర కన్యగా అభివర్ణించాడు. మాల్యవంతుడు స్వర్గానికి తొందరపడి వెళ్లకుండా పంప అడ్డు పడిందన్నారు. ఈ పట్టణం పంపా తీరాన పదభాగంలో ఉంది. అందుకని పర్వత పదాలను తాకి వేగం తగ్గించుకొన్నదని భావం. పాద శ్లేషనుపయోగించి, పంపా నాయకి పాత్రకు ఔచిత్యం

ఘటించాడు. నదిపై మంచు ఆమె కనుబొమల అల్లికలా ఉందట. నదిలోని తామర పుష్పాలు ఆమె హస్తాలు, కాళ్ళు ముఖం, కళ్ళు. సుడులు ఆమె బొడ్డుపై వళులు చక్రవాక ద్వయం ఆమె చనుకట్టు సౌందర్యం– "ఉద్యతస్య దివం ప్రాప్తం నిరోద్రుమివ సదు గతిం –మహీ భూతొ మాల్యవతః పాదాశ్లేషం వితంవా తీం – వీచీ భి ర్భ్రూ లతాం పా ద్యేః పాణిపాద ముఖ క్షేణం –ఆవర్త నైనాభి విన్యాసం స్థనాశ్రయం".

లతలు చెట్లను పెనవేసుకొన్నప్పుడు రాముడు మరింత వియోగ బాధపడ్డాడు. ఇక్కడే రామలక్ష్మణుల సుదృఢ దేహ సౌష్ఠవ సౌందర్యాలను తనివితీరా వర్ణించాడు. సాధారణంగా కావ్యనిర్మాతలు అనేక రసాలను కావ్యంలో పోషిస్తారు. ఆలంకారికుల సిద్ధాంతం ప్రకారం ఒకటే. రసం శృంగార రసం అంగిరసంగా, మిగిలినవి అంగ రసంగా ఉండాలి. ఈ కావ్యంలో చాలా దృశ్యాలు యుద్ధ దృశ్యాలే. కనుక వీరరసమే ఇక్కడ ప్రధానం. మిగిలిన రసాలు సందర్భానుసారం పోషించబడ్డాయి. యుద్ధ భూమిలో పీనుగు కుప్పలు భయానకంగా భీభత్స రస ప్రధానంగా వర్ణించబడ్డాయి. రాక్షసులతో యుద్ధాలు భయానక రసాన్ని పోషించాయి.

రావణ వద్ద తర్వాత అందరు పుష్పక విమానంలో తిరిగి వస్తున్నప్పుడు దారిలో కనిపించిన వాటినన్నిటిని మల్లినాథుడు ఒకే అధ్యాయంలో వర్ణించి ఔచిత్యం పాటించాడు. రాక్షస గణాలు, గరుడ వేగ గమనం, హనుమ ప్రత్యంగ వర్ణనలలో స్వభావోక్తి అలంకారమే ఉపయోగించాడు. వర్ణనీయ వస్తువుకు తగిన పదాలను ఎన్నుకొని సంపుష్టి సంతృప్తి కలిగించాడు. తరువాత కవులలో ఉన్న అతిశయోక్తి పదాడంబరం మల్లినాథునిలో లేదు. కావ్యమంతా అతి నిదానంగా మెత్తగా, అవసరమైన చోట్ల విగర్, పొగరులతో సాగుతుంది. కాళిదాసాదుల లాగ మల్లినాథుడు మంచి సుభాషితాలను ప్రతి వస్తూపమా లేక అర్థాంతరన్యాసాలతో అందంగా కావ్యంలో చెప్పాడు– 1) పరిమా చేతు కరణేషు నాతి కాంక్ష్యా 2) అను వృత్త గురూణాం హి లోక లోక ద్వయ ఫలప్రదా 3) అల్పేనాని నిమిత్తేన సౌభ్రాత్రం క్రియతే నృణాం –పునస్త ప్రతి సంధానం మహాతాపి న లభ్యతే 4) నహి కృత్యవతామ్ చేతః ప్రాయహ్ కారమంటారాక్షమం"

## మల్లినాథుని గ్రంథ విమర్శనా సరళి

ప్రాచీన సంస్కృత గ్రంథాలు దేశంలో విభిన్న ప్రాంతాలలో ఉన్నవారు రచించారు. అందుకని వాటిలో అనేక రకాల పాఠాలు ఉన్నట్లు కనిపిస్తుంది. వ్రాయసగాని అశక్తత, లేక అక్షరాలను అర్థం చేసుకోలేకపోవటం కారణాలు కావచ్చు. మరోసారి అనుకున్న భావం ఆపదం తెలియజేయలేక పోయిందని రాసేవాడు. మరో పదాన్ని దాని బదులు చేర్చి ఉండచ్చు. మన క్లాసికల్ సాహిత్యం ప్రతిదానికీ అనేక పాఠాలు కనిపిస్తాయి.

వేదానికి ఒక్కదానికి మాత్రమే ఈ అనేక పాఠాలు కనిపించవు. అది ఎక్కడైనా ఒకే రకమైన పాఠంగా దర్శనమిస్తుంది. కనుక సాహిత్య గ్రంథాలలో పాఠక భేదాలు కనిపిస్తాయి. దీనికి కారణాలు- 1) ఒకే రకమైన అక్షరాలు , అక్షర సముదాయాలు 2) పదాలను తప్పుగా విడగొట్టటం లేక కలపటం 3) అక్షరాల మార్పిడి 4) ఉచ్చారణలో దోషాలు 5) కొత్తపదాలను అర్థం తెలీకుండా కూర్చటం 6) పంక్తుల మధ్య రాసింది కప్పి వేయబడటం. ఇవి కాక "కార్తె" మరికొన్ని కారణాలు చెప్పాడు. మరికొందరు మరిన్ని కారణాలు కనుగొన్నారు. వ్యాఖ్యాత తాను దేనిపై వ్యాఖ్యానం రాయబోతున్నాడో దాని సరైన పాఠాన్ని ఎన్నుకుంటాడు. పాఠక భేదాలుంటే పదం అర్థం భావం కూడా మారిపోతాయి. దీనివలన వ్యాఖ్యాతల మధ్య అభిప్రాయం భేదాలేర్పడతాయి. తమకు నచ్చినదాన్ని తీసుకొని మిగిలిన వాటిని ప్రక్కకు పెట్టటమే, లేక లెక్క చేయకపోవటంతో జరుగుతుంది. ఇవన్నీ గమనించిన మల్లినాథుడు పాఠక భేదాలన్నీ తెలుసుకొని, చర్చించి మంచి చెడు తేల్చి వాటిలో గుణగ్రాహకమైన వాటిని స్వీకరించాడు. సరైన పాఠాన్ని గ్రహించటానికి మల్లినాథుడు మూడు పద్ధతులు పాటించాడు- 1) ఒక్కోసారి వాటిని గూర్చి ఊరికే చెప్పటం 2) మరోసారి వాటిని క్షుణ్ణంగా చర్చించి నిగ్గు తేల్చటం 3) తనకు నచ్చిన పాఠాన్ని గ్రహించి మిగిలిన వాటిని, వాటిపై వ్యాఖ్యానం రాసిన వారినీ తిరస్కరించటం- రఘు వంశంలో 1-19లో మల్లినాథుడు "శాస్త్రేష్వ కుణి రతా వృద్ధిః"ను ఇచ్చి వ్యాపృత పాఠం అన్నాడు. రఘు వంశం -5-23లో "ప్రత్యగ్రహీత్సంగ గర మగ్రజ న్మా" అనే దానికి "తాంగిరం ఇతి కేచిత్ పఠన్తి" అని వ్యాఖ్యానించాడు.

మరికొన్ని చోట్ల మల్లినాథుడు కారణాలు ముఖ్యంగా వ్యాకరణ విషయంలో తెలియజేసేవాడు- కుమార సంభవంలో 5-13లో సూరి "ద్వయీ" అనే మాటను తిరస్కరించి "ద్వయే"ను సమర్థించాడు. పాణిని ప్రకారం ద్వయీ అనేది ద్వయ మొదలైన వాటి స్త్రీలింగం అని దాని అర్థం- "ద్వై అవయవై యస్యాః సా" అని అంటే రెండు అవయవాలున్నదని భావం అని ఇది సందర్భానికి తగిన మాట కాదని చెప్పాడు.

కుమార సంభవంలో "శుభ్రు" పదాన్ని గురించి "విమానానా శుభృకృతః పితుగృహే"లో శుభ్రుపద ప్రయోగంలో అవమానం ఏమీ లేదు "అందమైన కనురెప్పలు గల పితృగృహంలో ఉన్న ఓ పార్వతీ" అనటంలో తప్పేమీ లేదని సమర్థించాడు. కొందరు వ్యాఖ్యాతలు శుభ్రు అనేది వ్యాకరణ విరుద్ధ శబ్దం అన్నారు. మరొక పాఠాన్ని తీసుకొని వారి వాదాన్ని సమర్థించుకున్నారు. మల్లినాథుడు వారి వాదాలను నిర్ద్వంద్వముగా తిరస్కరించి శుభ్రునే సమర్థించాడు. మేఘ దూతంలో కాళిదాసు "సగంధ" పదం వాడితే లక్ష్మీ నివాసుడు, మహిమాగని మొదలైన వ్యాఖ్యాతలు "సగర్వ" అన్న పాఠక భేదాన్ని సమర్థించారు. ఆపదం పై మల్లినాథుడు విభేదించలేదు. కారణం రెండూ ఆ

సందర్భంలో సమాన అర్థాన్నే ప్రతిపాదిస్తున్నాయన్నాడు. దీనికి "విశ్వ కోశం" నుంచి ఉదాహరణ చూపించాడు- "గంధో గంధక ఆమోదే లేశే సంబంధ గర్వయోః". శాకుంతలంలో కూడా కాళిదాసు "సగంధ" శబ్దమే వాడాడు.

మరికొన్ని చోట్ల ఇతర వ్యాఖ్యాతలు ఉదహరించిన పాఠక భేదాలను తిరస్కరిస్తూ కారణాలు చక్కగా స్పష్టపరచాడు మల్లినాథుడు. అలాకామ్ పదాన్ని దక్షిణావర్త నాథుడు ఒప్పుకున్నాడు. ఉత్తర మేఘంలో "ఆలకే బాల కుందాను విధ్వం"పై మల్లినాథుడు వ్యాఖ్యానిస్తూ- "అలక మితి ప్రధమాంత పాఠే సప్తమీ ప్రక్రమ భాంగః స్యాత్ -నాధ స్తు నియత పుంలింగతా హానిశ్చేతి దోషాన్తరా మహతా దసత్ -స్వాభావ వక్రణ్య లకాని పారిత మురః-కృత్సనీ ధరహః ఖండితః ఇత్యాదిషు ప్రయోగేషు నపుంసక లింగ గతాదర్శనాత్"

మరొకచోట "మహాభాగా" పదాన్ని మల్లినాథుడు సంబోధక ప్రధమా విభక్తిగా భావిస్తే, భక్తి హేమాద్రి, చారిత్రిక వర్ధనుల "తాయా"ను తీసుకొని రెండూ నైరూప్య నామవాచకం యొక్క విభాగాలు అన్నాడు- "భక్తిః ప్రతీక్షేషు కులోచితా తే పూర్వాన్ మహాభాగ తాయాతి శేషే"- "పూర్వాన్ మహా భాగవతయా విశేషే".

మేఘ దూతంలోని "కామార్త హి ప్రకృతి కృపణా శ్చేతనా చేతనేషు" వాక్యాన్ని "ప్రణయక ప్రనాహ్మ పాఠంను వ్యాఖ్యాత వాసుదేవ అంగీకరించాడు. ప్రణయ పదం ప్రార్ధన అనే అర్థాన్ని ఇస్తోంది కూడా. దీన్ని విక్రమోర్వశీయంలో కూడా కాళిదాసు వాడాడు. మల్లినాథుడు ప్రకృతి ప్రాణాహుని పాఠాన్ని గ్రహించాడు. ప్రేమికులలో ఉండే జ్ఞాన అజ్ఞాన వివరణలను ఇది సూచిస్తుందని మల్లినాథుని భావన. ఇక్కడ ప్రార్ధన అనే అర్థం సరికాదు అని చెప్పాడు సూరి.

రఘు వంశంలోని "మరుత్సఖస్యేవ బలాహకస్య గతిర్విజ ఘ్నే నహి తత్ప్రతస్య" వాక్యం తప్పనిసరిగా పరిశీలింప దిగింది. వసిష్ఠుని శరీరం శక్తిని ప్రదర్శిస్తోంది. దాన్ని గాలి అడ్డుకోలేకపోతున్నాయి. ఇక్కడ మారుత్సఖ పదాన్ని బహువ్రీహిగా భావిస్తే పదం అందం చల్లారెట్లు పెరుగుతుంది. పాణిని ప్రకారం అది తత్పురుష. మల్లినాథుడు పాణినినే అనుసరించాడు. హేమాద్రి, చరిత్ర వర్ధనులు కూడా ఇదే ఇబ్బంది ఎదుర్కొన్నారు- "మరుతః సఖేతి తత్పురుషో, బహువ్రీహో సమాసాంతా భావత్"

మల్లినాథుడు అనేకచోట్ల అన్య పాఠాలను తిరస్కరించాడు. శిశుపాల వధలో బాహ్లికుని అశ్వాలు రేపిన ధూళి వర్ణన ఉంది. భూమిపై గుర్రం యొక్క కదలికలు ప్రేయసీ ప్రియుల సంధానంలాగా ఊహించాడు కవి. గుర్రం నిస్వాసం దుమ్ముకణాల వెదజల్లుడుగా ఊహించాడు. భూమిపై వెంట్రుకల వ్యాప్తిలా అనిపించింది. ముక్కు పుటాలు ఎగర వేయటం రోమాలు నిక్కబొడుచుకొని మరింత ధూళి లేవటంగా

అనిపించింది- "నాసా విరౌక పవనోల్లసితతంతమీ యో -రోమాంచనామివ జగన్ రజః పృథివ్యాః"

మల్లినాథుని "నాశా విరోక" పాఠం చాలా సవ్యమైనదే అనిపిస్తుంది. మరోపాఠంలో "నాశావీరేకా" ఉంది. దీన్ని అశ్లీలార్థమ్ వచ్చే పదమని సూరి తిరస్కరించాడు. కొన్నిచోట్ల తాను తిరస్కరించిన సందర్భాలలో వ్యాఖ్యాతల పేర్లు చెప్పాడు. కొన్ని సందర్భాలలో మల్లినాథుని పాఠం చాలా భిన్నంగా కనిపిస్తుంది- "దీప తుల్యహః ప్రబంధోజ్యంశబ్ద లక్షణాచ క్షుషామ్ -హస్తామర్ష ఇవాంధానం భవేద్ వ్యాకరణావృతే" "హస్తామర్ష" బదులు మల్లినాథుడు "హస్తాదర్శ"ను ఆమోదించాడు. గుడ్డివారికి చేతిలో అద్దమున్నా నిష్ప్రయోజనమే. అలాగే కావ్యం ఒక దీపం వ్యాకరణం మాత్రమే చూసేవారి దృష్టిలో.

రఘు వంశంలో రాముడు పరశురాముని- "గ్రహాణా శాస్త్రం యది సర్గ ఏషతే" అన్నాడు. అంటే నాతో యుద్ధం చేయాలని నిశ్చయించుకొంటే ఆయుధం ధరించు అని అర్థం. మరొక పాఠంలో "సర్గ"కు బదులు "గర్వ" అని ఉంది. గర్వ అనే పదాన్ని అంగీకరిస్తే రాముడు కావాలనే పరశురాముడిని గర్విష్టి అన్నట్లు భావించటం జరుగుతుంది. ఇక్కడ అలాంటి సందర్భం లేదు. పరశురాముడు తనతో యుద్ధం చేయాలని నిశ్చయించుకొంటే తానూ యుద్ధం చేస్తానన్నాడు రాముడు. కనుక పోరాటా రంభానికి కారణం రాముడు కాదు. ఈ విషయం "సర్గ" అనే పదంలో అంతర్గత భావంగా తెలియబడింది.

భట్ట కావ్యంలో -"సుకృతం ప్రియకారీ త్వం కం రహస్యు ప తిష్ఠసే -పుణ్య కృచ్చా దుకారస్తే కింకర సురతేషు కః"లో కింకర అనే పదం వ్యుత్పత్తి విషయంలో అభిప్రాయం భేదాలున్నాయి. జయమంగళుడు పాణిని సూత్రం ప్రకారం "దివా విభా" టి అనేది చేరుతుంది. ధాతువుకు "అక్" వచ్చి చేరుతుంది అన్నాడు- "కిమ్ యంత ద్ బహుషు క్రణో జ్విధానంఇతి సత్స్త్రీ విషయే ద్రష్టవ్యం". కానీ మల్లినాథుని ప్రకారం "కి మ్యత్తా ద్బహుషు" అనేది సూత్రానికి మినహాయింపు అన్నాడు. కనుక దివా విభాలు కింకరలో చివరి అచ్చును సమర్థిస్తాయి. జయమంగళుడు కింకర శబ్దం తప్ ప్రత్యామ్యాతో అంతమై దాని స్త్రీలింగానికి యోగ్య మవుతుంది. అందుకని అక్ అనేది ఆదేశంగా వస్తుంది" అంటాడు- "యంతు ఆడినైవ ట ప్రత్యయహ్ -అజ్విధానం స్త్రీ మాత్ర విషయం ఇతి జయమంగళాకర వ్యాఖ్యానం తదృ త్తావచ్ ప్రత్యయాంత త్వాభి వ్యకార్యర్థం కింకరాయత్కరీతి ట బంతో దాహరణా దర్శనాథ భ్రాతమి చ్య పేక్షయం".

మల్లినాథునికి శిశుపాల వధకావ్యంలో అనేక అవాస్తవిక శ్లోకాలు కనిపించాయి. ఆ 34 శ్లోకాలకు మల్లినాథుడు వ్యాఖ్య రాయలేదు. వాటికి వల్లభ దేవుని వ్యాఖ్యానమే

పుస్తకంలో చేరింది. ఈ శ్లోకాల వాస్తవికతపై మల్లినాథునికి వల్లభ దేవునికి భేదాభిప్రాయం ఉన్నది. ఈ కావ్యంలో 15వ సర్గలో శిశుపాలుడు శ్రీకృష్ణుని దూషించటం ఉంది. మొదటి 27 శ్లోకాలు శ్రీ కృష్ణుని బాల్య క్రీడలున్నాయి. వీటిని శిశు పాలుడు ఆక్షేపించాడు. మల్లినాథుడు న్యాయబద్ధం కావు అని చెప్పిన వాటికి రెండు రకాల భావాలున్నాయి. మొదటిదాని ప్రకారం కృష్ణునిపై ఆక్షేపణలుగా అనిపిస్తాయి. మరో భావంలో శ్రీ కృష్ణుని నిర్గుణత్వానికి ప్రతీకగా కనిపిస్తాయి. కనుక వాటిలో నిందాస్తుతిలు ఉన్నాయన్నమాట. అంతగొప్పగా పదాల అమరిక వాటిల్లో ఉంది. ఇవి ఎందుకు అవాస్తవికాలో మల్లినాథుడు కారణాలు చెప్పలేదు. శ్రీ కృష్ణుని అలౌకికత్వానికి, ఆయన మహిమకు ఈ ద్వంద్వార్థాలు అలంకారాలు కావని ముఖ్య కథకు శోభించవని మల్లినాథుడు భావించి ఉండవచ్చు అన్నాడు లాల్యే పండితుడు. సందర్భానికి ఇవి తగవు అని భావించి ఉండచ్చు. శ్రీకృష్ణ కీర్తి స్తవానికి ఈ పదాడంబరం మాటల సర్కస్ శోభనివ్వదని "భావం అబాస పాలు (భావాభాస) అవుతుందని
సూరి భావించాడు అంటాడు లాల్యే. నిజంగానే ఈ శ్లోకాల చేర్పు ముఖ్యంగా ద్వంద్వార్థ పదాల ఆడంబరం కావ్యంలోని ముఖ్య ఇతి వృత్తానికి అనునాదంగా ఉండక ఎబ్బెట్టుగా ఉందని, అదీకాక శిశుపాలుడి దూషణలకు అంతరార్థాలు ఉండటం కావ్య మర్యాద కాదని మల్లినాథ మనీష అందుకే అంగీకరించలేదని డా. పి.జి లాల్యే నిర్మొహమాటంగా చెప్పాడు.

దీనితో మల్లినాథుని గ్రంథవిమర్శనా సరళి పూర్తయింది. తర్వాత మల్లినాథుని వ్యాఖ్యాన విధాన పద్ధతి గురించి తెలుసు కొందాం.

## మల్లినాథుని వ్యాఖ్యాన విధానం-

మల్లినాథ సూరిని మహా వ్యాఖ్యాన చక్రవర్తి అని, అద్భుత టీకాకారుడని భావిస్తారు. సంస్కృత సృజన గ్రంథాల వివరణను టీకా అంటారు. ఇది "టిక్" ధాతు జన్యం- "టీకా వా ఆత్మ సోట్ టీకతే ఆటీ కిష్ట -టీకా స్త్రీ -టీక్యతే గ్రంథార్థనాయ"ః -విషమ పద వ్యాఖ్య రూపే గ్రంథ భేదే -వాచస్పత్య కోశా. హేమ చంద్రుడు ఈ ధాతువును గతికి చిహ్నంగా భావించాడు- "టీకా గతో సమయత్యర్థన్ టీకా సుగమానాం విషమాణాం చ నిరంతరం వ్యాఖ్యా యస్మామ్ సా తదా -అభిధాన చింతామణి" టీకా పదానికి పర్యాయ పదాలు చాలా ఉన్నాయి- "నిరుక్తం, భాష్యం, వ్యాఖ్యా, వార్తికం, అవచూర్ణం, వివరణం, టిప్పణి, ఫవికకా. డా. పిఎన్. ద్వివేది ఃకాళిదాస కీ కృతియొమ్ పర మల్లినాథ కీ టీకాయోమ్ కా విమర్శ" ద్వివేది ఈ పాదాలన్నిటికి వివరణలు చెప్పాడు. టీకా పదానికి మూలం బ్రాహ్మణాలలో ఉందని చెప్పి టీకా, భాష్యాలపై కొన్ని

వ్యాఖ్యలను అందజేశాడు. ఈ సందర్భంలో డా. శ్రీమతి పెండార్కర్ పేర్కొన్న టీకాలను పునరుత్పత్తి చేసి తెలిపాడు. ఈ లిస్ట్ పెరిగింది. వీటిలో ఒకదానితో ఒకటి కలిసేవి కూడా ఉన్నాయి– "శృంఖలా టీకా, శాస్త్రీయ టీకా, తులనాత్మక టీకా వ్యవస్థాపిక టీకా, అనుగామినీ టీకా, స్వతంత్ర టీకా, వ్యాపక టీకా, రసగ్రహణాత్మిక టీకా".

మల్లినాథుని వ్యాఖ్యానాలు రెండవ, మూడవ నాలుగవ, ఏడవ, ఎనిమిదవ విభాగాలకు చెందిన లక్షణాలు కలవి. ఇందులో ఎనిమిదవది నిర్వచనానికి దగ్గరలో ఉన్నది. మల్లినాథుడు టీకాను యెంత తక్కువగా వీలయితే అంత తక్కువగా చెప్పాడు. అనేక గ్రంథాలనుండి తన వ్యాఖ్యానాన్ని సమర్థించే వాటిని ఉదాహరిసంచాడు. ఆయన అతి విస్తృత జ్ఞాన్నాన్ని సంగ్రహావలోకనం ఇదివరకే చేశాం. ఇప్పుడు కొన్ని ముఖ్య సిద్ధాంతాలను గురించి మాత్రమే తెలుసుకొందాం. సాధారణంగా ప్రతి వ్యాఖ్యాత పాఠాన్ని సంక్షిప్తం చేసి దానికి న్యాయం చేకూర్చి, అభినందించి, అందులో కవి ప్రయోగించిన పదాలు పదబంధాలు మెచ్చుకొంటాడు. మల్లినాథుడు పెద్దగా కొరుకుడు పడనీ గ్రహణ సాధ్యం కాని పంచ మహాకావ్యాలను వ్యాఖ్యానాలు రాయటానికి ఎంచుకున్నాడు. సూటిగా స్పష్టార్థాలను అనేక పద్ధతులలో తెలిపాడు. ఆయనకున్న అపారజ్ఞానం క్రమపద్ధతిలో వాటిని వ్యాఖ్యానించటానికి బహువిధాలుగా తోడ్పడింది. ఆ క్రమ విధాలేమిటో, అందులోని ప్రత్యేకతలేమిటో, ఆయన ఖచ్చితత్వాన్ని, నుడి సౌందర్యానికి అవి ఎలా దర్పణాలుగా భాసించాయో తెలుసుకొందాం. "పద చ్ఛేదః పదార్థ శ్చ వాక్య యోజనా –ఆక్షేపశ్చ సమాధానం వ్యాఖ్యానం షడ్విధమ్ విదుః –సర్వ తంత్ర సిద్ధాంత లక్షణ సంగ్రహం".

1) పదాలు సంయుక్తంగా కాక ఏకపదాలైతే మల్లినాథుడు మొదటగా దాని పర్యాయ పదాలు చెప్పి, వాటికి ఆధారాలను ఉదహరించాడు. – "తతో రఘురభాష్యాన్ సూర్య ఇవ శరైర్బాణై రాస్త్రైః కిరణోరివ ఃకిరణో సమయు రవాంశు గభస్తి ధృణి దృశ్యయః ఇత్యమరం"

2) సంక్లిష్ట పదాల విషయంలో ముందు ఆ పదాన్ని చెప్పి, తర్వాత వివరణ లేక పర్యాయ పదాలను ఇచ్చాడు– "ప్రతి పక్ష జన్మాన్"ను ప్రతి పక్షా శ్శత్రోః జన్మ యస్యాం భూర్భి ర్యమభూమి రవిషయః నిర్భీక ఇత్యర్థః".

3) సంక్లిష్ట పదాన్ని వ్యాకరణ పద్ధతిలో విడగొట్టి దాని భాగాలను వేరు చేసి వాటి విభక్తి ప్రత్యయాలను ప్రత్యేకంగా తెలిపాడు. అవ్యయీ భావ, నిత్యసమాసాల విషయంలో మినహాయింపు ఇచ్చి వాటిని వేరుగా పరిష్కరించాడు. దీని వలన ఒక ప్రత్యేక సంక్లిష్ట పదం కవి ఎందుకు వేయాల్సి వచ్చిందో వివరించేవాడు. వెంటనే పర్యాయ పదాలు చెప్పేవాడు. నైషధంలో– "భాఖండశ కరీరతాం సూర్య కులాంకురత్వం ఉజ్జ్వల వేణ్య కూరత్వం చ (దధత్ అతి తేజశ్వీ) ద్వౌ వంశో కూలమకర కర్తీ వంశాంకురే కరీ రాజ్బీ

ఇతి చామరేః".

న్యాయ నిర్ణయంలో మల్లినాథుని ప్రతిభ అద్వితీయం, జడ్జిమెంట్ చాలా క్లుప్తంగా, అర్ధవంతమైన వాక్యాలలో ఉంటుంది. ఈ విధాననైపుణ్యం అన్ని గ్రంథాల వ్యాఖలలోనూ అలాగే ఉండేట్లు జాగ్రత్తపడ్డాడు సూరి. సూరి నిర్ణయం రూప లావణ్య శోభితం (గ్రేస్). సాధారణ సంస్కృత వ్యాఖ్యాతల శిల్పం ఇదే. వ్యాఖ్యానాలతో టీకా, భాష్యం లేక వార్తికాలు కూడా తాత్విక గ్రంథాల విషయంలోనూ అలాగే ఉంటుంది. భాష్యాలలో చాలా విస్తృత విశ్లేషణ భాష్యకారులు లేక ఆచార్యులు సూత్రాన్ని స్ప్రింగ్ బోర్డు లాగా తీసుకొని లోతైన ఊహా గానాలతో విహరిస్తారు. కావ్య, నాటక, స్తోత్ర మొదలైన వాటి విషయంలో వాళ్ళు ముఖ్యంగా వాటి నిర్మాణం, ఉపయోగించిన పదజాలంపై దృష్టి పెడతారు. మల్లినాథుని వంటి వ్యాఖ్యాతలు నిర్మాణ విశ్లేషణపై దృష్టి ఎక్కువగా సారించారు. ఈ నిర్మాణం నిఘంటు, వ్యాకరణ గ్రంథాలు, శబ్ద వ్యుత్పత్తి శాస్త్రాల ఆధారంగా ఉన్నాయో లేదో చూస్తారు. ఇదంతా బాహ్య లేక క్రమబద్ధ విధానం (ఫార్మల్).

గ్రంథం యొక్క ప్రాముఖ్యం లేక అందులోని ముఖ్య లక్షణాలను కూడా పాఠకుల అవగాహన కోసం తెలియజేయాలి. దీనికోసం మూల్యాంకణం లేక విశ్లేషణ అవసరం. దీని వలన విషయంపై పాఠకునికి ఒక కీలక అభిప్రాయానికి రావటానికి వీలౌతుంది. ఇదే విశ్లేషణాత్మక వ్యాఖ్యానం. వ్యాఖ్యాతలు ముందుగా శ్లోకానికి ప్రోజ్ ఆర్డర్ రాసి, ఒకటి రెండు వాక్యాలలో విశ్లేషిస్తారు. ఇది అభినందించడానికి సాధనమవుతుంది. ఇప్పుడు చెప్పినదానికి మల్లినాథుని వ్యాఖ్యలను చూస్తే అర్ధమవుతుంది.

కుమార సంభవంలో కాళిదాస మహాకవి శివుని దృష్టి పార్వతిపై పడింది అని చెప్పే– "త్రిభిరపి లోచనైః సాభి లాషామద్రాక్షీ దిత్యర్ధః"–ఏ తేవ భగవానో రతి భావోదయా ఉక్తః్మ.లో కిందిపెదవి బింబ అంటే దొండ పండులా ఉంది అన్నాడు. దృష్టి పడటం అనేది ప్రతీకాత్మక వర్ణన (సింబాలిక్ డిస్క్రిప్షన్). అందులోనే శివుడు బ్రహ్మచారి వేషంలో పార్వతిని తన శరీరాన్ని ఒకసారి చూసుకోమని చెబుతూ "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం" అంటాడు. దీన్ని మల్లినాథుడు చాలా ఉదాత్తంగా సమర్ధించాడు– "సతి దేహే ధర్మార్ధ కామ మోక్ష లక్షణాశ్చతు ర్వర్గః సాధ్యంతే –అత ఏవ సతతమాత్మా నమేవ గోపాయీత ఇతి శ్రుతేః –అయిథా బలమారంభో నిదానం క్షయ సమ్మాదం –ఇతి భావః అని వివరించాడు సూరి. దిలీప మహారాజును వర్ణిస్తూ కాళిదాస కవి అర్ధ కామాలు దిలీపునికి ధర్మం వంటివే అన్నాడు– "అప్యర్ధ కామో తస్యాస్తమ్ ధర్మ ఏవ మనీషీణాం" భౌతిక సుఖాల అనుభవం కూడా దిలీపునికి ధర్మకార్యమే అనిపించిందని భావం. నందార్గికర్ అనే వ్యాఖ్యాత పండితుని వాక్యాలను యధాతథంగా ఉదహరించారు. –దిలీపుని దృష్టిలో ధర్మార్ధ కామాలలో రెండిటిని పొందటం మానవ ధర్మం. తాను ప్రభువును కనుక

వివాహితుడు కనుక, మూడవదైన ధర్మాన్ని పొందటానికి మొదటి రెండు కారణ భూతాలౌతాయని, మంచి పరిపాలన, సక్రమ న్యాయనిర్వహణ వలన ఆ ఫలితం పొందుతానని అర్ధం. ఇక్కడ మల్లినాథుని వ్యాఖ్య స్వీయ వ్యాఖ్యానమే. దిలీపుని ఉత్కృష్ట సమర్ధతను 1) ఐశ్వర్యం -పరి పాలన-ప్రజాక్షేమం, -ధర్మం 2) సౌఖ్యం -వివాహం -సంతానం -ధర్మంగా విశ్లేషించవచ్చు. ఈ మూడింటిలో ధర్మమే ఉత్కృష్టమైనది. మిగిలినవి దానికి ఉపకరణాలు లేక సాధనాలు- "అర్ధ కామ సాధన ర్యో దండవివాహ యోర్లోక స్థాపన ప్రజోత్పాదన రూప-ధర్మార్ధత్వేనా నుష్ట నాదర్ద కామావపి ధర్మ శ్రేష్ఠ తా మపాదయాన్ స రాజా -ధర్మోత్తరో భూదిత్యర్ధః".

కాళిదాసు పార్వతి తపస్సును 5వ సర్గలో వర్ణిస్తూ, తొలకరి చినుకులు పార్వతిపై పడి వరుసగా ఎలా కిందికి జారాయో తెలియజేసే శ్లోకంలో మొదటి నీటి బిందువులు ఆమె కనుబొమ్మల వెంట్రుకల పైనా, తర్వాత కింది పెదవిపైన, పిమ్మట పయోధరాలపైనా, చివరికి నాభిపైనా జారిపడినట్లు చెప్పాడు. దీనిని వ్యాఖ్యానిస్తూ మల్లినాథుడు ప్రతి సందర్భ వర్ణనలో సాధికారతను వివరించి చెప్పాడు. శ్లోకం- "ప్రదమే ఉద బిన్దవః ః-" ప్రధమ అనే పదం అరుదుకు చిహ్నం తరువాతి పదంలోని బహువచనం మరీ అసాధారణమైనది. క్షణం పక్షమసు స్థితాః"లో ఆమె కనుబొమల వెంట్రుకలు ఎంత దట్టంగా ఉన్నాయో చెబుతుంది. అవి వాటికి అంటుకుపోవటాన్ని సూచిస్తుంది. తాడితా ధరా- ఆమె కింది పెదవి మెత్తదనాన్ని సూచించి నీటి బిందువులు చీలి స్థనాలపై పడటం అంటే వారి బలిష్ఠతకు గుర్తు. తర్వాత అవి తొట్రుపడి శరీరంపై చేరాయి అనటంలో వళుల అసమాన స్థితికి సంకేతం. నాభిం ప్రపేదిరే -లో అక్కడ నీటి బిందువులు బలంగా అడ్డకోబడ్డాయని, చివరికి నాభికి చేరి మరింక కిందికి జారలేదని చెప్పటంతో ఆమె నాభి ఎంతో లోతైనది అంతరార్ధం.

కొన్నిచోట్ల మల్లినాథుని వ్యాఖ్యానం ఇతరుల వ్యాఖ్యానం కంటే చాలా స్పష్టంగా సంతృప్తికరంగా కనిపిస్తుంది. రఘువంశంలో చంద్రుని వర్ణించే శ్లోకం- "నిద్రా వశేన భవతాప్య నావేక్షమాణా -పర్యుస్త కత్వమబలం నిశి ఖణ్డితేన -లక్ష్మీర్వినోద యతి యేన దిగంత లంబీ -సోపి త్వదానన రుచిం విజహాతి చంద్రహ"పై నన్దర్గికర్ వ్యాఖ్య రాస్తూ లక్ష్మి అజుని భార్యగా వర్ణించబడింది. అజుడు నిద్ర సుఖంలో ఉండి లక్ష్మిని అలక్ష్యం చేశాడు. అందుకని ఆమె అతన్ని వదిలి వెళ్లాలనుకొంటే చంద్రబింబం లాంటి అతని ముఖ సౌందర్యం కదలనీయ లేదు. అప్పుడే వైతాళికులు అజుని మేల్కొలుపులతో నిద్ర లేపుతుంటే ఆమెకు ఆనంద సంతోషాలు కలిగాయి అని రాశాడని లాల్యే పండితుడు పేర్కొన్నాడు.

మల్లినాథునికున్న సంస్కృత భాషా, సాహిత్య పాండిత్యం అద్వితీయం, అనన్య

సామాన్యం, అనితర సాధ్యం. తన వ్యాఖ్యానాలను అనేక ఉల్లేఖనాల (కొటేషన్స్)తో సుసంపన్నం చేశాడు. ఆయన వ్యాఖ్యానాలు అనేక సంస్కృత పుష్ప నవ సుగంధాలను ప్రవిస్తాయి. దండి, క్షీరస్వామి, దక్ష, జయమంగళాకార, ధన్వంతరి, నిరుక్తకార, న్యాసాకార, భట్టామల్ల, భరత, భాష్యకార, భోజ, యాజ్ఞవల్క్య, వాగ్భట, వామన, వార్తికార, సబర, సాకటాయన, శ్రీధర, సుబోధి, నికార, హేమ చంద్ర, మొదలైన అఖండ ప్రజ్ఞా వంతుల ప్రసిద్ధ రచనలనుండి ఉదాహరణలు ఇచ్చి, ప్రముఖ సంస్కృత సాహిత్య సరస్వతీ స్వరూపులైన కేశవ, కయ్యాట, దండి, వాగ్భట, భట్ట మల్ల, భరత,యాజ్ఞ్యవల్క్య, వల్లభ, సంబర, హేమ చంద్రుల సారస్వతం నుండి అవసరమైన చోట్ల ఉల్లేఖనాలు జోడించి తన వ్యాఖ్యానాలు నిండుదనం పరిపుష్టి సాధికారత కలిపించాడు సూరి.

మల్లినాథుని ప్రవాహ శైలి ఆయన విశ్లేషణలో కూడా దర్శనమిస్తుంది. పదాలు, వాటి దిగుమతి, చాలాచోట్ల పునరా వృత్తమౌతాయి. ఆయన చేసే పునరావృత్తికి ఒక అర్థం పరమార్ధం ఉంటాయి. సరదాగా చేయడు. వాటికి పరస్పరాశ్రయాలు (కారిలేటివ్స్) లేక సమానార్ధకాలు ఉంటాయి. కనుక ఇవి భావాన్ని వ్యాప్తి చెందించటానికి బాగా ఉపయోగపడతాయి. ఒక భావం లేక వ్యక్తీకరణపై వెలుగు ప్రసరింపజేస్తాయి. సమానార్ధక పదాలను పునరుక్తి మాత్రమే చేశాడు.

బ్రూక్స్ అండ్ వారెన్‌లు ఈ సమానార్ధకాలను బాగా "ఫండమెంటల్స్ ఆఫ్ గుడ్ రైటింగ్"లో సమర్ధించారు. ఛందస్సులో వ్యాకరణ నిర్మాణ సర్దుబాటు అతి సరళ పదవిన్యాసంలో సమాంతర పదాలు అర్ధాలకంటే మరింత బలీయమై నిర్మాణానికి ఖచ్చిత అవసరాలౌతాయి-. ఇవి కవితలలో అవసరం అయినా, వ్యాఖ్యా సాహిత్యంలో కూడా అవి చోటు పొంది రాణించాయి. మరింత శక్తి వంతంగా భావాన్ని ఇవి తెలియజేస్తాయి. మల్లినాథుని వ్యాఖ్యానాలతో సమాంతర పదాలు లేక మార్పులు మూలానికే గొప్ప వన్నె తెచ్చాయి. మోర్గాన్ "రైటింగ్ అండ్ రివైసింగ్" గ్రంథంలో "Modifiers are words that limit the meaning of other words. .Adjectives modify nouns or pronouns"అన్నాడు. మల్లినాథుడు ఈ మార్పులు చేశాక తన మార్పులకు నిఘంటుకారుల నుండి ఉల్లేఖనాలు ఇచ్చి సమర్ధించుకొన్నాడు. ఆయన వ్యాఖ్యానాలతో ఇవి గొప్ప నిధులు, కొన్ని ఉదాహరణలు -"శిశుపాల వధలో- తస్య రావణస్య నర్మ సచివ్యం - క్రీడా సంబంధ కారిత్వే సచేష్ట త్వం-లీలా క్రీడా చ నర్మ చ ఇత్యమరః"

"తంత్ర వాపౌ స్వపర రాష్ట్ర చింతనం -అన్యత్ర తంత్రవాపం శాస్త్రోపధ ప్రయోగం చ వా యస్తేన తంత్ర వాపా దివా -తంత్రం స్వరాష్ట్ర చింతయామావాపః పర చింతనే -శాస్త్రో పధామ్ త ముఖ్యేషు మంత్రం ఇతి వైజయంతీ"

తంత్రం అంటే తన దేశం లేక ఇతర దేశాల వ్యవహారాలపై ఆలోచన చేయటం.

శాస్త్రాలను లేక మందును ప్రయోగించటం అనే అర్థమూ ఉంది. విశ్వ జనీన "మాటను సమర్థించటానికి మల్లినాథుడు పాణిని సూత్రాలను ఉదహరించారు. ఆధికృతా పదాన్నీ చక్కగా వివరించాడు. మహాకావ్య నిర్మాతలలో కాళిదాస మహాకవి కవిత్వమే సరళ సుందరం. భారవి మాఘులు అందు బాటులో లేని కఠిన పదప్రయోగకర్తలు. మల్లినాథుడు వీటి విషయంలోనూ ఏమీ తక్కువ చేయలేదు. వాటి సరైన అర్థాలను వెతికి మరీ తెలియజెసి న్యాయం చేశాడు. దీనికి మల్లినాథుని విపుల నిఘంటు పరిచయం తోడ్పడింది. వీటికి సమానార్థక పదాలు సులభంగా భావాన్ని తెలియజేయగలవు. వీటి వ్యాకరణ నిర్మాణాన్ని పాణిని సూత్రాల నాధారంగా సూరి సాధించి తెలియజేశాడు.
చామరం ను వివరిస్తూ – "జవాత్ ప్రకీర్ణో రిమిత ప్రకీర్ణకైహ్ –ప్రకీర్ణకి త్సామరైః" (శిశుపాల వధ)
కూబర పదానికి అమరం నుంచి ఉదాహరణ ఇచ్చాడు – "పాదైః పురః కూబరీణాం విదారితాః –కూబరీణాం స్థనం కూబరుస్తు యుగంధర ఇత్యమరః",
"గోమతల్లి కా" అనే విచిత్ర పదానికి – "ప్రశస్త గామ్ గోమాతల్లికామ్, ప్రశస్తమైన ఆవును గోమతల్లి అంటారు.– "భద్రా గోగోర్మతల్లికా –ఇత్యమరః అని చెప్పాడు.
బల్లికి "క్షుద్ర" అంటారు. దీన్ని సమర్థిస్తూ సూరి– "క్షుద్రాభి రక్షుద్ర తరాభి రాకులం అనే శిశుపాల వధలోని దానికి –క్షుద్రా వ్యండగా నటీ వేశ్యా, సరఘ, కంటకారికా, – ఇత్యమరః
కిరాతార్జునీయంలోని అర్థం సాధిస్తూ– "వసవన్నవాధి శివేపి దేశే"– "న తితిక్షా సమమస్తి సాధనం –తితిక్షా సమం క్షమా తుల్యం నాస్తి –క్షాన్ తిః క్షమా తితిక్షాచ ఇత్యమరః"
పాణిని సూత్రాలతో– "తి జ్ నిశానే ఇతి ధా తోః గుప్తి జిక దభ్యఃసన్ ఇతి క్షమార్థే సన్ ప్రత్యయః"

## మల్లినాథుడు ప్రయోగించిన న్యాయ సూత్రాలు

సంస్కృతంలో న్యాయ సూత్రాలకు గొప్ప ప్రాభవం విలువ ఉన్నాయి. సామాన్య సంఘటనలలోని అనుభవాలు వాటిలో కనిపిస్తాయి. ముఖ్య సిద్ధాంతాలు సంఘటనలను తెలియజేయటం వలన వాటి ప్రభావం చాలా ప్రయోజన కరంగా ఉంటుంది. తన వ్యాఖ్యానాలతో మల్లినాథుడు అలాంటి సిద్ధాంతాలను చాలా ఉపయోగించాడు. "తరల" వ్యాఖ్యానంలో 10 సిద్ధాంతాలు మాత్రమే చెప్పాడు. ఇందులోకొన్ని ఆచూకీ (రిఫరెన్స్) కోసం తెలుసుకొందాం. వీటి సహాయంతో మల్లినాథుడు తనదైన ప్రత్యేక చర్చను చాలా అర్థవంతం చేశాడు.

1) నిమిత్తాన్తరం నైమిత్తికంః అంటే ఫలితంలేక ప్రభావం మరొక కారణం–

2) ధర్మ కల్పనతో వరం ధర్మ కల్ప నేతి -న్యాయాభిదాయా ఏవ - తాత్పర్యాంతర కల్పనం వరఇత్యభిప్రాయః అంటే- గుణం లేక లక్షణాన్ని ఊహించటం ఒక విషయాన్నీ ఊహించటానికి ప్రాధాన్యమౌతుంది. దీన్ని అనుసరించి ఉచ్చారణ అర్ధాన్ని ఊహించవచ్చు. 3) తదపి వ్యాఖ్యానతో విశేష ప్రతిపత్తి రీతి న్యాయేన-అంటే- ఇది కూడా సిద్ధాంతం ప్రకారమే ఉంది- అందులోని ముఖ్య లక్షణాలు వివరణతోనే తెలుసుకోవచ్చు 4) జతుకాషు న్యాయః -లక్కకు చెక్క కు ఉన్న విడదీయ లేని సంబంధం లాంటిది 5) అదగ్ధ దహన న్యాయ-బాగా మండుతున్నది -అంతకుముందు మండనిది 6) బ్రాహ్మణాశ్రమణ న్యాయం-సన్యాసిని కూడా పూర్వాశ్రమంలో బ్రాహ్మణుడే అంటారు. 7)దండ పూప న్యాయం -ఎలుక పిల్ల కర్రను తిన్నది అన్నట్లు -అది దానిపై ఉన్న రొట్టెను కూడా తిన్నట్లు చెప్పటం 8) కాకతాళీయం న్యాయం -కాకి తాటిపండుపై ఎక్కితే రాలి పోయినట్లు 9) తిల త0డుల న్యాయం - బియ్యం నువ్వులు కలిస్తే వాటిని తేలికగా వేరు చేసినట్లు 10) ఖలే కపోతన్యాయః-నూర్పిడి ధాన్యం నుంచి పావురాలు ఒకే సారి ఎగిరినట్లు 11) పాన కరస న్యాయం- పానకంలోని వివిధ పదార్ధాల రుచి తెలియక వాటి మొత్తం రుచి తెలిసినట్లు.

ఒక్కోసారి మల్లినాథుడు రెండు శ్లోకాల మధ్య ఉన్న సంబంధాన్ని తర్వాత ఉన్న శ్లోకంలోని పాదాలను ముందుపెట్టి తెలియజేస్తాడు. ఈ విధానం వలన సంబంధ విషయం చాలా స్పష్టమౌతుంది. దీన్ని కవి చెప్పి ఉండడు. దీన్ని తంత్ర యుక్తిలో "వూహ్యం" అన్నారు. అంటే మినహాయింపు లేక ఊహ అని అర్ధం- "ఊహం నామ యది నిషిద్ధం గ్రంధే ప్రజాయా తర్క త్వేనోపదిశ్యతే-చరక సంహితా". ఈ టెక్నిక్‌ను శాస్త్ర విషయం చర్చలో బాగా ఉపయోగించాడు. ఇది మల్లినాథ వ్యాఖ్యానాలతో మహా ప్రాచుర్యం పొందింది. శ్లోకాలమధ్య ఉన్న సహజ సంబంధంను వ్యాఖ్యాత చక్కగా తెలియజేస్తాడు. ఇలా చెప్పటంలో వ్యాఖ్యాత యొక్క విశ్లేషణాత్మక ప్రతిభ వ్యక్తమౌతోంది. దీనితో గ్రంథం యొక్క ఏకత్వానికి ప్రత్యేక సన్నివేశానికి సరైన సంబంధం లభిస్తుంది. సంబంధం యెంత బలీయమైతే శ్లోకం అంత అందమై రాణిస్తుంది.

ముక్తక కవుల మాదిరిగా కాకుండా మహా కావ్య కవులు గ్రంథంలోని విషయ ఐక్యతకు మిక్కిలి ప్రాధాన్యమిస్తారు. వారి మనసులోని అభిప్రాయాలను మల్లినాథుని వంటి మహా వ్యాఖ్యాన కర్తలు గ్రహించి లోకానికి తెలియజేస్తారు. ఇది బాగా అర్ధమవటానికి కొన్ని ఉదాహరణలు చూద్దాం -

కిరాతార్జునీయంలో శత్రువులతో వ్యవహరించాల్సిన ముఖ్య విధానం గురించి చర్చ ఉంది. అప్పుడు ఒక ప్రశ్న ఉత్పన్నమైంది. యుద్ధరీతి ప్రాముఖ్యత సాధికారత ఏమిటి? మనువు కూడా శత్రువులతో యుద్ధాన్ని నివారించుకోవటం మంచిదన్నాడు.

తర్వాత శ్లోకంలో యుద్ధరీతి లేక వీరత్వం గురించి కవి చెప్పాడు. కనుక ఈ సందర్భంలో ఈ రెండు శ్లోకాలను కలిపి అర్థం చెప్పాలి. మొదటి దానిలో ప్రశ్న, రెండవదానిలో సమాధానం ఉందన్నమాట. ఈ సంబంధాన్ని మల్లినాథుడు ప్రశ్నను ముందుపెట్టి సమాధానం తర్వాత చెప్పాడు– "నను సామ్నేవ సిద్ధౌకిమ్ క్షత్రేణ యథాః మనుః – సామ్నదానేన భేదేన సమస్తై రథవా పృథక్ –విజేతుం ప్రయాతేతా రీన్న యుద్ధేన కదాచన ఇతి". వీరపురుషుడు ఎవరిపైనా ఆధారపడరాదు అనిభావం– "నహి తేజస్వినః పరాయత వృత్తిత్వం యుక్తం –మనువచనం త్వశూ రవిషయమితి భావః", అదే సర్గలో యుధిష్ఠిరుడు ఒక ఆలోచనాత్మక విషయాన్ని ప్రతిపాదించాడు– ఒక్కోసారి యుద్ధంలో వీరుడు విఫలుడైనా, అతని పరాక్రమం కొనియాడ బడుతుంది. ఈ రెండిటిని మల్లినాథుడు చక్కగా అతికించాడు– "ఏవం విమృశ్య కుర్వతో దేవాదన ర్యాగ మోపి న కశ్చిద పరాధ ఇత్యాః" మల్లినాథుడు వివరిస్తూ– "దేవి కేషు పురుస్యాను పాల భృత్వా దితి భావః –యయాహ కామాంధకః –యంతు సమ్య గూపక్రాంతం కార్య మేతి విపర్యయం –పురుషత్వ నుపాలమ్యో దేవతరిత పౌరుషః –ఇతి"

శిశుపాల వధలో రాజ విధానాల చర్చ ఉంది. నిర్లక్ష్యం లేక ప్రమాదం రాజుకు క్షమించరాని విషయం, మరి జాగ్రత్త ఉన్న రాజు లక్షణాలు ఏమిటి? దీన్ని సమాధానంగా రెండవ శ్లోకంతో లంకె పెట్టి చెప్పాడు. జాగ్రత్త గల రాజు అంటే తెలివి తేటలే ఆయుధంగా గలవాడు, మంత్రివర్గం శరీరంగా అత్యున్నత గోప్యనీయత శక్తివంతమైన కవచంగా కలవాడు అని చెప్పాడు– "బుద్ధి సత్వః శస్త్రః ప్రకృత్యంగే ధన సంవృతి కంచుకః".

కొన్ని సందర్భాలలో మల్లి నాథుని వ్యాఖ్యలలో చివర్ల పురాణ విషయ వివరణలు ఉంటాయి. కవులు తమ కావ్యాలలో రామాయణ, మహాభారతాల నుండి, కొన్ని పురాణాలనుండి కొన్ని సందర్భాలను ఉదాహరిస్తారు. ఆ సంఘటనలను తమ కావ్య సంఘటనలతో పోల్చి చెప్పటం పరిపాటి. ఆ ప్రత్యేక విషయాన్ని దానికి సామ్యమైన పైవాటి నుంచి గ్రహించి అక్కడ నిక్షిప్తం చేసి తమ కావ్యాలను ఉన్నతీకరించే ప్రయత్నం చేస్తారు. వీటిని పురాణ ఆశ్రితాలు (మైథలాజికల్ కొరెలేషన్స్) అంటారు. కవులు వాటిని తమ కావ్యాలలో ఊరికే ప్రస్తావిస్తారు తప్ప వాటి గురించి వివరణ ఇవ్వరు. మల్లినాథుడు ఆ సన్నివేశాలు లేక సంఘటనల పూర్వాపరాలను చర్చించి వివరించి సుబోధకమయ్యేట్లు చేశాడు. వీటికి సంబంధిత పూర్వ ఆధారాలు లేక మూలలను కూడా తెలియజేశాడు.

రఘు వంశంలో కాళిదాసు చంద్రుడిని వర్ణించాడు. ప్రజలు రాజును చూశారు కానీ వారికీ సంతృప్తి కలగక అసంతృప్తితో ఉన్నారు. ఆయన్ను ప్రజలు

అప్పుడే పైకొస్తున్న ఔషధీ ప్రభువైన చంద్రుడుగా కనిపించాడు– “నాథామివౌషధీనాం”. దీనికి వివరణ తప్పనిసరి. పాపుః అనే క్రియ సోమకు చంద్రునికి ఉన్న అభేదాన్ని, ఏకత్వాన్ని తెలియజేస్తుంది. దీనికి మల్లినాథుడు వ్యాసుడిని ఉదహరించారు– “తమ్ చ సోమం పర్యయేణ సుపూర్వశః” అంటూ– “అత్య శ్చాద దును రిత్యర్థః” అన్నాడు. సోమకు ఉన్న విశేషణాలు చంద్రునికి కూడా వర్తిస్తాయి. ఉదాహరణకు అదృశ్యమవటం అంటే శరీరం ప్రజలకోసం క్షీణించటంలో రెండిటి లక్షణాలు ఉన్నాయి అన్నాడు మల్లినాథుడు– “ఆదర్శనం –ప్రజార్థ వ్రత కర్శితాంగ”

మరో సందర్భంలో రాణి సుదక్షిణ గర్భాన్ని గంగానది అగ్ని హోత్రుని తనలో దాచుకొన్నట్లు ధరించింది అంటాడు కాళిదాసు. ఈ సందర్భంకు తగినట్లు మల్లినాథుడు హరి వంశంలోని ఒక శ్లోకాన్ని ఉదహరించారు. రెండవ సందర్భంలో రామాయణ శ్లోకం ఉటంకించాడు. లోకపాలుర ప్రకాశాన్ని వర్ణించే సందర్భంలో మనుస్మృతి నుంచి ఉదాహరణ చూపాడు. వ్యాఖ్యానం చివర మల్లినాథుడు వీటిని ఉదహరించడం ఆయన ప్రత్యేకత మాత్రమేకాక ఆయన ప్రత్యేక శైలి కూడా. మల్లినాథుని ప్రత్యేక వివరణ వ్యాఖ్యానం చదివిన వారెవరికైనా హాయిగా తాజాగా ఊపిరి పీల్చుకున్నట్లు సంతోషిస్తారు. గహన విషయాన్ని అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు చెప్పే ఆయన పద్ధతికి హేట్సాఫ్. కొన్ని యెడల విషయం కూడా. ఒకచోట వేరెవరో వ్యాఖ్యాతల వ్యాఖ్యానాలను తిరస్కరించాడు సూరి మల్లినాథుడు, రంగ రాజు వ్యాఖ్యానాలు కూడా సూరిచే తిరస్కరింపబడ్డాయి. –“రంగ రాజస్టు”న చక్ర మర్యక్రమతాధికం ఘరమ్ “ఇత్యుప రిస్టదా ద న్వయఇత్యాహ –తదసత్” గుణానాం చ పదర్థ్వాత్ ఇతి న్యాయ దారుణ్యాదివ ప్రత్యేకం ప్రదాన్వయీనాం క్రియః – సంబంధ యోగాది త్యలం శాఖా చంక్రమణేన పురా కిల రావణః కామయే కామ్యే కర్మాణి పశుపతి ప్రీణనాయ నవ శిరస్తా గ్రి హుత్వా దశమారంభే సంతుష్టత్వస్మాత్ త్రైలోక్యాధిపత్యం వప్రే ఇతి పౌరాణికీ కథా మాను సంధేయా”

ఈ రంగరాజే మరొకచోట తీవ్ర విమర్శకు గురయ్యాడు. పూర్వరంగంను రాజు నిర్వచించాడు– “పూర్వరాజ్యతే అస్మిన్నితి పూర్వ రేంగే నాట్యశాలా తస్తంకర్మాపి పూర్వరంగ ఇతి దశ రూపకే –అతః పూర్వరంగే నామ రంగ ప్రధానాఖ్యే రంగ విఘ్న శాంతికరీ నాందీ పాఠ గీతి వాది త్రాధి నే కాంగ విశేషే నాప్యాదౌ కర్తవ్య విశేషః” అని శిశుపాల వధ వ్యాఖ్యానంలో స్పష్టం చేశాడు. దశరూపక కర్త రంగ రాజు నిర్వచనాన్ని అధిక్షేపించాడు. మల్లినాథుని నిర్వాకాహన వ్యాఖ్యానం దశరూపకం వంటి నాటక రంగ శాస్త్రాలకు అనుబంధంగా సంతృప్తిగా స్పష్టంగా ఉంది. కొన్ని పురాతన కథలను ఉదహరిస్తూ వాటిని మల్లినాథుడు ‘‘పౌరాణిక కథా అని పేర్కొన్నాడు. వీటికి

సంబంధించిన ఖచ్చితమైన ప్రకరణాలను మల్లినాథుడు పేర్కొనేవాడు. అదే పేరుతో చెప్పేవాడు. రావణ శబ్దానికి అర్థాన్ని రామాయణంలోని ఒక శ్లోకం ఆధారంగా శబ్దోత్పత్తి శాస్త్రమర్యాదతో తెలిపాడు– "విశ్వవసోత్పత్యం పుమాన్ రావణః –పౌరాణికాస్తు రావయతీతి వృత్పా దయన్తి" "విశ్రయ–శ్వ ఆదేశా"

మల్లినాథుడుప్రతిదానికి ఫినిషింగ్ టచ్ అద్భుతంగా ఇస్తాడు. ఆ శ్లోకాన్ని అందులోని భావాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తాడు. ఆయన వ్యాకరణ వివరణ సుదీర్ఘం, కీలక భావనలు సరళ స్పష్టాలు. కొన్ని ఉదాహరణలు–

"మహా భూత సమాధినా" అనే రఘువంశ వాక్యాన్ని ఒక వ్యాఖ్యతో చక్కగా విడగొట్టాడు– "తస్య రాజా సర్వే గుణాః రూపరసాది మహాభూతగుణా వదేవ పరార్థః పర ప్రయోజన మీ వైకం ముఖ్యం ఫలం యేషాం తే తయాక్తా అసన్"
బ్రహ్మదేవుడు దిలీపుని పంచభూతాత్మకంగా సృష్టించాడు. అందువలన వాటి లక్షణాలు ఆయనకు జన్మతహా అలవడ్డాయి. చివరలో ఒక సాధారణ సూత్రాన్ని కూడా చెప్పాడు– "మహా భూత గుణోప మేన కారణగుణాః కార్యే సంక్రమన్తీ న్యాయః సూచిత"

ఒక్కోసారి కీలక పదాన్ని పట్టుకొని దానిపై అద్భుత వ్యాఖ్యానం రాస్తాడు సూరి. రఘువంశంలో రాజరిక తేజం రఘు మహారాజుతో పూర్తిగా ప్రేమలోపడి ఆయన అనుమతి కోసం ఎదురు చూస్తోంది. ఇది ఎలా ఉందంటే తండ్రి అనుమతి కోసం కన్నెపిల్ల ఎదురుచూస్తున్నట్లు ఉందట. ఇందులో క్రియాసంబంధ లక్షణాలు ఫలిత సంబంధ లక్షణాలుగా మార్పు చెందాయి. ఇక్కడ అనుజ్ఞ అంటే వివాహానికి ఆమెకున్న అర్హత అని మల్లినాథుడు అర్థం చెప్పాడు– "అనుజ్ఞా శబ్దాత్ పితృ పరతంత్ర్య ముపమామ్ సామర్థ్యత్ పాణిగ్రహణం యోగ్యతా చ ధ్వన్యంతే"

రఘువంశంలో సీతా పరిత్యాగం సందర్భంలో లక్ష్మణుని వలన విషయం తెలిసి సీతాదేవి భూమిపై మూర్ఛపోయింది. తల్లి ఒడిలో పడుకున్నట్లున్నది. నిజంగానే భూమాత ఆమె తల్లియే. దీనిపై వ్యాఖ్యానిస్తూ సూరి –స్త్రీణామాపాది మాతేవ శరణమితి భావః" అని చక్కగా చెప్పాడు.

రాజును ప్రస్తుతించే ఒక సందర్భంలో అజమహారాజా! లక్ష్మీదేవి నువ్వు నిద్రలో ఉన్నా నీలో చేరి ఓదార్పు పొందింది. ఆ చంద్రుడు పడమట దిక్చక్రం వైపుకు పరిగెత్తుతున్నాడు. నీ ముఖ సౌందర్యం వీడిపోతోంది– "నిద్రావశేన భవతాప్యన వేక్షమాణ –పర్యుత్సు కత్వ మబలా నిశి ఖండితేవ –లక్ష్మీర్వినోదయతి యేన దిగంత లంబీ –సోపి త్వదానన రుచిం విజహాతి చంద్రః" ఇక్కడ లక్ష్మిని అజుని భార్యగా కవి చెప్పాడు అని నన్దర్గికర్ వ్యాఖ్యానించాడు– "చంద్రారవింద రాజ వదనాదయో లక్ష్మీ నివాస స్థానానీతి ప్రశిద్ధి మాశ్రిత్యో చ్యతే –స చంద్రేపి దిగంత లక్ష్మీ పశ్చిమాశామ్ గతః సన్ –అస్తం

గచ్ఛన్నిత్యర్థః -అతో నిద్రాం విహాయతామ్ లక్ష్మీ మన్యన్య శరణో పరిగృహాణో త్యర్థః"

## మల్లినాథుని దండాన్వయ విధానం

ఉదాహరణలు అనేకమైనప్పుడు, మల్లినాథుడు మరొక విచిత్ర విశేష విధానశైలి అవలంభిస్తాడు. ఈ రకమైన అర్ధాన్వ యానికి "దండాన్వయం" అంటారు. దీనిపై ప్రత్యేక కృషిసల్పి ప్రొఫెసర్ ఎన్.పి. ఉన్నిత్రి రాసిన మహత్తర వ్యాసం నుండి కొన్ని విషయాలను ప్రొఫెసర్ లాల్యే అందించాడు. ఇందులోని రెండుమాటలను వివరించి చెప్పాడు. ఖండాన్వయ విధానాన్ని మీమాంసకారులు అవలంబించారు. ఇందులో మూల గ్రంథాన్ని వివరించి చెప్పటానికి ప్రశ్నోత్తర విధానం ఉపయోగిస్తారు. దానిప్రకారం ముందుగా క్రియను తీసుకొంటారు. తర్వాత విభక్తుల విషయంలో ప్రశ్నలు సంధించి శ్లోకాన్ని "ఆకాంక్ష" అంటే వచన క్రమం (ప్రోజ్ ఆర్డర్)లో రాసి తర్వాత పాదాలకు అర్ధ తాత్పర్యాలు వగైరా వివరిస్తారు.

దండాన్వయ విధానంలో నయ్యాయకుల పద్ధతినే ఇంచుమించుగా అవలంభిస్తారు. కానీ మొదట కర్తను తీసుకొని దాన్ని బట్టి ప్రోజ్ ఆర్డర్ రాసి అప్పుడు వివరిస్తారు. పూర్వపు వ్యాఖ్యాతలందరికంటే మల్లినాథుడు దండాన్వయ విధానాన్ని ప్రయోగించి దానికి విస్తృతమైన ప్రఖ్యాతిని కావ్యాల ద్వారా కలిగించాడు.

ఇప్పటి దాకా మనం చూసినవాటిని బట్టి మల్లినాథుని వ్యాఖ్యానాలు ఒక ప్రత్యేక విధానంగా ఉంటాయని నిర్ణయానికి వస్తాము. ఆయన సంస్కృత భాషలోని సూక్ష్మ భేదాలను కూలంకషంగా సాధారణంగాను మహా కావ్య కవుల కవిత్వ సూక్ష్మ భేదాలను ప్రత్యేకంగా వివరించాడని అర్ధమవుతుంది. కవుల కవిత్వ శైలి లాగానే మల్లినాథుని వ్యాఖ్యాన శైలిలో కూడా పాకంలేక శయ్య ఉంటుంది- "రసాస్వాదనోచితశబ్ద నిష్పన్ని పాకః -పరి వృత్తి వే ముఖ్యం నినిమయసహి ష్ణుత్వం -ఏత దేవ మైత్రీ శయ్యేతి కయ్యతే". మల్లినాథుని శైలి మార్పును అంగీకరించదు. ఆయన వ్యాఖ్యానాలు పదం యొక్క అర్ధాన్ని స్పష్టం సరళం చేయటమేకాకుండా వాటి నిర్మాణాన్ని కూడా పూర్తిగా సమర్ధిస్తాయి. ఈ ఖచ్చితత్వం వలననే మల్లినాథుడు మిగిలిన వ్యాఖ్యాతలందరికంటే అధిగమించి సమున్నత స్థానంలో ఉండి వెలుగుతున్నాడు. కావ్యాలు, ఇతర రచనల అవగాహనకు మల్లినాథ వ్యాఖ్యానమే శరణ్యం తప్పనిసరి, మళ్ళీ మల్లినాథుడు లాంటి వ్యాఖ్యాత జన్మించనే లేదు. వ్యాకరణ సూత్రాలను, అలంకారాలను తెలియజేయటమే కాదు మల్లినాథుడు, కవిత్వ వ్యక్తీకరణల ప్రాముఖ్యతలను కూడా తెలియజేశాడు. కవి లాగానే ఆయన వ్యాఖ్యాన విధానానికి ఒక క్రమపద్ధతి, హుందాతనం, రూప లావణ్యం, గతిత్వం, స్పష్టత ఉన్నాయి.

## ఉపసంహారం

మొదట్లోనే వివిధ సంస్కృత రచనలపై మల్లినాథ సూరి వ్యాఖ్యానాలను పేర్కొన్నాం. అనేక గ్రంథాలనుండి మల్లినాథుడు తన వ్యాఖ్యలకు బలంగా ఉదహరించిన వాటిని చూస్తే, ఆయన అపార పాండిత్య ప్రకర్ష మనకు స్పష్టంగా తెలుస్తోంది. అందుకే మల్లినాథుడు అసమాన వ్యాఖ్యత (ఎ కామెంటేటర్ పార్ ఎక్స్ లెన్స్) వ్యాఖ్యాన చక్రవర్తి అంటారు ఆయనను. ముఖ్యంగా 7 కావ్యాలపై అనేక కోణాలనుంచి ఆయన రాసిన వ్యాఖ్యానాలు, వాటిలోని లోతుపాతులు వెలికి తీసిన వైశద్యం దిగ్భ్రమ కలిగిస్తుంది. వ్యాఖ్యానం పదానికున్న నిర్వచనాలు కొన్ని తెలుసుకొందాం. 1) "తంత్రాతిశయ వర్ణనమితి వ్యాఖ్యానం -విష్ణు ధర్మోత్తర పురాణం 2) వ్యాఖ్యానం నామ సంక్షేపోత్త రస్యార్థస్య విస్తరేణా ఖ్యానం వ్యాఖ్యానం -నీల మేఘుని తంత్ర యుక్తి విచారః 3) వ్యాఖ్యానం నామ యత్సర్వం బుద్ధ్యావిషయం వ్యాక్రియతే -చరక సంహిత.

వ్యాఖ్యాన కర్త పాఠకుల దృష్టిని ఒక శ్లోకం, లేక ప్రకరణంలో ఉన్న ముఖ్య విషయాలపై దృష్టిని కేంద్రీకరింపజేస్తాడు. వాటి వైభవ వివరణలను తగిన వ్యాకరణ సూత్రాలను వాటి అర్థ న్యాయబద్ధతలను బట్టి బేరీజు వేసి చెప్పి ఒప్పిస్తాడు. అందులోని అతిశయాలను అంటే ఔన్నత్యాలను పాఠకులకు తెలియజేస్తాడు. ఈ ప్రత్యేకతలను మనం మల్లినాథుని వ్యాఖ్యానాలు అన్వయిస్తే కవిలోని గొప్పతనాన్ని ఆయన కవితో సమానంగా అనుభవించి చెప్పినట్లు కవికి కావ్యానికి గొప్ప గౌరవాన్ని ఆపాదించినట్లు అర్థమవుతుంది. మూలానికి వ్యాఖ్యానానికి మధ్య ఉన్న ఒక రకమైన "సమర్థ సమర్థకా భావం" ద్యోతకమవుతుంది. ఈ సమర్థన వ్యాకరణ స్థాయిలో ఛందస్సులో, నిఘంటు స్థాయిలో, దర్శన స్థాయిలో మనకు ప్రత్యక్షమవుతుంది. కవితో మల్లినాథ వ్యాఖ్యాత తాదాత్మ్యం చెందినట్లు భావిస్తాం. వ్యాఖ్యాత అనేక శాస్త్ర దర్శనాదుల జ్ఞాన విజ్ఞానాలలో ఉద్దండ పండితుడైనప్పుడే సంపూర్ణ వ్యాఖ్యాత కాగలడు.

ఈ చిరు గ్రంథం మల్లినాథుని అనేక శాస్త్ర గ్రంథ పాండిత్య గరిమను విద్యావేత్తల దృష్టికి తీసుకు రావటానికి చేసిన ప్రయత్నం. ఇది లేకపోతే గ్రంథ స్వారస్యాన్ని అనుభవించటం కష్టం. వ్యాఖ్యానాలు రాయటమేకాక మల్లినాథుడు స్వయంగా "రఘు వీర చరిత" కావ్యాన్ని, వైశ్య వంశ చరిత్ర కావ్యాన్ని రాశాడు. ఏకావలికి, తార్కిక రక్షాకు సూరి చేసిన వ్యాఖ్యానాలు ఆయన చర్చా సామర్థ్యానికి, తార్కిక క్రమంలో తన భావాలను చెప్పటంలోని నైపుణ్యాలకు గొప్ప ఉదాహరణలు. దీనివలన మల్లినాథుడు విభిన్న శాస్త్ర గ్రంథ అవగాహనలో, బహుముఖ ప్రజ్ఞాశాలి అనీ, అందుకే ఆయన ఉదహరించిన విషయాలు కవి చెప్పిన భావానికి వెలుగునివ్వటానికి బహుళంగా తోడ్పడ్డాయని తెలుస్తుంది. మల్లినాథుని మహా కావ్య వ్యాఖ్యానాలు మహాకావ్యాల స్పష్టార్థ గూఢార్థాలను వివరించటంలో

సూర్య రశ్మిలాగా ప్రసరించి తేజోమయం చేశాయి. చరకుడు చెప్పిన "తంత్ర యుక్తులు" మల్లినాథుని విషయంలో అన్వర్థాలు అనిపిస్తాయి.

"కవ చాల్ప విష్యామితిః" అని రఘువంశంలో చెప్పినట్లు ఈ చిన్న పుస్తకం పరిధి తక్కువే. మల్లినాథుని వ్యాఖ్యానాలను హేమాద్రి పండితుని, చరిత్ర వర్ధనుడు మున్నగు వారి వ్యాఖ్యానాలతో పోల్చవచ్చు. వాటిని కూడా శైలి దృష్టిలో చదవవచ్చు. మిగిలిన వ్యక్తిగత వ్యాఖ్యానాలు విడిగా తెలుసుకోవచ్చు. మల్లినాథుని వ్యాకరణ సూక్ష్మ భేదాలను అధ్యయనం చేయవచ్చు. నేను మాత్రం నాకు అందుబాటులో ఉన్న వ్యాఖ్యానాలను ఆధారంగా మల్లినాథుని వైదుష్యాన్నీ, మనీషను అంచనా వేసే ప్రయత్నం చేశాను. సంస్కృతంలో ఉన్న విస్తృత వ్యాఖ్యాన సాహిత్యం లోతైన అధ్యయనం చేయదగినదే. ఈ చిరు పొత్తం సంస్కృత విద్యా వేత్తలకు ప్రేరణ, స్ఫూర్తి, ఆసక్తి కలిగించి, వారిని ఈ మహా వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి మనీషపై మరింత సమగ్ర, సంపూర్ణ అధ్యయనానికి ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నాను" అని ముగించాడు డా. ప్రమోద గణేష్ లాల్యే.

నా మనవి- మేకర్స్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ సిరీస్‌లో భాగంగా ఉస్మానియా యునివర్సటీ రిటైర్డ్ సంస్కృత ప్రొఫెసర్ బహు గ్రంథకర్త, పూనాలోని భండార్కర్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మైక్రో ఫిలిం ప్రాజెక్ట్ సారథి డా. ప్రమోద గణేష్ లాల్యే ఆంగ్లంలో రచించిన "మల్లినాథ" గ్రంథాన్ని నా అభిమాని, సాహిత్య ప్రేమికులు సౌజన్య హృదయులు శ్రీ మైనేని గోపాలకృష్ణ (అమెరికా) గారు కొని నేను చదవాలని నాకు 10-10-2016న పంపారు. మల్లినాథునిపై అప్పటికే కొన్ని పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్‌లలో చదివాను. కానీ ఇది నన్ను బాగా ఆకర్షించి ఏక బిగిని 128 పేజీల పుస్తకాన్ని 25-10-16కు కేవలం 15 రోజుల్లో చదివి పూర్తి చేశాను. ఇంత సమగ్రమైన పుస్తకం మల్లినాథునిపై తెలుగులో లేదే అనే దుగ్ధ కలిగి దీన్ని స్వేచ్ఛానువాదం వెంటనే ప్రారంభించి నెట్‌లో "వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథ సూరి మనీష" పేరుతో రాయటం 27-10-2016న మొదలు పెట్టాను. మైనేనిగారు బాగా వస్తోంది కొనసాగించండి అని ప్రోత్సహించారు. మధ్య మధ్యలో ఇతర వ్యాపకాలు పుస్తక ప్రచురణల హడావిడిలో ఆగుతూ, సాగుతూ ఇదిగో ఇప్పటికి 5-6-2017కు అంటే సుమారు 7 నెలలు పట్టింది. 54 ఎపిసోడ్‌లుగా దీన్ని రాసి పూర్తి చేయటానికి. ఇందులో 1 నుండి 30వ ఎపిసోడ్ వరకు ఉయ్యూరులో, 23-12-16 వరకు సుమారు రెండు నెలలో రాశాను. తర్వాత అమెరికాలోని షార్లెట్‌లో మా అమ్మాయి శ్రీమతి విజయలక్ష్మి అల్లుడు శ్రీ కోమలి సాంబావధాని గార్ల స్వగృహంలో ఉంటూ 1-5-17న 31వ ఎపిసోడ్ రాయటం మొదలుపెట్టి చివరిదైన 54వ ఎపిసోడ్ అంటే 24 ఎపిసోడ్‌లు 5-6-17 వరకు అంటే సుమారు

నెలరోజులలో రాశాను. పూర్తి అయ్యేదాకా అదే తపనతో ఉన్నాను. మనసంతా మల్లినాథుడే ఆవరించి రాయించు కొన్నాడేమో? ఇంత శ్రమకు కారణం మల్లినాథుని వంటి మహా ప్రజ్ఞాని మన తెలుగువాడు అవటమే. ఆయన గురించి గీర్వాణ కవుల కవితా గీర్వాణం మొదటి భాగంలోనే రాశాను. అది గుంపులో గోవిందా చందంగా ఉన్నదే. ఇప్పుడు ఇది "వ్యాఖ్యాత చుక్కల్లో మల్లినాథ చంద్రుడు"గా ప్రత్యేకంగా భాసిస్తున్నాడు. దాదాపు అయన సర్వతోముఖ వ్యక్తిత్వ దర్శనం లభించి, నా జన్మ చరితార్ధమయ్యిందని విశ్వసిస్తున్నాను. ఈ జన్మకు నాకు ఇది గొప్ప వరమే. సరస్వతీదేవి నా వెంట ఉండి నడిపించింది. నాకున్న అత్యల్ప సంస్కృత పరిజ్ఞానంతో నాగర లిపిలోని శ్లోకాలను, వ్యాఖ్యలను కష్టపడి, ఇష్టపడి చదివి అర్ధం చేసుకొని రాయగలగటం, ఇంగ్లీష్‌లోని లాల్యే పండితుని సాహిత్య హృదయాన్ని అర్ధం చేసుకొని రాయటం, మా ఇలవేలుపు శ్రీ సువర్చలాన్జనేయ స్వామి ఆశీర్వాద ఫలితమే ఈ గ్రంథం. తెలుగులో మల్లినాథునిపై సమగ్ర గ్రంథం లేదన్న కొరత తీరిందని నమ్ముతున్నాను. దీన్ని అంతర్జాలంలో చదివి ఆస్వాదించి, ఆదరించిన సంస్కృత, ఆంధ్ర సాహిత్య బంధువు లందరికి, ముఖ్యంగా నాకు ఈ ఆంగ్ల గ్రంథం పంపి, చదివించి, రాయటానికి ప్రోత్సహించిన శ్రీ మైనేని గోపాలకృష్ణ గారికి కృతజ్ఞతలు.

మరో మాట- దాదాపు మూడున్నర ఏళ్ళ క్రితం రాసి, పూర్తి చేసిన ఈ వ్యాసాలను సరసభారతి తరపున పుస్తకంగా తెచ్చి ఈ శ్రీ ప్లవ నామ సంవత్సర సరసభారతి ఉగాది వేడుకలలో ఆవిష్కరింపజేయాలనే నా తలంపును గ్రహించి, ఆప్తులు శ్రీ మైనేని గోపాలకృష్ణ శ్రీమతి సత్యవతి దంపతులు చాలా సంతోషించి, అభినందించి, తామే ఈపుస్తకం ముద్రించటానికి స్పాన్సర్‌గా ఉంటామని నేను అడగకుండానే తెలియజేసి, సంస్కృత సాహిత్యంపైనా, ముఖ్యంగా మల్లినాథసూరి పైనా ఉన్న గౌరవం, ఉదార హృదయంతో ప్రకటించినందుకు ఆ దంపతులకు నా తరపున, సరస భారతి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## "వ్యాఖ్యాన చక్రవర్తి మల్లినాథ సూరి మనీష" రచనకు తోడ్పడిన ఉపయుక్త గ్రంథాలు

1) హైదరాబాద్ సంస్కృత అకాడెమి డైరెక్టర్ డా.ప్రమోద గణేష్ లాల్యే (పి. జి. లాల్యే) ఇంగ్లీష్‌లో రాసిన 'Mallinadha" పుస్తకం

2) విద్యా వాచస్పతి, పండిత రాయ, సాహిత్య విశారద ప్రొఫెసర్ ఎన్.సి.వి. నరసింహాచార్య (ఉస్మానియా యూనివర్సిటి సంస్కృత శాఖాధ్యక్షులు) రచించిన "Mallinadha --A study" లో "Personality of Mallinadha"వ్యాసం.

3) ధర్మపురి సంస్కృత కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ కోరిడే విశ్వనాథ శర్మగారు ఆదరంతో పంపిన తమ పితృదేవులు ప్రముఖ సంస్కృత విద్వాంసులు, లెక్చరర్, బహుగ్రంథ, రచయిత డా. కీ.శే. కొరిడే రాజన్నశాస్త్రి గారు రచించిన ఆధ్యాత్మిక, సాహిత్య వ్యాస సమాహారం "మంజూష" పుస్తకం. దీనిలో శాస్త్రిగారు విద్యాధరుని వైదుష్యంపై గొప్ప వ్యాసం రాశారు.

4) మహా విద్వాంసులు శ్రీ జమ్మలమడక మాధవ రామశర్మ గారు "మాధవీయం" పేరిట తెలుగు వ్యాఖ్యానం రాసిన గ్రంథం.

5) సంస్కృత శతావధాని, బహు గ్రంథకర్త శ్రీ చెరువు సత్యనారాయణ శాస్త్రి "సంస్కృత మాఘ కావ్యము-ఆంధ్రీ కృతులు"

6) డా. ఆర్. గణేష్ "కవితే గొండు కథే" అంటే "దంత కథ"

7) కోలాచలం వంశానికి చెందిన బళ్ళారి లాయర్ శ్రీ కోలాచలం అనంత ప్రకాష్ గారు నాకు 2016 జులైలో పంపిన "కోలాచలం ఫామిలీ ఆఫ్టర్ మల్లినాథ" అనే జిరాక్స్ కాగితాలు.

8) సంస్కృతాంధ్ర మహా విద్వాంసులు, బహు గ్రంథకర్త- డా. శ్రీ గరిమెళ్ళ సోమయాజులు శర్మ గారి "ఆంధ్ర మాఘ కావ్య పీఠిక"

## మనవి మాటలు

సరసభారతి సాహిత్య సాంస్కృతిక స్థాపించి 11 సంవత్సరాలు నిండి, 12వ సంవత్సరలో ప్రవేశించింది. ఇప్పటివరకు 36 పుస్తకాలు ప్రచురించగా అందులో నేను రాసినవి 24. శ్రీ ప్లవ ఉగాది సరసభారతి వేడుకలలో 3 పుస్తకాలు ఆవిష్కరించాలని సంకల్పం. అందులో-

1) సరసభారతి ప్రచురించిన 37వ పుస్తకంగా, నేను 2018లో రాసిన 22 పుస్తకం "అణు శాస్త్రవేత్త డా. ఆకునూరి వెంకటరామయ్య"కు ఆంగ్లానువాదం. సరస భారతి ప్రచురించిన, నేను రాసిన పుస్తకం మొదటిసారిగా ఇంగ్లీష్ అనువాదం పొందటం సంతోషంగా, గర్వకారణంగా ఉంది.

2) సరసభారతి 38వ పుస్తకంగా, నేను రాసిన 25వ పుస్తకం "వ్యాఖ్యాన చక్రవర్తి కోలాచలం మల్లినాథ సూరి. దీనికి రిటైర్డ్ సంస్కృత లెక్చరర్, పరశు రామాయణం వంటి బహు సంస్కృత గ్రంథకర్త, జాతక వాస్తు సంఖ్యాశాస్త్రవేత్త, సాహిత్య విద్యాప్రవీణ, విద్యావారది, దైవజ్ఞులు డా. నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు తమ అమూల్యమైన ముందు మాటలు రాయమని కోరగానే అంగీకరించి రాసినందుకు ధన్యవాదాలు. పై రెండు పుస్తకాలకు ఇప్పటికే చాలా పుస్తకాలు స్పాన్సర్ చేసిన సరసభారతి ఆత్మీయులు శ్రీ

మైనేని గోపాలకృష్ణ, శ్రీమతి సత్యవతి దంపతులు (అమెరికా) ప్రాయోజకులుగా ఉన్నందుకు ధన్యవాదాలు.

3) సరసభారతి 39వ ప్రచురణ, నేను రాసిన 26వ పుస్తకం "ఆధునిక విదేశీ సంస్కృత విద్వాంసులు"కు ముందుమాట రాయమని కోరగానే అనేక కార్యక్రమాలలో క్షణం తీరిక లేకపోయినా, మా మాట మన్నించి రాసిన డా, వెంపటి కుటుంబ శాస్త్రి గారు రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ పూర్వ వైస్ చాన్సలర్, అంతర్జాతీయ సంస్కృత సంస్థ అధ్యక్షులు, 14, 15, 16, 17వ విశ్వ సంస్కృత సమ్మేళనం నిర్వహించినవారు, విస్తృత వేద అధ్యయన నిర్వహణ బోర్డ్ సభ్యులు, బహు గ్రంథకర్త, కృష్ణాజిల్లా టేకుపల్లి వాస్తవ్యులు, ప్రస్తుతం పూణే నివాసి అయిన డా. వెంపటి కుటుంబ శాస్త్రి గారికి ధన్యవాదాలు. సరసభారతి సాధించిన ఈ ప్రగతికి కారణమైన కార్యవర్గానికి, సాహితీ బంధువులకు అభినందన ధన్యవాదాలు.

సరసభారతి పుస్తకాలన్నిటికీ చక్కగా డిటిపి చేసి, అందంగా ముద్రింపించి సకాలంలో అందజేస్తున్న శ్రీ చలపాక ప్రకాష్, మేము కోరిన విధంగా అందమైన కవర్ పేజీలు అర్థవంతంగా డిజైన్ చేస్తున్న శ్రీ కళాసాగర్, సరసభారతి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారాలు అందజేస్తూ విజయవంతం చేస్తున్న కార్యవర్గానికి ధన్యవాదాలు.

ఇంతటి బృహత్తర కృషి అంతా మా ఇలవేల్పు శ్రీ సువర్చ లాంజనేయ స్వామి అనుగ్రహం, శ్రీ సరస్వతీమాత కటాక్షం, మా తలిదండ్రుల ఆశీస్సులు, మా కుటుంబ సభ్యుల సహకారం ఫలితమేనని సవినయంగా తెలియజేస్తున్నాను.

**– గబ్బిట దుర్గాప్రసాద్**